# ఆధునిక నాయకులకు శిక్షణ

చిన్న బృందాలుగా నాయకులకు
శిక్షణ ఇచ్చేందుకు, చర్చిల
ఉద్యమానికి దారితీసే గృహ చర్చిల
ఏర్పాటుకు దోహదం చేసే పుస్తకం

ఆధునిక నాయకులకు శిక్షణ

*చిన్న బృందాలుగా నాయకులకు శిక్షణ ఇచ్చేందుకు, చర్చిల ఉద్యమానికి దారితీసే గృహ చర్చిల ఏర్పాటుకు దోహదం చేసే పుస్తకం*

రచయిత: డేనియల్ బి.లాన్ కాస్టర్, పిహెచ్ డి.,

ప్రచురణ: టి4టి ప్రెస్,

తొలి ముద్రణ: 2013

సర్వహక్కులు రచయితవి. సమీక్షకోసం క్లుప్తమైన సూక్తులను జతచేసుకోవడం మినహా, రచయిత నుంచి లిఖితపూర్వకమైన అనుమతిని పొందకుండా ఈ పుస్తకంలోని ఏ భాగాన్నైనా ఫొటో కాపీయింగ్, రికార్డింగ్ తో సహా, ఏ సమాచార నిల్వ, పునరుద్ధరణ విధానాలద్వారా ఎలక్ట్రానిక్ లేదా మెకానికల్ గా. ఏ రూపంలో లేదా ఏ పద్ధతులద్వారా అయినా పునరుత్పత్తి లేదా ప్రసారం చేయరాదు.

కాపీరైట్: 2012 డేనియల్ బి.లాన్ కాస్టర్

ఐఎస్ బిఎన్ 978-1-938920-84-4 ముద్రణ

అన్యదా ప్రత్యేకంగా సూచించినవి మినహా, మిగిలిన అన్ని పరిశుద్ధ గ్రంథ ఉల్లేఖనాలు అంతర్జాతీయ బైబిల్ సొసైటీవారి పరిశుద్ధ గ్రంథం, కొత్త అంతర్జాతీయ వెర్షన్®, ఎన్ ఐవి® కాపీరైట్ © 1973, 1978, 1984 నుంచి గ్రహించడం జరిగింది. దీనికి జోండెర్ వాన్ అనుమతిని వినియోగించాం. అన్ని హక్కులు రిజర్వు చేయబడినవి.

పరిశుద్ధ గ్రంథ ఉల్లేఖనాల్లో (NLT) గా సూచించినవి పరిశుద్ధ గ్రంథం, న్యూ లివింగ్ ట్రాన్స్ లేషన్ కాపీరైట్ © 1996, 2004 నుంచి టైండల్ హౌస్ పబ్లిషర్స్, ఐఎన్ సి, వీటన్, ఇల్లినోయిస్, 60189 అనుమతితో ఉపయోగించాం. అన్ని హక్కులు వారివద్దనే వున్నవి.

పరిశుద్ధ గ్రంథ ఉల్లేఖనాల్లో (NASB) గా సూచించినవి ది లాక్ మేన్ ఫౌండేషన్ వారి న్యూ అమెరికన్ స్టాండర్డ్ బైబిల్ ®, కాపీరైట్ © 1960, 1962, 1963, 1968, 1971, 1972, 1973, 1975, 1977, 1995 నుంచి తీసుకున్నాం. అన్ని హక్కులు రిజర్వు చేయబడినవి.

పరిశుద్ధ గ్రంథ ఉల్లేఖనాల్లో (HCSB) గా సూచించినవి హోల్ మేన్ బైబిల్ సొసైటీవారి హోల్ మేన్ క్రిస్టియన్ స్టాండర్డ్ బైబిల్ ®, కాపీరైట్ © 1999, 2000, 2002, 2003 నుంచి తీసుకున్నాం. అన్ని హక్కులు రిజర్వు చేయబడినవి.

పరిశుద్ధ గ్రంథ ఉల్లేఖనాల్లో (CEV)గా సూచించినవి ఆమెరికన్ బౌబిల్ సొసైటీవారి కాంటెంపరరీ ఇంగ్లీష్ వెర్షన్, కాపీరైట్ © 1995 నుంచి తీసుకున్నాం. అనుమతితో ఉపయోగించాం.

లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్ క్యాటలాగింగ్-ఇన్-పబ్లికేషన్ డేటా

# విషయసూచి


పీఠిక ....................................................................7
కృతజ్ఞతలు ..............................................................9
ముందుమాట ...........................................................11


## విభాగం 1 - కీలకాంశాలు


యేసు వ్యూహము ..................................................... 17
నాయకులకు శిక్షణ ..................................................... 20
శిక్షణ సూత్రాలు ......................................................... 25


## విభాగం 2 - నాయకత్వ శిక్షణ


స్వాగతం ................................................................... 31
యేసులా శిక్షణనివ్వడం ............................................. 45
యేసు వలె సారథ్యం వహించడం.................................. 59
బలంగా ఎదగండి ....................................................... 75
కలిసి బలపడండి ...................................................... 90
సువార్తని పంచుకోండి ..............................................103
శిష్యులను తయారుచేయడం........................................120
బృందాలు ప్రారంభించండి .........................................138
బృందాలు బహుళం చేయడం .......................................156
యేసును అనుసరించండి ...........................................174

# విభాగం 3 - వనరులు

మరింత అధ్యయనం ........................................................ 189
అనుబంధం ఎ ............................................................ 190
అనుబంధం బి ............................................................ 202
అనుబంధం సి ............................................................ 205
అనుబంధం డి ............................................................ 207

# టామ్ జ్ఞాపకాల్లో

# పీఠిక

చర్చి పరిచారకాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించడం అన్నది ఒక నిరంతర సవాలు. విశ్వాసులకి శిక్షణ ఇవ్వడంలో ఉపయోగిస్తున్న సమర్థవంతమైన పద్ధతుల్లో కూడా కొన్ని అంశాలు ఇంకా కీలకమైనవని యేసు సేవలో వున్నవారికి అవగతమవుతుంది. ఈ దశలో విశ్వాసులకి శిక్షణ ఇవ్వడంలో అత్యంత సమర్థవంతమైన పద్ధతుల్లో ఒకటి *యేసును అనుసరించేందుకు శిక్షణ* సిరీస్. ఈ వరుస పుస్తకాల్లో మొదటిది *అభ్యుదయ శిష్యులకు శిక్షణ*, కొత్త విశ్వాసులని యేసు వంటి శిష్యులుగా రూపాంతరం చెందించేందుకుగాను సులువుగా తిరిగి పునరుత్పాదన చేయగలిగిన పాఠాలు కలిగివుంది. ఈ రెండో పుస్తకం మరొక అడుగు ముందుకు వేసి, యేసు వంటి శిష్యులని బృందాలని బహుళం చేయగలిగే నాయకులుగా రూపాంతరం చేందించేదుకు పాఠాలు అందుబాటులోకి తెస్తోంది. డాన్ లాంకాస్టర్ రచించిన *అభ్యుదయ నాయకులకి శిక్షణ* అనే ఈ పుస్తకం శిక్షణలో పరీక్షకు నిలిచి గెలిచిన ప్రణాళిక. స్కిట్లు, చిత్రాలు, శిక్షణ పొందినవారి స్వీయ అనుభవాలతో రూపుదిద్దుకున్న ఈ పుస్తకం - శిక్షణకు సంబంధించి అత్యంత ఆచరణాత్మకం, విస్పష్టం.

విశ్వాసులకు పరిచారకానికి పద్ధతిప్రకారం కచ్చితమైన శిక్షణ ఇవ్వడంలో *అభ్యుదయ నాయకులకి శిక్షణ* పుస్తకం అత్యంత ప్రతిభావంతమైన పద్ధతుల్లో ఒకటి అనడానికి ఎటువంటి సందేహం అక్కర్లేదు. ఈ సమాచారం సమర్థవతమైనది మాత్రమేకాకుండా, నాయకత్వ అభివృద్ధి క్రమాన్ని వేగవంతం చేస్తుంది. ఇందలి పాఠాలు నాయకుల అవసరాలని ముందే ఊహించి, ఒక దైవీక నాయకుడు ఎలా వుండాలన్న దృష్టి కలిగిస్తుంది, కొత్త చర్చిలు ప్రారంభించడంలో అనుసరించాల్సిన మార్గాన్నీ, వేయాల్సిన అడుగులనికుడా సూచిస్తుంది. శిక్షణ పొందిన నాయకులకు సహాయకారిగా నిలుస్తూ, వారిద్వారా తిరిగి నాయకులు తయారై వారికి శిక్షణ ఇచ్చి ఎదిగించడం వరకూ ఈ పుస్తకం దృష్టిసారిస్తుంది. వ్యక్తిత్వానికి సంబంధించిన ఎనిమిది

చిత్రాలని ఉపయోగించడం ద్వారా తమనితాము కొత్త వెలుగులో అర్థం చేసుకోడానికి *అభ్యుదయ నాయకులకు శిక్షణ* పుస్తకం ఆ నాయకులకి దోహదం చేస్తుంది.

మొత్తంగా ఈ *యేసుని అనుసరించే శిక్షణ* సిరీస్ కొత్త విశ్వాసులకి ఒక సమగ్ర శైలిలో విషయాలని అందుబాటులోకి తెచ్చి అండగా నిలుస్తుంది. ఈ వరుస పుస్తకాల్లో రెండోది అయిన ఈ పుస్తకం, మొదటి దానిలో ప్రారంభమైన ఆచరణాత్మకమైన, సహాయకారి అయిన పద్ధతులనే కొనసాగించింది. కింగ్ ఆఫ్ కింగ్స్ మినిస్ట్రీ అత్యుత్తమమైన పద్ధతినే అనుసరిస్తుంది. ఆ రకమైన అర్హతలని అందుకోగలిగే విధంగా నాయకులకి శిక్షణ ఇవ్వగలిగిన ప్రణాళిక ఇక్కడ అందిస్తున్నాం.

రాయ్. జె. ఫిష్

# కృతజ్ఞతలు

ప్రతి శిక్షణ పుస్తకం జీవితంలో నేర్చుకునే పాఠాలతో కూడిన ఒక సంకలనం. యేసును అనుసరించే శిక్షణ సిరీస్ కూడా మినహాయింపు కాదు. నేను ఇతరులకు శిక్షణనివ్వగలిగేలా, నాకు శిక్షణనిచ్చిన పలువురు వ్యక్తులకు నేను కృతజ్ఞతను రుణపడి వున్నాను.

ఈ నాయకత్వ శిక్షణ సామగ్రిని అభివృద్ధి చేసేందుకు ఈశాన్య ఆసియాలో అనేక మంది మిత్రులు నాతో కలిసి పక్కపక్కన పనిచేశారు. మీ లోదృష్టులకు, మద్దతుకు, సాయానికిగాను గిల్బర్ట్ డేవిడ్, జెరీ వైట్ ఫీల్డ్, క్రైగ్ గారిసన్, స్టీవ్ స్మిత్, నీల్ మిమ్స్, వూడీ & లేన్ థింగ్ పెన్ లకు కృతజ్ఞతలు. ఈ ప్రయాణంలో మనం చాలా సంవత్సరాలు కలిసి నడిచాం.

చాలామంది ఆధ్యాత్మిక నాయకులు నా జీవితాన్ని గణనీయంగా ప్రభావితం చేశారు, వారికి కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను. నా హృదయమంతటితో దేవుడిని ఎలా వెతకాలనేది డాక్టర్. రికీ పారిస్ నాకు బోధించారు. గేలన్ లేన్, ఎల్.డి.బాక్స్లీ, టామ్ పాపెల్కా నా యాత్రలోని ఒక కష్టమైన భాగంలో బేషరతైన ప్రేమకు, ఆధ్యాత్మిక నాయకత్వానికి ఆదర్శంగా నిలిచారు. నాలోపల కార్యపు అగ్నిని దేవుడు రాజుకునేట్టు చేసేందుకు డాక్టర్ ఎల్విన్ మెక్ కాన్ ప్రోత్సహించారు. వ్యూహం, సమగ్రత కలిగిన ఒక వ్యక్తిగా ఎలా వుండాలనేది రెవరెండ్. నిక్ ఓల్ సన్ నాకు చూపారు. యేసును నాకు డాక్టర్. బెన్ స్మిత్ పరిచయం చేసి, అప్పటినుంచి ఆంతరంగికునిగా వున్నారు. నా పరిచర్యలోని తొలినాళ్ళలో శిష్యులను హెచ్చవేసేందుకు ఒక దృక్పథాన్ని డాక్టర్. రాయ్ ఫిష్ కల్పించారు. “ఒక గొప్ప నాయకుడండే ఒక గొప్ప సేవకుడు” అని రెవరెండ్. రాన్ కాప్స్ నాకు బోధించారు. ఒక నాయకునిగా నాకు శిక్షణనిచ్చినందుకు ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు, దీనివల్ల నేను ఇతరులకు శిక్షణనివ్వగలిగాను.

మేము ప్రారంభించిన రెండో చర్చి, హైలాండ్ ఫెలోషిప్ లో ఒక ఆరాధన నాయకునిగా టామ్ వెల్స్ పనిచేశారు. ప్రతిభావంతుడైన

సంగీతకారుడు, సన్నిహిత మిత్రుడు అయిన టామ్, నేను అనేక కాఫీ సమయాలు కలిసి గడపి, యేసు ఎనిమిది చిత్రాల గురించి మాట్లాడుకున్నాం. అభ్యుదయ నాయకుల శిక్షణలో ఉపయోగించేందుకు వీలుగా వ్యక్తిత్వాన్ని గుర్తించే సరళమైన విధానాన్ని అభివృద్ధి చేయడంలో అతను నాకు సాయపడ్డాడు. యేసు ఎనిమిది చిత్రాల ఆధారంగా మేము చర్చిని నిర్వహించి, పరిచర్యలకు వ్యూహాలు రూపొందించాం. చర్చిల స్వస్థతకు సంబంధించి స్థానిక చర్చిలకు సంప్రదింపుల సేవలను కూడా మేము అందజేశాం. ఇప్పుడు నువ్వు దేవునితో వున్నప్పటికీ, టామ్, మీ పని కొనసాగుతోందని తెలుసుకోండి, మేము మిమ్మల్ని స్మరించుకుంటున్నాం, మీరు లేని లోటు ఎంతగానో తెలుస్తోంది.

ఈ ప్రాజెక్టుకోసం ఎంతగానో తోడ్పడిన డేవిడ్, జిల్ షాంక్స్ లకి కూడా నేను ప్రత్యేకంగా కృతజ్ఞతలు అందజేస్తున్నాను. శిష్యరికం, నాయకత్వం, చర్చిల ఏర్పాటులో ఆసియాలోని అసంఖ్యాకులైన విశ్వాసులు బలంగా వర్ధిల్లడానికి వారి ఉదారత దోహదపడింది. "మీకు కృతజ్ఞతలు" చెప్పేందుకు స్వర్గంలో నిరీక్షించే వరుస చాలా పొడవైనది.

చివరిగా, ఈ పుస్తకాన్ని మీకు ఒక కానుకగా మా కుటుంబం అందిస్తోందకి. నా భార్య హోల్లీ, నా పిల్లలు జెఫ్, జాచ్, కరిస్, జేన్, అందరూ ఉద్రేకపూరితమైన, ఆధ్యాత్మికతగల నాయకుల అభివృద్ధికోసం, దేశాల్లో స్వస్థత తీసుకురావడంకోసం చేపట్టిన ఈ ప్రయత్నానికి సమర్పితమై, మద్దతునిచ్చారు.

డానియల్ బి. లాంచెస్టర్, పిహెచ్ డి
ఆగ్నేయాసియా

# ముందుమాట

అమెరికాలో రెండు చర్చిలను ప్రారంభించే విశేషాధికారాన్ని దేవుడు మా కుటుంబానికి ప్రసాదించాడు. మొదటి చర్చి టెక్సాస్ లోని హమిల్టన్ లో, టెక్సాస్ లోని అత్యంత పేదవైన ప్రాంతాల్లో ఒకటైన గ్రామీణ ప్రదేశం అది. ఆర్థికంగా కష్టాలను ఎదుర్కొంటున్న కాలంలో రుణాలు లేకుండా ఒక 200- సీట్లుగల చర్చి భవనాన్ని నిర్మించేందుకు బలమైన విశ్వాసుల బృందాన్ని దేవుడు ఎలా సమకూర్చాడనే జ్ఞాపకాలు ఈరోజుకీ మా హృదయాల్లో వెచ్చగా వున్నాయి. హమిల్టన్ ను దేవుడు గుర్తుచేసుకున్నప్పుడు మా జీవితాలు ఆయన మార్చాడు.

మేము మా రెండో చర్చిని టెక్సాస్ లోని లివిస్ విల్లేలో ప్రారంభించాం. నా జూనియర్ హై, హైస్కూలు సంవత్సరాలను లివిస్ విల్లే, డల్లాస్ లోని ఒక ప్రగతిశీల శివారులోను, ఫోర్ట్.వర్త్ ప్రాంతంలోను గడిపాను. చర్చి ఏర్పాటుకు నా మాతృ చర్చి, లేక్ లాండ్ బాపిస్ట్ ప్రాయోజకురాలిగా వ్యవహరించి, ఆర్థికంగా, భావోద్వేగపరంగా, ఆధ్యాత్మికంగా ఉదారమైన రీతిలో మాకు మద్దతిచ్చింది. ఆ ప్రాంతంలో ఏర్పాటైనవాటిలో మాది పద్దెనిమిదవ చర్చి. చర్చిల ఏర్పాటులో మాకు పూర్వానుభవం వుండడంతో, ఒక కీలకమైన బృందం లేకుండా, ప్రధానంకా ఇంటింటికీ వెళ్ళి చేసే వినతులపై ఆధారపడి చర్చిని ప్రారంభించాల్సిందిగా మతబోధకుడు మమ్మల్ని కోరారు.

చర్చి ఏర్పాటులో వున్న రెండు నెలల్లో, నా శరీరమంతటా తీవ్రమైన నొప్పి పెరిగింది, తీవ్రమైన ఆయాసంతో సతమతమయ్యాను. మా నాలుగోబిడ్డ జన్మించిన రోజునే ఈ వ్యాధిని ముఖచర్మ రోగంగా వైద్యులు గుర్తించారు. ఆ తర్వాత పరీక్షలు దీన్ని ఆంకీలూజింగ్ స్పాండిలైటిస్- అంటే వెన్ను, పక్కటెముకల గూడు, తుంటి కీళ్లకు అనుబంధమైన ఒక ఆర్థరైటిస్ వ్యాధిగా నిర్ధారించాయి. అత్యంత శక్తివంతమైన నొప్పి నివారిణులు కొంత స్వాంతన చేకూర్చినప్పటికీ, అవి నన్ను మగతగా కూడా మార్చేవి. ప్రతిరోజు నేను మహా అయితే రెండు గంటలసేపు పనిచేసి, మిగిలిన సమయాన్ని విశ్రాంతిలోను, ప్రార్థనలోను గడిపేవాణ్ణి.

మా పరిచర్యలో ఈ సమయం “ఆత్మలో చీకటి రాత్రి.” ఆయాసం, నొప్పి ప్రతిదాన్ని పరిమితం చేసింది. నేను ఎంతో అస్వస్థతగా వున్నప్పటికీ, చర్చిని ప్రారంభించాలని దేవుడు ఇంకా మమ్మల్ని పిలుస్తున్నారని మేము భావించాం. మమ్మల్ని విడుదల చేయమని మేము అడిగాం, అయితే తన అనుగ్రహం తగినంత వుందనేది మాకు గుర్తుచేయడంద్వారా ఆయన స్పందించారు. దేవుడు మమ్మల్ని వదిలి వెళ్ళారన్నట్టు మేము భావించాం, కాని ఆయన ప్రేమలో ఎన్నడూ హెచ్చుతగ్గులుండవు. మా పిలుపును మేము ప్రశ్నించుకున్నాం, కాని తనకు దగ్గరగా చేర్చుకోవడాన్ని ఆయన కొనసాగించి, మాకు నమ్మకాన్ని ఇచ్చారు. ఏదైనా తెలియని పాపానికి మమ్మల్ని దేవుడు శిక్షిస్తున్నాడేమోనని మేము భావించాం, కాని తాను తప్పిపోయిన వ్యక్తులను కాపాడతాననే, తన కుటుంబంలోకి తిరిగి చేర్చుకుంటాననే విశ్వాసాన్ని మాలో ఆయన నింపారు. పరిచర్య ప్రదేశంలోకి వెళ్లాలలనే మా కల ఒకరోజు మెల్లగా మాసిపోయి, చివరకి క్రమంగా అదృశ్యమయింది.

ఒక కొత్త చర్చిని ప్రారంభించడంలో రోజుకు కేవలం రెండు గంటలు మాత్రమే మీరు పనిచేయగలిగినప్పుడు మీ సమయాన్ని ఎలా వెచ్చించగలరు? నాయకులను అభివృద్ధి చేయడంపై దృష్టిపెట్టేలా దేవుడు మమ్మల్ని నడిపించారు. మధ్యాహ్న భోజన సమయంలో ఒక వ్యక్తితో ఒక గంట ఎలా గడపాలో నేను నేర్చుకున్నాను, రానున్న నెలరోజులకోసం ఒక వ్యూహాత్మకమైన ప్రణాళికను వారికి అందజేశాను, సాధారణంగా దీన్ని ఒక రుమాలు మీద రాసేవారం! ఇతరులకు శిక్షణనివ్వగలిగేలా, వేరేవారికి శిక్షణనిచ్చేందుకు ఒక హెచ్చవేత నైతిక నియమాలు అభివృద్ధి అయ్యాయి. తమను దేవుడు ఎలా “అనుసంధానించాడో”, ఆచరణీయమైన మార్గాల్లో యేసులో ఎలా కట్టుబడి వుండాలో కనుగొనేందుకు ప్రజలకు మేము సాయపడ్డాం. మేము శారీరకమైన సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ, సామ్రాజ్యంలోకి చాలామంది పెద్దలు, పిల్లలు ప్రవేశించారు.

నేను అనారోగ్యంతో వున్న మూడు సంవత్సరాల్లో, మా రాత్రిని పగలుగా మార్చే కొత్త ఔషధాన్ని మేము ప్రారంభించాం. నొప్పి, ఆయాసం తట్టుకోగలిగినదిగా మారింది. ప్రతిదాన్నీ మత బోధకుడే నిర్వహించే పాత పద్ధతిలోకి తిరిగి వెళ్ళడానికి బదులుగా, నాయకులను అభివృద్ధి చేసేందుకు ఇదే మార్గంపై మేము ప్రయత్నం కొనసాగించాం. చర్చిని ప్రారంభించి నాలుగేళ్ళు గడిచాక, ఒక స్నేహితుడితోపాటు ఈశాన్య ఆసియాకు ఒక దృక్పథ పర్యటనను చేపట్టాను. విమానంనుంచి ఒక విదేశీ భూమిమీదికి నేను అడుగుపెట్టినప్పుడు, దేవుడు నా హృదయంతో మాట్లాడి “నువ్వు ఇంట్లో వున్నావు” అని చెప్పాడు. ఆ రాత్రి నా భార్యతో

మాట్లాడాను, మా ఇద్దరితోనూ అదే పిలుపును దేవుడు మాట్లాడినట్టు ఆమె నిర్ధారించింది. ఏడాది తర్వాత, మాకున్న ప్రతిదాన్నీ మేము విక్రయించాం, నలుగురు సభ్యుల మా కుటుంబాన్ని సర్దుకున్నాం, ఈశాన్య ఆసియాకి పయనమయ్యాం.

మేము దగ్గర్లోని ఒక దేశంలో పనిచేసి, శిష్యులను తయారుచేయడం ప్రారంభించాం. పేతురు, జేమ్సు, యోహానులపై దృష్టి కేంద్రీకరించిన యేసు ఉదాహరణను అనుసరించి, మా జీవితాల్లో మేము నింపుకొనేందుకు మాకు ముగ్గురు పురుషులను, ముగ్గురు స్త్రీలను ఇవ్వమని దేవుడిని అడిగాం. మా ప్రార్థనకు దేవుడు బదులిచ్చాడు, బర్నబాకు పౌలు శిక్షణనిచ్చినట్టుగా, మేము సమీపించి, శిక్షణనివ్వగలిగే వ్యక్తులను మా వద్దకు పంపాడు. యేసును అనుసరించేందుకు ఎక్కువమందికి, మరింత ఎక్కువమందికి మేము శిక్షణనిస్తే, వారు అనేక కొత్త బృందాలను ప్రారంభించారు, వాటిలో కొన్ని చర్చిలుగా కూడా మారాయి. అవి వృద్ధి చెందినందున, ఎక్కువమంది, ఉత్తమమైన నాయకుల అవసరంతో బృందాలు, చర్చిలు త్వరలోనే పోరాడాల్సివచ్చింది. మేము పరిచర్య చేసిన దేశం కూడా ఒక నాయకత్వ శూన్యతతోను, కొంతమేరకు నాయకత్వ అభివృద్ధితోను సతమతమయింది. శిష్యులకు నాయకులుగా యేసు ఎలా శిక్షణనిచ్చారనే విషయంపై మేము విస్తృతమైన అధ్యయనం ప్రారంభించాం. మా జాతీయ మిత్రులకు ఈ పాఠాలను మేము బోధించాం, ఒక ఆసక్తికరమైన ఆవిష్కరణ చేశాం; శిష్యులను తయారు చేయడం, నాయకులకు శిక్షణనివ్వడం అనేవి ఒకే నాణేనికి రెండు పార్శ్వాలు. "శిష్యులను తయారు చేయడం" ప్రయాణ ప్రారంభాన్ని నిర్వచిస్తే, "నాయకులకు శిక్షణనివ్వడం" ప్రయాణం కొనసాగింపును వివరిస్తుంది. మనం యేసును ఎక్కువ ప్రతిఫలించినట్టయితే, మన శిక్షణ కూడా ఎక్కువ పునరుత్పాదకమవుతుందనేది కూడా మేము కనుగొన్నాం.


నాయకులకు మేము బోధించిన పునరుత్పాదక పాఠాలు ఈ శిక్షణ పుస్తకంలో వున్నాయి. యేసు సర్వకాలాలకు అతి గొప్ప నాయకుడు, తనను అనుసరించేవారిలో ఆయన జీవిస్తారు. మనం ఆయనను అనుసరించినట్టయితే, ఉత్తమమైన నాయకులుగా మనం తయారవుతాం. ఒక నాయకునిగా మిమ్మల్ని, మీరు ప్రభావితం చేసే వ్యక్తుల్ని ఈ శిక్షణ పుస్తకం ద్వారా దేవుడు ఆశీర్వదిస్తాడు. ఈ శిక్షణ సామగ్రితో కొన్ని తరాల నాయకులకు చాలామంది నాయకులు విజయవంతంగా శిక్షణనిచ్చారు, మీరు కూడా అలా చేయగలిగేలా మీ జీవితంపై దేవుడు ఆశీస్సులు కురిపించాలని మేము ప్రార్థిస్తున్నాం.

# విభాగం 1

# కీలకాంశాలు

# యేసు వ్యూహము

యేసు వ్యూహాన్ని దేశాలకు చేరవేయడంలో అయిదు ఉపాయాలున్నాయి: దేవునిలో బలంగా వర్ధిల్లడం, సువార్తను పంచుకోవడం, శిష్యులను తయారు చేయడం, చర్చిలను నడిపించే కూటములను ప్రారంభించడం, నాయకులను అభివృద్ధి చేయడం. ప్రతి మెట్టూ దేనికదే అయినప్పటికీ, ఒక వాహక ప్రక్రియను సృష్టించడంలో అవి కలుస్తాయి. యేసును అనుసరించే శిక్షణలోని సామగ్రి తమ ప్రజల మధ్య చర్చి-ఏర్పాటు ఉద్యమంకోసం శిక్షకులు ఒక ఉత్ప్రేరకంగా వుండేలా, యేసును అనుసరించడంద్వారా సరళంగా వుండేలా చేస్తుంది.



యేసును అనుసరించే శిక్షణ కలిసివుంటుంది. ఎలా ప్రార్థించాలో, యేసు ఆజ్ఞలను ఎలా పాటించాలో, పరిశుద్ధాత్మ శక్తిలోకి ఎలా నడవాలో (దేవునియందు బలంగా వుండడం) శిష్యులు నేర్చుకుంటారు. ఆ తర్వాత, దేవుడిని ఆయన పనిచేసేచోట ఎలా కలుసుకోవాలో, తమ సాక్ష్యాన్ని- ఆధ్యాత్మిక యుద్ధరంగంలో ఒక శక్తివంతమైన ఆయుధం - ఎలా పంచుకోవా లో శిష్యులు కనుగొంటారు. తర్వాత, సువార్తను ఎలా పంచుకోవాలో, దేవుని కుటుంబంలోకి ప్రజలను ఎలా ఆహ్వానించాలో (సువార్తను పంచుకోవడం) వారు నేర్చుకుంటారు. ఈ కోర్సు పూర్తి చేయడమనేది ఒక చిన్న బృందాన్ని ప్రారంభించేందుకు, హెచ్చవేతకోసం ఒక దృక్పథాన్ని రూపొందించేందుకు, తమ సామాజికవర్గాన్ని చేరేందుకు ప్రణాళిక వేసుకొనేందుకు (బృందాలను ప్రారంభించడం) సాధనాలను నాయకులకు అందజేస్తుంది.

ఎదుగుతున్న శిష్యులు మేము శిక్షణపొందడం, వారికి శిక్షణనివ్వడం అనే రెండు అవసరాలున్నాయనేది వ్యక్తపరిచారు, ఇప్పటికే నాయకులైనవారు ఆధ్యాత్మిక నాయకులుగా ఎలా ఎదగగలమని, ఒక బృందంనుంచి ఒక చర్చిగా రూపాంతరం చెందేందుకు ఏ మెట్లు అవసరమని ప్రశ్నించారు. ఎందుకంటే యేసు వ్యూహంలోని ఉపాయాలు ఒకదానితర్వాత ఒకటి వచ్చేవికావు, నాయకత్వ శిక్షణకన్నా చర్చిల-ఏర్పాటు శిక్షణకోసం కొందరు శిష్యులు అడిగారు. ఇతర శిష్యులు ఈ క్రమాన్ని తల్లకిందులు చేశారు. దీని ఫలితంగా, అభ్యుదయ శిష్యుల తయారీలో ఉపయోగించే, ఇతరులకు శిక్షణనిచ్చేందుకు విశ్వసించే శిష్యులకోసం రెండు అదనపు శిక్షణ తరగతులను మేము ప్రారంభించాం.

అభ్యుదయ చర్చిలను ప్రారంభించడమనేది ఉనికిలో ఉన్న చర్చిల్లో కొత్త బృందాలను, చర్చిలను ప్రారంభించేందుకు సాయపడుతుంది- యేసు వ్యూహంలోని నాలుగో ఉపాయం. కొంతమంది నాయకులు ఒక కొత్త చర్చిని ప్రారంభిస్తారు, ఈ కొత్త చర్చి ఏర్పాటు చేయడంలో తమ ప్రస్తుత చర్చి నిర్మాణాన్ని అనుకరించడమనే ఒక పొరపాటును తరచూ చేస్తుంటారు. ఈ దృక్పథం దాదాపు ఖచ్చితమైన అల్ప ఫలితాలను ఇస్తుంది. ఆదిలోని చర్చి కార్యములు 2లో విధేయమైన విధంగా యేసు ఇచ్చిన ఎనిమిది ఆజ్ఞలను ఎలా పాటించాలో శిష్యులకు శిక్షణనివ్వడంద్వారా అభ్యుదయ చర్చిల ప్రారంభంలో ఈ పొరపాటును నివారించవచ్చు. ప్రతి ఆజ్ఞలోను ఆచరణీయమైన చర్యలద్వారా బృందం పనిచేసి, కలిసి ఒడంబడికతో వుండే ఒక చర్చిని అభివృద్ధి చేయగలదు. దేవుడు నాయకత్వం వహిస్తున్నాడని బృందం తెలుసుకున్నట్టయితే,

ఈ తరగతి ఒక ఉత్సవ కార్యక్రమంతో, ఒక కొత్త చర్చిగా అంకితభావంతో ముగుస్తుంది.

ఇతరులకు ఉద్వేగవంతమైన, ఆధ్యాత్మిక నాయకులుకా శిక్షణనిచ్చేందుకు నాయకులకు అభ్యుదయ నాయకుల శిక్షణ సాయపడుతుంది- యేసు వ్యూహంలోని అయిదో ఉపాయం. నాయకత్వ అభివృద్ధి అనేది చర్చి-ప్రారంభ ఉద్యమాల్లో కీలకమైన దినుసు. నాయకులకు శిక్షణ నివ్వడంలో యేసు ఉపయోగించిన ప్రక్రియను, యేసుకుగల యేడు నాయకత్వ లక్షణాలను, సర్వకాలాలకు గొప్ప నాయకుడుని ఈ తరగతి నాయకులకు చూపుతుంది. తమ వ్యక్తిత్వ తరహాను, భిన్నమైన వ్యక్తిత్వాలుగల వ్యక్తులు కలిసి పనిచేయడానికి సాయపడే మార్గాలను నాయకులు కనుగొంచారు. చివరిగా, లూకా 10లో శిష్యులకు యేసు ఇచ్చిన 12 పరిచర్య సూత్రాల ఆధారంగా "యేసు వ్యూహాన్ని" నాయకులు అభివృద్ధి చేసుకుంటారు. తమ "యేసు వ్యూహాన్ని" నాయకులు పంచుకొని, వేరొకరితో ప్రార్థించడంతో తరగతి ముగుస్తుంది. వేరొకరికి శిక్ష ణనివ్వడానికి, కొత్త నాయకులను అభివృద్ధి చేసేందుకు నాయకులు వాగ్దానం చేస్తారు.

అభ్యుదయ చర్చిలను ప్రారంభించడం, అభ్యుదయ నాయకుల శిక్షణ యేసు పరిచర్యను, విధానాన్ని ఎలా అనుసరించాలనే దానిగురించే శిష్యులకు శిక్షణనిస్తాయి. తాము నిష్ణాతులై, ఇతరులతో పంచుకోవడానికి ఉపయోగపడే పునరుత్పాదకమైన సాధనాలను నాయకులకు శిక్షకులు అందిస్తారు. యేసును అనుసరించే శిక్షణ అనేది నేర్చుకునే ఒక కోర్సు కాదు, జీవించే ఒక విధానం. రెండువేల ఏళ్ళకు పైగా, తన కుమారుడిని అనుసరించడంలో నిరాడంబరతద్వారా లెక్కలేనన్ని జీవితాలను దేవుడు ఆశీర్వదించి, మార్చారు. యేసు వ్యూహాన్ని విశ్వాసులు అనుసరించి, తమ సంస్కృతులు మొత్తం ఎలా రూపాంతరం చెందాయనేది చూశారు. మీ జీవితంలోను, యేసును అనుసరించడంలో మీరు శిక్షణ ఇచ్చిన వ్యక్తుల్లోను దేవుడు ఇదే విధంగా చేయవచ్చు.

# నాయకులకు శిక్షణ

అభ్యుదయ శిష్యులను తయారుచేయడం పై అభ్యుదయ నాయకుల శిక్షణ మొదటి దశ రూపొందింది, నాయకునిగా ఎదిగి, మరిన్ని బృందాలను హెచ్చవేసే శిష్య బృందాలను ప్రారంభించేవారికి ఇది సాయపడుతుంది.

## శిక్షణ ఫలితాలు

శిక్షణ తరగతి పూర్తయ్యాక, అభ్యాసకుడు ఇవి పరిశీలించాలి:

- పది కీలక నాయకత్వపు పాఠాలు ఇతర నాయకులకు బోధించడం.
- యేసు రూపకల్పనచేసిన ఒక పునరుత్పాదక ప్రక్రియను ఉపయోగించి ఇతర నాయకులకు శిక్షణనివ్వడం.
- భిన్నమైన వ్యక్తిత్వ తరహాలను గుర్తించడం, ఒక జట్టుగా వ్యక్తులు కలిసి పనిచేసేందుకు సాయపడడం.
- తమ వర్గంలో ఆధ్యాత్మికంగా దూరమైనవారిని చేర్చుకునేందుకు ఒక వ్యూహాత్మక ప్రణాళికను అభివృద్ధి చేసుకోవడం, కొత్త బృందాలను పెంచుకోవడం.
- ఒక చర్చి ఏర్పాటు ఉద్యమానికి ఎలా నాయకత్వం వహించాలో అర్థం చేసుకోవడం.

# శిక్షణ విధానం

అభ్యుదయ శిష్యులను తయారుచేయడం పై అభ్యుదయ నాయకుల శిక్షణ మొదటి దశ రూపొందింది, నాయకునిగా ఎదిగి, మరిన్ని బృందాలను హెచ్చవేసే శిష్య బృందాలను ప్రారంభించేవారికి ఇది సాయపడుతుంది.

## స్తోత్రం

- రెండు గీతాలను, లేదా స్తోత్రాలను కలిసి పాడాలి (లేదా సమయం అనుమతిస్తే మరిన్ని పాడవచ్చు).

  (10 నిమిషాలు)

## పురోగతి

- క్రితంసారి సమావేశమైన నాటినుంచి తమ పరిచర్యలోని పురోగతిని ఒక నయాకుడు పంచుకోవాలి. ఆ నాయకునికోసం, అతని లేదా ఆమె పరిచర్యకోసం బృందం ప్రార్థన చేయాలి.

  (10 నిమిషాలు)

## సమస్య

- ఒక సాధారణ నాయకత్వ సమస్యను శిక్షకుడు పరిచయంచేసి, ఒక కథతో లేదా వ్యక్తిగత ఉదాహరణతో వివరించాలి.

  (5 నిమిషాలు)

## ప్రణాళిక

- లోచూపును, నాయకత్వ సమస్యను పరిష్కరించడంలోని నైపుణ్యాలను అందించే ఒక సరళమైన నాయకత్వ పాఠాన్ని నాయకులకు శిక్షకుడు బోధించాలి.

  (20 నిమిషాలు)

## సాధన

- నాయకులు నాలుగు బృందాలుగా ఏర్పడి, నాయకత్వ శిక్షణ పద్ధతిని తాము అప్పుడే నేర్చుకున్న పాఠంపై చర్చించడంద్వారా సాధన చేయాలి, వీటితో కలిసి:

  - ఈ నాయకత్వ అంశంలో సాధించిన ప్రగతి
  - ఈ నాయకత్వ అంశంలో ఎదుర్కొన్న సమస్యలు
  - నాయకత్వ పాఠంపై ఆధారపడి రానున్న 30 రోజుల్లో మెరుగుపడేందుకు వ్యూహాలు.
  - నాయకత్వ పాఠంపై ఆధారపడి రానున్న 30 రోజుల్లో తాము సాధన చేసే ఒక నైపుణ్యం.

- నాయకులు నిలబడి, ఈ జ్ఞాపక వాక్యాన్ని పదిసార్లు కలిసి చెప్పాలి. మొదటి ఆరుసార్లు తమ పరిశుద్ధ గ్రంథాన్ని చదవాలి. చివరి నాలుగుసార్లు, వారు తమ జ్ఞాపకంనుంచి చెప్పాలి.

  (30 నిమిషాలు)

## ప్రార్థన

- నలుగురేసిగల బృందాలు తమతమ ప్రార్థనను పంచుకోవాలి, ఒకరికోసం ఒకరు ప్రార్థించాలి.

  (10 నిమిషాలు)

## ముగింపు

- నాయకత్వపాఠాన్ని తమ సొంత అన్వయంతో పాటించేందుకు నాయకులకు సాయపడే ఒక అభ్యాసక కార్యక్రమంతో చాలా తరగతులు ముగుస్తాయి.

  (15 నిమిషాలు)

# శిక్షణా షెడ్యూల్

మూడు రోజుల సెమినార్ లేదా 10-వారాల శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు ఈ బోధనసామగ్రిని ఉపయోగించాలి. రెండు కార్యక్రమాల్లో ప్రతి తరగతి ఒకటిన్నర గంటలు తీసుకోవాలి, 20వ పేజీలోని శిక్షకుల శిక్షణ ప్రక్రియను ఉపయోగించాలి.

నాయకత్వ శిక్షణ సాధారణంగా నెలకోసారి, నెలకు రెండుసార్లు, లేదా ఒక మూడురోజుల సెమినార్ లో జరుగుతుంది. ప్రస్తుతం ఒక బృందానికి నాయకత్వం వహిస్తున్న నాయకులు మాత్రమే హాజరుకావాలి.

## మూడు రోజుల షెడ్యూలు

| | 1వ రోజు | 2వ రోజు | 3వ రోజు |
|---|---|---|---|
| 8:30 | స్వాగతం | ఐకమత్యమే బలం | బృందాల ప్రారంభం |
| 10:00 | *విరామం* | *విరామం* | *విరామం* |
| 10:30 | యేసు లాగా శిక్షణ | నాటకం పోటీ | బృందాలని పెంచడం |
| 12:00 | *మధ్యాహ్న భోజనం* | *మధ్యాహ్న భోజనం* | *మధ్యాహ్న భోజనం* |
| 1:00 | యేసులాగా సారథ్యం | సువార్త పంచుకోవడం | యేసు అనుసరణ |
| 2:30 | *విరామం* | *విరామం* | |
| 3:00 | బలంగా వర్ధిల్లడం | శిష్యుల శిక్షణ | |
| 5:00 | *రాత్రి భోజనం* | *రాత్రి భోజనం* | |

# వారాల వారీగా షెడ్యూల్

| | | | |
|---|---|---|---|
| *1వ వారం* | స్వాగతం | *6వ వారం* | సువార్తని పంచడం |
| *2వ వారం* | యేసులాగా శిక్షణ | *7వ వారం* | శిష్యుల శిక్షణ |
| *3వ వారం* | యేసులాగా సారథ్యం | *8వ వారం* | బృందాల ప్రారంభం |
| *4వ వారం* | బలంగా వర్ధిల్లండ | *9వ వారం* | బందాలని పెంచడం |
| *5వ వారం* | ఐకమత్యమే బలం | *10వ వారం* | యేసు అనుసరణ |

# శిక్షణ సూత్రాలు

ఇతరులు నాయకులుగా అభివృద్ధి చెందేలా సాయపడడమనేది ఉత్తేజకరమైన, ఎంతో శ్రమించాల్సిన పని. ప్రసిద్ధిపొందిన అభిప్రాయానికి భిన్నంగా, నాయకులు తయారవుతారు, జన్మించరు. ఎక్కువమంది నాయకులు తయారయ్యేందుకు, నాయకత్వ అభివృద్ధి తప్పనిసరిగా ఉద్దేశపూర్వకంగా, పద్ధతిప్రకారం వుండాలి. నాయకులు తమ వ్యక్తిత్వం ఆధారంగా నాయకులవుతారని కొందరు వ్యక్తులు పొరపాటుగా విశ్వసిస్తారు. మతబోధకులు అనేక భిన్నమైన వ్యక్తిత్వాలతో వున్నారని, అమెరికాలో విజయవంతమైన అత్యంత పెద్ద చర్చిల మతబోధకులపై నిర్వహించిన ఒక నిశితమైన అధ్యయనం వెల్లడించింది. మనం యేసును అనుసరించినప్పుడు, మనం సర్వకాలాలకు అత్యంత గొప్ప నాయకుడిని అనుసరిస్తాం, మనని మనం నాయకులుగా అభివృద్ధి చేసుకుంటాం.

ఎదుగుతున్న నాయకులకు నాయకత్వ అభివృద్ధిలో ఒక సమతుల్యమైన దృక్పథం అవసరం. విజ్ఞానంపై పనిచేయడం, వ్యక్తిత్వం, నైపుణ్యాలు, ప్రేరణ అనేవి ఒక సమతుల్యమైన దృక్పథంలో కలిసి వుంటాయి. సమర్థవంతమైన నాయకుడయ్యేందుకు మొత్తం నాలుగు దినుసులూ ఒక వ్యక్తికి కావాలి. విజ్ఞానం లేనట్టయితే, తప్పుడు భావనలు, అపార్థాలు నాయకుడిని తప్పుదారిపట్టిస్తాయి. వ్యక్తిత్వం లేనట్టయితే, తన పరిచర్యకు అవరోధం కలిగించే నైతిక, ఆధ్యాత్మిక పొరపాట్లను ఒక నాయకుడు చేస్తాడు. అవసరమైన నైపుణ్యాలు లేనట్టయితే, చక్రాన్ని అదే పనిగా వెనక్కి తిప్పుకోవడమో లేదా కాలంచెల్లిన పద్ధతులు పాటించడమో నాయకుడు చేస్తాడు. చివరిగా, ఒక నాయకుడికి విజ్ఞానం, వ్యక్తిత్వం, నైపుణ్యం వున్నా, ప్రేరణ లేనట్టయితే కేవలం యథాతథ స్థితిని, అతని లేదా ఆమె స్థానాన్ని పరిరక్షించుకోవడాన్ని మాత్రమే నాయకుడు పట్టించుకుంటాడు.

పనిని పూర్తిచేసేందుకు అవసరమైన కీలక సాధనాలను నాయకులు తప్పనిసరిగా నేర్చుకోవాలి. ప్రార్థనలో అర్థవంతమైన సమయాన్ని

గడిపిన తర్వాత, ప్రతి నాయకునికి ప్రేరేపకమైన దృక్పథం అవసరం. “తరువాత సంభవించేదానికి ఏది అవసరం?” అనే ప్రశ్నకు దృక్పథం బదులిస్తుంది. తాము చేసేదానికి ప్రయోజనమేమిటనేది ప్రతి నాయకుడు తప్పక తెలుసుకోవాలి. “ఇది ఎందుకు ముఖ్యమైనది?” అనే ప్రశ్నకు ప్రయోజనం బదులిస్తుంది. ఈ ప్రశ్నకు సమాధానం తెలుకోవడం అనేక మంది నాయకులకు క్లిష్టమైన సమయాల్లో దారి చూపింది. తరువాత, నాయకులు తమ కార్యాన్ని తప్పక తెలుసుకోవాలి. తన సంకల్పాన్ని సామాజికవర్గానికి చేరవేసేందుకు ప్రజలను దేవుడు దగ్గరగా చేర్చాడు. “కలవడమనేది ఎవరికి అవసరం?” అనే ప్రశ్నకు కార్యం సమాధానమిస్తుంది. చివరిగా, మంచి నాయకులు తాము అనుసరించేందుకు స్పష్టమైన, క్లుప్తమైన లక్ష్యాలను కలిగివుంటారు. దీనికి చిహ్నంగా, నాలుగునుంచి అయిదు లక్ష్యాలద్వారా దృక్పథాన్ని, ప్రయోజనాన్ని, కార్యాన్ని ఒక నాయకుడు నెరవేర్చగలడు. “దీన్ని మనం ఎలా చేయగలం” అనే ప్రశ్నకు లక్ష్యాలు బదులిస్తాయి.

ఒక బృందంలో నాయకులయ్యేవారిని ఎంచుకోవడం ఎంత కష్టమో మనం కనుగొన్నాం. తాను ఎవరిని ఎంచుకుంటాడనే దానిద్వారా దేవుడు మిమ్మల్ని ఎల్లప్పుడూ ఆశ్చర్యపరుస్తాడు! అతను లేదా ఆమె ఇప్పటికే ఒక నాయకుడన్నట్టు ప్రతి వ్యక్తినీ చూడడం అత్యంత ఉత్పాదకమైన మార్గం. ఒక వ్యక్తి కేవలం అతన్ని తాను లేదా ఆమెను తాను నడిపించుకుంటున్నా, అది ఖచ్చితంగా నడిపించుకోవడమే. మన అంచనాలకు (విశ్వాసం) ప్రత్యక్ష నిష్పత్తిలో ఉత్తమ నాయకులుగా ప్రజలు తయారవుతారు. ప్రజలను మనం అనుసరించేవారిగా చూస్తే, వారు అనుసరించేవారే అవుతారు. మనం ప్రజలను నాయకులుగా చూసినప్పుడు, వారు నాయకులవుతారు. వ్యక్తులు తరచూ చూసే బయటి చిహ్నాలవల్ల కాకుండా, తనతో విధేయంగా వుండడంపైనే ఉత్తమ నాయకత్వం ఆధారపడుతుందని చూపేందుకు సమాజంలోని అన్ని స్థాయిలనుంచి వ్యక్తులను యేసు ఎంచుకున్నారు. మనకు నాయకుల కొరత ఎందుకు వుంది? ఎందుకంటే, నాయకత్వం వహించే అవకాశాన్ని కొత్త వ్యక్తులకు ఇచ్చేందుకు ప్రస్తుత నాయకులు తిరస్కరిస్తున్నారు కాబట్టి.

దైవత్వంగల నాయకత్వం లేకపోవడంకన్నా దేవుని ఉద్యమాన్ని కొన్ని కారణాలు నిలుపుచేస్తాయి. విషాదమేమిటంటే, (అమెరికాతోసహా) మనం ప్రజలకు శిక్షణనిచ్చే చాలా ప్రదేశాల్లో ఒక నాయకత్వ శూన్యతను మన ఎదుర్కొంటున్నాం. ఒక సామాజిక వర్గంలో- శాంతికి, దీవెనకు, ధర్మబద్ధతకు - ప్రార్థన జరిపేందుకు దైవత్వంగల నాయకులు

కీలకం. అల్బర్ట్ ఐన్ స్టీన్ చెప్పిన ఒక ప్రముఖ ఉదాహరణ నుంచి చేసిన భావానువాదం ఈ విధంగా వుండొచ్చు: "మన ప్రస్తుత స్థాయి నాయకత్వం ద్వారా మన ప్రస్తుత సమస్యలను మం పరిష్కరించుకోలేం." నేక మంది కొత్త నాయకులను సన్నద్ధులు చేసేందుకు, ప్రేరేపించేందుకు యేసును అనుసరించే శిక్షణను దేవుడు ఉపయోగించుకుంటున్నారు. మీకు కూడా అదే జరగాలని మనం దేవుడిని ప్రార్థిద్దాం. నాయకత్వానికి నిజమైన పరీక్షగా- సర్వకాలాలకూ అత్యంత గొప్ప నాయకుడైనవాడు మీ హృదయాల్లోను, మనసుల్లోను ప్రతి ఆధ్యాత్మిక దీవెనద్వారా నిండి, మిమ్మల్ని పటిష్టం చేస్తారు, మీ పలుకుబడిని పెంచుతారు.

# విభాగం 2

# నాయకత్వ శిక్షణ

# 1

# స్వాగతం

మొదటి పాఠంలో శిక్షకులు, నాయకులని ఒకరికొకరిని పరిచయం చేయడం జరిగింది. ఇక తరవాత నాయకులు శిక్షణలో గ్రీకు పద్ధతి, హీబ్రూ పద్ధతుల మధ్య వ్యత్యాసాన్ని తెలుసుకున్నారు. యేసు రెండు పద్ధతులనీ ఉపయోగించారు, మనంకూడా అదే చేయాలి. నాయకులకి శిక్షణ ఇవ్వడంలో హీబ్రూ పద్ధతి చాలా ఉపయోగకరంగా వుంటుంది, *ఆధునిక నాయకుల శిక్షణలో* తరచుగా ఉపయోగించే పద్ధతికూడా అదే.

ప్రపంచంలో అందరినీ చేరుకునేందుకు యేసు అనుసరించిన వ్యూహాన్ని నాకులు అర్థం చేసుకోవడమే ఈ పాఠం తాలూకు లక్ష్యం. యేసు వ్యూహం లో ఐదు భాగాలు: ప్రభువు నందు వర్ధిల్లడం, సువార్తని పంచుకోవడం, శిష్యులని తయారు చేయడం, చర్చిలుగా మారే బృందాలని ప్రారంభించడం, నాయకులకి శిక్షణ ఇవ్వడం. విశ్వాసులు యేసు వ్యూహంలో ప్రతి భాగాన్నీ అర్థం చేసుకుని ఆచరించడంలో *యేసు శిక్షణని అనుసరించడం, విభాగం 1: ఆధునిక శిష్యులకు శిక్షణ* అనే పాఠాన్ని నాయకులు సమీక్షించుకుంటారు. ఇతరుల కోసం యేసు వ్యూహాన్ని అనుసరించడంలో దృక్కోణాన్నికూడా నాయకులు సాధన చేస్తారు. ఈ సెషన్ యేసుని అనుసరించడం, ప్రతి రోజూ ఆయన ఆజ్ఞలని ఆచరించడం అనే కార్యక్రమంతో ముగుస్తుంది.

# స్తోత్రం

- రెండు బృందగీతాలు లేదా కీర్తనలను కలిసి పాడాలి.
- శిక్షణా సదస్సు కాలంలో గౌరవనీయులైన నాయకుడిని ప్రభువు ఉనికి కోసం, దీవెనల కోసం ప్రార్థించాల్సిందిగా కోరండి.

# ప్రారంభం

## శిక్షకులని పరిచయం చేయడం

- ప్రారంభ సెషన్ మొదట్లో శిక్షకులు, నాయకులు కలిసి వృత్తాకారంలో కూర్చుంటారు. అనధికారిక, సాధారణ వాతావరణం నెలకొనేందుకు ముందుగా టెబుల్ వంటి ఏర్పాట్లు తొలగించాలి.
- నాయకులు వారినివారు ఎలా పరిచయం చేసుకోవాలో శిక్షకులు నమూనా రూపొందిస్తారు.
- శిక్షకులు, శిక్షణ పొందుతున్నవారు ఒకరికొకరు పరిచయం చేసుకుంటారు. తమ పేరు, కుటుంబం, సాంస్కృతిక బృందం (అమరినట్టయితే) గత మాసంలో తాము సారథ్యం వహించిన బృందాన్ని దేవుడు ఏ రకంగా ఆశీర్వదించాడు అన్న విషయాల వివరాలను ఒకరికొకరు చెప్పుకుంటారు.

## నాయకుల పరిచయం

- నాయకులని జోడీలుగా విడగొట్టండి

*"నేను, నా అప్రెంటీస్ చేసినట్టుగానే మీ భాగస్వామినికూడా పరిచయం చేసుకోండి"*

- నాయకులు తమ భాగస్వాముల పేరు, వారి కుటుంబం గురించిన సమాచారం, సాంస్కృతిక బృందం (అమరినట్టయితే)

గత మాసంలో వారు సారథ్యం వహించిన బృందాన్ని దేవుడు ఏ రకంగా ఆశీర్వదించాడు అన్న విషయాల వివరాలను తెలుసుకోవాలి. స్టూడెంట్ నోట్ బుక్ లో సచారాన్ని వ్రాసేలా వారిని ప్రోత్సహించండి. అలా చేయడం వల్ల తమ భాగస్వామిని పరిచయం చేసినప్పుడు వారిని మరిచిపోయే అవకాశం వుండదు.

- అయిదు నిమిషాల తర్వాత, మీరు మీ భాగస్వామిని వారికి పరిచయం చేసిన మాదిరిగానే కనీసం మరో అయిదుగురు భాగస్వాములతో తమనుతాము పరిచయం చేసుకోవాల్సిందిగా నాయకుల జంటలను అడగాలి.

## నాయకులకు యేసు ఎలా శిక్షణనిచ్చారు?

- సంప్రదాయ బోధనా పద్ధతిలో- తమ కుర్చీలను వరుసలుగా వేసుకోవాలని నాయకులను కోరాలి. వాటిని కనీసం రెండు వరుసల్లో, పక్కగా, మధ్యలో ఏర్పాటు చేయాలి. నాయకులు వరుసల్లో కూర్చుంటే, శిక్షకులు ముందర నిల్చోవాలి.

  *“మనం దీన్ని “గ్రీకు” బోధనా పద్ధతిగా పిలుస్తున్నాం. అధ్యాపకుడు విజ్ఞానాన్ని పంచుతాడు, విద్యార్థులు కొన్ని ప్రశ్నలు అడుగుతారు, ప్రతి ఒక్కరూ అధ్యాపకుడిని మొదట ఉద్దేశిస్తారు. ఉదాహరణగా, ఈ పద్ధతిలో, ముఖ్యంగా పిల్లలతో, తరగతిని అధ్యాపకులు నిర్వహిస్తారు.”*

- ఈ సెషన్ ప్రారంభంలో చేసినట్టుగానే తన కుర్చీలని తిరిగి వృత్తాకారంలో పెట్టుకోవాల్సిందిగా నాయకులని కోరండి. నాయకులు, శిక్షకులు కలిసి వృత్తాకారంలో కూర్చోవాలి.

  *“మనం దీన్ని ‘హెబ్రూ’ బోధనా పద్ధతిగా పిలుస్తున్నాం. అధ్యాపకుడు కొన్ని ప్రశ్నలు అడుగుతాడు, విద్యార్థులు బోధనాంశాన్ని చర్చిస్తారు. ప్రతి ఒక్కరు కేవలం అధ్యాపకుడిని మాత్రమేకాకుండా, మాట్లాడేవారిని ఉద్దేశిస్తారు. పెద్దలకు బోధించేటప్పుడు కొన్నిసార్లు ఈ పద్ధతిని అధ్యాపకులు ఉపయోగిస్తారు. ఈ బోధనా పద్ధతుల్లో యేసు దేన్ని ఉపయోగించారు?”*

- విద్యార్థులుప్రశ్నపైచర్చించి,“రెండూ”అనిసమాధానమిచ్చేందుకు అనుమతించాలి. సమూహాలను ఉద్దేశించినప్పుడు గ్రీకు పద్ధతిని యేసు ఉపయోగించారు, శిష్యులకు నాయకులుగా శిక్షణ నిచ్చేటప్పుడు హెబ్రూ పద్ధతి వాడారు.

*“మీ అమరికలో ఎక్కువమంది అధ్యాపకులు ఏ పద్ధతి వాడేరు?”*

- అధ్యాపకులు అతి తరచుగా గ్రీకు పద్ధతి ఉపయోగిస్తారు. ఫలితంగా, అమరికలో మనం అత్యంత సౌకర్యవంతంగా భావిస్తాం.

*“ఈ శిక్షణ తరగతుల్లో, యేసు నాయకులకు శిక్షణ ఎలా ఇచ్చారనేది మనం ప్రదర్శిద్దాం. అభ్యుదయ నాయకుల శిక్షణలోని చాలా తరగతుల్లో ‘హెబ్రూ’ పద్ధతిని ఉపయోగిస్తారు, ఎందుకంటే నాయకులకు శిక్షణనిచ్చేటప్పుడు యేసు ఈ పద్ధతిని ఉపయోగించారు. మనం ఆయనను అనుకరించాలని కోరుకుంటున్నాం.”*

# ప్రణాళిక

*“ప్రపంచాన్ని చేరుకునేందుకు యేసు వ్యూహాన్ని అర్థం చేసుకోవడం ఈ పాఠంలో మన లక్ష్యం, కాబట్టి మనం ఆయనను అనుసరిద్దాం”*

## చర్చిని ఎవరు నిర్మిస్తారు?

—మత్తయి 16:18—
నీవు పేతురువని నేను చెబుతున్నా. (అంటే బండ అని అర్థం) ఈ బండ మీద నేను నా సంఘాన్ని నిర్మిస్తాను. మృత్యులోకపు ఏ శక్తులూ సంఘాన్ని ఓడించలేవు.(NLT)

*“యేసే తన చర్చిని నిర్మించుకుంటాడు”*


## ఎవరు చర్చిని నిర్మిస్తారన్నది ఎందుకు ముఖ్యం?

—కీర్తనలు 127:1—
ఇల్లు కట్టేవాడు యెహోవా కాకపోయినట్లయితే కట్టేవాడు తన పనిని వ్యర్థంగా చేస్తున్నట్లు. పట్టణాన్ని కాపలా కాసేవాడు యెహోవా కాకపోతే కాపలా వాళ్లు వారి సమయం వృధా చేసికొంటున్నట్టే. (HCSB)

*"యేసు చర్చిని నిర్మించకపోయినట్టయితే, మనం చేసే పని నిరర్థకమైపోతుంది. భూమిపై తాను పరిచర్య చేసే సమయంలో, చర్చి చరిత్ర పొడవునా, ఇదే వ్యూహాన్ని అనుసరించి తన చర్చిని యేసు ఎల్లప్పుడూ నిర్మించారు. మనం ఆయన వ్యూహాన్ని నేర్చుకోవాలి, కాబట్టి మనం ఆయనను అనుసరించాలి"*

## యేసు తన చర్చిని ఎలా నిర్మించుకుంటాడు?

- ప్రపంచాన్ని చేరేందుకు యేసు వ్యుహాన్ని మీరు పంచుకునేటప్పుడు, భాగాలు భాగాలుగా, ఒక రేఖాచిత్రాన్ని క్రింద గీయండి.



# దేవునిలో బలంగా వర్ధిల్లడం

—లూకా 2:52—
యేసు జ్ఞానంలో, బలంలో, అభివృద్ధి చెందుతూ పెరగసాగాడు. దేవుని మెప్పు, ప్రజల మెప్పు సంపాదించాడు. (CEV)

—లూకా 4:14—
(తన ప్రలోభం తరవాత) యేసు పవిత్రాత్మ శక్తితో గలిలయకు తిరిగి వచ్చాడు. ఆయన్ని గురించి ఆ చుట్టూ ఉన్న ప్రాంతాల్లోని ప్రజలకు తెలిసింది. (NASB)

*"యేసు వ్యూహంలో మొదటి ఉపాయం 'దేవునిలో బలంగా వర్ధిల్లడం'. దేవునితో స్వచ్ఛమైన, సన్నిహితమైన సంబంధంపై ఆధ్యాత్మిక నాయకత్వం ఆధారపడి వుంటుంది. మన విషయానికి వస్తే, బలంగా వుండండి, మనం యేసులో తప్పనిసరిగా కట్టుబడివుండాలి."*

దేవునిలో బలంగా వర్ధిల్లడం
చేతులు పైకెత్తి, ఒక బలవంతుడైన వ్యక్తిలా నటించండి.

*మనం యేసులో కట్టుబడివున్నందున, మనం ప్రార్థన చేస్తాం, ఆయన ఆజ్ఞలను అనుసరిస్తాం, పరిశుద్ధాత్మలో నడుస్తాం, యేసు ఎక్కడ పనిచేస్తారో అక్కడ ఆయనతో కలుస్తాం"*

- "ప్రార్థన", "ఆజ్ఞ పాటించడం", "నడవడం" అనే వాటిని యేసు శిక్షణను అనుసరించడంలోని భాగం 1: అభ్యుదయ శిష్యులను తయారు చేయడంలోగల చేతి కదలికలతో సమీక్షించండి:

*"యేసులో ఎలా కట్టుబడి వుండాలనేది ఈ పాఠాలు మనకు శిక్షణ నిస్తాయి. ఆయనలో కట్టుబడి వుండేలా ఇతరులకు శిక్షణనివ్వడానికి కూడా ఇవి మనకు సాయపడతాయి. దేవునిలో బలంగా వర్ధిల్లడంలో భాగం ఆయన ఆజ్ఞలకు కట్టుబడివుండడం. యేసు వ్యూహంలో మిగిలినది మనం వెంటనే, అన్ని కాలాల్లోను,*

*ప్రేమపూరితమైన హృదయంనుంచి కట్టుబడివుండాల్సిన ఆజ్ఞలతో కూడి వుంటుంది."*

## సువార్తను పంచుకోవడం

—మార్క్ 1:14,15—
తరవాత, యోహాను చెరసాలలోవేయబడ్డాక, యేసు గలిలయకు వెళ్ళి, అక్కడ దేవుని సువార్తను ప్రకటించాడు. ఆయన, "దేవుడు చెప్పిన సమయం ఆసన్నమయింది." అని ప్రకటించాడు. "దేవుని రాజ్యం వస్తుంది. ఆ సమయం దగ్గరకు వచ్చింది. మారుమనస్సు పొంది సువార్తను విశ్వసించండి" అని ప్రకటించాడు (NLT)

*"ప్రార్థనద్వారా, పరిశుద్ధాత్మలో నడవడంద్వారా మనం దేవునిలో బలంగా వర్థిల్లగలం. దేవునిలో మనం బలంగా వర్థిల్లడానికి మరో మార్గం యేసు ఆజ్ఞలకు కట్టుబడడం. యేసు ఎక్కడ పనిచేస్తున్నారో, సువార్తను పంచుతున్నారో అక్కడ అతనితో ఆయన ఆజ్ఞలు మనను చేర్చుతాయి."*

సువార్తను పంచుకోవడం
మీ కుడిచేతిని మీరు విత్తనాలు చల్లుతున్నట్టుగా కదల్చండి.

*"తాము ఇతరులతో సువార్తను పంచుకుంటున్నప్పుడు తమను మంచి ప్రారంభ ప్రదేశానికి దేవుడు ఎలా కాపాడాడనే దాని గురించి ఒక సాక్ష్యాన్ని చాలామంది వ్యక్తులు పంచుకుంటారు. ప్రజలు ఆసక్తిగా విని, మన కథను వినడాన్ని ఆనందిస్తారు. మన సాక్ష్యాన్ని పంచుకోవడమనేది పరిశుద్ధాత్మ ఎలా పనిచేస్తుందో, మనం ఆయనను ఎలా చేరగలమో మనం కూడా చూసేలా చేస్తుంది.*

*దేవుడు ఎక్కడ పనిచేస్తున్నారో మనం తెలుసుకున్నప్పుడు, మనం సరళమైన సువార్తను పంచుకోగలం. సువార్త విత్తనాన్ని*

*నాటేలా చూడండి. గుర్తుంచుకోండి: విత్తనం లేకుంటే, ఫలసాయం కూడా లేదు!"*

- "వెళ్ళడం", "పంచుకోవడం", "విత్తనాలు చల్లడం" అనే వాటిని యేసు శిక్షణను అనుసరించడంలోని భాగం 1: అభ్యుదయ శిష్యులను తయారు చేయడంలోగల చేతి కదలికలతో సమీక్షించండి:

*"ఈ విషయంలో సైతాన్ ఉచ్చుల్లోని ఒకదానిలో పడకండి. తాము సువార్తను పంచడానికి ముందు భగవంతునిలో బలంగా వుండాల్సిన అవసరం వుందని చాలామంది విశ్వాసులు పొరపాటుగా ఆలోచిస్తారు. వాస్తవం దానికి వ్యతిరేకమన్నది వారు తెలుసుకోలేరు. మనం యేసు ఆజ్ఞలను పాటించిన తర్వాత బలంగా తయారవుతాం తప్ప, ముందుగా కాదు. సువార్తను పంచుకోవడంద్వారా యేసు ఆజ్ఞలను పాటించాలి, అప్పుడే మీ విశ్వాసంలో మీరు బలంగా వర్ధిల్లుతారు. మీరు "తగినంత బలంగా" భావించేవరకూ మీరు వేచి వున్నట్టయితే, మీరు మీ విశ్వాసాన్ని ఎన్నడూ పంచుకోలేరు."*

## శిష్యులను తయారుచేయడం

> —మత్తయి 4:19—
> యేసు వాళ్ళతో, "నన్ను అనుసరించండి! మీరు మనుష్యుల్ని పట్టుకొనేటట్లు చేస్తాను" అని అన్నాడు.

*"మనం యేసుకు కట్టుబడివున్నందున, సువార్తను పంచుకునేందుకు ఆయన ఆజ్ఞలను పాటిస్తే, ప్రజలు స్పందిస్తారు, విశ్వాసులుగా వర్ధిల్లాలని కోరుకుంటారు."*

👋 శిష్యులను తయారు చేయడం

చేతులను హృదయంపై వుంచండి, తర్వాత ఆరాధనలో పైకెత్తండి. చేతులు నడుముపై వుంచండి, తర్వాత ఒక సంప్రదాయికమైన ప్రార్థనా భంగిమలో పైకెత్తండి. చేతులను మెదడువైపు చూపించండి, తర్వాత, మీరు ఒక పుస్తకాన్ని చదువుతున్న మాదిరిగా కిందికి దించండి. చేతులను ఒక బలవంతుడైన వ్యక్తి మాదిరిగా పైకెత్తండి, తర్వాత మీరు విత్తనాలు చల్లుతున్నప్పటిలా తడుస్తున్నట్టు కదల్చండి.

*"దేవుడిని ప్రేమించడం, ప్రజలను ప్రేమించడం పాటించాల్సిన అతి ముఖ్యమైన ఆజ్ఞ. దీన్ని ఆచరణీయ మార్గాల్లో ఎలా చేయాలనేది యేసును కొత్తగా అనుసరించేవారికి మనం చూపాలి. ప్రార్థించడం, యేసు ఆజ్ఞలను పాటించడం, పరిశుద్ధాత్మలోకి నడవడం, యేసు పనిచేసే చోటికి వెళ్లడం, వారి సాక్ష్యాన్ని పంచుకోవడం, సరళమైన సువార్తను పంచుకోవడం ఎలా అనేది కూడా వారికి మనం బోధించాలి, దీనివల్ల వారు కూడా దేవునిలో బలంగా రూపొందుతారు."*

- "ప్రేమ" అనే పాఠాన్ని యేసు శిక్షణను అనుసరించడంలోని భాగం 1:అభ్యుదయ శిష్యులను తయారు చేయడంలోగల చేతి కదలికలతో సమీక్షించండి:

## బృందాలను, చర్చిలను ప్రారంభించడం

—మత్తయి 16:18—
నీవు పేతురువని నేను చెబుతున్నా. ఈ బండ మీద నేను నా సంఘాన్ని నిర్మిస్తాను. మృత్యులోకపు శక్తులు సంఘాన్ని ఓడించలేవు.

*"మనం యేసుకి కట్టుబడినదున, ఆయన ఆజ్ఞలు పాటిస్తున్నందున, మనం సువార్తను పంచుకొని, శిష్యులను తయారు చేయాలి. తర్వాత, మనం యేసు ఉదాహరణను అనుసరించి, ఆరాధన, ప్రార్థన, అధ్యయనం, పరిచర్య కలిసి చేసే బృందాలను ప్రారంభించాలి. తన చర్చిని పటిష్టపరచుకునేందుకు,*

*తన కీర్తికోసం కొత్త చర్చిలను ప్రారంభించేలా చర్చిలకు సాయపడడంకోసం ప్రపంచ వ్యాప్తంగా ఈ రకమైన బృందాలను యేసు ప్రారంభించారు."*

బృందాలను, చర్చిలను ప్రారంభించడం మీ చుట్టూ చేరమని ప్రజలను అడుగుతున్న మాదిరిగా, "లోపలికి సమీకరించే" కదలికను చేతులతో చూపాలి.

## నాయకుల అభివృద్ధి

—మత్తయి 10:5-8—
"ఆ పన్నెండుగురిని ప్రజల వద్దకు పంపుతూ వారికి యేసు ఈ విధంగా ఉపదేశించాడు: "యూదులు కాని వాళ్ళ దగ్గరకు గాని, సమరయ దేశంలోని పట్టణాలలోకి గాని వెళ్ళకండి. దానికి మారుగా ఇజ్రాయేలు ప్రజల వద్దకు వెళ్ళండి. వారు తప్పిపోయిన గొర్రెలవలె ఉన్నారు. అక్కడికి వెళ్ళినప్పుడు, దేవుని రాజ్యం దగ్గరలోనే ఉందని ప్రకటించండి. జబ్బుతో ఉన్న వాళ్ళకు నయం చెయ్యండి. చనిపోయినవారిని లేపండి, కుష్టు రోగులని శుభ్రం చేయండి. దయ్యాలను వదిలించండి. మీకు ఉచితంగా లభించింది ఉచితంగా యివ్వండి"

*"మనం యేసులో కట్టుబడివున్నందున, ఆయన ఆజ్ఞలను పాటించడం ద్వారా ఆయనకు మన ప్రేమను చూపాలి. మనం సువార్తను పంచాలి, దీనివల్ల తప్పిపోయిన వ్యక్తులు తిరిగి భగవంతుని కుటుంబంలోకి వస్తారు. దేవుడిని, ప్రజలను ప్రేమించేవారిని మనం శిష్యులుగా చేయాలి. ఆరాధన, ప్రార్థన, అధ్యనం, పరిచర్య కలిసిచేసే బృందాలు మం ప్రారంభించాలి. ఎక్కువమంది నాయకులకోసం ఎక్కువ బృందాలను ఏర్పరచాల్సిన అవసరం వుంది. 222 సూత్రం 2 తిమోతి 2: ను అనుసరించి, ఎవరు నాయకులకు శిక్షణనిస్తారో, ఎవరు ఎక్కువమంది నాయకులకు శిక్షణనిస్తారో అలాంటి నాయకులకు మనం శిక్షణనివ్వాలి."*

నాయకులను అభివృద్ధి చేయడం
సావధానంగా నిలబడి, ఒక సైనికునిలా వందనం చేయాలి.

- "హెచ్చవేయడం" అనే పాఠాన్ని యేసు శిక్షణను అనుసరించడంలోని భాగం 1:అభ్యుదయ శిష్యులను తయారు చేయడంలోగల చేతి కదలికలతో సమీక్షించండి:

*"యేసు వ్యూహంలోని ఒక సాధారణమైన అపార్థాన్ని దయచేసి నివారించండి. చాలామంది విశ్వాసులు ఈ ఆజ్ఞలను క్రమబద్ధంగా అనుసరించేందుకు ప్రయత్నిస్తారు. మొదట, మనం మత ప్రచారాన్ని చేస్తామని; తర్వాత, మనం శిష్యులను తయారు చేస్తామని, ఇలా వారు ఆలోచిస్తారు. అయితే, ప్రతి అమరికలోను అన్ని ఆజ్ఞలను పాటించడాన్ని యేసు మనకు చూపారు. ఉదాహరణకు, మనం సువార్తను పంచేటప్పుడు, యేసును ఎలా అనుసరించాలనే విషయమై ఒక వ్యక్తికి మనం అప్పటికే శిక్షణనిస్తాం. మనం శిష్యులను తయారు చేసేటప్పుడు, అప్పటికే వున్న ఒక బృందాన్ని కనుగొనడంలో లేదా ఒక కొత్తదాన్ని ప్రారంభించడంలో కొత్త విశ్వాసులకు మనం సాయపడతాం. ప్రారంభంనుంచి, ఉద్వేగంగల, ఆధ్యాత్మిక నాయకుని అలవాట్లను మనం ప్రదర్శిస్తాం."*

*యేసు తన చర్చిని ఎలా నిర్మించుకున్నారనేది ఈ అయిదు-భాగాల వ్యూహం వివరిస్తుంది. తొలి చర్చిలో యేసు వ్యూహాన్ని శిష్యులు అనుకరించారు. పౌలు ఈ వ్యూహాన్ని జెండిల్స్ లోని తన కార్యక్రమంలో అనుకరించాడు. చర్చి చరిత్ర పొడవునా విజయవంతమైన ఆధ్యాత్మిక నాయకులందరూ ఇదే చేశారు. ప్రపంచాన్ని చేరేందుకు యేసు అనుసరించిన వ్యూహంలో నాయకులు చేరినప్పుడు, మొత్తం దేశాలను విశేషమైన మార్గాల్లో దేవుడు ఆశీర్వదించాడు. మనం యేసు వ్యూహాన్ని అనుసరించినట్టయితే, ఈ దేశంలో దేవుని ప్రభావాన్ని చూడగలం!"*

## జ్ఞాపక వాక్యం

—1. కొరంథీయులకు 11:1—
నేను క్రీస్తును అనుసరించిన విధంగా, మీరు నన్ను అనుసరించండి. (NAS)

- ప్రతిఒక్కరూ నిలబడి, ఈ జ్ఞాపక వాక్యాన్ని పదిసార్లు కలిసి చెప్పాలి. మొదటి ఆరుసార్లు, నేర్చుకునేవారు తమ పరిశుద్ధ గ్రంథాన్ని లేదా విద్యార్థి నోట్సును ఉపయోగించవచ్చు. చివరి నాలుగుసార్లు, వారు తమ జ్ఞాపకంనుంచి వాక్యం చెప్పాలి. ఈ పద్యాన్ని వారు ఉదహరించిన ప్రతిసారీ ముందుగా వారు ఈ వాక్యం చెప్పి, పూర్తయ్యాక కూర్చోవాలి.
- ఈ క్రమాన్ని అనుసరించడం "సాధన" తరగతిలో ఏ జట్టు పాఠాన్ని పూర్తి చేసిందో శిక్షకులు తెలుసుకునేందుకు దోహదపడుతుంది..

# సాధన

*"ఇప్పుడు, ప్రపంచాన్ని చేరడంలో యేసు వ్యూహం గురించి మనం ఏం తెలుసుకున్నా మనేది సాధన చేద్దాం. ఒకరితో ఒకరు వ్యూహాన్ని పంచుకునేందుకు మనం వంతులు తీసుకుందాం. తర్వాత, ఇతరులకు బోధించడంలో మనం ఆత్మవిశ్వాసాన్ని పొందుతాం."*

- జోడీలుగా విడిపోవాలని నాయకులను కోరాలి.

*"ఒక కాగితం తీసుకోండి. దాన్ని సగానికి మడత పెట్టండి. ఇప్పుడు, నేను మీకు చూపిస్తున్నట్టుగా దాన్ని సగానికి మడత పెట్టండి. మీరు కాగితం మడత విప్పినప్పుడు యేసు వ్యూహం బొమ్మను గీసేందుకు నాలుగు భాగాలను ఇది మీకు ఇస్తుంది."*

- యేసు వ్యూహం చిత్రాన్ని గీయడం సాధన చేయాలని, దాన్ని ఒకరికొకరు వివరించుకోవాలని నాయకులను కోరండి. ఇద్దరు నాయకులు ఒకే సమయంలో వ్యూహం చిత్రాన్ని గీయాలి. దానిద్వారా ఒక వ్యక్తి మాత్రమే

వివరణను పంచుకోవాలి. వారు చిత్రాన్ని గీసేటప్పుడు అభ్యుదయ శిష్యుల తయారీలోని పాఠాలను నాయకులు సమీక్షించాల్సిన అవసరం లేదు.

- యేసు వ్యూహం చిత్రాన్ని జోడీలోని మొదటి వ్యక్తి గీసి, వివరించడాన్ని పూర్తి చేశాక, రెండో వ్యక్తి కూడా అలాగే చేయాలి. ఇద్దరు భాగస్వాములు రెండోసారి ఒక కొత్త బొమ్మ గీయాలి. తర్వాత భాగస్వాములు లేచి నిలబడి, జ్ఞాపక వాక్యాన్ని 10 సార్లు కలిసి చెప్పాలి, మీరు ముందుగా నేర్చుకున్న క్రమాన్ని అనుసరించాలి.

*"మీరు చిత్రాన్ని రెండుసార్లు గీయడం పూర్తి చేశాక, మీ మొదటి భాగస్వామితో కలిసి జ్ఞాపక వాక్యాన్ని పదిసార్లు చెప్పాలి, మరో భాగస్వామిని గుర్తించి, వారితో ఈ పాఠాన్ని ఇదే మార్గంలో సాధన చేయాలి.*

*రెండో భాగస్వామితో మీరు సాధనను పూర్తిచేశాక, మరో భాగస్వామిని గుర్తించాలి."*

*"ప్రపంచాన్ని చేరేందుకు యేసు వ్యూహాన్ని నలుగురు వేర్వేరు వ్యక్తులతో కలిసి బొమ్మలు గీసి, వివరించడాన్ని సాధన చేసేంతవరకూ ఇలా చేయాలి."*

*(నాయకులు ఈ కార్యక్రమం పూర్తిచేశాక, యేసు వ్యూహంలోని మొత్తం ఎనిమిది చిత్రాలతో, తమ కాగితం ముందువైపు, వెనుకవైపు నింపాలి.)*

# ముగింపు

## "నన్ను అనుసరించండి" అని యేసు చెప్పెను

–మత్తయ 9:9–
యేసు అక్కడి నుండి బయలుదేరి వెళ్తుండగా, మత్తయి అనేవాడు కూర్చొని పన్నులు వసూలు చేస్తూ ఉండటం

చూసాడు. యేసు అతనితో, "నన్ను అనుసరించు!" అని అన్నాడు. మత్తయి లేచి ఆయన్ని అనుసరించాడు.

*"యేసు కాలంలో పన్ను వసూలుదారులు అతి నీచమైన వ్యక్తుల్లో కొందరు. వీరెవ్వరినీ విశ్వసించలేనందున, పన్ను వసూలుదారుడైన కారణంగా మత్తయిని యేసు పిలిచారు.*

*మత్తయిని యేసు పిలవడమనేది ఆయన గతంకన్నా ప్రస్తుతాన్ని ఎక్కువ పట్టించుకుంటారని మనకు తెలియజేస్తుంది. మీరు చాలా ఎక్కువ పాపాలు చేశారు కనుక దేవుడు మీ జీవితంలో పనిచేయడని మీరు ఆలోచించవచ్చు. గతంలో మీరు చేసిన వ్యాఖ్యలపట్ల మీరు సిగ్గుగా భావించవచ్చు. శుభవార్తఏమిటంటే, ఈరోజు యేసును అనుసరించడాన్ని ఎన్నుకున్న వారినెవరినైనా దేవుడు ఉపయోగించుకుంటాడు. కట్టుబడి, పాటించేందుకు సంసిద్ధులైన వ్యక్తులకోసం దేవుడు వెతుకుతాడు.*

*మనం ఒకరిని అనుసరించినప్పుడు, అతన్ని లేదా ఆమెను అనుసరిస్తాం. ఒక వాణిజ్యాన్ని నేర్చుకునేటప్పుడు తన యజమానిని శిక్షణార్థి అనుకరిస్తాడు. విద్యార్థులు తమ అధ్యాపకుల్లా తయారవుతారు. ప్రతిఒక్కరూ వేరొకరిని అనుకరిస్తారు. మనం అనుకలించే వ్యక్తిలా మనం తయారవుతాం.*

*యేసును ఎలా అనుకరించాలో నాయకులకు చూపించడం యేసును అనుసరించే శిక్షణ ఉద్దేశం. మనం ఎంత ఎక్కువగా ఆయనను అనుకరిస్తే అంత ఎక్కువ ఆయనలా మనం తయారవుతామని మనం విశ్వసించాలి. కనుక ఈ శిక్షణలో మనం నాయకత్వ ప్రశ్నలు అడుగుతాం, బైబిల్ ని అధ్యయనం చేస్తాం, యేసు ఇతరులకు ఎలా నాయకత్వం వహించారో కనుగొంటాం, ఆయనను అనుసరించడాన్ని సాధన చేస్తాం."*

- ప్రపంచాన్ని చేరేందుకు యేసు అనుసరించిన వ్యూహాన్ని అనుసరించేందుకు దీవెనకోసం, అంకితభావంకోసం ఒక ప్రార్థనతో పాఠాన్ని ముగించాల్సిందిగా బృందంలోని ఒక గౌరవనీయుడైన నాయకుడిని అడగాలి.

# 2

# యేసులా శిక్షణనివ్వడం

చర్చిలను లేదా బృందాలను పెంచడానికి ఎక్కువమంది నాయకులు అవసరం కావడం ఒక సాధారణ సమస్య. మనం అనుసరించేందుకు సరళమైన ప్రక్రియ మనవద్ద లేకపోవడంవల్ల నాయకులకు శిక్షణనిచ్చే ప్రయత్నాలు తరచూ అసంపూర్ణమవుతాయి. నాయకులకు యేసు ఎలా శిక్షణనిచ్చారనేది వివరించడం ఈ పాఠం లక్ష్యం, దీనివల్ల మనం ఆయనను అనుకరించగలుగుతాం.

వారి కార్యం సాధించిన ప్రగతి గురించి వారిని అడిగి, వారు ఏవైనా సమస్యలు ఎదుర్కొన్న ఏవైనా సమస్యలను చర్చించడంద్వారా నాయకులకు యేసు శిక్షణనిచ్చారు. వారికోసం ఆయన ప్రార్థన కూడా చేసి, తదుపరి కార్యానికి ప్రణాళికలు రూపొందించడంలో వారికి సాయపడేవారు. వారి భవిష్యత్ పరిచర్యలలో వారికి అవసరమైన నైపుణ్యాలను సాధన చేయడం వారి శిక్షణలో ఒక ముఖ్యమైన భాగం. పాఠం 2లో, తమ బృందానికి, అలాగే ప్రపంచాన్ని చేరుకోవడంలో యేసు వ్యూహానికి ఈ నాయకత్వ శిక్షణ ప్రక్రియను నాయకులు వర్తింపజేస్తారు. చివరిగా, శిక్షణను సమన్వయం చేయడంలో, తాము శిక్షణనిచ్చే

నాయకులకోసం ప్రార్థించడంలో సహాయపడే ఒక "శిక్షణా వృక్షా"న్ని నాయకులు అభివృద్ధి చేసుకోవాలి.

# స్తోత్రం

- రెండు ఆరాధనా గీతాలను కలిసి పాడాలి. ఈ తరగతికోసం ప్రార్థించాలని ఒక నాయకుడిని కోరాలి.

# పురోగతి

- అతని లేదా ఆమె బృందాన్ని దేవుడు ఎలా ఆశీర్వదించాడో ఒక క్లుప్తమైన సాక్ష్యాన్ని (మూడు నిమిషాలు) పంచుకోవాల్సిందిగా శిక్షణలోవున్న మరో నాయకుడిని అడగాలి. ఆ నాయకుడు సాక్ష్యాన్ని పంచుకున్నాక, అతని లేదా ఆమెకోసం ప్రార్థించాల్సిందిగా బృందాన్ని కోరాలి.

# సమస్య

*"మరింతమంది నాయకులు తమకు అవసరమని చర్చిలు, బృందాలు గుర్తిస్తాయి, కాని చాలా సమయాల్లో కొత్తవారికి శిక్షణను ఎలా ఇవ్వాలో వాటికి తెలియదు. ప్రస్తుత నాయకులు వారి సమయం ముగిసేవరకూ ఎక్కువ బాధ్యతను, పనులను తీసుకుంటున్నారు. నాయకులు చివరికి విడిచిపెట్టేదాకా కొద్ది కొద్ది వాటితో ఇంకా, ఇంకా చేయాలంటూ వారిని అనుసరించేవారు అడుగుతున్నారు. ప్రతి సంస్కృతిలోను, దేశంలోను చర్చిలు, బృందాలు ఈ సమస్యను నిరంతరం ఎదుర్కొంటున్నాయి."*

# ప్రణాళిక

*"ఉద్రేకంగల, ఆధ్యాత్మిక నాయకులకు శిక్షణనివ్వడాన్ని మనం నేర్చుకోవాలి. నాయకులకు యేసు ఎలా శిక్షణనిచ్చారనేది*

*చూపడం ఈ పాఠం లక్ష్యం, దీనివల్ల మనం ఆయనను అనుకరించగలుగుతాం."*

## సమీక్ష

**స్వాగతం**

చర్చిని ఎవరు నిర్మిస్తారు?
అది ఎందుకు ముఖ్యమైనది?
యేసు తన చర్చిని ఏ విధంగా నిర్మించుకుంటాడు?
దేవుని బలంగా విశ్వసించండి
సువార్తని పంచుకోండి
శిష్యుల్ని తయారు చేయండి
బృందాలని, చర్చిలను ప్రారంభించండి
నాయకులని అభివృద్ధి చేయండి

*–1 కొరింథీయులకు 11:1–నేను క్రీస్తును అనుసరించిన విధంగా, మీరు నన్ను అనుసరించండి. (NAS)*

## నాయకులకు యేసు ఎలా శిక్షణ ఇచ్చారు?

–లూకా 10:17–
ఆ డెబ్బది రెండు మంది శిష్యులు ఆనందంతో తిరిగి వచ్చి, "ప్రభూ! మీ పేరు చెప్పగానే దయ్యాలు కూడా మా మాటలకు లోబడ్డాయి" అని అన్నారు. (NLT)

## పురోగతి

*"తమ కార్యంనుంచి తిరిగి వచ్చిన శిష్యులు తాము సాధించిన ప్రగతి గురించి యేసుకు నివేదించారు. అదే మార్గంలో, మనకు శిక్షణనిచ్చే నాయకులతో మనం మాట్లాడదాం. వారి కుటుంబం ఎలా చేస్తోంది, వారి పరిచర్య సాధించిన పురోగతి ఏమిటి అనే వాటిపై వ్యక్తిగతమైన ఆసక్తిని మనం చూపుదాం."*

పురోగతి
చేతులను ఒకదానితో ఒకటి చుట్టి, పైకి కదపండి.

—మత్తయి 17:19—
శిష్యులు ఆ తర్వాత యేసు దగ్గరకు ప్రత్యేకంగా వచ్చి, “మేమెందుకు దాన్ని వెళ్ళగొట్టలేక పోయాము?” అని అడిగారు. (NLT)

## సమస్యలు

*“తమ పరిచర్యలో సమస్యలను శిష్యులు ఎదుర్కొని, తాము ఎందుకు విఫలమయ్యామో అర్థం చేసుకునేందుకు తమకు సాయపడాల్సిందిగా యేసును కోరారు. అదే విధంగా, వారు ఎదుర్కొన్న సమస్యలను పంచుకోవాల్సిందిగా నాయకులను మనం అడుగుదాం, దీనివల్ల పరిష్కారాలకోసం దేవుడు దగ్గరగా వుండాలని మనం కోరవచ్చు.”*

సమస్యలు
రెండు చేతులతో తలపట్టుకుని, జుత్తు పీక్కున్నట్టు నటించండి.

—లూకా 10:1—
ఆ తర్వాత యేసు మరొక డెబ్బది రెండు మంది శిష్యులను నియమించాడు. వాళ్ళను జతలు జతలుగా తాను వెళ్ళబోయే ప్రతి గ్రామానికి, పల్లెకు తన కంటే ముందు పంపాడు

## ప్రణాళికలు

*"తమ కార్యాన్ని అనుసరించేందుకు సరళమైన, ఆధ్యాత్మికమైన, వ్యూహాత్మకమైన ప్రణాళికలను శిష్యులకు యేసు ఇచ్చారు. అదే విధంగా, సరళంగా, దేవుడిమీద ఆధారపడి, వారు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించగలిగే, వారి "తదుపరి ఉపాయం"కోసం, ప్రణాళిక రూపొందించుకునేందుకు నాయకులకు మనం సాయపడదాం."*

ప్రణాళికలు
మీ ఎడమచేతిని ఒక కాగితంలా పరచి, కుడిచేత్తో దానిపైన "రాయండి."

—యోహాను 4:1-2—
యేసు యోహాను కన్నా ఎక్కువ మందిని శిష్యులుగా చేసుకుంటున్నాడని, అతని కన్నా ఎక్కువ మందికి బాప్తిస్మము నిస్తున్నాడని పరిసయ్యులు విన్నారు. ( నిజానికి, బాప్తిస్మము నిచ్చింది యేసు కాదు. ఆయన శిష్యులు.) (NLT)

## సాధన

*"కొత్త విశ్వాసులకు మతదీక్షను ఇచ్చింది యేసు కాదని, శిష్యులని కనుగొనడం చాలామంది నాయకులను విస్మయానికి గురిచేసింది. ఇలాంటి చాలా సందర్భాల్లో, తాను స్వర్గానికి తిరిగి వెళ్ళాక, వారు చేయాల్సిన ఇలాంటి చర్యలను సాధన చేసేందుకు శిష్యులను యేసు అనుమతించారు. అదే విధంగా, వారు తమ పరిచర్యల్లోకి తిరిగి వెళ్ళినప్పుడు, వారికి అవసరమయ్యే నైపుణ్యాలను సాధన చేసే అవకాశాన్ని మనం నాయకులకు ఇద్దాం. సాధనకు, పొరపాట్లు చేసేందుకు, ఆత్మవిశ్వాసం సాధించేందుకు 'సురక్షితమైన ప్రదేశాన్ని' వారికి మనం ఇద్దాం."*

సాధన
మీరు బరువులు ఎత్తుతున్నట్టుగా చేతులను పైకి, కిందికి కదపండి.

—లూకా 22:31-32—
"సీమోనూ! సీమోనూ! నేను చెప్పేది వినండి, రైతులు పొల్లు గోధుమలు వేరుచేయడానికి రైతులు చేసినట్టు మీలో ప్రతి ఒక్కరిని చెరిగి పరీక్షించటానికి సైతాను అనుమతి పొందాడు. కాని సీమోనూ! నీలో ఉన్న విశ్వాసం సన్నగిల్లరాదని నేను ప్రార్థించాను. నీ విశ్వాసం మళ్ళీ బలపడి తిరిగి నావద్దకు వచ్చినప్పుడు నీ సోదరుల విశ్వాసాన్ని గట్టిపరుచు" (CEV)

## ప్రార్థన

*"పేతురు పొరపాట్లు చేస్తాడని, బయటికివెళ్ళేందుకు ప్రలోభాన్ని ఎదుర్కొంటాడని యేసుకు అప్పటికే తెలుసు. దేవునితో మనం నడవడానికి కావలసిన శక్తికి, పట్టుదలకు ప్రార్థన కీలకమైనది కూడా యేసుకు తెలుసు. మనం నాయకత్వం వహించడం మనం వారికి ఇవ్వగలిగే అతి ముఖ్యమైన మద్దతు, కనుక వారికోసం ప్రార్థించండి."*

ప్రార్థన
సంప్రదాయికమైన "ప్రార్థించే చేతులు" భంగిమను మీ ముఖానికి దగ్గరగా వుంచండి.

## జ్ఞాపక వాక్యం

—లూకా 6:40—
మరొక విశ్రాంతి రోజు యేసు సమాజ మందిరానికి వెళ్ళి బోధిస్తూ ఉన్నాడు. అక్కడ కుడి చేయి పడిపోయిన వాడొకడున్నాడు. (HCSB)

- ప్రతిఒక్కరూ నిలబడి, ఈ జ్ఞాపక వాక్యాన్ని పదిసార్లు కలిసి చెప్పాలి. మొదటి ఆరుసార్లు, నేర్చుకునేవారు తమ పరిశుద్ధ గ్రంథాన్ని లేదా విద్యార్థి నోట్సును ఉపయోగించవచ్చు. చివరి నాలుగుసార్లు, వారు తమ జ్ఞాపకంనుంచి వాక్యం చెప్పాలి. ప్రతిఒక్కరూ వాక్యాన్ని చెప్పే ప్రతిసారీ దానికి సంబంధించిన రిఫరెన్స్ చెప్పాలి. నాయకులు పూర్తిచేశాక వారిని కూర్చోమని చెప్పాలి.
- ఈ క్రమాన్ని అనుసరించడం "సాధన" తరగతిలో ఏ జట్టు పాఠాన్ని పూర్తి చేసిందో శిక్షకులు తెలుసుకునేందుకు దోహదపడుతుంది.

# సాధన

- నలుగురేసిచొప్పున నాయకులని బృందాలుగా విభజించండి.
- శిక్షణ ప్రక్రియలో అంచెలంచెలుగా నాయకులు నడవాలి, తరగతుల్లో ప్రతిదాని తర్వాత చర్చించేందుకు వారికి 7-8 నిమిషాలు ఇవ్వాలి.

## సమీక్ష

*"ప్రపంచాన్ని చేరుకునేందుకు యేసు వ్యూహంలోని ఐదు భాగాలు ఏమిటి?"*

- నాయకులు బదులు చెబుతుంటే తెల్ల బోర్డు మీద రేఖాచిత్రాన్ని గీయండి.

## పురోగతి

*"ప్రపంచాన్ని చేరేందుకు యేసు వ్యూహంలోని ఏ భాగాన్ని చేరవేయడం మీ బృందానికి అతి కష్టమైనది?"*

## సమస్యలు

*"ప్రపంచాన్ని చేరేందుకు యేసు వ్యూహాన్ని అనుసరించడంలో మీ బృందం ఎదుర్కొనే సమస్యలను పంచుకోండి. ప్రపంచాన్ని చేరేందుకు యేసు వ్యూహంలోని ఏ భాగాన్ని చేరవేయడం మీ బృందానికి అతి కష్టమైనది?"*

## ప్రణాళికలు

*"ప్రపంచాన్ని చేరేందుకు యేసును అనుసరించే వ్యూహంలో అత్యంత సమర్థవంతంగా వారికి సాయపడేందుకు వచ్చే 30 రోజుల్లో చేయడానికి మీ బృందాన్ని మీరు నడిపించే ఒక పనిని పంచుకోండి."*

- ప్రతి ఒక్కరూ తమ భాగస్వాముల ప్రణాళికలను నమోదు చేయాలి, దీనివల్ల వారికోసం తర్వాత ప్రార్థన చేయవచ్చు.

## సాధన

*"మీ బృందంలో ఒక నాయకునిగా మీరు మెరుగుపడడానికి సాయపడేందుకు వచ్చే 30 రోజుల్లో మీరు వ్యక్తిగతంగా సాధన చేసే ఒక నైపుణ్యాన్ని పంచుకోండి."*

- ప్రతిఒక్కరూ తమ భాగస్వామి సాధన చేసే అంశాన్ని నమోదు చేయాలి, దీనివల్ల వారికోసం తర్వాత ప్రార్థన చేయవచ్చు.

- తాము సాధనచేసే నైపుణ్యాన్ని ప్రతి వ్యక్తి పంచుకున్నాక, బృందంలోని సభ్యులు లేచి నిలబడి, జ్ఞాపక వాక్యాన్ని పదిసార్లు కలిసి చెప్పాలి.

## ప్రార్థన

*"మీ చిన్న బృందంలో, ప్రతిఒక్కరి ప్రణాళికలకోసం, వచ్చే 30 రోజుల్లో ఒక నాయకునిగా రుజువు చేసుకునేందుకు మీరు సాధన చేసే నైపుణ్యంకోసం ప్రార్థన చేసేందుకు సమయం కేటాయించండి."*


# ముగింపు

## శిక్షణా వృక్షం

*"నాయకులుగా రూపొందేందుకు మనం శిక్షణ నిచ్చే ప్రజలను నిర్వహించేందుకు, వారికోసం ప్రార్థించేందుకు 'శిక్షణా వృక్షం' సాయపడే ఒక పరికరం."*

- ఒక తెల్ల బోర్డుమీద, ఒక చెట్టు బోదెను, చెట్టు వేర్లను, గడ్డి ఎత్తును చూపించే ఒక గీతను గీయండి.

*"నా శిక్షణా వృక్షాన్ని ఈ విధంగా నేను గీయడం మొదలుపెట్టాను. బోదెను, తర్వాత కొన్ని వేర్లను, చివరిగా గడ్డిని గీశాను. మనం యేసులో నాటివున్నట్టు బైబిల్ చెప్పింది, కాబట్టి మనం ఆయన పేరును ఇక్కడ పెడదాం. నా శిక్షణా వృక్షాన్ని గీసినందున, నేను బోదెకు నా పేరు పెడుతున్నాను."*





- పేర్లకు అడుగున వున్న ప్రదేశానికి “యేసు” అని రాసి, చెట్టు బోదెమీద మీ పేరును రాయండి.

*“తన నాయకత్వ శిక్షణలో అత్యధిక భాగాన్ని ముగ్గురు వ్యక్తులపై యేసు వెచ్చించారు: పేతురు, జేమ్సు, యోహాను. నేను ఆయనను అనుకరించాలనుకుంటున్నాను, కనుక నేను అదే చేస్తాను. నా శిక్షణ సమయంలో అత్యధికశాతాన్ని వెచ్చించేందుకు ముగ్గురు నాయకులను దేవుడు నాకు ఇచ్చాడు.”*


- చెట్టు బోదెనుంచి పైకి, కిందికి మూడు గీతలు గీయండి. ప్రతి గీతపైనా, మీరు శిక్షణనిచ్చేవారిలో ముగ్గురు ప్రధానమైన నాయకుల పేర్లు పెట్టండి.

*”యేసు ముగ్గురికి శిక్షణనిచ్చి, ఇతరులకు ఎలా శిక్షణనివ్వాలో వారికి చూపారు. ప్రతి ఒక్కరూ (యేసు మాదిరిగా) ముగ్గురికి శిక్షణనిచ్చినట్టయితే, అందరూ కలిపి పన్నెండుమందయ్యేలా అది చేస్తుంది. హమ్ మ్. యేసుకు పన్నెండుమంది శిష్యులున్నారు. ఇది ఆసక్తికరంగా లేదూ?”*




- మీ శిక్షణలోని ముగ్గురు ప్రధానమైన నాయకులనుంచి పైకీ, కిందికి మూడేసి చొప్పున గీతలు గీయండి. మీ ప్రధాన నాయకులు శిక్షణనిచ్చిన ఒక్కో వ్యక్తి పేరును ప్రతి గీతపైనా రాయండి. మీ శిక్షణా వృక్షానికి సంబంధించి మీ మనసులో పరిశుద్ధాత్మ తెచ్చిన కథలేవైనా వుంటే పంచుకోండి. కొమ్మలకు చుట్టూ ఆకులను గీసి, మీ చెట్టును పూర్తి చేయండి.

*"మీరు మీ సొంత 'శిక్షణా వృక్షం' గీయాలని నేను కోరుకుంటున్నాను. మీరు 'విశ్వాసంలో' కొన్ని పేర్లు రాయాల్సిన అవసరం వుంది, కాని శిక్షణా వృక్షంపై 12మంది వ్యక్తుల పేర్లుండేలా సాధ్యమైనంతమేర ప్రయత్నించండి. మొదటి మూడు కొమ్మలు మీరు శిక్షణనిచ్చే ప్రధానమైన నాయకులు. ఆ నాయకులు ఒక్కొక్కరికీ వారు తమ శిక్షణ సమయంలో ఎక్కువ సమయం వెచ్చించే నాయకులతో కూడిన మూడు కొమ్మలుంటాయి.»*




- నాయకులు వారి “శిక్షణ వృక్షాలు” గీశాక, ఈ క్రింది మేరకు పంచుకోండి:

*“నేను తరచూ అడుగుతాను, ‘నేను నాయకులకు ఎలా శిక్షణనిచ్చాను?’ యేసు అడగమని చెప్పారు, మీరు స్వీకరించాలి. మీకేం కావాలో ఆయనను అడిగారా? నాయకులకు శిక్షణనిచ్చేందుకు మీకు కావలసిన పరికరాలను ఈ శిక్షణ మీకు ఇస్తుంది.*

*‘నేను నాయకునిగా శిక్షణనిచ్చేందుకు ఏ ఒక్కరూ నాకు తెలీదు’ అని వేరేవారు అన్నారు. వెతికితే, మీకు దొరుకుతారని యేసు చెప్పారు. శిక్షణకోసం వ్యక్తులను మీరు వెతుకుతారా లేక వారే మీ వద్దకు వస్తారని ఎదురుచూస్తారా? ఆయన ‘వెతకండి’ అన్నారు, ‘వేచిచూడు’ అని కాదు.*


*వేరొకరు అడిగారు, ‘నాయకుల శిక్షణను నేను ఎక్కడినుంచి ప్రారంభించాలి?’ తట్టినట్టయితే మీకోసం తలుపు తెరుచుకుంటుందని యేసు చెప్పారు. మీరు తడుతున్నారా? మనం విశ్వాసంలోని మొదటి మెట్టు ఎక్కితే మార్గదర్శకత్వంతో మనల్ని దేవుడు ఆశీర్వదిస్తాడు.*

*తరచుగా, మనకు ఒక 'శిక్షణా వృక్షం' లేకపోవడానికి కారణం మనం అడగం, తట్టం, లేదా ఒకరికోసం చూడం. మనం యేసు ఆజ్ఞలను, ప్రేమపూరితమైన హృదయంనుంచి పాటించినప్పుడు, మనం ఊహించగలిగినదానికన్నా ఎక్కువ శిక్షణ అవకాశాలను దేవుడు మనకు ఇస్తాడు.*

*ఇతర నాయకులకు ప్రగతిలో, సమస్యలలో, ప్రణాళికల్లో, సాధనలో, ప్రార్థనలో మీరు శిక్షణనిచ్చేందుకు ఈ పరికరం మీకు ఉపయోగపడుతుంది."*

- ప్రార్థనతో తరగతిని ముగించాల్సిందిగా ఒక నాయకుడిని కోరండి.

*"మన శిక్షణా వృక్షాలపైగల నాయకులకోసం, మన చిన్న బృందాలను మనం ఏర్పాటు చేసుకునే ప్రణాళికలకోసం ప్రార్థించండి. రానున్న నెలలో ఒకనాయకునిగామెరుగయ్యేందుకు మనం చేసే సాధనలోని అంశాలకోసం ప్రార్థించండి."*


Steve
Roy
Frank
Zach
Patrick
Charles
Ed
Jeff
Zane
Tom
John
Keith
Dan
Jesus

# 3

# యేసు వలె సారథ్యం వహించడం

యేసుక్రీస్తు సర్వకాలాలకు అతి గొప్ప నాయకుడు. ఆయనకన్నా తరచుగా ఎక్కువమంది ప్రజలను ప్రభావితం చేసిన వ్యక్తెవరూ లేరు. యేసు నాయకత్వ శైలి ఆధారంగా, గొప్ప నాయకుడికి కావలసిన ఏడు లక్షణాలను మూడో పాఠంలో పరిచయం చేస్తున్నాం. అప్పుడు నాయకులు తమ సొంత నాయకత్వ అనుభవాల్లోని బలాలు, బలహీనతలు ప్రతిఫలింపగలుగుతారు. "నాయకత్వాన్ని పంచుకోవడం"లోని శక్తిని బోధించడంద్వారా ఒక జట్టు -నిర్మాణ క్రీడ ముగుస్తుంది.

నాయకుడి హృదయంలో ప్రతి ఒక్కటీ వృద్ధిక్షయాలు పొందుతుంటుంది, కనుక యేసు శిష్యులకు ఎలా నాయకత్వం వహించారో మనం చూడాలి, దీనిద్వారా మనం ఆయనను అనుకరించవచ్చు. వారిని యేసు చివరిదాకా ప్రేమించారు, తన కార్యాన్ని అర్థమయ్యేలా చేశారు, బృందంలో సమస్యలను తెలుసుకున్నారు, అనుసరించేందుకు ఒక ఉదాహరణను తనను అనుయాయుల కు ఇచ్చారు, దయతో

ఎదిరించారు, తన విధేయతను దేవుడు ఆశీర్వదిస్తారని ఆయనకు తెలుసు. ప్రతి ఒక్కటీ మన హృదయంనుంచి ప్రవహిస్తుంది. కనుక, నాయకులుగా ఎక్కడ మనం ప్రారంభించాలనేది మన హృదయానికి సంబంధించిన వైఖరి.

# స్తోత్రం

- కలిసి రెండు ఆరాధన గీతాలను పాడాలి. ఈ తరగతికోసం ప్రార్థించాలని ఒక నాయకుడిని కోరాలి.

# పురోగతి

- అతని లేదా ఆమె బృందాన్ని దేవుడు ఎలా ఆశీర్వదించాడో ఒక క్లుప్తమైన సాక్ష్యాన్ని (మూడు నిమిషాలు) పంచుకోవాల్సిందిగా శిక్షణలోవున్న మరో నాయకుడిని అడగాలి. ఆ నాయకుడు సాక్ష్యాన్ని పంచుకున్నాక, అతని లేదా ఆమెకోసం ప్రార్థించాల్సిందిగా బృందాన్ని కోరాలి.
- ప్రత్యామ్నాయంగా, "ప్రగతి, సమస్యలు, ప్రణాళిక, సాధన, ప్రార్థన" నాయకత్వ శిక్షణ ప్రక్రియను ఉపయోగించి ఒక నాయకునితో ఒక శిక్షణ సమయాన్ని నమూనాగా చేయవచ్చు.

# సమస్య

*"భిన్నమైన నాయకత్వశైలులుగల నాయకులతో ఈ ప్రపంచం నిండివుంది యేసును అనుసరించేవాడిగా, నా నాయకత్వ శైలి చూసేందుకు ఎలా వుంటుంది?"*

# ప్రణాళిక

*"యేసుక్రీస్తు సర్వకాలాలకు అతి గొప్ప నాయకుడు. ఆయనకన్నా తరచుగా ఎక్కువమంది ప్రజలను ప్రభావితం*

*చేసిన వ్యక్తెవరూ లేరు. యేసు శిష్యులకు ఎలా నాయకత్వం వహించారో ఈ పాఠంలో మనం చూద్దాం, దీనిద్వారా మనం ఆయనను అనుకరించవచ్చు."*

## సమీక్ష

**స్వాగతం**

చర్చిని ఎవరు నిర్మిస్తారు?
అది ఎందుకు ముఖ్యమైనది?
యేసు తన చర్చిని ఏ విదంగా నిర్మించుకుంటాడు?
దేవుని బలంగా విశ్వసించండి
సువార్తని పంచుకోండి
శిష్యుల్ని తయారు చేయండి
బృందాలని, చర్చిలను ప్రారంభించండి
నాయకులని అభివృద్ధి చేయండి

*—1 కొరంథీయులు 11:1—నేను క్రీస్తును అనుసరించిన విధంగా, మీరు నన్ను అనుసరించండి. (NAS)*

**యేసు వలె శిక్షణ ఇవ్వడం**

యేసు నాయకులకి శిక్షణ ఇచ్చారు?
పురోగతి
సమస్యలు
ప్రణాళికలు
సాధన
ప్రార్థన

*—లూకా 6:40—శిష్యుడు తన గురువుకన్నా గొప్ప కాదు. కాని శిక్ష సంపూర్ణంగా పొందిన తర్వాత అతని గురువుతో సమానమౌతాడు. (HCSB)*

## ఎవరు అతిగొప్ప నాయకుడని యేసు చెప్పారు?

—మత్తయి 20:25-28—
యేసు వాళ్ళను పిలిచి, "యూదులుకాని రాజులు తమ ప్రజలపై అధికారం చూపుతూ ఉంటారు. వాళ్ళ పెద్దలు వాళ్ళను అణచిపెడ్తూ ఉంటారు. ఈ విషయం మీకు తెలుసు. మీరు అలాకాదు. మీలో గొప్పవాడు కాదలచినవాడు మీ సేవకునిగా ఉండాలి. మీలో ముఖ్యుడుగా ఉండ దలచిన వాడు బానిసగా ఉండాలి. మనుష్య కుమారుడు సేవ చేయించుకోవడానికి రాలేదు. సేవచెయ్యటానికి వచ్చాడు. అనేకుల విమోచన కోసం తన ప్రాణాన్ని ఒక వెలగా చెల్లించడానికి వచ్చాడు" అని అన్నాడు. (NLT)

*"అతి గొప్ప సేవకుడే అతి గొప్ప నాయకుడు."*

సైనికునిలా వందనం చేయండి, తర్వాత చేతులు దగ్గరగా వుంచి, ఒక సేవకునిలా వంగండి.

## ఒక గొప్ప నాయకుడి ఏడు లక్షణాలు ఏమిటి?

—యొహాను 13:1-17—
1పస్కా పండుగ దగ్గరకు వచ్చింది. ఈ ప్రపంచాన్ని వదిలి తన తండ్రి దగ్గరకు వెళ్ళే సమయం వచ్చిందని యేసుకు తెలుసు. ఆయన ఈ ప్రపంచంలో ఉన్న తన వాళ్ళను ప్రేమించాడు. తాను వాళ్ళనెంత సంపూర్ణంగా ప్రేమించాడంటే ఆ ప్రేమను వాళ్ళకు చూపించాడు.
2యేసు, ఆయన శిష్యులు రాత్రి భోజనం చేయుటకు కూర్చొని ఉన్నారు. సైతాను అప్పటికే సీమోను కుమారుడైన యూదా ఇస్కరియోతులో ప్రవేశించి యేసుకు ద్రోహం చెయ్యమని ప్రేరేపించాడు.
3తండ్రి తనకు సంపూర్ణమైన అధికారమిచ్చినట్లు యేసుకు తెలుసు. తాను దేవుని నుండి వచ్చిన విషయము, తిరిగి ఆయన దగ్గరకు వెళ్ళ బోతున్న విషయము ఆయనకు తెలుసు.

4అందువల్ల ఆయన భోజన పంక్తి నుండి లేచాడు.
తన పైవస్త్రాన్ని తీసివేసి, ఒక కండువాను నడుముకు
చుట్టుకున్నాడు.
5ఆ తర్వాత ఒక వెడల్పయిన పళ్ళెంలో నీళ్ళు పోసి తన
శిష్యుల పాదాలు కడగటం మొదలుపెట్టాడు. నడుముకు
చుట్టుకున్న కండువాతో వాళ్ళ పాదాలు తుడిచాడు.
6యేసు సీమోను పేతురు దగ్గరకు రాగానే, పేతురు
ఆయనతో, "ప్రభూ! మీరు నా పాదాలు కడుగుతారా?" అని
అన్నాడు.
7యేసు, "నేను చేస్తున్నది నీకు యిప్పుడు అర్థం కాదు.
తదుపరి అర్థమౌతుంది" అని సమాధానం చెప్పాడు.
8పేతురు, "మీరు నా పాదాలు ఎన్నటికీ కడుగకూడదు. నేను
ఒప్పుకోను" అని అన్నాడు. యేసు, "నీ పాదాలు కడిగితే
తప్ప నీకు, నాకు సంబంధం ఉండదు!" అని సమాధానం
చెప్పాడు.
9సీమోను పేతురు, "ప్రభూ! అలాగైతే నా పాదాలేకాదు. నా
చేతుల్ని, నా తలను కూడా కడగండి!" అని అన్నాడు.
10యేసు సమాధానం చెబుతూ, "స్నానం చేసినవాని
శరీరమంతా శుభ్రంగా ఉంటుంది. కనుక అతడు పాదాలు
మాత్రం కడుక్కుంటే చాలు ఒక్కడు తప్ప మీరందరూ
పవిత్రులై ఉన్నారు" అని అన్నాడు.
11తనకు ద్రోహం చేయనున్న వాడెవడో యేసుకు తెలుసు.
కనుకనే ఒక్కడు తప్ప అందరూ పవిత్రంగా ఉన్నారని
ఆయనన్నాడు.
12ఆయన వాళ్ళ పాదాలు కడగటం ముగించి, పై వస్త్రాన్ని
వేసుకొని తాను యింతకు ముందు కూర్చున్న స్థలానికి
వెళ్ళాడు. యేసు, "నేను చేసింది మీకు అర్థమైందా?
13మీరు నన్ను 'బోధకుడా!' అని 'ప్రభూ!'అని పిలుస్తారు.
నేను బోధకుడను కనుక మీరు నన్ను ఆ విధంగా పిలవటం
సమంజసమే!
14మీ బోధకుడను, ప్రభువును అయిన నేను మీ పాదాలు
కడిగాను. కనుక మీరు కూడా ఒకరి పాదాలు ఒకరు
కడగాలి.
15నేను చేసిన దాన్ని ఆదర్శంగా తీసుకొని నేను చేసినట్లు
మీరు కూడా చేయాలని నా ఉద్దేశ్యం.

[16]ఇది నిజం. యజమాని కంటే సేవకుడు గొప్ప కాదు. అలాగే వార్త తెచ్చేవాడు వార్త పంపినవాని కన్నా గొప్ప కాదు. [17]ఇవన్నీ మీరు తెలుసుకున్నారు. వీటిని ఆచరిస్తే ధన్యులౌతారు.

## 1. గొప్ప నాయకులు ప్రజలను ప్రేమిస్తారు

*"1వ వాక్యంలో, యేసును శిలువ వేయడానికి ముందు చివరి విందును యేసు, ఆయన శిష్యులు పంచుకున్నారు. చివరివరకూ వారిని యేసు ప్రేమించారని, వారిని తానెంతగా ప్రేమిస్తున్నానన్నది ఈ చివరి విందులో చూపారని బైబిల్ చెబుతోంది. ఒక నాయకునిగా, ప్రజలు పొరపాట్లు చేసినప్పుడు, వారిని ప్రేమించడం కష్టం, కాని యేసు ప్రజలను ప్రేమించారు, చివరివరకూ వారికి నాయకత్వం వహించారు.*

*ఒక నాయకునిగా, ప్రజలు తప్పులు చేసినప్పుడు వారిని మీరు ప్రేమించడం కష్టం, కాని యేసు ప్రజలను ప్రేమించారు, చివరివరకూ వారికి నాయకత్వం వహించారు."*

*ఒక నాయకునిగా, ప్రజలు మిమ్మల్ని విమర్శిస్తున్నప్పుడు వారిని ప్రేమించడం కష్టం, కాని యేసు ప్రజలను ప్రేమించారు, చివరివరకూ వారికి నాయకత్వం వహించారు.*

*ఒక నాయకునిగా, ప్రజలు మిమ్మల్ని భంగపాటుకు గురిచేసినప్పుడు మీరు వారిని ప్రేమించడం కష్టం, కాని యేసు ప్రజలను ప్రేమించారు, చివరివరకూ వారికి నాయకత్వం వహించారు."*

ప్రజలను ప్రేమించండి.
చేతితో ఛాతిని తట్టండి.

## 2. గొప్ప నాయకులు ప్రజలను ప్రేమిస్తారు

*"3వ వాక్యంలో, తాను ఎక్కడినుంచి వచ్చాననేది, ఎక్కడికి వెళ్లాననేది, తన శక్తికింద ప్రతిదాన్నీ దేవుడు వుంచాడని యేసుకు తెలుసునని బైబిల్ చెప్పింది."*

*ఒక లక్ష్యంకోసం భూమిమీదికి వచ్చానని యేసుకు తెలుసు.*

*మన పాపాలకోసం శిలువపై మరణించడానికి తాను భూమిపైకి వచ్చానని యేసుకు తెలుసు.*

*సైతానును ఓడించేందుకు, దేవునిలో మనను పునరుద్ధరించేందుకు భూమిమీదికి వచ్చానని యేసుకు తెలుసు.*

*భూమిమీద నెరవేర్చేందుకు ప్రతి వ్యక్తికీ ఒక ప్రత్యేకమైన కార్యాన్ని దేవుడు ఇచ్చాడు. గొప్ప నాయకులకు తమ కార్యం గురించి, తమను అనుసరించేలా ఇతరులకు స్ఫూర్తినివ్వడం గురించి తెలుసు."*

> వారి పని గురించి తెలుసుకోవటం
> ఒక సైనికునిలా వందనం చేయాలి, తలను "అవును" అన్నట్టుగా ఊపాలి.

## 3. గొప్ప నాయకులు తమను అనుసరించేవారికి సేవ చేస్తారు.

*"4వ వాక్యంలో, యేసు భోజనం నుంచి లేచి నిలబడి, తన బయటి వస్త్రాలను తీశారు. తర్వాత, తన నడుము చుట్టూ ఒక తువ్వాలును చుట్టుకొని, శిష్యుల పాదాలను కడగడం మొదలుపెట్టారు."*

*తమను అనుసరించేవారు తమకు సేవలు చేయాలని ప్రపంచంలోని నాయకులు భావిస్తారు. అయితే, యేసులాంటి నాయకులు మాత్రం, తమ అనుచరులకు సేవ చేస్తారు.*

*తాము నాయకత్వం వహించేవారిమీద నియంత్రణను, శక్తిని ప్రపంచంలోని నాయకులు కోరుకుంటారు. కాని, యేసు లాంటి నాయకులు, తమను అనుసరించేవారికి సాధికారత కల్పిస్తారు."*

*"ప్రపంచ నాయకులు తమమీద దృష్టి వుంచుకుంటారు తప్ప తాము నాయకత్వం వహించే ప్రజలమీద కాదు. దీనికి విరుద్ధంగా, యేసులాంటి నాయకులు తమ అనుచరుల అవసరాలమీద దృష్టి పెడతారు. తాము ఇతరులకోసం శ్రద్ధ వహిస్తే తమ సొంత అవసరాలను దేవుడు తీరుస్తాడని తెలుసుకుంటారు. మనం ఇతరులను దీవిస్తే దేవుడు మనల్ని దీవిస్తాడు."*

వారిని అనుసరించేవారికి సేవ చేస్తారు
రెండు చేతులతో సంప్రదాయకమైన ప్రార్థనా భంగిమలో వంగండి.

## 4. గొప్ప నాయకులు దయతో సరిచేస్తారు

*"6 నుంచి 9 వాక్యాల్లో, పేతురు అనేక పొరపాట్లు చేస్తాడు, కాని ప్రతిసారీ వాటిని దయతో యేసు సరిచేస్తారు.*

*తన పాదాలను కడగవద్దని యేసుకు పేతురు చెబుతాడు. తమ స్నేహంకోసం అది అవసరమని అతనికి యేసు చెబుతారు. తన దయతో అతన్ని సరిచేస్తారు."*

*అప్పుడు యేసుతో తన శరీరం మొత్తం కడగమని పేతురు అంటాడు. అతను అప్పటికే పరిశుద్ధుడయ్యాడని అతనికి యేసు చెప్పి, తన దయతో మళ్ళీ అతన్ని సరిచేస్తారు.*

*ప్రపంచంలోని నాయకులు విమర్శించి, తప్పుపట్టి, ప్రజలను కిందికి తోస్తారు. యేసులాంటి నాయకులు దయతో సరిచేసి,*

*తమను అనుసరించేవారిని ప్రోత్సహించి, ప్రజలను పైకి లేపుతారు."*

☞ దయతో సరిచేయడం
రెండు చేతుల చూపుడు వేళ్ళు, బొటనవేళ్ళతో గుండె ఆకారాన్ని ఏర్పరచండి.

## 5. గొప్ప నాయకులకు బృందంలోని ప్రస్తుత సమస్యలు తెలుసు

*"10, 11 వాక్యాల్లో బృందంలో జూడాస్ సమస్య గురించి, అతను తనను వంచిస్తాడని యేసుకు తెలుసని బైబిల్ చెప్పింది.*

*బృందంలో ఎక్కడ సమస్యలున్నాయో అర్థం చేసుకొని, వాటిని ఎదుర్కోవడం నాయకత్వంలో ఒక ముఖ్యమైన భాగం. చాలామంది నాయకులు తమ బృందానికి ఎదురయ్యే సమస్యలనుంచి దాక్కోవడానికి ప్రయత్నిస్తారు, కాని దీనివల్ల సమస్యలు మరింత పెద్దవి మాత్రమే అవుతాయి.*

*జూడాస్ తో తన కార్యక్రమాల్లో యేసు ఎలా నిరోధం చూపించానేది, తప్పుడు చర్యలకు ఫలితాన్నిచ్చేది దేవుడేకాని, నాయకులు తమంతట తాముకారని ఆయనకు తెలుసనేది గుర్తించవచ్చు."*

☞ బృందంలో సమస్యలు
మీకు తలనొప్పి వచ్చినట్టుగా తలకు ఇరుపక్కలా చేతులు వుంచండి.

## 6. గొప్ప నాయకులు అనుసరించేందుకు మంచి ఉదాహరణను ఇస్తారు

*"12నుంచి 14 వాక్యాల్లో, తన శిష్యుని పాదాలను ఎందుకు కడిగాననేది యేసు వివరిస్తారు. ఆయన తమ నాయకుడు అయినా, తమ పాదాలను కడిగారు, అది ఒక సేవకుడు చేసే*

*పని. మరొకరికి సేవ చేయడం కూడా నాయకత్వంతో కలిసి వుంటుందని తన శిష్యులకు యేసు చూపించారు.*

*తమ నాయకులను అనుసరించేవారు ప్రతిఫలిస్తారు, అనుకరిస్తారు. మనం యేసును అనుసరించేటట్టయితే, మనను నాయకులుగా అనుసరించేవారు కూడా యేసును అదే మాదిరిగా అనుసరిస్తారు."*

☝ మంచి ఉదాహరణ ఇవ్వడం
స్వర్గంవైపు చూపించి, తలను "అవును" అన్నట్టుగా ఊపాలి.

## 7. తాము దీవెన పొందినవారిమని గొప్ప నాయకులకు తెలుసు

*"17వ వాక్యంలో, ఇతరులకు సేవ చేయడంద్వారా వారికి నాయకత్వం వహిస్తున్నారు కనుక వారిని దేవుడు దీవిస్తాడని తన శిష్యులకు యేసు చెప్పారు.*

*ఇతరులకు నాయకత్వం వహించడం కొన్ని సందర్భాల్లో కష్టం, కాని యేసును అనుసరించేవారికి తాము దీవెన పొందినవారమనేది తెలుసు.*

*ఇతరులకు నాయకత్వం వహించడం కొన్ని సందర్భాల్లో ఒంటరితన మవుతుంది, కాని తన ఉనికితో నాయకత్వం వహించేవారిని యేసు ఆశీర్వదిస్తారు.*

*అనుసరించేవారు ఎల్లప్పుడూ తమ నాయకులను ప్రశంసించరు, కాని ఇతరులకు సేవ చేయడంద్వారా నాయకత్వం వహించిన తన ఉదాహరణను మనం అనుసరించినప్పుడు దేవుని మద్దతుంటుందని యేసు ప్రమాణం చేశారు."*

☝ వారు దీవెన పొందినవారని తెలుసుకోండి
స్వర్గంవైపు ప్రశంసించేలా చేతులు పైకెత్తండి.

## జ్ఞాపక వాక్యం

—యోహాను 13:14-15—
మీ బోధకుడను, ప్రభువును అయిన నేను మీ పాదాలు కడిగాను. కనుక మీరు కూడా ఒకరి పాదాలు ఒకరు కడగాలి. నేను చేసిన దాన్ని ఆదర్శంగా తీసుకొని నేను చేసినట్లు మీరు కూడా చేయాలని నా ఉద్దేశ్యం.

- ప్రతిఒక్కరూ నిలబడి, ఈ జ్ఞాపక వాక్యాన్ని పదిసార్లు కలిసి చెప్పాలి. మొదటి ఆరుసార్లు, నేర్చుకునేవారు తమ పరిశుద్ధ గ్రంథాన్ని లేదా విద్యార్థి నోట్సును ఉపయోగించవచ్చు. చివరి నాలుగుసార్లు, వారు తమ జ్ఞాపకంనుంచి వాక్యం చెప్పాలి. ప్రతిఒక్కరూ వాక్యాన్ని చెప్పే ప్రతిసారీ దానికి సంబంధించిన రిఫరెన్స్ చెప్పాలి. నాయకులు పూర్తిచేశాక వారిని కూర్చోమని చెప్పాలి.
- ఈ క్రమాన్ని అనుసరించడం "సాధన" తరగతిలో ఏ జట్టు పాఠాన్ని పూర్తి చేసిందో శిక్షకులు తెలుసుకునేందుకు దోహదపడుతుంది.

# సాధన

- నాయకులను నాలుగు బృందాలుగా విభజించండి.

*"ఇప్పుడు, మనం నాయకత్వ పాఠంలో నేర్చుకున్న, యేసు ఉపయోగించి న అదే శిక్షణా పద్ధతిని మనం ఉపయోగించబోతున్నాం."*

- శిక్షణ ప్రక్రియలో అంచెలంచెలుగా నాయకులు నడవాలి, తరగతుల్లో ప్రతిదాని తర్వాత చర్చించేందుకు వారికి 7-8 నిమిషాలు ఇవ్వాలి.

## పురోగతి

*“గొప్ప నాయకుని ఏడు లక్షణాల్లో ఏది మీకు సులువైనదనేది మీ బృందంతో పంచుకోండి.”*

## సమస్యలు

*“గొప్ప నాయకుని ఏడు లక్షణాల్లో ఏది మీకు అత్యంత సవాలైనదేది అనేది మీ బృందంతో పంచుకోండి.”*

## ప్రణాళికలు

*“నాయకత్వంలో యేసు ఉదాహరణను అనుసరించడంలో వారికి సాయపడేందుకు వచ్చే 30 రోజుల్లో చేయడానికి మీ బృందాన్ని మీరు నడిపించే ఒక పనిని పంచుకోండి.”*

- ప్రతి ఒక్కరూ తమ భాగస్వాముల ప్రణాళికలను నమోదు చేయాలి, దీనివల్ల వారికోసం తర్వాత ప్రార్థన చేయవచ్చు.

## సాధన

*“మీ బృందంలో ఒక నాయకునిగా మీరు మెరుగుపడడానికి సాయపడేందుకు వచ్చే 30 రోజుల్లో మీరు వ్యక్తిగతంగా సాధన చేసే ఒక నైపుణ్యాన్ని పంచుకోండి.”*

- ప్రతిఒక్కరూ తమ భాగస్వామి సాధన చేసే అంశాన్ని నమోదు చేయాలి, దీనివల్ల వారికోసం తర్వాత ప్రార్థన చేయవచ్చు.
- తాము సాధనచేసే నైపుణ్యాన్ని ప్రతి వ్యక్తి పంచుకున్నాక, బృందంలోని సభ్యులు లేచి నిలబడి, జ్ఞాపక వాక్యాన్ని పదిసార్లు కలిసి చెప్పాలి.

## ప్రార్థన

*“మీ చిన్న బృందంలో, ప్రతిఒక్కరి ప్రణాళికలకోసం, వచ్చే 30 రోజుల్లో ఒక నాయకునిగా మెరుగు పడేందుకు మీరు సాధన చేసే నైపుణ్యంకోసం ప్రార్థన చేసేందుకు సమయం కేటాయించండి.”*

# ముగింపు

## చిన్లోన్

- తమ ఛిన్లోన్* సామర్థ్యాన్ని బృందానికి ప్రదర్శించాల్సిందిగా ఆరుగురు వాలంటీర్లను కోరండి. గది మధ్యలో ఆడుకునే ఒక వృత్తాన్ని ఆ ఆరుగురు ఏర్పరిచేందుకు సాయపడండి.

  *“ఒక ప్రఖ్యాత ఛిన్లోన్ జట్టును వారి సామర్థ్యాలను ప్రదర్శించేందుకు నేను ఏర్పాటు చేశాను. వారి రాకకు అభినందన సూచకంగా మీ చేతులతో చప్పట్లు కొట్టండి.”*

- బృందం ముందు ఒక వ్యక్తిని “నాయకుని”గా వుంచి ఆటగాళ్ళను ఏర్పాటు చేయండి. నాయకునికి ఎదురుగా రెండు వరుసలుగా ఏర్పడాలని ఇతరులను కోరండి.

  *“ఛిన్లోన్ ‘గ్రీకు’ పద్ధతిలో ఎలా ఆడుతుందనేది మన ప్రఖ్యాత ఛిన్ లోచ్ జట్టు మొదట ప్రదర్శించనుంది. వారు అనుసరించాల్సిన నియమాలను వినండి. ప్రతి వ్యక్తి తప్పనిసరిగా నాయకునివైపు చిన్లోన్ బంతిని తన్నాలి. నాయకుడు బంతిని తీసుకున్నాక, అతను మరో ఆటగాడివైపు బంతిని తంతాడు. నాయకునివైపు కాకుండా, ఇతర ఆటగాళ్ళవైపు బంతిని తన్నే ఆటగాళ్ళకు మనం జరిమానా విధిస్తాం.”*

- “గ్రీకు” పద్ధతిలో చిన్ లోన్ ఆటను ప్రదర్శించాలని జట్టును కోరండి. ఈ పద్ధతిలో చిన్లోన్ ఆడడం ఆటగాళ్ళకు చిరాగ్గానూ, గందరగోళంగానూ వుంటుంది. ఒక హాస్యపూరితమైన రీతిలో,

నాయకుని వైపున కాకుండా వేరొకరివైపు బంతిని తన్నే వ్యక్తులను పట్టుకోండి. "జరిమానా!" అని అరవండి. వారి పొరపాటును సరిచేసి, వారు బంతిని నాయకునివైపే తన్నాలని చూపండి.

*"ఈ పద్ధతిలో వారు చిన్లోన్ ఆడుతున్నప్పుడు ఏమయింది?" (ఈ నియమాలతో ఆట ఆడడం కష్టమైంది. ఆటగాళ్ళు విసుగు చెందినట్టు కనిపించారు. దీనిలో సరదా లేదు)*

- ఇప్పుడు ఆటగాళ్ళను ఒక రెగ్యులర్ చిన్లోన్ వలయంగా ఏర్పడమని అడగండి, కాని "నాయకుడిని" మధ్యలో వుంచండి.

*"ఈసారి మనం హెబ్రూ పద్ధతిలో, ప్రతిఅంశాన్ని నియంత్రించేందుకు ప్రయత్నించే ఒక నాయకునితో, చిన్లోన్ బృందం ప్రదర్శన చేయబోతున్నాం. ఇంతకుముందు నియమాలనే మనం ఉపయోగిస్తాం- ఆటగాళ్ళు బంతిని నాయకునివైపు తన్నాలి, అతను దాన్ని ఇతరులవైపు తంతాడు."*

- ఈసారి బృందం మెరుగ్గా ప్రదర్శన చేయగలుగుతుంది, కాని ఆటలో కొన్ని నిమిషాల తర్వాత నాయకునిలో ఆయాసం చిహ్నాలు కనిపిస్తాయి. నాయకునివైపు కాకుండా వేరొకరివైపు బంతిని ఆటగాళ్ళు తన్నినట్టయితే జరిమానాల విషయాన్ని హాస్యపూరితంగా చెప్పండి.

*"ఈ పద్ధతిలో చిన్లోన్ ని వారు ఆడినప్పుడు ఏం జరిగింది?" (నాయకుడు కష్టపడ్డాడు, చాలా అలసిపోయాడు, ఆటగాళ్ళు చాలా పొరపాట్లు చేశారు. ఇది విసుగ్గా వుంది.)*

- నాయకునితోసహా, ప్రతి వ్యక్తినీ ఒక సంప్రదాయమైన వృత్తంకింద వలయంగా ఏర్పడమనండి. ప్రతిసారీ నాయకునివైపు బంతిని తన్నాల్సిన అవసరం లేదని వారికి చెప్పండి. వారు ప్రతిసారీ చేసే ఈ పద్ధతిలో చిన్ లోన్ ఆడమని వారిని కోరండి.

*"ఇప్పుడు, మనం నిజమైన హెబ్రూ పద్ధతిలో చిన్ లోన్ ఎలా ఆడడాన్ని ప్రదర్శించే ప్రఖ్యాత చిన్ లోన్ బృందంతో వున్నాం."*

- సెమినార్ లో వున్న ప్రతి ఒక్కరూ చూసి ఆనందిస్తూ, వారి ఆట గురించి వ్యాఖ్యలు చేసేంతవరకూ అనేక నిమిషాలపాటు వారిని ఆడమనండి.



*"ఈ పద్ధతిలో చిన్ లోన్ ని వారు ఆడినప్పుడు ఏం జరిగింది? (మొత్తం జట్టు అందులో చేరింది. మొత్తం జట్టు గెలిచింది. వారు కొన్ని అద్భుతమైన ఆటలు ఆడారు.)*

*ఈ మూడో పద్ధతిలో చిన్ లోన్ ని ఆడడం సేవకుని నాయకత్వానికి ఒక మంచి ఉదాహరణ. బృందంలో ప్రతి ఒక్కరూ భాగం తీసుకుని, సేవలందించేలా నాయకుడు సాయపడ్డాడు. ప్రతి అంశాన్నీ నాయకుడు నిర్వహించలేదు, కాని తమదైన ప్రత్యేక శైలిని వారు ప్రదర్శించే స్వేచ్ఛను ఇతరులకు ఇచ్చాడు. ఇది మనం అనుసరించేందుకు యేసు మనకు ఇచ్చిన నాయకత్వపు ఉదాహరణ."*

- ప్రార్థనతో తరగతిని ముగించాల్సిందిగా బృందంలోని ఒక నాయకుడిని కోరండి.

*“మనమందరం నాయకులుగా యేసు మాదిరిగా నాయకత్వం వహించేందుకు, మన చిన్న బృందాలను మనం ఏర్పాటు చేసుకునే ప్రణాళికలకోసం ప్రార్థించండి. రానున్న 30 రోజుల్లో ఒక నాయకునిగా మెరుగయ్యేందుకు మనం సాధన చేసే నైపుణ్యాల కోసం కూడా ప్రార్థించండి.”*

**చిన్లోన్ అనేది మయన్మార్ లో పురుషులు ఆడుకునే ఒక ప్రత్యేకమైన ఆట. పాల్గొనేవారు ఒక వృత్తంగా ఏర్పడతారు, కేవలం తమ పాదాలను మాత్రమే ఉపయోగించి ప్రతి ఒక్కరికీ కేన్ బంతిని అందిస్తారు. వీలైనంతసేపు బంతి నేలపైకి పడకుండా చూడడం చిన్ లోన్ ఆట లక్ష్యం. ఆటగాళ్ళు ఇతరులను ముగ్ధుల్ని చేసేందుకు అద్భుతమైన ప్రత్యేక కిక్స్, కదలికలు ప్రదర్శిస్తారు. బంతిని అందజేయడంలో ఎత్తు, ఖచ్చితత్వం చూపరులనుంచి, పాల్గొనేవారినుంచి అత్యంత ప్రశంసలకు పాత్ర మవుతుంది.*

*ఆసియా పొడవునా ప్రజలు చిన్లోన్ ఆడతారు, కాని ప్రతిదేశంలో ఈ ఆటకు వేర్వేరు పేర్లున్నాయి. మీరు శిక్షణ పొందుతున్న ప్రాంతంలో ఆ ఆట పేరేమిటనేది స్థానిక నివాసులను అడగండి.*

*ఒకవేళ “చిన్లోన్’ లాంటి ఆటలేని ప్రాంతంలో మీరు నాయకులకు శిక్షణనిస్తున్నట్టయితే, బంతికోసం మీరు వేరే ఆటను ప్రత్యామ్నాయంగా ఉపయోగించవచ్చు. ఇదే శిక్షణాంశాన్ని బోధించేందుకు బెలూన్ ని కూడా వాడుకోవచ్చు.*

# 4

# బలంగా ఎదగండి

మీరు శిక్షణనిచ్చే బృందాలకు నాయకత్వం వహించాలి. నాయకత్వం వహించాల్సిందిగా ఇతరులను ఎలా అడగాలో నేర్చుకోవాలి. తమ బృందం బయటినుంచి గణనీయమైన ఆధ్యాత్మిక యుద్ధాన్ని, బృందం లోపల వ్యక్తిగత విభేదాలను నాయకులు ఎదుర్కొంటారు. భిన్నమైన వ్యక్తిత్వ వైఖరులను గుర్తించడం, ఒక బృందంగా వారితో సమర్థవంతంగా ఎలా పనిచేయాలో నేర్చుకోవడం సమర్థ నాయకత్వానికి కీలకం. తమ వ్యక్తిత్వ వైఖరేమిటో వ్యక్తులు తెలుసుకునేందుకు సాయపడే సరళమైన మార్గాన్ని నాయకులకు "బలంగా ఎదగండి" పాఠం ఇస్తుంది. దేవుడు మనల్ని ఎలా తయారుచేసాడనేది మనం అర్థం చేసుకున్నప్పుడు, ఆయనలో మనం బలంగా ఎలా ఎదగగలమనే దాని గురించి బలమైన ఆధారాలను మనం పొందగలం.

ఇక్కడ ఎనిమిది వ్యక్తిత్వ వైఖరులున్నాయి: సైనికుడు, అన్వేషి, గొర్రెలకాపరి, విత్తనాలు నాటేవాడు, కుమారుడు/ కుమార్తె, పరిశుద్ధుడైన వ్యక్తి, సేవకుడు, కార్యదక్షుడు. తమ వైఖరిని కనుగొనేందుకు నాయకులకు సాయపడిన తర్వాత ప్రతి వైఖరిలో బలాలు, బలహీనతల గురించి శిక్షకులు చర్చించాలి. తమ సంస్కృతులు ఎక్కువగా విలువనిచ్చే వ్యక్తిత్వ వైఖరులను దేవుడు ప్రేమిస్తాడని చాలామంది నాయకులు విశ్వసిస్తారు. ఈ పరిమితమైన విశ్వాసాలు కేవలం నిజంకాదు. ప్రజలను వ్యక్తులుగా పరిగణించాలని చెప్పడంద్వారా ఈ తరగతి ముగుస్తుంది.

నాయకత్వ శిక్షణ తప్పనిసరిగా వ్యక్తిత్వ అవసరాలను తీర్చేదిగా వుండాలి తప్ప, ఒకే మూస అందరికీ సరిపోతుందన్నట్టు కాదు.

# స్తోత్రం

- రెండు ఆరాధనా గీతాలను కలిసి పాడాలి. ఈ తరగతికోసం ప్రార్థించాలని ఒక నాయకుడిని కోరాలి.

# పురోగతి

- అతని లేదా ఆమె బృందాన్ని దేవుడు ఎలా ఆశీర్వదించాడో ఒక క్లుప్తమైన సాక్ష్యాన్ని (మూడు నిమిషాలు) పంచుకోవాల్సిందిగా శిక్షణలోవున్న మరో నాయకుడిని అడగాలి. ఆ నాయకుడు సాక్ష్యాన్ని పంచుకున్నాక, అతని లేదా ఆమెకోసం ప్రార్థించాల్సిందిగా బృందాన్ని కోరాలి.
- ప్రత్యామ్నాయంగా, "పురోగతి, సమస్యలు, ప్రణాళిక, సాధన, ప్రార్థన" నాయకత్వ శిక్షణ ప్రక్రియను ఉపయోగించి ఒక నాయకునితో ఒక శిక్షణ సమయాన్ని నమూనాగా చేయవచ్చు.

# సమస్య

*"తమను అనుసరించేవారు ఒకే విధంగా ప్రవర్తించాలని, స్పందించాలని నాయకులు తరచూ పొరపాటుగా భావిస్తారు. అయితే, దేవుడు ప్రజలను అనేక భిన్నమైన వ్యక్తిత్వాలతో సృష్టించాడు. భిన్నమైన వ్యక్తిత్వ వైఖరులను గుర్తించడం, ఒక బృందంగా వారితో సమర్థవంతంగా ఎలా పనిచేయాలో నేర్చుకోవడం సమర్థ నాయకత్వానికి కీలకం.*

*యేసు నిజమైన కుమారుడు. కుటుంబంలో ప్రేమ, ఐక్యత నిండివుండాలని కోరుకున్నారు. భిన్నమైన వ్యక్తిత్వాలను అర్థం చేసుకోవడం ఇతరులను ఎక్కువగా ప్రేమించేందుకు మనకు సాయపడుతుంది."*

# ప్రణాళిక

*“ఈ పాఠంలో, మనం ఎనిమిది భిన్నమైన వ్యక్తిత్వ వైఖరులను గురించి నేర్చుకుంటాం. దేవుడు మీకు ఏ వ్యక్తిత్వ వైఖరి ఇచ్చాడో, ఇతరులు తమ సొంత వ్యక్తిత్వ వైఖరిని గుర్తించేందుకు ఎలా సాయపడాలో మీరు కనుగొంటారు. తమను దేవుడు ఎలా సృష్టించారనేది ప్రతి విశ్వాసి అర్థం చేసుకున్నప్పుడు దేవునిలో వారు బలంగా వర్ధిల్లగలరు.”*

## సమీక్ష

**స్వాగతం**

చర్చిని ఎవరు నిర్మిస్తారు?
అది ఎందుకు ముఖ్యమైనది?
యేసు తన చర్చిని ఏ విధంగా నిర్మించుకుంటాడు?
- దేవుని బలంగా విశ్వసించండి
- సువార్తని పంచుకోండి
- శిష్యుల్ని తయారు చేయండి
- బృందాలని, చర్చిలను ప్రారంభించండి
- నాయకులని అభివృద్ధి చేయండి

*–1 కొరంథీయులు 11:1–నేను క్రీస్తును అనుసరించిన విధంగా, మీరు నన్ను అనుసరించండి. (NAS)*

**యేసు వలె శిక్షణ ఇవ్వండి**

యేసు నాయకులకి ఎలా శిక్షణ ఇచ్చారు?
- పురోగతి
- సమస్యలు
- ప్రణాళికలు
- సాధన
- ప్రార్థన

*—లూకా 6:40—శిష్యుడు తన గురువుకన్నా గొప్ప కాదు. కాని శిక్ష సంపూర్ణంగా పొందిన తర్వాత అతని గురువుతో సమానమౌతాడు. (HCSB)*

**యేసులా సారథ్యం వహించండి**

ఎవరు గొప్ప నాయకుడని యేసు చెప్పెను?

గొప్ప నాయకుడికి వుండే ఏడు లక్షణాలు ఏమిటి?


1. గొప్ప నాయకులు ప్రజలని ప్రేమిస్తారు
2. గొప్ప నాయకులకి వారి లక్ష్యం తెలిసి వుంటుంది
3. గొప్ప నాయకులు వారి అనుయాయులకి సేవచేస్తారు
4. గొప్ప నాయకులు దయతో సరిదిద్దుతారు
5. గొప్ప నాయకులకి జట్టులో సమస్యలు తెలుస్తాయి
6. గొప్ప నాయకులు మంచి నమూనాగా నిలుస్తారు.
7. గొప్ప నాయకులకి తమకి దైవానుగ్రహముందని తెలుస్తుంది

*—యొహాను 13:14-15—మీ బోధకుడను, ప్రభువును అయిన నేను మీ పాదాలు కడిగాను. కనుక మీరు కూడా ఒకరి పాదాలు ఒకరు కడగాలి. నేను చేసిన దాన్ని ఆదర్శంగా తీసుకొని నేను చేసినట్లు మీరు కూడా చేయాలని నా ఉద్దేశ్యం.*

## దేవుడు ఏ వ్యక్తిత్వాన్ని మీకు ఇచ్చాడు?


- తమ నోట్ పుస్తకాల్లోని ఒక తెల్ల కాగితంపై ఒక పెద్ద వృత్తాన్ని గీయాలని నాయకులను కోరండి.

*"నేను గీసిన ఈ వృత్తం ప్రపంచంలోని అందరు ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తుంది."*



- వృత్తాన్ని సగానికి విభజించేలా ఒక సమాంతర రేఖ గీయాలని నాయకులను కోరండి. వృత్తానికి కుడివైపున "సంబంధాలు" అని, ఎడమవైపున "కార్యాలు" అని రాయమనండి.

*"ప్రతి వ్యక్తీ ఈ రెండు బృందాల్లో ఒకదానిలోకి వస్తాడు: 'కార్యాలపై దృష్టిని' అధికంగా పెట్టే వ్యక్తులు, 'సంబంధాలపై' ఎక్కువగా దృష్టి కేంద్రీకరించే వ్యక్తులు. దేవుడు ఈ రెండు రకాల వ్యక్తులను సృష్టించారు, కనుక వీటిలో ఏదీ ఉత్తమమైనది లేదా చెడ్డది కాదు; ఇది కేవలం ప్రజలను దేవుడు రూపొందించిన తీరు అంతే. మీరు ఏ తరహా వ్యక్తికి ప్రాతినిధ్యం వహిస్తారనేది మెరుగ్గా ఆలోచించి రేఖమీద ఒక చుక్క పెట్టండి."*




*(కార్యాలపై ఎక్కువ దృష్టి పెట్టేవారు ఎడమవైపు రేఖకు దగ్గరగా ఒక చుక్క వుంచండి. సంబంధాలపై ఎక్కువగా కేంద్రీకృతమై వుండేవారు కుడివైపు రేఖకు దగ్గరగా చుక్క పెట్టండి. ఒక వ్యక్తి సగం సంబంధాలకు, సగం కార్యాలకు చెందినవాడైతే, మధ్య రేఖకు దగ్గరగా తమ చుక్కను, ఒక పక్కన లేదా వేరే పక్కన పెట్టాలని చెప్పండి.)*

*"మీ ఫలితాలను పొరుగువ్యక్తితో పంచుకోండి. మీరు ఎంచుకున్న చుక్కను మీ పొరుగువ్యక్తి అంగీకరించాడా అనేది చూడండి. ఇది చేసేందుకు అయిదు నిమిషాలు తీసుకోండి."*

- వృత్తాన్ని నాలుగు సమాన భాగాలుగా విభజించేలా ఒక అడ్డగీతను గీయాలని నాయకులను కోరండి. వృత్తం పైభాగాన "బహిర్వర్తనుడు" అని, కింది భాగం "అంతర్ముఖుడు" అని రాయండి.

*"ప్రపంచంలోని ప్రతి ఒక్కరు మరో రెండు బృందాలలోకి కూడా చేరుతారు: అత్యంత 'బాహ్య' ఆధారితం (బహిర్వర్తనుడు)గా వుండేవారు, అత్యంత 'లోపలి' ఆధారితం (అంతర్ముఖుడు)గా వుండేవారు. వీరిలో ఎవరూ వేరొకరికన్నా మెరుగైనవారు లేదా చెడ్డవారు కారు. కేవలం ప్రజలన దేవుడు రూపొందించిన మార్గం అంతే.*


*మీ ఎంపిక మేరకు మెరుగ్గా దేనికి మీరు ప్రాతినిధ్యం వహిస్తారో నిలువుగీతమీద చుక్కను పెట్టండి."*





*(బాహ్యా వ్యక్తి వృత్తం పైభాగానికి దగ్గరగా చుక్క పెట్టాలి. లోపలి వ్యక్తి వృత్తం కింది భాగంవైపు చుక్కను పెట్టాలి. ఒక వ్యక్తి సగం బహిర్వర్తనుడు, సగం అంతర్ముఖుడు అయితే, మధ్య రేఖకు దగ్గరగా తమ చుక్కను, ఒక పక్కన లేదా వేరే పక్కన పెట్టాలని చెప్పండి.)*

*"మీ ఫలితాలను పొరుగువారితో పంచుకోండి. మీరు ఎంచుకున్న చుక్కను మీ పొరుగువ్యక్తి అంగీకరించాడా అనేది చూడండి. ఇది చేసేందుకు మూడు నిమిషాలు తీసుకోండి."*

- రెండు వికర్ణ రేఖలు (ఒక X) గీయమని అడగండి. ఇది ఇప్పుడు వృత్తానికి ఎనిమిది సమానభాగాలను ఇస్తుంది.
- తర్వాత, తమ వ్యక్తిత్వం ఏ ముక్కలోకి వస్తుందో చూపేందుకు, చుక్కల గీతగల బాక్స్ ను గీయాలని నాయకులకు చెప్పండి.
- ఒక అన్వేషి వ్యక్తిత్వంతో కూడిన వ్యక్తికి సంబంధించిన పూర్తి రేఖా చిత్రాన్ని ఈ కింద చూపించే బొమ్మ ప్రదర్శిస్తుంది.




- 9.00: 10.30 చీలికవద్ద ప్రారంభించి, గడియారం తిరిగే దిశగా వెళ్లి, ఈ క్రింద తెలిపే ఎనిమిది రకాల వ్యక్తిత్వాలను వివరించండి:
- వాటి సానుకూల, ప్రతికూల లక్షణాలను మీరు వివరించేందుకు వ్యక్తిత్వ పైఖరుల పేర్లను ఖాళీల్లో రాయండి.



## సైనికుడు

- ఉన్నత కార్యం, అంతర్ముఖంకన్నా బహిర్వర్తనం కాస్త ఎక్కువ.
- సానుకూలత: విజయానికి ఏది అవసరమో చూడడం, అంకితభావం, నిజాయితీ, "దానికోసం ఏదైనా సరే" అనే పైఖరి.
- ప్రతికూలత: ఆధిపత్యతతో సున్నితత్వం లేకుండా వుండొచ్చు, పోట్లాటలో గెలవవచ్చు కాని యుద్ధంలో ఓడిపోవచ్చు.

## అన్వేషకుడు

- అత్యంత బహిర్వర్తనం, సంబంధంకన్నా, కార్యం కాస్త ఎక్కువ.
- సానుకూలత: అవకాశాలకోసం, వ్యవస్థలకోసం చూస్తారు, ఒక వ్యవస్థాపకుడు.
- ప్రతికూలత: ఆనందంకోసం చూడవచ్చు, ఒకే పనిమీద దృష్టి వుంచలేకపోవచ్చు, కొత్తదే ఎల్లప్పుడూ మంచిదని భావించవచ్చు.

## గొర్రెల కాపరి

- అత్యంత బహిర్వర్తనం, కార్యంకన్నా సంబంధాలు కాస్త ఎక్కువ.
- సానుకూలత: ప్రజల ఆధ్యాత్మిక అవసరాలు చూస్తారు, బృందాలకు నాయకత్వం వహించడాన్ని ఆనందిస్తారు, ప్రజల్ని వారి భావోద్వేగ పోరాటాల్లో ప్రోత్సహించడంలో ముందుండవచ్చు.
- ప్రతికూలత: యజమానిలా వుండొచ్చు, శిబిరాలు ప్రారంభించవచ్చు, ఉనికిలో గల నాయకత్వానికి సహకరించడంలో ప్రయాసపడొచ్చు.

## విత్తులు నాటేవాడు

- ఎక్కువ సంబంధాలు, అంతర్ముఖంకన్నా బహిర్వర్తనం కాస్త ఎక్కువ.

- సానుకూలత: ప్రజల్లో సంభవనీయతను చూస్తారు, శిక్షణనిస్తారు, స్థిరంగా తమను మెరుగుపరుచుకుంటారు.
- ప్రతికూలత: కలహాలతో మొక్కలు నాటవచ్చు, నిరుత్సాహంతో పోరాడవచ్చు, తరచూ తనకు ఇష్టమైన అంశాల గురించి మాట్లాడవచ్చు.

## కుమారుడు లేక కుమార్తె

- ఎక్కువ సంబంధాలు, బహిర్వర్తనం కన్నా ఎక్కువ అతర్ముఖం
- సానుకూలత: "కుటుంబంలో భాగంగా" ఇతరులు భావించేలా ఎలా చేయాలో చూస్తారు, శాంతిని నెలకొల్పుతారు, వ్యక్తుల ప్రాధాన్యతను నొక్కి చెబుతారు.
- ప్రతికూలత: తమ కుటుంబమే "ఉత్తమమైనదని" విశ్వసించవచ్చు, అసూయతో, అభద్రతతో వుండొచ్చు.

## పరిశుద్ధుడు

- అత్యంత అతర్ముఖం, కార్యంకన్నా సంబంధాలు కాస్త ఎక్కువ
- సానుకూలత: భగవంతునితో ప్రజలు అనుసంధానమయ్యే మార్గాలు చూస్తారు, సంప్రదాయాలను సంరక్షిస్తారు, సమాజానికి నైతిక స్వరంగా వుంటారు.
- ప్రతికూలత: "నీకన్నా పవిత్రంగా" కనిపించవచ్చు, ఇతరులను ఆమోదించడంలో ఘర్షణ పడవచ్చు, కొన్ని సందర్భాల్లో చట్టబద్ధంగా వుంటారు.

## సేవకుడు

- అత్యంత అంతర్ముఖత్వం, సంబంధంకన్నా కార్యం కాస్త ఎక్కువ.
- సానుకూలత: ప్రజల భౌతికావసరాలు ఎలా తీర్చాలో చూస్తారు, విధేయంగా వుంటారు, తెరవెనుక మెరుగ్గా పనిచేస్తారు.

- వ్యతిరేకత: ఇతరులకు సేవ చేస్తారు కాని తమ సొంత కుటుంబాన్ని పట్టించుకోకపోవచ్చు, మార్పును మెల్లగా ఆమోదిస్తారు, పెద్ద చిత్రాన్ని చూడడంలో ఇబ్బంది పడతారు.

## కార్యదక్షుడు

- కార్యం ఎక్కువ, బహిర్వర్తనం కన్నా అంతర్ముఖం కాస్త ఎక్కువ
- సానుకూలత: వనరుల నిర్వహణకు ఉత్తమ మార్గాలు చూస్తారు, తెలివైనవారు, ఆచరణాత్మకత కలవారు.
- వ్యతిరేకత: ఉద్యోగస్వామ్యంలో కూరుకుపోవచ్చు, సహానుభూతి వుండదు లేదా ప్రజల నిజమైన అవసరాలకన్నా సంస్థ నిర్వహణకే ఎక్కువ ప్రాధాన్యం.

*"ఈ ఎనిమిది వ్యక్తిత్వ వైఖరుల్లో మీరు ఏ విధంగా వున్నారో మీ భాగస్వామికి చూపండి, ఉదాహరణలివ్వండి."*

# ఏరకం వ్యక్తిత్వాన్ని దేవుడు ఎక్కువగా ప్రేమిస్తాడు?

- ఈ విషయమై చర్చించేందుకు నాయకులను అనుమతించండి. వారి సమాధానాలు వారి సంస్కృతికి సంబంధించిన లోచూపును మీకు కలిగిస్తాయి. యేసుకు సంబంధించిన ఒకటి లేదా రెండు చిత్రాలకు ప్రతి సంస్కృతీ మిగిలినవాటికన్నా ఎక్కువ విలువ ఇస్తుంది.

*"ప్రతి వ్యక్తిత్వ వైఖరిని దేవుడు ఏర్పాటు చేశాడు, పూర్తి చేసిన తర్వాత ఆయన ఇలా అన్నాడు, 'ఇది బాగుంది'. వీరిలో అందరూ ఆయనకు ఇష్టమైనవారే."*

## ఏ రకం వ్యక్తిత్వం ఉత్తమ నాయకుడిగా తయారుచేస్తుంది?

- *ఈ ప్రశ్నపై చర్చించాల్సిందిగా నాయకులను అడగండి. సాధారణంగా, యేసుకు సంబంధించన రెండు లేదా మూడు చిత్రాలు ఇష్టమైనవిగా నిలుస్తాయి. ఈ రెండు లేదా మూడు వ్యక్తిత్వ తరహాలు ఒక నాయకునికి ఉత్తమమైనవని నాయకులు వాదిస్తారు. పశ్చిమ, తూర్పు సంస్కృతుల మధ్య గణనీయమైన తేడాకు సమాధానాలను మనం గుర్తిస్తాం. తమ ఆలోచనలను బృందం తెలియజేశాక, ఈ క్రింది లోచూపును వారితో పంచుకోండి.*

  *"ఎనిమిది వ్యక్తిత్వ వైఖరిలో దేనికన్నా కూడా మీరు ఒక అసాధారణ నాయకుడు కాగలరని గుర్తించి చాలామంది ప్రజలు ఆశ్చర్యపోతారు. నాయకత్వం అనేది వ్యక్తిత్వంపై ఆధారపడి వుండదు. అమెరికాలో నేను ఎనిమిది భారీ-చర్చిలకు మిమ్మల్ని తీసుకెళ్తాను, వాటికి ప్రతివారం దాదాపు 5వేలమంది ప్రజలు హాజరవుతారు. ఈ చర్చిలు గొప్ప నాయకుల నేతృత్వంలో నడుస్తున్నాయని చాలామంది ప్రజలు చెబుతారు. మీరు వేర్వేరు ఉపదేశకులతో మాట్లాడినట్టయితే, ప్రతి ఒక్కరికీ ఒక భిన్నమైన వ్యక్తిత్వం వుందని కనుగొంటారు. ప్రతి ఒక్కరూ యేసుకు చెందిన భిన్నమైన చిత్రంతో నాయకత్వం వహిస్తున్నారు. ఒక మంచి నాయకుడంటే, మొత్తం జట్టుతో కలిసి పనిచేసి, విజయవంతమయేలా నాయకత్వం వహించే ఒక వ్యక్తి. యేసు సర్వకాలాలకు అత్యంత గొప్ప నాయకుడు. ఆయనను అనుసరించండి, మీరు కూడా గొప్ప నాయకుడవుతారు."*

## జ్ఞాపక వాక్యం

—రోమీయులకు 12:4-5—
ఒక్క శరీరములో మనకు అనేక అవయవములుండినను, ఈ అవయవములన్నిటికిని ఒక్కటే పని యేలాగు ఉండదో, ఆలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకనికొకరము ప్రత్యేకముగా అవయవములమై యున్నాము.

- ప్రతిఒక్కరూ నిలబడి, ఈ జ్ఞాపక వాక్యాన్ని పదిసార్లు కలిసి చెప్పాలి. మొదటి ఆరుసార్లు, నేర్చుకునేవారు తమ పరిశుద్ధ గ్రంథాన్ని లేదా విద్యార్థి నోట్సును ఉపయోగించవచ్చు. చివరి నాలుగుసార్లు, వారు తమ జ్ఞాపకంనుంచి వాక్యం చెప్పాలి. ప్రతిఒక్కరూ వాక్యాన్ని చెప్పే ప్రతిసారీ దానికి సంబంధించిన రిఫరెన్స్ చెప్పాలి. నాయకులు పూర్తిచేశాక వారిని కూర్చోమని చెప్పాలి.
- ఈ క్రమాన్ని అనుసరించడం "సాధన" తరగతిలో ఏ జట్టు పాఠాన్ని పూర్తి చేసిందో శిక్షకులు తెలుసుకునేందుకు దోహదపడుతుంది.

# సాధన

- నలుగురేసి చొప్పున నాయకుల్ని బృందాలుగా విడగొట్టండి. నాయకత్వ పాఠంతోపాటు శిక్షణాకార్యక్రమాన్నికూడా ఉపయోగించ మని వారికి చెప్పండి.
- శిక్షణ ప్రక్రియలో అంచెలంచెలుగా నాయకులు నడవాలి, తరగతుల్లో ప్రతిదాని తర్వాత చర్చించేందుకు వారికి 7-8 నిమిషాలు ఇవ్వాలి.

## పురోగతి

*"ఎనిమిది రకాల వ్యక్తుల్లో మీరు ఎక్కువగా దేన్ని ఇష్టపడతారనేది పంచుకోండి, ఉదాహరణలివ్వండి."*

## సమస్యలు

*"ఎనిమిది రకాల వ్యక్తుల్లో మీరు తక్కువగా దేన్ని ఇష్టపడతారనేది పంచుకోండి, ఉదాహరణలివ్వండి."*

## ప్రణాళికలు

*"వచ్చే 30 రోజుల్లో మీ బృందంలో భిన్నమైన వ్యక్తిత్వ వైఖరులను గుర్తించేందుకు సరళమైన ఒక ప్రణాళికను పంచుకోండి."*

- ప్రతి ఒక్కరూ తమ భాగస్వాముల ప్రణాళికలను నమోదు చేయాలి, దీనివల్ల వారికోసం తర్వాత ప్రార్థన చేయవచ్చు.

## సాధన

*"మీ బృందంలో ఒక నాయకునిగా మీరు మెరుగుపడడానికి సాయపడేందుకు వచ్చే 30 రోజుల్లో మీరు వ్యక్తిగతంగా సాధన చేసే ఒక కార్యాన్ని పంచుకోండి."*

- ప్రతిఒక్కరూ తమ భాగస్వామి సాధన చేసే అంశాన్ని నమోదు చేయాలి, దీనివల్ల వారికోసం తర్వాత ప్రార్థన చేయవచ్చు.
- తాము సాధనచేసే నైపుణ్యాన్ని ప్రతి వ్యక్తి పంచుకున్నాక, బృందంలోని సభ్యులు లేచి నిలబడి, జ్ఞాపక వాక్యాన్ని పదిసార్లు కలిసి చెప్పాలి.

## ప్రార్థన

*"ప్రతి ఒక్కరి ప్రణాళికలకోసం, వచ్చే 30 రోజుల్లో ఒక నాయకునిగా మెరుగు పడేందుకు మీరు సాధన చేసే నైపుణ్యంకోసం ప్రార్థన చేసేందుకు సమయం కేటాయించండి."*

# ముగింపు

## అమెరికన్ ఛీజ్ బర్గర్ ☙

*"మీరు రెస్టారెంట్ లో వున్నట్టు నటించాలని నాయకులను కోరండి. నాయకులు ముగ్గురు లేదా నలుగురు ఒక బృందంగా ఏర్పడాలని, వారు తింటున్నప్పుడు వారి బృందాలు "టేబుల్స్" అని వివరించండి. మీరు వెయిటర్, అని ఆర్డర్ తీసుకుంటారని వారికి చెప్పండి.*

- మీ చేతిమీద తువ్వాలు వేసుకొని, మొదటి టేబుల్ వద్దకు వెళ్ళి, వారు ఏం తినాలనుకుంటున్నారో అడగండి. వారు ఏం అడిగినా పరవాలేదు, "క్షమించండి, మా దగ్గర ఇప్పుడు అది లేదు. దానికి బదులుగా నేను మీకు అమెరికన్ ఛీజ్ బర్గర్ ఇస్తాను.""
- చాలా టేబుల్స్ తర్వాత, చాలామంది వ్యక్తులు అమెరికన్ ఛీజ్ బర్గర్లను ఆర్డర్ చేస్తారు, ఎందుకంటే మీ దగ్గర అది మాత్రమే వుందని వారు గ్రహిస్తారు.

*"సాధారణమైన నాయకత్వపు పొరపాటును ఈ స్కిట్ చిత్రీకరించింది. నాయకులు మినహా ప్రతి ఒక్కరూ ఇలాగే నటిస్తారు, ఇలాగే వుంటారు. కాని దేవుడు ప్రతి వ్యక్తిని భిన్నంగా తయారుచేశాడు. భిన్నమైన వ్యక్తిత్వాలుగల వ్యక్తులతో ఎలా పనిచేయాలో మంచి నాయకులు నేర్చుకుంటారు. ఎలా సహకరించాలో, భిన్నత్వాలను ఎలా గౌరవించాలో ప్రజలకు వారు నేర్పుతారు."*

- ప్రజలను భిన్నమైన మార్గాల్లో తయారుచేసినందుకు దేవునికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రార్థన చేయాల్సిందిగా నాయకుల్లో ఒకరిని కోరండి.

# 5

# కలిసి బలపడండి

కిందటి పాఠంలో తమ వ్యక్తిత్వ పైఖరేమిటనేది నాయకులు కనుగొన్నారు. ఇతరులతో తమ వ్యక్తిత్వం ఎలా ప్రభావితం అవుతుందో “కలిసి బలపడండి” చూపుతుంది. ప్రపంచంలోని వ్యక్తులు ఎనిమిది భిన్నమైన రకాలుగా ఎందుకున్నారు? నోవాకి చెందిన పెద్ద ఓడ ఎనిమిదిమంది వ్యక్తులను తీసుకువెళ్ళినట్టు కొందరు చెబుతూండగా, ఉత్తరం, ఈశాన్యం, తూర్పు, వగైరాలకింద- దిక్సూచిలోని ఒక్కొక్క రేఖవద్దా ఒక వ్యక్తిత్వ పైఖరిని దేవుడు తయారుచేశాడని మరికొందరు అంటారు. కారణం మనం సరళంగా వివరించుకోవచ్చు. తన ప్రతిరూపంలో వ్యక్తులను దేవుడు సృష్టించాడు కనుక ప్రపంచంలో ఎనిమిది రకాల వ్యక్తిత్వాలున్నాయి. దేవుడు ఎలా వుంటాడనేది మీరు చూడాలనుకుంటే, యేసులా వుంటాడని బైబిల్ చెబుతోంది. ప్రపంచంలోని ఎనిమిది మౌలిక వ్యక్తిత్వ తరహాలనేవి యేసు ఎనిమిది చిత్రాలకు అద్దాలు.

యేసు ఒక సైనికునిలాంటివారు- భగవంతుని సైన్యానికి సర్వసేనాధిపతి. ఆయన ఒక అన్వేషిలాంటివారు- కోల్పోయినదానని అన్వేషించి, కాపాడతారు. ఆయన ఒక గొర్రెల కాపరిలాంటివారు- తన అనుచరులకు ఆహారం, నీరు, విశ్రాంతి ఇస్తారు. ఆయన ఒక విత్తనాలునాటే వ్యక్తిలాంటివారు- మన జీవితాల్లో భగవంతుని వాక్యాన్ని నాటుతారు. ఆయన ఒక కుమారుడు- ప్రేమించమని, ఆయన చెప్పేది వినేలా మనకు ఆజ్ఞ ఇమ్మని దేవుడు ఆయనకు చెప్పారు. యేసు

రక్షకుడు, పరిశుద్ధులైన వ్యక్తులుగా ప్రపంచంలో తనకు ప్రాతినిధ్యం వహించమని మనకు పిలుపునిచ్చారు. ఆయన ఒక సేవకుడు- చివరికి మరణం ఎదురైనప్పుడు కూడా, తన తండ్రికి విధేయునిగా వున్నారు. యేసు ఒక కార్యదక్షుడు- కాలం, ధనం లేదా ప్రజలను నిర్వహించడం గురించి అనేక దృష్టాంతాలున్నాయి.

ప్రజలు కలిసి పనిచేసేలా సాయపడే బాధ్యతను ప్రతి నాయకుడు మోస్తాడు. భిన్నమైన వ్యక్తిత్వాలమధ్య ఘర్షణ తలెత్తడం తప్పనిసరి, ఎందుకంటే వారు ప్రపంచాన్ని భిన్నంగా చూస్తారు. ఘర్షణను ప్రజలు ఎదుర్కొనే రెండు అత్యంత సాధారణమైన మార్గాలేమిటంటే, తప్పుకోవడం లేదా ఒకరితో ఒకరు కొట్లాడుకోవడం. ఘర్షణను ఎదుర్కొనే మూడో మార్గమేమిటంటే, దేవుని ఆత్మద్వారా నడిచి, ప్రతి వ్యక్తిత్వ వైఖరిని గౌరవించి, స్థిరీకరించడం. ఈ నిజాన్ని హాస్యపూరితమైన రీతిలో ప్రదర్శించే ఒక నాటక పోటీతో ఈ తరగతి ముగుస్తుంది. “యేసు ఎనిమిది చిత్రాలు” రేఖాపటం ఇతరులను మెరుగ్గా ఎలా ప్రేమించాలో అర్థం చేసుకోవడంలో మనకు సాయపడుతుంది. ఇది యేసును అనుసరించేవారందరి పని.

# స్తోత్రం

- రెండు ఆరాధనా గీతాలను కలిసి పాడాలి. ఈ తరగతికోసం ప్రార్థించాలని ఒక నాయకుడిని కోరాలి.

# పురోగతి

- అతని లేదా ఆమె బృందాన్ని దేవుడు ఎలా ఆశీర్వదించాడో ఒక క్లుప్తమైన సాక్ష్యాన్ని (మూడు నిమిషాలు) పంచుకోవాల్సిందిగా శిక్షణలోవున్న మరో నాయకుడిని అడగాలి. ఆ నాయకుడు సాక్ష్యాన్ని పంచుకున్నాక, అతని లేదా ఆమెకోసం ప్రార్థించాల్సిందిగా బృందాన్ని కోరాలి.
- ప్రత్యామ్నాయంగా, “పురోగతి, సమస్యలు, ప్రణాళిక, సాధన, ప్రార్థన” నాయకత్వ శిక్షణ ప్రక్రియను ఉపయోగించి ఒక నాయకునితో ఒక శిక్షణ సమయాన్ని నమూనాగా చేయవచ్చు.

# సమస్య

*"కిందటి పాఠంలో భిన్నమైన ఎనిమిది వ్యక్తిత్వ తరహాల గురించి నేర్చుకున్నాం. ఒక బృందంలో ఘర్షణ ఎలా తలెత్తుతుందో మనం అర్థం చేసుకునేందుకు ఈ పరిజ్ఞానం మనకు సాయపడుతుంది. ఒక కార్యాన్ని లేదా పరిచర్యను ఘర్షణకన్నా వేగంగా ఏదీ ఆపలేదు. వ్యక్తులు పరుషపదాలను పరస్పరం విసురుకొని, ఇతరుల మనోభావాలను గాయపరుస్తారు. తర్వాత, కార్యం లేదా పరిచర్య నత్తనడకన సాగడం మొదలుపెడుతుంది."*

# ప్రణాళిక

*"యేసు రక్షకుడు, పరిశుద్ధ వ్యక్తులుగా ప్రపంచంలో తనకు ప్రాతినిధ్యం వహించమని మనకు పిలుపునిచ్చారు. ఘర్షణను కలిసి ఎలా ఎదుర్కొన్నామనేదాని ఆధారంగా మనం క్రైస్తవులమని ప్రపంచం తెలుసుకుంటుదిం. ఘర్షణ ఎందుకు సంభవిస్తుందో, భిన్నాభిప్రాయాలు వచ్చినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలపడం ఈ పాఠం ప్రణాళిక."*

## సమీక్ష

**స్వాగతం**

చర్చిని ఎవరు నిర్మిస్తారు?
అది ఎందుకు ముఖ్యమైనది?
యేసు తన చర్చిని ఏ విదంగా నిర్మించుకుంటాడు?
- దేవుని బలంగా విశ్వసించండి
- సువార్తని పంచుకోండి
- శిష్యుల్ని తయారు చేయండి
- బృందాలని, చర్చిలను ప్రారంభించండి
- నాయకులని అభివృద్ధి చేయండి

*—I కొరింథీయులకు 11:1—నేను క్రీస్తును అనుసరించిన విధంగా, మీరు నన్ను అనుసరించండి. (NAS)*

**యేసు వలె శిక్షణ ఇవ్వడం**

యేసు నాయకులకి ఎలా శిక్షణ ఇచ్చారు?

పురోగతి
సమస్యలు
ప్రణాళికలు
సాధన
ప్రార్థన

*—లూకా 6:40—శిష్యుడు తన బోధకునికంటె అధికుడు కాడు; సిద్ధుడైన ప్రతివాడును తన బోధకునివలె ఉండును. (HCSB)*

**యేసులా సారథ్యం వహించండి**

ఎవరు గొప్ప నాయకుడని యేసు చెప్పెను?

గొప్ప నాయకుడికి వుండే ఏడు లక్షణాలు ఏమిటి?

1. గొప్ప నాయకులు ప్రజలని ప్రేమిస్తారు
2. గొప్ప నాయకులకి వారి లక్ష్యం తెలిసి వుంటుంది
3. గొప్ప నాయకులు వారి అనుయాయులకి సేవచేస్తారు
4. గొప్ప నాయకులు దయతో సరిదిద్దుతారు
5. గొప్ప నాయకులకి జట్టులో సమస్యలు తెలుస్తాయి
6. గొప్ప నాయకులు మంచి నమూనాగా నిలుస్తారు.
7. గొప్ప నాయకులకి తమకి దైవానుగ్రహముందని తెలుస్తుంది

*—యోహాను 13:14-15—కాబట్టి ప్రభువును బోధకుడనైన నేను మీ పాదములు కడిగిన యెడల మీరు ను ఒకరి పాదములను ఒకరు కడుగవలసినదే. నేను మీకు చేసిన ప్రకారము మీరు ను చేయవలెనని మీకు మాదిరిగా ఈలాగు చేసితిని.*

**బలంగా ఎదగండి**

దేవుడు మీకు ఏ వ్యక్తిత్వాన్ని ఇచ్చాడు?

సైనికుడు
అన్వేషకుడు
గొర్రెల కాపరి
విత్తులు నాటేవాడు
కుమారుడు/కుమార్తె
పరిశుద్ధుడు
సేవకుడు
కార్యదక్షుడు

ఏరకమైన వ్యక్తిత్వాన్ని దేవుడు ఎక్కువ ఇష్టపడతాడు?

ఏరకమైన వ్యక్తిత్వం ఉత్తమ నాయకుడిని తయారు చేస్తుంది?

*—రోమనీయులు 12:4-5—దేహానికి ఎన్నో అవయవాలుంటాయి. ఈ అవయవాలన్నిటికీ ఒకే పని ఉండదు. అదే విధంగా అధిక సంఖ్యలో ఉన్న మనమంతా క్రీస్తులో ఒకే దేహంగా రూపొందింపబడ్డాము. ప్రతి సభ్యునికి మిగతా సభ్యులతో సంబంధం ఉంది.*

## ఈ ప్రపంచంలో ఎనిమిది రకాల ప్రజలు ఎందుకున్నారు?

—ఆదిమకాండం 1:26—
అప్పుడు దేముడు చెప్పెను, ""ఇప్పుడు మనం మనిషిని చేద్దాం. మనం మన పోలికతో మనుష్యుల్ని చేద్దాం . . . ."

—కొలస్సీయులకు 1:15—
ఆయన అదృశ్యదేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆదిసంభూతుడై యున్నాడు.

*"దేముని స్వరూపంలో మానవుని సృజించెను. అదృశ్యుడైన దేవుని రూపం చూడాలని మీరు కోరుకుంటే యేసుని చూడండి.*

*మనం నేలకొరిగినప్పుడుకూడా యేసునే ప్రతిఫలిస్తాం. బైబిల్ యేసువి ఎనిమిది చిత్రాలు వున్నాయి, యేసు ఎలావుంటారో తెలుసుకోడానికి అవి దోహదం చేస్తాయి."*

# యేసు ఎలా వుంటారు?

## సైనికుడు

—మత్తయి 26:53—
నేను నా తండ్రిని సహాయం కావాలని అడగలేననుకొన్నావా? నేను అడిగిన వెంటనే పన్నెండు దళాలకంటే ఎక్కువ మంది దేవదూతల్ని పంపుతాడు. (HCSB)

సైనికుడు
కరవాలం ఎత్తండి

## అన్వేషకుడు

—లూకా 19:10—
మనుష్యకుమారుడు తప్పిపోయిన వాళ్ళను వెతికి రక్షించటానికి వచ్చాడు" అని అన్నాడు. (NAS)

అన్వేషకుడు
చేతులు కళ్ళపై పెట్టుకుని ముందుకు వెనక్కు పరికించండి.

## గొర్రెల కాపరి

—యోహాను 10:11—
మంచి కాపరి గొర్రెల కోసం చావటానికి కూడా సిద్ధమౌతాడు. నేను ఆ మంచి కాపరిని.

✋ గొఱ్ఱెల కాపరి
ప్రజలని చేరుస్తున్నట్టు చేతులని మీ గుండెలవైపుగా ఆడించండి.

## విత్తులు నాటేవాడు

—మత్తయి 13:37—
యేసు ఈ విధంగా సమాధానం చెప్పాడు: "మంచి విత్తనాన్ని నాటుతున్న వాడు మనుష్య కుమారుడు. (NAS)

✋ విత్తులునాటేవాడు
చేతులతో విత్తులు చల్లండి

## కుమారుడు లేదా కుమార్తె

—లూకా 9:35—
ఆ మేఘం నుండి ఒక స్వరం, "ఈయన నా ప్రియ కుమారుడు, నేను ఎన్నుకొన్నవాడు. ఆయన చెప్పినట్లు చెయ్యండి" అని వినబడింది.

✋ కుమారుడు
తింటున్నట్టుగా చేతిని నోటివైపుగా కదిలించండి.

## రక్షకుడు/పరిశుద్ధుడు

—మార్కు 8:31—
ఆ తదుపరి యేసు వాళ్ళకు ఈ విధంగా చెప్పటం మొదలుపెట్టాడు: "మనుష్య కుమారుడు కష్టాలు అనుభవిస్తాడు. పెద్దలు, ప్రధానయాజకులు, శాస్త్రులు, ఆయన్ని తృణీకరిస్తారు. ఆయన చంపబడి మూడు రోజుల తర్వాత మళ్ళీ బ్రతికివస్తాడు."

*"ప్రపంచాన్ని రక్షించే ఆయన పనికి ప్రాతినిధ్యం వహించేందుకు మనల్ని దూతలుగా వ్యవహరిస్తారు."*

రక్షకుడు/పరిశుద్ధుడు
ప్రార్థిస్తున్న చేతుల్లా సాంప్రదాయిక భంగిమలో చేతులు పెట్టండి.

## సేవకుడు

—యోహాను 13:14-15—
కాబట్టి ప్రభువును బోధకుడనైన నేను మీ పాదములు కడిగిన యెడల మీరు ను ఒకరి పాదములను ఒకరు కడుగవలసినదే. నేను మీకు చేసిన ప్రకారము మీరు ను చేయవలెనని మీకు మాదిరిగా ఈలాగు చేసితిని.

సేవకుడు
సుత్తి ఉపయోగించండి

## కార్యదక్షుడు

—లూకా 6:38—
ఇతర్లకు యివ్వండి, మీకివ్వబడుతుంది. అప్పుడు మీకు కొలతలు నింపి, అదిమి, కుదిల్చి ఒలికిపోతుండగా మీ ఒడిలో పోస్తారు. మీరు ఏ కొలతతో యిస్తే ఆ కొలతతో మీకు లభిస్తుంది."

కార్యదక్షుడు
షర్టు జేబు నుంచి లేదా పర్సు నించి డబ్బులు తీయండి

# ఘర్షణ తలెత్తినప్పుడు మనకుగల మూడు ఎంపికలేమిటి?

## పారిపోవడం (మెరుపు స్పందన)

*"భిన్నమైన వ్యక్తిత్వాలున్నవారు పనులు చేయడానికి భిన్నమైన ఆలోచనలు, మార్గాలు కలిగి వుంటారు. ఎక్కువగా కలిసి పనిచేసేటప్పుడు ప్రత్యేకమైన ఘర్షణతో వృత్తంలోని రేఖాపటంమీద వ్యక్తులు పరస్పరం ఒకపక్కనుంచి మరో పక్కకు నేరుగా వెళ్తూంటారు.*

*ఉదాహరణకు, విత్తనాలు చల్లేవాడు వ్యక్తులు ఎదగడంకోసం డబ్బు, సమయం ఖర్చు చేయాలనుకుంటాడు. కాని కార్యాన్ని కొనసాగించేందుకు డబ్బును, సమయాన్ని ఆదా చేయాలని కార్యదక్షుడు అనుకుంటాడు. రెండు ఆలోచనా పద్ధతుల్లోనూ మంచి నిర్ణయాలు అవసరం. ఒకదానిపై ఒకటి వత్తిడి తేవడం పోటీని, వివేకంలేమిని సృష్టిస్తుంది.*

*చాలామంది వ్యక్తులకు, ఘర్షణను ఎదుర్కోవడం భిన్నంగా వుంటుంది, రెండు పక్షాలు సమాచారం లేకుండా ముగుస్తాయి. ఎక్కువ ఘర్షణ, బాధపెట్టడం జరుగుతాయనే భయంతో, మనం అవతలి వ్యక్తినుంచి దూరంగా వుంటాం. 'విచారించడంకన్నా భద్రంగా వుండడం ఉత్తమం'గా వ్యవహరించడం మన ధర్మం.*

*ఈ పరిస్థితిలో, వ్యక్తులు వాదించుకుని, పారిపోతారు, ప్రతి ఒక్కరినుంచి దాక్కుంటారు."*

- పిడికిళ్ళను దగ్గరగా వుంచండి. వాటిని ఒకదానినుంచి వేరొకదాన్ని దూరంగా, మీ వెనుకవైపు కదపండి. వాటితో పోరాడండి. (మెరుపు స్పందన)

## ఒకరితో ఒకరు కొట్లాడండి (వెనువెంటనే ప్రతిస్పందన)

*"కొన్నిసార్లు ఘర్షణలను వ్యక్తులు నివారించలేరు, కాని బహిరంగంగా అవతలి వ్యక్తితో విరోధంగా వుంటారు. మనం బాధగాను లేదా తప్పుడుగా అర్థం చేసుకున్నట్టు భావిస్తాం. వేరే వ్యక్తి వారు చేసినదానికి 'పరిహారం' చెల్లించాలని అనుకుంటా. మనం మాటలతో, వైఖరులతో, లేదా మన పిడికిళ్ళతో పోరాడవచ్చు. ఏర్పడిన ఘర్షణకు ఎల్లప్పుడూ ఫలితం వుంటుంది.*

*ఉదాహరణకు, ఒక అన్వేషి కొత్త అనుభవాలనూ, అవకాశాలనూ కోరుకుంటాడు. కాగా ఒక దృఢమైన పునాదిలో బృందం వుండాలని పరిశుద్ధుడైన వ్యక్తి కోరుకుంటాడు. యేసు శరీరంలోని రెండూ మనకు అవసరమే. "కొత్త", "పాత"లను కలపడానికి రెండు బృందాలు ప్రయత్నించడం సవాల్ గా మారుతుంది.*

*ఈ సమస్య తలెత్తడానికి ఆరాధనా శైలులు దోహదంచేసేటట్టు కనిపిస్తుంది. తమ శైలి చుట్టూ బృందాలు చేరి, ఒక భిన్నమైన శైలితో ఇతర బృందాలన తక్కువ చేస్తాయి. మాటలు, వైఖరులు, చర్యలు పరస్పర వ్యతిరేకంగా వచ్చి, ఐక్యత దెబ్బతింటుంది.*

*ఈ పరిస్థితిలో, మనం వాదించుకొని, ఒకరితో ఒకరు పోట్లాడుకుంటాం."*

✋ పిడికిళ్ళను బిగించి, వాటిని కలిసి ఢీకొట్టండి.

## కలిసి పనిచేసేందుకు దేవుని ఆత్మద్వారా ఒక మార్గం గుర్తించండి. (ఆత్మస్పందన)

*"మూడో స్పందనకు పరిశుద్ధాత్మ దారి చూపుతుంది. అది మన మాంసంలో వుందని మనం గుర్తించినట్టయితే, ఘర్షణ ఎప్పుడు వచ్చినా, మనం పారిపోవడమో లేదా పోరాడడమో చేస్తాం. కలిసి పనిచేసేందుకు ఒక మార్గాన్ని గుర్తించడానికి*

*మనకు సాయపడాల్సిందిగా మనం అడిగి, పరిశుద్ధాత్మపై ఆధారపడతాం. యేసు మొత్తం శరీరంనుంచి సమస్యలకు పరిష్కారం రావడం ఉత్తమమని మనం విశ్వసించాలి. మూడో స్పందనకు సమాచారం, విశ్వాసం, అన్నిటికన్నా ముఖ్యంగా ప్రేమ కావాలి."*

*"ఉదాహరణకు, చర్చి సంఘటితంగా, దేవుని కార్యంపైన వుండాలని ఒక సైనికుడు కోరుకుంటాడు. మరోవైపు, కుటుంబానికి స్వస్థత చేకూర్చేదిగా చర్చి వుండాలని ఒక కుమారుడు లేదా కుమార్తె కోరుకుంటారు. పనిమీద సైనికుడు దృష్టి కేంద్రీకరిస్తాడు; సంబంధాలమీద కుమారుడు లేదా కుమార్తె దృష్టి పెడతారు. వారు ఆత్మలో ఏకమైనట్టయితే, కార్యాన్ని నడిపించేందుకు, ప్రతి ఒక్కరూ 'జట్టులో భాగంగా' భావించేందుకు మార్గాన్ని గుర్తిస్తారు. మనం పనిచేస్తాం, పనిచేస్తాం, పనిచేస్తాం- కాని ఆడుకుంటాం, ఆడుకుంటాం, ఆడుకుంటాం కూడా.*

*ఈ పరిస్థితుల్లో, మనం యేసులో కలిసి వుండి, ఆయన రాజ్యం కోసం పనిచేసే ఒక మార్గాన్ని గుర్తించాలి."*

> పిడికిళ్ళను కలిపి వుంచండి, మొదటి పిడికిలిని విడుదల చేయండి, వేళ్ళను విప్పండి, చేతులను అవి కలిసి పనిచేస్తున్నట్టు పైకి, కిందికి ఊపండి.

## జ్ఞాపక వాక్యం

—గలతీయులకు 2:20—
నేను క్రీస్తుతో సహా సిలువ వేయబడ్డాను. కాబట్టి నేను జీవించటం లేదు. క్రీస్తు నాలో జీవిస్తున్నాడు. ఈ దేహంలో నన్ను ప్రేమించి నా కోసం మరణించిన దేవుని కుమారుని పట్ల నాకున్న విశ్వాసంవల్ల నేను జీవిస్తున్నాను. (NAS)

- ప్రతిఒక్కరూ నిలబడి, ఈ జ్ఞాపక వాక్యాన్ని పదిసార్లు కలిసి చెప్పాలి. మొదటి ఆరుసార్లు, నేర్చుకునేవారు తమ పరిశుద్ధ గ్రంథాన్ని లేదా విద్యార్థి నోట్సును ఉపయోగించవచ్చు. చివరి

నాలుగుసార్లు, వారు తమ జ్ఞాపకంనుంచి వాక్యం చెప్పాలి. ప్రతిఒక్కరూ వాక్యాన్ని చెప్పే ప్రతిసారీ దానికి సంబంధించిన రిఫరెన్స్ చెప్పాలి. నాయకులు పూర్తిచేశాక వారిని కూర్చోమని చెప్పాలి.

- ఈ క్రమాన్ని అనుసరించడం "సాధన" తరగతిలో ఏ జట్టు పాఠాన్ని పూర్తి చేసిందో శిక్షకులు తెలుసుకునేందుకు దోహదపడుతుంది.

# సాధన

## నాటక పోటీ

- కనీసం ఎనిమిదిమంది వ్యక్తుల చొప్పున నాయకులను బృందాలుగా విభజించండి. మీరు ఒక నాటక పోటీ నిర్వహిస్తున్నారని, విజేతలకు బహుమతులు ఇస్తారని నాయకులకు చెప్పండి. అత్యంత హాస్యభరితమైన, వాస్తవ జీవితాన్ని చూపే స్కిట్ ప్రదర్శించిన బృందానికి మీరు మొదటి బహుమతి ఇవ్వాలి.
- ప్రదర్శించేందుకు యేసుకు చెందిన ఒక చిత్రాన్ని బృందంలోని ప్రతి సభ్యుడు తీసుకోవాలి. ఉదాహరణకు, ఒక నాయకుని వ్యక్తిత్వ వైఖరి "సైనికుడు" అయితే, వారు నాటకంలో నటిచేందుకు "సైనికుడు" కాకుండా వేరే చిత్రాన్న ఎంచుకోవాలి.
- వారు ప్రదర్శించే స్కిట్ "ఒక పొరుగు ప్రాంతంలో కొత్త చర్చిలను ఏర్పాటు చేయడం గురించిన ఒక బృంద సమావేశం"గా వుండాలి. ఒకరితో ఒకరు (మెరుపు) ఘర్షణ పడడంలో తమ పాత్రను నాటక సభ్యులు నటించాలి. ఏ ఒక్కరికీ మనసులో ఏమీ వుండకూడదు.
- బృందానికి వారి స్కిట్ ను ప్రదర్శించేందుకు వారికి ఐదు నిముషాలు వుంటుంది. వివరించమని వారికి చెప్పండి, దాంతో వారు ఎవరి పాత్ర నటిస్తున్నారో వీక్షకులకి తెలుస్తుంది.
- తమ నాటకాన్ని అభ్యాసం చసేందుకు నాయకులకు తగినంత సమయం (కనీసం 20 నిమిషాలు) ఇవ్వండి.
- పోటీని ప్రారంభించండి. ప్రతి బృందం ప్రదర్శన చివర్లో, నటుల వలయం చుట్టూ వెళ్ళి, ప్రతి సభ్యుడు ఏ పాత్రలో నటించాడనేది

నాయకులు ఊహించారా అనేది చూడండి. "అత్యంత హాస్యభరితంగా, వాస్తవ జీవితాన్ని చూపిన బృందానికి "మొదటి స్థానం" ఇవ్వండి. బహుమతుల ఆలోచనలు: చిన్న సువార్త పుస్తకాలు, ఆరాధన సీడీ, క్యాండీ, వగైరాలు.

- బృందాలు ప్రదర్శన చేశాక, తమ బృందంనుంచి కొంతమంది "ఆల్-స్టార్స్"ను తీసుకోవాలని ప్రతి బృందాన్ని కోరండి. ప్రతి బృందంనుంచి "ఆల్-స్టార్స్" ఒక కొత్త బృందంగా ఏర్పడాలని చెప్పండి. కొత్తగా ఏర్పడిన "ఆల్-స్టార్' నాటక బృందంతో స్కిట్ ని మరోసారి ప్రదర్శించమనండి.

# సాధారణ ప్రశ్న

## యేసు ఎనిమిది చిత్రాలకు, ఆధ్యాత్మిక బహుమతులకు మధ్య తేడా ఏమిటి?

దేవుడు తన ప్రతిరూపంలో వ్యక్తులను సృష్టించాడు. కనిపించని దేవుడు ఎలా వుంటాడనేది ఎవరైనా చూడాలనుకుంటే, యేసులా వుంటాడని బైబిల్ చెబుతోంది. ప్రజలు ఎలా "గట్టిగా-కట్టివుంచినట్టు" నిజమైన విశ్వాసులు, అవిశ్వాసులు అయ్యారనేది ఆ ఎనిమిది చిత్రాలు, ఆధ్యాత్మిక బహుమానపు జాబితాలతో ఒక సమస్యను ఎదుర్కొనేందుకు ఆధ్యాత్మిక ఎదుగుదలతో ఒక అల్లికపనికోసం ఎనిమిది చిత్రాలను ఉపయోగించాలి. ఒక అవిశ్వాసి ఆధ్యాత్మిక బహుమతి జాబితాను ఎలా కనుగొంటాడు, వారికి దేవునిలో విశ్వాసం లేనప్పుడు ఆధ్యాత్మిక బహుమతులను వారెలా గుర్తిస్తారు?

యేసు ఎనిమిది చిత్రాలు "బొక్కెన"ల్లాంటివి, అవి ఆధ్యాత్మిక బహుమతులతో నిండి వుంటాయి, విడుదల చేస్తాయి పరిశుద్ధాత్మ ఇష్టాన్ని బట్టి ఒక గొర్రెలకాపరికి దయ, ప్రోత్సాహం లేదా ఇవ్వడం అనే ఆధ్యాత్మిక బహుమతి వుండొచ్చు. లేకపోవడంకన్నా ఎక్కువ తరచుగా యేసుకు చెందిన నిర్దిష్ట చిత్రాల చుట్టూ కొన్ని ఆధ్యాత్మిక బహుమతుల సమూహం వుండడాన్ని మనం గమనించవచ్చు. ఉదాహరణకు, సేవ చేసే బహుమతి, ఒక సేవకుడి చిత్రం తరచూ దగ్గరగా వుంటాయి.

# 6

# సువార్తని పంచుకోండి

ప్రజలు సువార్తను ఎన్నడూ విననట్టయితే ఎలా విశ్వసిస్తారు? దురదృష్టవశాత్తూ, ప్రజలు విశ్వసించేలా సువార్తను యేసు అనుచరులు ఎల్లప్పుడూ పంచుకోరు. సువార్తను ఎలా పంచుకోవాలనేది వారు నేర్చుకోకపోవడం దీనికి ఒక కారణం. వారు తమ రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నమైపోయి, పంచుకోవడాన్ని విస్మరించడం మరో కారణం. "సువార్తను పంచుకోండి" అనే పాఠంలో స్నేహితులతో, కుటుంబంతో పంచుకునేందుకు ఒక "సువార్త కంకణాన్ని" ఎలా తయారుచేసుకోవాలో నాయకులు నేర్చుకుంటారు. ఇతరులతో పంచుకోవడాన్ని, మంచి సంభాషణను ప్రారంభించడాన్ని, ఈ కంకణం మనకు గుర్తుచేస్తుంది. దేవికోసం వెతికే ప్రజలతో సువార్త ఎలా పంచుకోవాలనేది కంకణం రంగులు మనకు గుర్తుచేస్తాయి.

దేవుని కుటుంబంనుంచి మనం ఎలా దూరమయ్యామనేది సువార్త కంకణం చూపుతుంది. ప్రారంభంలో దేవుడు- ఒక బంగారపు పూస. ఆకాశం, సముద్రాలతో పరిశుద్ధాత్మ సృష్టించిన ఒక పరిపూర్ణ ప్రపంచం- నీలంరంగు పూస. ఆయన మనిషిని సృష్టించి, ఒక అందమైన తోటలో వుంచడం- ఆకుపచ్చని పూస. దేవునికి మొదటి పురుషుడు,

మహిళ అవిధేయంగా వ్యవహరించి, ప్రపంచంలోకి పాపాన్ని, కష్టాలను తీసుకురావడం- నల్లరంగు పూస. దేవుడు తన ఒక్కగానొక్క కుమారుని ప్రపంచానికి పంపడం, ఆయన పరిపూర్ణమైన జీవితాన్ని సాగించడం- తెల్లరంగు పూస. శిలువపై మరణించడంద్వారా మన పాపాలకోసం యేసు పరిహారం చెల్లించడం- ఎర్రరంగు పూస.

ఆదేశాన్ని వెనక్కి తీసుకోవడంద్వారా దేవి కుటుంబంలోకి మనం ఎలా తిరిగి వెళ్ళగలమనేది సువార్త కంకణం మనకి చూపిస్తుంది. తమకోసం యేసు శిలువపై మరణించారని ఎవరు విశ్వసిస్తారో వారు- ఎర్రరంగు పూస- యేసు దేవుని బిడ్డ అని విశ్వసించేవారు- తెల్లరంగు పూస- వారి పాపాలను క్షమిస్తారన్నది- నల్లరంగు పూస- అని దేవుడు చెప్పారు. దేవుడు తన కుటుంబంలోకి మనను తిరిగి తీసుకవెళ్ళడం, మనం చాలామట్టుకు యేసు మాదిరిగా వర్థిల్లడం- ఆకుపచ్చ పూస. దేవుడు మనకు తన పరిశుద్ధాత్మని ఇవ్వడం- నీలంరంగు పూస- మనం మరణించిన తర్వాత బంగారపు వీధులుండే స్వర్గంలో తనతోపాటు మనం వుంటామని దేవుడు హామీ ఇచ్చారో అది- బంగారంరంగు పూస.

యేసే ఏకైక మార్గమని చూపడంద్వారా ఈ పాఠం ముగుస్తుంది. దేవుడిని తమంతట తాము పొందడానికి ఏ ఒక్కరూ తగిన తెలివి, తగిన మంచితనం, తగిన బలం, తగిన ప్రేమ కలవారు కారు. తిరిగి దేవుని వద్దకు ప్రజలు నడవగలిగే ఏకైక మార్గం యేసు. ప్రజలు వారి పాపాలనుంచి విముక్తులయ్యేట్టు చేసే ఏకైక సత్యం యేసును అనుసరించడం. శిలువపై మరణించిన కారణంగా యేసు మాత్రమే అంతంలేని జీవితాన్ని ప్రసాదించగలరు.

# స్తోత్రం

- రెండు ఆరాధనా గీతాలను కలిసి పాడాలి. ఈ తరగతికోసం ప్రార్థించాలని ఒక నాయకుడిని కోరాలి.

# పురోగతి

- అతని లేదా ఆమె బృందాన్ని దేవుడు ఎలా ఆశీర్వదించాడో ఒక క్లుప్తమైన సాక్ష్యాన్ని (మూడు నిమిషాలు) పంచుకోవాల్సిందిగా శిక్షణలోవున్న మరో నాయకుడిని అడగాలి. ఆ నాయకుడు

సాక్ష్యాన్ని పంచుకున్నాక, అతని లేదా ఆమెకోసం ప్రార్థించాల్సిందిగా బృందాన్ని కోరాలి.

# సమస్య

*“చాలామంది విశ్వాసులు సువార్త పంచడంలో ఘర్షణ పడుతూంటారు. ‘నేను ఎవరితో సువార్త పంచుకోవాలి?’ అని, ‘నేనేం చెప్పాలి?’ అని వారు అడుగుతుంటారు. విశ్వాసులు తరచుగా బిజీగా వుండి, వారిని విశ్వాసంలోకి తెచ్చేందుకు వేరే వ్యక్తి జీవితంలో దేవుడు పనిచేస్తున్నప్పుడు గుర్తించడంలో విఫలమవుతూంటారు.”*

# ప్రణాళిక

*“ఈ పాఠంలో, సువార్తను పంచుకోవడానికి సులభమైన మార్గాన్ని, దాన్ని పంచుకోవడం సాధన చేయడాన్ని మనం సమీక్షిస్తాం. సువార్తను పంచుకోవాలని మనకు తరచూ గుర్తుచేసేందుకు సాయపడే ఒక ‘సువార్త కంకణాన్ని’ తయారు చేస్తాం.”*

## సమీక్ష

**స్వాగతం**

చర్చిని ఎవరు నిర్మిస్తారు?
అది ఎందుకు ముఖ్యమైనది?
యేసు తన చర్చిని ఏ విదంగా నిర్మించుకుంటాడు?
- దేవుని బలంగా విశ్వసించండి
- సువార్తని పంచుకోండి
- శిష్యుల్ని తయారు చేయండి
- బృందాలని, చర్చిలను ప్రారంభించండి
- నాయకులని అభివృద్ధి చేయండి

*—1 కొరింథీయులకు 11:1—నేను క్రీస్తును అనుసరించిన విధంగా, మీరు నన్ను అనుసరించండి. (NAS)*

**యేసు వలె శిక్షణ ఇవ్వడం**

యేసు నాయకులకి ఎలా శిక్షణ ఇచ్చారు?

పురోగతి

సమస్యలు

ప్రణాళికలు

సాధన

ప్రార్థన

*—లూకా 6:40—శిష్యుడు తన బోధకునికంటె అధికుడు కాడు; సిద్ధుడైన ప్రతివాడును తన బోధకునివలె ఉండును. (HCSB)*

**యేసులా సారథ్యం వహించండి**

ఎవరు గొప్ప నాయకుడని యేసు చెప్పెను?

గొప్ప నాయకుడికి వుండే ఏడు లక్షణాలు ఏమిటి?

1. గొప్ప నాయకులు ప్రజలని ప్రేమిస్తారు
2. గొప్ప నాయకులకి వారి లక్ష్యం తెలిసి వుంటుంది
3. గొప్ప నాయకులు వారి అనుయాయులకి సేవచేస్తారు
4. గొప్ప నాయకులు దయతో సరిదిద్దుతారు
5. గొప్ప నాయకులకి జట్టులో సమస్యలు తెలుస్తాయి
6. గొప్ప నాయకులు మంచి నమూనాగా నిలుస్తారు.
7. గొప్ప నాయకులకి తమకి దైవానుగ్రహముందని తెలుస్తుంది

*—యోహాను 13:14-15—మీ బోధకుడను, ప్రభువును అయిన నేను మీ పాదాలు కడిగాను. కనుక మీరు కూడా ఒకరి పాదాలు ఒకరు కడగాలి. నేను చేసిన దాన్ని ఆదర్శంగా తీసుకొని నేను చేసినట్లు మీరు కూడా చేయాలని నా ఉద్దేశ్యం.*

**బలంగా ఎదగండి**

దేవుడు మీకు ఏ రకమైన వ్యక్తిత్వాన్ని ఇచ్చాడు?

సైనికుడు
అన్వేషకుడు
గొర్రెల కాపరి
విత్తులు నాటేవాడు
కుమారుడు/కుమార్తె
పరిశుద్ధుడు
సేవకుడు
కార్యదక్షుడు

దేవునికి ఏరకమైన వ్యక్తిత్వం ఎక్కువ నచ్చుతుంది?
ఏ రకమైన వ్యక్తిత్వం ఉత్తమ నాయకుల్ని చేస్తుంది?

*—రోమీయులకు 12:4-5—దేహానికి ఎన్నో అవయవాలుం టాయి. ఈ అవయవాలన్నిటికీ ఒకే పని ఉండదు. అదే విధంగా అధిక సంఖ్యలో ఉన్న మనమంతా క్రీస్తులో ఒకే దేహంగా రూపొందింపబడ్డాము. ప్రతి సభ్యునికి మిగతా సభ్యులతో సంబంధం ఉంది.*

**కలిసి బలపడండి**

ప్రపంచంలో ఎందుకు ఎనిమిది రకాల ప్రజలు వున్నారు?
యేసు ఎలా వుంటారు?

సైనికుడు
అన్వేషకుడు
గొర్రెల కాపరి
విత్తులు నాటేవాడు
కుమారుడు/కుమార్తె
పరిశుద్ధుడు
సేవకుడు
కార్యదక్షుడు

ఘర్షణ తలెత్తినప్పుడు మనకున్న మూడు ఐచ్ఛికాలు
ఏమిటి?
పారిపోవడం
ఒకరితోఒకరు కొట్లాట
కలిసి పనిచేసేందుకు దేవుని ఆత్మతోమార్గం
వెతుక్కోవడం

*—గలతీయులకు 2:20—నేను క్రీస్తుతో సహా సిలువ వేయబడ్డాను. కాబట్టి నేను జీవించటం లేదు. క్రీస్తు నాలో జీవిస్తున్నాడు. ఈ దేహంలో నన్ను ప్రేమించి నా కోసం మరణించిన దేవుని కుమారుని పట్ల నాకున్న విశ్వాసంవల్ల నేను జీవిస్తున్నాను. (NAS)*

## సాధారణ సువార్తని నేను ఎలా పంచుకోగలను?

—లూకా 24:7—
ఆదివారం తెల్లవారుఝామున ఆ స్త్రీలు తాము సిద్ధం చేసిన సుగంధ ద్రవ్యాలను తీసుకొని సమాధి దగ్గరకు వెళ్ళారు. సమాధికి ఉన్న రాయి త్రోసి వేయబడి ఉండటం గమనించి లోపలికి వెళ్ళి చూసారు. అక్కడ వాళ్ళకు యేసు ప్రభువు దేహం కనిపించ లేదు. దీన్ని గురించి వాళ్ళింకా ఆశ్చర్యపడుతుండగా అకస్మాత్తుగా యిద్దరు వ్యక్తులు ప్రత్యక్షమై వాళ్ళ ప్రక్కన నిలుచున్నారు. వాళ్ళ దుస్తులు మెరుపువలె మెరుస్తూ ఉన్నాయి. భయంతో ఆ స్త్రీలు ముఖాల్ని వంచుకొన్నారు. ఆ దేవదూతలు, “మీరు బ్రతికి ఉన్నవాని కోసం చనిపోయిన వాళ్ళ మధ్య ఎందుకు వెతుకుతున్నారు? ఆయన బ్రతికి, యిక్కడినుండి వెళ్ళిపోయాడు. ఆయన మీతో కలిసి గలిలయలో ఉన్నప్పుడు, ‘మనుష్యకుమారుడు పాపాత్ములకు అప్పగింపబడాలి; సిలువ మీద చంపబడాలి. మూడవ రోజు బ్రతికి రావాలి!’ అని అన్న విషయం మీకు జ్ఞాపకం లేదా!” అని అన్నారు.

- నాయకులు గ్రంథాన్ని బిగ్గరగా చదివాక, పాల్గొనే ప్రతి ఒక్కరికీ ఈ క్రింద సూచించినవాటిని పంపిణీ చేయండి:

  1. ఒక్కొక్క బంగారు, నీలం, నలుపు, తెలుపు, ఎర్ర రంగుల పూసలు.
  2. పన్నెండు అంగుళాల ఒక తోలుముక్క లేదా దారం.

- “సువార్త కంకణం” ఎలా తయారుచేయాలో వివరించండి. పూసలను సరిగ్గా పట్టివుంచేందుకు దారం మధ్యలో ఒక ముడి వేయడంతో ప్రారంభించండి. మీరు దాన్ని అర్థాన్ని వివరించడంద్వారా కంకణాల్లోని ప్రతి పూసనూ కట్టండి.

## బంగారురంగు పూస

*“ఆదిలో దేవుడు మాత్రమే వున్నాడు.”*

## నీలిరంగు పూస

*“ఆ తర్వాత సముద్రాలు, ఆకాశంతోసహా, ప్రపంచంలో ప్రతిఒక్కదాన్ని దేవుని ఆత్మ సృష్టించింది.”*

## ఆకుపచ్చ పూస

*“దేవుడు ఒక అందమైన తోటను ఏర్పాటుచేసి, మనిషిని సృష్టించి, దేవుని కుటుంబంలో అతన్ని వుంచాడు.”*

## నల్లరంగు పూస

*“విచారకరంగా, దేవుడిని మనిషి ధిక్కరించి, ప్రపంచంలోకి పాపాన్ని, కష్టాలను తీసుకువచ్చాడు. తన తిరుగుబాటు కారణంగా, తోటను, దేవుని కుటుంబాన్ని మనిషి విడిచిపెట్టాడు.”*

## తెల్లరంగు పూస

*"దేవుడు ఇంకా మనిషిని ఎంతో ప్రేమిస్తున్నాడు, కనుక, తన కుమారుడు, యేసుని, ఈ ప్రపంచంలోకి ఆయన పంపాడు. యేసు పరిపూర్ణమైన జీవితం సాగించారు. ప్రతి విషయంలోనూ దేవునికి విధేయంగా వున్నారు."*

## ఎర్రరంగు పూస

*"మన పాపాలకోసం యేసు శిలువపై మరణించి, సమాధిలో ఖననమయ్యారు."*

- ఈ సమయంలో నాయకులు పూసలను కంకణానికి జతచేయకూడదు. కాని పూసలు సరిగ్గా వుండేలా ఒక ముడి బిగించాలి. ఎర్రరంగు పూసని చూపిస్తూ తర్వాతి తరగతిని ప్రారంభించి, మీరు బంగారు పూసతో ముగించేవరకూ పనిచేయాలి.

## ఎర్రరంగు పూస

*"మన పాపాలకోసం యేసు త్యాగం చేయడాన్ని దేవుడు చూశాడు, దాన్ని ఆమోదించాడు. దేవుని వద్దకు తిరిగి వెళ్ళేందుకు యేసు ఒక్కరే మార్గమని ప్రపంచానికి చూపేందుకు మూడు రోజుల తర్వాత యేసుని సమాధినుంచి వెలికి రప్పించాడు."*

## తెల్లరంగు పూస

*"యేసుని భగవంతుని కుమారుడని, మన పాపాలకోసం ఆయన పరిహారం చెల్లించారని విశ్వసించేవారు..."*

## నల్లరంగు పూస

*“తమ పాపాలకు పశ్చాత్తాపపడి, తమకు సాయపడాలని యేసును కోరేవారు...”*

## ఆకుపచ్చరంగు పూస

*“... దేవుడు వారిని క్షమించాడు, వారు మొదటి తోటలో వున్నట్టుగా, తన కుటుంబంలోకి తిరిగి వచ్చేందుకు ఆహ్వానించాడు.”*

## నీలంరంగు పూస

*“దేవుడు వారిలో తన ఆత్మను ప్రవేశపెట్టాడు, తాను ప్రపంచం మొత్తాన్ని ఆదిలో సృష్టించినట్టుగా, ఒక కొత్త వ్యక్తిని సృష్టించాడు.”*

## బంగారంరంగు పూస

*“చివరిగా, యేసులో విశ్వాసంగల మనమందరం ఒక రోజున దేవునితో శాశ్వతత్వంలో గడుపుతాం. స్వచ్ఛమైన బంగారంతో రూపొందిన ఒక నగరంలో ఇతర విశ్వాసులతో కలిసి వారు జీవిస్తారు.*

*నేను ఎక్కడున్నానో, నేను ఎక్కడికి వెళ్ళాలో నాకు గుర్తు చేస్తుంది కాబట్టి ఈ కంకణాన్ని నేను ఇష్టపడుతున్నాను. నా పాపాలన దేవుడు ఎలా క్షమించాడో, నా జీవితాన్ని ఎలా మార్చాడో కూడా సువార్త కంకణం నాకు గుర్తుచేస్తుంది.*

*దేవుని కుటుంబంలోకి తిరిగి వచ్చేందుకు మీరు సిద్ధంగా వున్నారా? మనం కలిసి ప్రార్థిద్దాం, మీరు విశ్వసిస్తున్నారని దేవునికి చెబుదాం. ఆయన పరిపూర్ణమైన ప్రపంచాన్ని సృష్టించాడు, మన పాపాలకోసం మరణించేందుకు తన*

*కుమారుడిని పంపాడు. మీ పాపాలకు పశ్చాత్తాపపడండి, క్షమాపణ అడగండి, దేవుడు తన కుటుంబంలోకి తిరిగి మిమ్మల్ని తీసుకుంటాడు."*

- శిక్షణలోని నాయకులందరూ విశ్వాసులేనని నిర్ధారించుకునేందుకు ఒక నిమిషం తీసుకోండి. సువార్త కంకణం గురించి వివరించాక, దేవుని కుటుంబంలోకి వచ్చేందుకు ఎవరైనా సిద్ధంగా వున్నారా అని అడగండి.

## మనకు యేసు సాయం ఎందుకు అవసరం?

1. దేవుని యొద్దకు తిరిగి వెళ్ళడానికి ఎవరూ తగినవారు కారు.

—యెషయా 55:9—
ఆకాశాలు భూమికంటె ఉన్నతంగా ఉన్నాయి. అదే విధంగా మీ మార్గాలకంటె నా మార్గాలు ఉన్నతంగా ఉన్నాయి. మరియు మీ తలంపులకంటె నా తలంపులు ఉన్నతంగా ఉన్నాయి." యెహోవా తానే ఈ సంగతులు చెప్పాడు.

*"దేవుని ఉనికికి అనేక దారులున్నాయని కొందరు వ్యక్తులు అనుకుంటారు. దేవుని వద్దకు తిరిగి వెళ్ళేందుకు యేసు మాత్రమే ఏకైక మార్గం ఎలా కాదో వివరించేందుకు వారు విస్తృతమైన సిద్ధాంతాలు అల్లుతుంటారు. దేవుని ఆలోచనలు, ఏది ఏమైనా, చిన్న -మనసుతో ప్రజలు ఆలోచించేలా చేస్తాయి. యేసు ఒక్కరే మార్గం, సత్యం, జీవమని దేవుడు చెప్పినప్పుడు, విశ్వసించడానికి మీరెవరు?"*

ఎవరూ అంత తెలివైనవారు కారు
రెండు చేతుల చూపుడు వేళ్ళను మీ తలవైపు చూపించి, మీ తలను "కాదు" అన్నట్టు అడ్డంగా ఆడించండి.

2. దేవుని చేరుకోడానికి ఎవరూ తగినంత చేయడం లేదు

—యెషయా 64:6—
మేమందరం పాపంతో మైలపడ్డాం. మా "నీతి" అంతా పాత మైల గుడ్డల్లాంటిదే. మేమందరం ఎండిపోయిన ఆకుల్లా ఉన్నాము. మా పాపాలు మమ్మల్ని గాలిలా కొట్టుకుపోయాయి. (NLT)

*"పేదలకు ధనం ఇవ్వడంద్వారా ఎన్నటికీ అంతంకాని జీవితాన్ని పొందగలమని కొందరు వ్యక్తులు విశ్వసిస్తారు. తమ మంచి పనులను దేవుడు చూస్తాడని, తమను స్వర్గంలోకి అనుమతిస్తాడని అనకుంటారు. ఏది ఏమైనా, దేవుడు చేసిన వాటితో పోలిస్తే మన ఉత్తమమైన పనులు రోతగావుండే మురికి దుస్తుల్లాంటివి. మన పాపాలకోసం యేసు శిలువపై మరణించినప్పుడు, మన తరఫున తన ఏకైక కుమారుడిని ఆయన ఇచ్చాడు. మన మోక్షంకోసం మాత్రమే ఈ మంచి పనిని దేవుడు ఆమోదిస్తాడు."*

 ఎవరూ తగినంత ఇవ్వడంలేదు
మీ చొక్కా జేబులోంచి లేదా పర్సులోంచి ఎక్కువ మొత్తంలో డబ్బు తీస్తున్నట్టు నటించి, మీ తలను "కాదు" అన్నట్టు తిప్పండి.

3. దేవునికి ప్రతిఫలం ఇచ్చేందుకు ఏ ఒక్కరూ శక్తివంతులు కారు.

—రోమీయులకు 7:18—
నా శరీరంలో మంచి అనేది నివసించటం లేదని నాకు తెలుసు. మంచి చెయ్యాలనే కోరిక నాలో ఉంది కాని, అలా చెయ్యలేకపోతున్నాను. (HCSB)

*"స్వీయ తిరస్కారణద్వారా దేవునిచేరే దారి వుంటుందని ఇతర వ్యక్తులు నమ్ముతారు. వారు ధ్యానం, ఉపవాసం సాధన చేసి,*

*ప్రపంచాన్ని తిరస్కరిస్తారు. అతని లేదా ఆమె కోరికలను నియంత్రించుకోవడంద్వారా ఒక వ్యక్తి మోక్షం పొందవచ్చని, వారు విశ్వసిస్తారు. ఒక వ్యక్తి తప్పనిసరిగా అతని లేదా ఆమె శక్తిమీద మాత్రమే ఆధారపడాలి. ఒక పరిపూర్ణమైన జీవితాన్ని జీవించగలిగే శక్తిగల ఏకైక వ్యక్తి యేసు మాత్రమే. యేసు శక్తిపై ఆధారపడడం ద్వారా దేవునికి మనం ప్రతిఫలం ఇవ్వాలి, మన సొంత ప్రయత్నాలమీద కాదు."*

ఎవరికీ తగినంత శక్తి లేదు
"బలమైన వ్యక్తి" భంగిమలో చేతులు రెండూ పైకెత్తి, మీ తలను "కాదు" అన్నట్టు ఊపండి.

4. ఎవరూ దేవునికి ప్రతిఫలం ఇచ్చేటంత మంచివారు కారు.

–రోమీయులకు 3:23–
అందరూ పాపం చేసారు, కనుక దేవుని తేజస్సు పంచుకోవటానికి ఎవ్వరికీ అర్హత లేదు. అందువల్ల ఈ విధానం అందరికీ వర్తిస్తుంది. వ్యత్యాసం లేదు.

*"తాము చేసిన చెడ్డపనులకన్నా మంచి పనులు ఎక్కువగా వుంటాయి కాబట్టి దేవుడు తమను వెనక్కి తీసుకుంటాడని చివరి బృందంలోని వ్యక్తులు విశ్వసిస్తారు. తాము ఎక్కువ మంచి పనులు చేశామని, దేవుని ఇష్టాన్ని పొందగలమని వారు ఖచ్చితంగా అనుకుంటారు. వారు తమను సమర్థించుకుంటారు, "అక్కడ వున్న వ్యక్తులు చేసినలాంటి చెడ్డ పనులు నేనెన్నడూ చేయలేదు" అని అంటారు. దేవుడు మన అందరినీ పరీక్ష చేస్తాడు, అయితే, తన కుమారుడు యేసు పరిపూర్ణ జీవితంతో. యేసుతో పోలిస్తే, మనమందరం తక్కువవుతాం. కేవలం యేసు మాత్రమే దేవుని ఆమోదంకోసం తగినంత త్యాగం చేశారు. కేవలం యేసు మాత్రమే మనను దేవుని కుటుంబంలోకి తెచ్చేందుక తగినంత పాటుపడ్డారు. ఆయన మంచితనాన్ని మనం నమ్మాలి తప్ప, మన సొంతాన్ని కాదు."*

- ✋ ఎవరూ తగినంత మంచివారుకాదు
  తూనికలను తూస్తున్నట్టు చేతులు ఉంచి, వాటిని పైకి, కిందికి కదిల్చి, మీ తలను "కాదు" అన్నట్టు ఊపండి.

## జ్ఞాపక వాక్యం

—యోహాను 14:6—
యేసు, "మార్గము, సత్యము, జీవము, నేనే! నా ద్వారా తప్ప తండ్రి దగ్గరకు ఎవ్వరూ రాలేరు.

- ప్రతిఒక్కరూ నిలబడి, జ్ఞాపక వాక్యాన్ని పదిసార్లు కలిసి చెప్పాలి. మొదటి ఆరుసార్లు, నేర్చుకునేవారు తమ పరిశుద్ధ గ్రంథాన్ని లేదా విద్యార్థి నోట్సును ఉపయోగించవచ్చు. చివరి నాలుగుసార్లు, వారు తమ జ్ఞాపకంనుంచి వాక్యం చెప్పాలి. ప్రతిఒక్కరూ వాక్యాన్ని చెప్పే ప్రతిసారీ దానికి సంబంధించిన రిఫరెన్స్ చెప్పాలి. నాయకులు పూర్తిచేశాక వారిని కూర్చోమని చెప్పాలి.
- ఈ క్రమాన్ని అనుసరించడం "సాధన" తరగతిలో ఏ జట్టు పాఠాన్ని పూర్తి చేసిందో శిక్షకులు తెలుసుకునేందుకు దోహదపడుతుంది.

# సాధన

- నలుగురేసి చొప్పున నాయకుల్ని బృందాలుగా విభజించండి

  *"యేసు సాధన చేసినట్టు ఈ నాయకత్వపు పాఠంలో మనం ఏం నేర్చుకున్నామో అదే శిక్షణ ప్రక్రియను ఇప్పుడు మనం ఉపయోగించబోతున్నాం."*

- శిక్షణ ప్రక్రియలో అంచెలంచెలుగా నాయకులు నడవాలి, తరగతుల్లో ప్రతిదాని తర్వాత చర్చించేందుకు వారికి 7-8 నిమిషాలు ఇవ్వాలి.

## పురోగతి

*"ఇటీవల యేసుకు అనుచరునిగా మారిన ఒక వ్యక్తి గురించి మీ బృందంతో ఒక క్లుప్తమైన సాక్ష్యం పంచుకోవాలి."*

## సమస్యలు

*"సువార్తను పంచుకోవడం దేనివల్ల మీకు కష్టంగా వుంటోందనేని మీ బృందంతో పంచుకోండి."*

## ప్రణాళికలు

*"రానున్న 30రోజుల్లో మీరుసువార్తనుపంచుకోవాలనుకుంటున్న అయిదుగురు వ్యక్తుల పేర్లను పంచుకోండి."*

- ప్రతిఒక్కరూ తమ భాగస్వామి సాధన చేసే అంశాన్ని నమోదు చేయాలి, దీనివల్ల వారికోసం తర్వాత ప్రార్థన చేయవచ్చు.

## సాధన

- "సువార్త కంకణాన్ని" ఒక మార్గదర్శిగా ఉపయోగించి, ప్రతి నాయకుడు తమ చిన్న బృందంతో సువార్తను వంతులవారీగా పంచుకోవాలి.
- బృందంలోని సభ్యులు లేచి నిలబడి, జ్ఞాపక వాక్యాన్ని పదిసార్లు కలిసి చెప్పాలి.

## ప్రార్థన

*"దేవుని కుటుంబంలోకి తిరిగి వచ్చే అవసరంగల మీ బృందంలోని వ్యక్తుల పేర్ల జాబితాకోసం ప్రార్థనకుల సమయం కేటాయించండి."*

# ముగింపు

## శిక్షకులకు శిక్షణ ఇవ్వడంలో శక్తి

తరగతికి ముందు ఒక తెల్ల బోర్డుమీద లేదా పోస్టర్ పేపర్ ముక్కమీద ఈ క్రింది పట్టికని రాయండి. తరగతికి ముందు గణాంకాలపై పరిశోధించండి, కాని నాయకులు తమ అంచనాలను ఇవ్వనివ్వండి. సరైన సంఖ్యల గురించి కొంత చురుకైన చర్చను ప్రోత్సహించేలా, పాల్గొనేవారికి సంఖ్యలను అత్యంత "వాస్తవికంగా" చేసేలా ఈ చర్చ సాగాలి.

| | | | |
|---|---|---|---|
| **మొత్తం జనాభా** | | **కొత్త చర్చి ప్రారంభం** | |
| **మొత్తం అవిశ్వాసులు** | | **సరాసరి చర్చి పరిమాణం** | |
| **మొత్తం విశ్వాసులు** | | **మొత్తం చర్చిలు** | |
| **2% లక్ష్యాన్ని సాధించేరు** | | **చర్చి లక్ష్యం** | |

*"శిక్షణా వృక్షాలు ఎందుకు ముఖ్యమైనవో నేను మీకు చూపాలనుకుంటున్నాను. మనం ఈ క్రింది పట్టికను మనం కలిసి నింపుదాం."*

(ఈ రేఖాపటంలో వ్యక్తుల బృందంకోసం చేసిన గణాంకీకరణ కేవలం ఉదాహరణకు మాత్రమే. ఒకవేళ అందరు నాయకులు ఒకే బృందంనుంచి వచ్చినట్టయితే, వారి వ్యక్తిబృందం గణాంకాలను ఉపయోగించండి. వారు వేర్వేరు వ్యక్తిబృందాలకు చెందినట్టయితే, ప్రాంతం, రాష్ట్రం లేదా దేశం సంఖ్యలను ఉపయోగించండి.)

| | | | |
|---|---|---|---|
| **మొత్తం జనాభా** | 2,000,000 | **కొత్త చర్చి ప్రారంభం** | 10 |
| **మొత్తం అవిశ్వాసులు** | 1,995,000 | **సరాసరి చర్చి పరిమాణం** | 50 |
| **మొత్తం విశ్వాసులు** | 5,000 | **మొత్తం చర్చిలు** | 100 |
| **2% లక్ష్యాన్ని సాధించేరు** | 40,000 | **చర్చి లక్ష్యం** | 800 |

*"మన ప్రజల బృందంలో మొత్తం జనాభా 2,000,000 మంది వ్యక్తులు. వీరిలో 5,000 మంది విశ్వాసులున్నారని మనం అంచనా వేశాం, అంటే 1,995,000 మంది వ్యక్తులు యేసును*

*అనుసరించడంలేదని అర్థం. కనీసం 2% ప్రజలను యేసుకోసం చేరుకోవడం లక్ష్యం, అంటే 40,00మంది ప్రజలని అర్థం. మనం ఇంకా చాలా దూరం పయనించాల్సివుంది!*

*సరాసరిన, ఉనికిలో వున్న ఒక చర్చి ప్రతి 10 సంవత్సరాలకు ఒక కొత్త చర్చిని ప్రారంభించాలి. ప్రపంచవ్యాప్తంగా ఒక సగటు చర్చి పరిమాణం 50మంది వ్యక్తులు, అంటే మన వ్యక్తిబృందంలో 100 చర్చిలున్నాయని (5,000/50) మనం అంచనా వేయవచ్చు. మన లక్ష్యం 40,000మంది ప్రజలు, కాబట్టి మరో 700 చర్చిలను మనం ప్రారంభించాల్సిన అవసరం వుంది. ఈ సంఖ్యలు సుమారుగా వేసినవి, కాని మన వ్యక్తిబృందంలో ఏం జరుగుతోందనేదానిపై ఒక చిత్రం ఏర్పడడానికి సాయపడతాయి."*

*సగటు సంప్రదాయ చర్చి మరో చర్చిని ప్రారంభించడానికి పదేళ్ళు తీసుకుంటుంది, కాబట్టి పదేళ్ళలో మనం చర్చిల సంఖ్యను రెట్టింపు చేయాలి. మొత్తం చర్చిల సంఖ్యను 800 చేయడం (40,000/50) మన లక్ష్యం. కొన్ని చర్చిలు యాభైమందికన్నా ఎంతో ఎక్కువమంది హాజరుతో వుంటాయి, కాని చాలా చర్చిలు చిన్నవిగా వుంటాయి, కనుక అది ఒక మంచి అంచనా. మన లక్ష్యాన్ని సాధించేందుకు రెండు భిన్నమైన మార్గాలను పోల్చిచూద్దాం."*

| **సాంప్రదాయిక చర్చిలను ప్రారంభించండి** | **ఏళ్ళు** | **నాయకులకి శిక్షణనివ్వడం** | **ఏళ్ళు** |
|---|---|---|---|
| 100 | | 5,000 | |
| 200 | 10 | 10,000 | 1 |
| 400 | 20 | 20,000 | 2 |
| 800 | 30 | 40,000 | 3 |

*మీరు చూసినట్టయితే, బృందాలను ప్రారంభించడానికి నాయకులకు శిక్షణనివ్వడంమీద మనం దృష్టి కేంద్రీకరిస్తే, మన లక్ష్యాన్ని మూడేళ్ళలో మనం సాధించగలం. ప్రస్తుతం మనకు 5,000మంది విశ్వాసులున్నారు. ప్రతి ఒక్కరూ సువార్తను పంచితే, ఒక వ్యక్తిని యేసువైపు నడిపిస్తే, ఒక బృందంలో*

*నాయకులుగా వారికి శిక్షణనిస్తే, ఇదే విధంగా ఎలా చేయాలో వారికి బోధిస్తే, ప్రతి యేటా మనం రెట్టింపు అవుతాం, మూడేళ్ళ తర్వాత 40,000మంది విశ్వాసులను కలిగివుంటాం.*

*ఒకవేళ మనం పూర్తిగా సంప్రదాయ పద్ధతిలో చర్చిలను ప్రారంభించడం మీద ఆధారపడితే, మనం మన లక్ష్యాన్ని 30 యేళ్ళకు చేరుకోగలం. ప్రస్తుతం మనకు 100 చర్చిలున్నాయి, అవి ప్రతి పదేళ్ళకూ రెట్టింపయితే, 30 సంవత్సరాలలో మనకు 800 చర్చిలుంటాయి.*

*మూడేళ్ళకు, ముప్పయ్యేళ్ళకు మధ్య చాలా పెద్ద వ్యత్యాసం వుంది!*

*చర్చిల్లోవున్న సాధారణమైన సమస్యేమిటంటే, నాయకులుగా తయారయేందుకు వ్యక్తులను తయారుచేసే ఒక ప్రక్రియను వారు ఉపయోగించరు. దీని ఫలితంగా, కొత్త చర్చిలను లేదా కొత్త బృందాలను ఏర్పాటు చేసేందుకు సాయపడే నాయకులు కొద్దిగా మాత్రమే వుంటారు. మనం యేసు మాదిరిగా శిక్షణనిచ్చినప్పుడు, ఒక సరళమైన, కాని శక్తివంతమైన మార్గంలో ఈ సమస్యను అది పరిష్కరిస్తుంది."*

## నా యేసు వ్యూహం

- తమ వద్దగల పాల్గొనేవారి గైడ్ ను తిప్పి, "యేసు ప్రణాళిక"ను చూడమనండి. తరగతి చివరిలో బృందంతో తమ యేసు ప్రణాళికను నాయకులు పంచుకోవాలని వివరించండి. ఆ తర్వాత, తమ కుటుంబంమీద, పరిచర్యమీద, ప్రణాళికమీద, దేవుడి ఆశీస్సులకోసం నాయకులు ప్రార్థించాలి.

  *"మీ లక్ష్యమైన బృందంకోసం జనసంఖ్యా వివరాలలో నింపేందుకు బాణంలో ఒక ప్రదేశాన్ని మీరు గుర్తించాలి. ప్రార్థనకోసం కొన్ని క్షణాలు తీసుకోండి, మీకు వీలైనంత ఉత్తమంగా ఖాళీలను పూరించండి. మెరుగైన సమాచారాన్ని మీరు అందుకున్నట్టయితే వాటిని మీరు ఆ తర్వాత ఎల్లప్పుడూ మార్చుకోవచ్చు."*

# 7

# శిష్యులను తయారుచేయడం

ఒక గొప్ప నాయకునికి ఎల్లప్పుడూ గొప్ప వ్యూహం వుంటుంది. శిష్యులకు పరిచర్యలకోసం లూకా10 లో ఒక సరళమైన, అయితే శక్తివంతమైన వ్యూహాన్ని యేసు ఇచ్చారు: మీ మనసును సిద్ధపరచుకోండి, శాంతిగల వ్యక్తులను గుర్తించండి, సువార్తను పంచుకోండి, ఫలితాలను విశ్లేషించండి. అనుసరించేందుకు ఒక మంచి వ్యూహాన్ని యేసు మనకు ఇచ్చారు.

మనం ఒక పరిచర్యను ఒక చర్చిలో, ఒక కొత్త చర్చిలో లేదా ఒక గదిలోని బృందంతో ప్రారంభించినట్టయితే, అనవసరమైన పొరపాట్లను నివారించేందుకు యేసు ప్రణాళికలోని మెట్లు మనకు సాయపడతాయి. వారి వ్యక్తిగత యేసు వ్యూహాలలో ఒకరికొకరు ఎలా శిక్షణనిచ్చుకోవాలనేది నాయకులకు ఈ పాఠం బోధిస్తుంది. బృందంలో తమ యేసు వ్యూహాన్ని వివరించడం దిశగా కూడా వారు పనిచేయడం ప్రారంభించవచ్చు.

# స్తోత్రం

- రెండు ఆరాధనా గీతాలను కలిసి పాడాలి. ఈ తరగతికోసం ప్రార్థించాలని ఒక నాయకుడిని కోరాలి.

# పురోగతి

- అతని లేదా ఆమె బృందాన్ని దేవుడు ఎలా ఆశీర్వదించాడో ఒక క్లుప్తమైన సాక్ష్యాన్ని (మూడు నిమిషాలు) పంచుకోవాల్సిందిగా శిక్షణలోవున్న మరో నాయకుడిని అడగాలి. ఆ నాయకుడు సాక్ష్యాన్ని పంచుకున్నాక, అతని లేదా ఆమెకోసం ప్రార్థించాల్సిందిగా బృందాన్ని కోరాలి.
- ప్రత్యామ్నాయంగా, "పురోగతి, సమస్యలు, వ్యూహం, సాధన, ప్రార్థన" నాయకత్వ శిక్షణ ప్రక్రియను ఉపయోగించి ఒక నాయకునితో ఒక శిక్షణ సమయాన్ని నమూనాగా చేయవచ్చు.

# సమస్య

*"వ్యూహం వేయడంలో మనం విఫలమైనప్పుడు, మనం విఫలమయ్యేందుకు వ్యూహం వేసుకుంటాం. ఒక సరళమైన, వ్యూహాత్మకమైన ప్రణాళికను అభివృద్ధి చేయడం కష్టం. భవిష్యత్తుకోసం ఒక స్పష్టమైన మార్గాన్ని నడిపించడానికి బదులుగా సమస్యలపై స్పందించడంలో తమ సమయంలోని ఎక్కువ భాగాన్ని చాలామంది నాయకులు ఖర్చుచేస్తారు."*

# ప్రణాళిక

*"మనం యేసును అనుసరించినప్పుడు, అదే విధంగా మనం చేసినప్పుడు తప్పిపోయినవారి అన్వేషణకు, రక్షణకు యేసు వస్తారు. మనం కూడా మన కార్యానికి వర్తింపజేసుకునే ఒక స్పష్టమైన వ్యూహాన్ని శిష్యులకు ఆయన ఇచ్చారు."*

# సమీక్ష

**స్వాగతం**

చర్చిని ఎవరు నిర్మిస్తారు?
అది ఎందుకు ముఖ్యమైనది?
యేసు తన చర్చిని ఏ విదంగా నిర్మించుకుంటాడు?

దేవుని బలంగా విశ్వసించండి
సువార్తని పంచుకోండి
శిష్యుల్ని తయారు చేయండి
బృందాలని, చర్చిలను ప్రారంభించండి
నాయకులని అభివృద్ధి చేయండి

*—1 కొరంథీయులు 11:1—నేను క్రీస్తును అనుసరించిన విధంగా, మీరు నన్ను అనుసరించండి. (NAS)*

**యేసు వలె శిక్షణ ఇవ్వడం**

యేసు నాయకులకి శిక్షణ ఇచ్చారు?

పురోగతి
సమస్యలు
ప్రణాళికలు
సాధన
ప్రార్థన

*—లూకా 6:40—శిష్యుడు తన గురువుకన్నా గొప్ప కాదు. కాని శిక్ష సంపూర్ణంగా పొందిన తర్వాత అతని గురువుతో సమానమౌతాడు. (HCSB)*

**యేసులా సారథ్యం వహించండి**

ఎవరు గొప్ప నాయకుడని యేసు చెప్పెను?
గొప్ప నాయకుడికి వుండే ఏడు లక్షణాలు ఏమిటి?

1. గొప్ప నాయకులు ప్రజలని ప్రేమిస్తారు
2. గొప్ప నాయకులకి వారి లక్ష్యం తెలిసి వుంటుంది
3. గొప్ప నాయకులు వారి అనుయాయులకి సేవచేస్తారు
4. గొప్ప నాయకులు దయతో సరిదిద్దుతారు

5. గొప్ప నాయకులకి జట్టులో సమస్యలు తెలుస్తాయి
6. గొప్ప నాయకులు మంచి నమూనాగా నిలుస్తారు.
7. గొప్ప నాయకులకి తమకి దైవానుగ్రహముందని తెలుస్తుంది

*—యోహాను 13:14-15—కాబట్టి ప్రభువును బోధకుడనైన నేను మీ పాదములు కడిగిన యెడల మీరు ను ఒకరి పాదములను ఒకరు కడుగవలసినదే. నేను మీకు చేసిన ప్రకారము మీరు ను చేయవలెనని మీకు మాదిరిగా ఈలాగు చేసితిని*

**బలంగా ఎదగండి**

దేవుడు మీకు ఏ వ్యక్తిత్వాన్ని ఇచ్చాడు?

సైనికుడు
అన్వేషకుడు
గొర్రెల కాపరి
విత్తులు నాటేవాడు
కుమారుడు/కుమార్తె
పరిశుద్ధుడు
సేవకుడు
కార్యదక్షుడు

ఏ రకం వ్యక్తిత్వం దేవునికి చాలా ఇష్టమవుతుంది?
ఏరకమైన వ్యక్తిత్వం ఉత్తమ నాయకులని ఇస్తుంది?

*—రోమీయులకు 12:4-5—దేహానికి ఎన్నో అవయవాలుంటాయి. ఈ అవయవాలన్నిటికీ ఒకే పని ఉండదు. అదే విధంగా అధిక సంఖ్యలో ఉన్న మనమంతా క్రీస్తులో ఒకే దేహంగా రూపొందింపబడ్డాము. ప్రతి సభ్యునికి మిగతా సభ్యులతో సంబంధం ఉంది.*

**కలిసి బలపడండి**

ప్రపంచంలో ఎందుకు ఎనిమిది రకాల ప్రజలు వున్నారు?

యేసు ఎలా వుంటారు?

సైనికుడు

అన్వేషకుడు

గొర్రెల కాపరి

విత్తులు నాటేవాడు

కుమారుడు/కుమార్తె

పరిశుద్ధుడు

సేవకుడు

కార్యదక్షుడు

ఘర్షణ తలెత్తినప్పుడు మనకున్న మూడు ఐచ్ఛికాలు ఏమిటి?

పారిపోవడం

ఒకరితోఒకరు కొట్లాట

కలిసి పనిచేసేందుకు దేవుని ఆత్మతోమార్గం వెతుక్కోవడం

*—గలతీయులకు 2:20—నేను క్రీస్తుతో సహా సిలువ వేయబడ్డాను. కాబట్టి నేను జీవించటం లేదు. క్రీస్తు నాలో జీవిస్తున్నాడు. ఈ దేహంలో నన్ను ప్రేమించి నా కోసం మరణించిన దేవుని కుమారుని పట్ల నాకున్న విశ్వాసంవల్ల నేను జీవిస్తున్నాను. (NAS)*

**సువార్తని పంచుకోండి**

సాధారణ సువార్తని నేను ఎలా పంచుకోగలను ?

బంగారురంగు పూస

నీలం పూస

ఆకుపచ్చ పూస

నల్లపూస

తెల్ల పూస

ఎర్ర పూస

మనకు యేసు సాయం ఎందుకు కావాలి?
దేవుని యొద్దకు చేరేందుకు ఎవరూ తగినంత తెలివైనవారుకాదు
దేవుని చేరుకోడానికి ఎవరూ తగినంత ఇవ్వడం లేదు
దేవునికి ప్రతిఫలం ఇచ్చేందుకు ఏ ఒక్కరూ శక్తివంతులు కారు
ఎవరూ దేవునికి ప్రతిఫలం ఇచ్చేటంత మంచివారు కారు.

*—యోహాను 14:6—యేసు యేసు, "మార్గము, సత్యము, జీవము, నేనే! నా ద్వారా తప్ప తండ్రి దగ్గరకు ఎవ్వరూ రాలేరు."*

## యేసు ప్రణాళికలో మొదటి మెట్టు ఏది?

—లూకా 10:1 -4—
1ఆ తర్వాత యేసు మరొక డెబ్బది రెండు మంది శిష్యులను నియమించాడు. వాళ్ళను జతలు జతలుగా తాను వెళ్ళబోయే ప్రతి గ్రామానికి, పల్లెకు తన కంటే ముందు పంపుతూ,
2"పంటబాగా పండింది. కాని పనివాళ్ళు తక్కువగా ఉన్నారు. అందువల్ల పంటనిచ్చిన ఆ ప్రభువును పని వాళ్ళను తన పొలాలకు పంపమని ప్రార్థించండి.
3"వెళ్ళండి! తోడేళ్ళ మందలోకి గొఱ్ఱెల్ని పంపినట్లు మిమ్మల్ని పంపుతున్నాను..
4మీ వెంటడబ్బు దాచుకొనే సంచి కాని, జోలి కాని, చెప్పులు కాని, తీసుకు వెళ్ళకండి. దారి మీద ఎవ్వరితో మాట్లాడకండి.

# 1. మీ హృదయాలను సిద్ధం చేసుకోండి (1-4)

## జోడీలుగా వెళ్ళండి (1)

*"మొదటి వాక్యంలో, జోడీలుగా వెళ్ళాలని యేసు చెప్పారు: చాలా సంస్కృతుల్లో, అంటే ఇద్దరు పురుషులు లేదా ఇద్దరు మహిళలు. భాగస్వామి లేకుంటే, మీరు ఒంటరి అవుతారు. ఒకసారి ఒకసారి ఒకటి ఇప్పటికీ ఒకటితో సమానం. అయితే, రెండు సార్లు రెండు సార్లు రెండు ఎనిమిదితో సమానం. హెచ్చవేతలోని సామర్థ్యం ఒక భాగస్వామితో పెరుగుతుంది.*

*కష్టసమయాలు, ముఖ్యంగా వారు ఒంటరిగా పనిచేసినప్పుడు, వ్యక్తులను నిరుత్సాహపరుస్తాయి. బైబిల్ పొడవునా, భాగస్వాములతో కలిసి ఆధ్యాత్మిక నాయకులు పనిచేసారు. తన వ్యూహంలో ఈ సాధనను యేసు పునరుద్ఘాటించారు."*

- ఈ క్రింది స్కిట్ ప్రదర్శించడంద్వారా ఈ సూత్రాన్ని బోధించండి.

### ☙ నా మీద నేర్చుకోండి ☙

*"మీరు ఒక చోటికి పరిచర్యకోసం ఒంటరిగా వెళ్ళి, ప్రమాదానికి గురైతే ఏం జరగవచ్చు?"*

  - మీరు పరిచర్య ప్రదేశానికి వెళ్తున్నట్టయితే గది చుట్టూ నడవండి. మీరు ప్రమాదానికి గురయ్యారని, మీ కాలు విరిగిందని ప్రతి ఒక్కరికీ చెప్పండి. ఇతరులకు పరిచర్య కోసం ప్రయత్నిస్తున్నప్పుడు గది చుట్టూ కుంటండి. అప్పుడు మెరుపు మిమ్మల్ని తాకిందని ప్రకటించండి. పరిచర్యను కొనసాగించేందుకు ప్రయత్నించండి, కాని మీ మెడను నులుముకోండి.

*"భాగస్వామి నాతో కలిసి వున్నట్టయితే సంఘటనలు భిన్నంగా ఎలా వుండేవి?"*

- ○ ఇదే దృశ్యాన్ని మళ్ళీ చేయండి, కాని ఈ సారి ఒక భాగస్వామితో. ప్రమాదం తర్వాత కట్టు కట్టేందుకు మీ భాగస్వామి సాయపడి, మీ కోసం శ్రద్ధ తీసుకుంటాడు. మీ చేతిలో లోహపు కడ్డీని మీరు పట్టుకున్నప్పుడు వానకు దూరంగా వుండాలని మీ భాగస్వామి మిమ్మల్ని హెచ్చరిస్తాడు.

*"జోడీలుగా వెళ్ళాలని యేసు చెప్పినప్పుడు ఆయన తెలివైనవారు. ఇబ్బందులు వస్తాయని, అవి చేసేటప్పుడు మనకు వేరొకరి సాయం అవసరమని ఆయనకు తెలుసు."*

- రెండు చేతుల చూపుడు, మధ్య వేళ్ళను "కలిసి" నడిచేట్టుగా ఉపయోగించండి.

*"మీ భాగస్వామిగా వుంటాడని మీరు విస్వసించే వ్యక్తి పేరును "నా యేసు వ్యూహం" మొదటి వరుసలో రాయండి."*

## యేసు పని చేస్తున్న చోటికి వెళ్ళండి (1)

*"యేసును మనం అనుసరిస్తున్నందున, మనంతటమనంగా చేసేదేం లేదు, కేవలం యేసు ఎక్కడ పనిచేస్తున్నారో చూసేందుకు వెతికి, ఆయనతో చేరాలి. మనం ఎక్కడికి వెళ్ళాలని యేసు అనుకుంటున్నారో చూడడం ప్రతిసారీ సులభం కాదు. సువార్త ద్వారా, ఆయన మనను ప్రేమిస్తారు, మనకు చూపిస్తారు."*

- శిష్యరిక తరగతినుంచి "వెళ్ళండి" పాఠంలోని చేతి కదలికలను సమీక్షించండి.

*"నా అంతట నేనుగా ఏదీ చేయలేదు."*

- మీ గుండె పై ఒక చేతిని వుంచి, తలను 'లేదు' అన్నట్టు ఊపండి.

*"దేవుడు ఎక్కడ పనిచేస్తున్నాడో చూసేందుకు నేను వెతుకుతున్నాను."*

- మీ కళ్ళపైన ఒక చేతిని వుంచి, కుడివైపు, ఎడమవైపు వెతకండి.

*"ఆయన ఎక్కడ పనిచేసినా, నేను ఆయనతో చేరుతాను."*

- మీ ముందరవున్న ఒక ప్రదేశంవైపు చేతిని చూపి, తలను అవునన్నట్టు ఊపండి.

*"ఆయన నన్ను ప్రేమిస్తున్నారని, నాకు చూపుతారని నాకు తెలుసు."*

- చేతులను ప్రార్థిస్తున్నట్టు పైకెత్తి, తర్వాత మీ గుండెపై వాటిని అడ్డంగా వుంచండి.

*"యేసు ఎక్కడ పనిచేస్తున్నారో, మీరు ఎక్కడికి వెళ్ళాలని ఆయన పిలుస్తున్నారో "నా యేసు వ్యూహం" మొదటి వరుసలో రాయండి."*

## ఫలసాయంగా వచ్చిన నాయకులకోసం ప్రార్థించండి (2)

*"రెండవ వాక్యంలో, మనం వెళ్ళేముందు పనికోసం ప్రార్థించాలని యేసు మనను ఆజ్ఞాపించారు. తన వ్యూహాన్ని అమలుచేసేముందు యేసు మనఃపూర్వకంగా ప్రార్థించేవారు. మనం మన వ్యూహాన్ని ప్రారంభించడానికి ముందు ప్రార్థనలో మనం కూడా ఎక్కువ సమయం వెచ్చించాలి."*

*“మనం ప్రార్థించినప్పుడు, మన జట్టులోని వ్యక్తులకోసం, ఆయన ఎలా పనిచేస్తున్నారనేదానికోసం, మనం చేరుకునే ప్రజలకోసం దేవుడిని మనం స్తోత్రం చేయాలి.”*

స్తోత్రం
ఆరాధనతో చేతులు పైకెత్తండి.

*“మా జీవితాల్లోని పాపాలకు మేము పశ్చాత్తాపపడుతున్నాం. మమ్మల్ని అనుసరించే ప్రజల జీవితాల్లో ఏవైనా పాపాలుంటే వాటికోసం మేము పశ్చాత్తాపపడుతున్నాం. మేము చేరుకునే బృందంలో ఏవైనా పాపాలుంటే వాటికోసం కూడా మేము పశ్చాత్తాప పడుతున్నాం (మూఢవిశ్వాసం, ఐడియల్ వర్షిప్, విగ్రహారాధన లేదా ఉదాహరణకోసం తాయెత్తులను ఉపయోగించండి.)”*

పశ్చాత్తాపం
అరచేతులను వెనుకవైపు ముఖంతో కప్పండి; తలను పక్కకి తిప్పండి.

*“తర్వాత మనం పనిచేసే చోట స్థానిక నాయకులను మనకు ఇవ్వాల్సిందిగా దేవుడిని మనం అడగాలి. యేసును అనుసరించే నాయకులుగా మనను రూపొందించమని మనం దేవుడిని అడగాలి, దీనివల్ల ఇతరులు మనను అనుసరిస్తారు, వారు యేసును అనుసరిస్తారు.”*

అడగండి
స్వీకరిస్తున్నట్టు దోసిలపట్టండి.

*“చివరగా, మనం ఏం చేయాలని దేవుడనుకుంటున్నాడో దానికి తలవొగ్గండి”*

తలవొగ్గండి
ప్రార్థనలో చేతులు మడిచి, గౌరవానికి చిహ్నంగా నుదుటికి పైభాగాన వాటిని వుంచండి.

*"మీరు వెళ్ళే చోటులో మీరు ప్రార్థించబోయే సమర్థులైన నాయకుల పేర్లను "నా యేసు వ్యూహం" మొదటి వరుసలో రాయండి."*

## విధేయంగా వెళ్ళండి (3)

*"మూడో వాక్యంలో, తాను తోడేళ్ళమధ్యకి గొర్రెల్ని పంపుతున్నానని యేసు చెప్పారు, కనుక మనం విధేయంగా వెళ్ళాలి. విధేయమైన హృదయంనుంచి వచ్చిన ఒక సందేశాన్ని ప్రజలు వింటారు. మనం గర్విష్టులమని లేదా కోపిష్టులమని వారు విశ్వసిస్తే మనం చెప్పేదివారు వినరు."*

- ఈ కింది స్కిట్ ని ప్రదర్శించడంద్వారా ఈ సూత్రాన్ని బోధించండి.

### ෴ పెద్ద నాయకుడు? ෴

*"నేను ఒకవేళ ఈ విధంగా వారి గ్రామానికి వచ్చినట్టు భావించినట్టయితే, ఒక గ్రామంలోని ప్రజలు ఏం ఆలోచిస్తారని మీరు అనుకుంటున్నారు...?"*

- మీ రొమ్మును విరుచుకొని చుట్టూ నడిచి, "నేనొక పెద్ద నాయకుడిని, నేను చెప్పేది మీరు తప్పనిసరిగా వినాలి" అని అనండి. మీరు అతి పెద్దవారని, ఉత్తమైనవారమని మీరు ఆలోచిస్తారన్నది ప్రతిఒక్కరికీ తెలిసేలా చేయండి.

*"విధేయంగా వెళ్ళాలని యేసు చెప్పినప్పుడు ఆయన తెలివైనవారు. సందేశకుడు విధేయంగా వున్నప్పుడు, ఇతరులకు సాయపడే హృదయం వున్నప్పుడు ప్రజలు ఎక్కువగా గౌరవిస్తారు, పెత్తనం చేసే వ్యక్తిని ఎవరూ ఇష్టపడరు."*

✋ విధేయంగా వెళ్ళండి
చేతులను "ప్రార్థించే చెయ్యి" భంగిమలో వుంచి, వంగండి.

*"మీకు "విధేయంగా వెళ్ళండి" అనేది ఎలా వర్తిస్తుంది: అనే ప్రశ్న కు సమాధానాన్ని "నా యేసు వ్యూహం" మొదటి వరుసలో రాయండి."*

## దేవుని పై ఆధారపడండి, డబ్బుమీద కాదు (4)

*"యేసు వ్యూహంలో, మనం ఒక పరిచర్యను లేదా కార్యాన్ని ప్రారంభించినప్పుడు అనుసరించాల్సిన సూత్రాలను యేసు స్పష్టంగా మనకు ఇచ్చారు. క్రైస్తవ చరిత్ర పొడవునా, పరిచర్యలో నాయకులు అనేక పొరపాట్లు చేశారు, ఎందుకంటే వారు ఈ సూత్రాలలో ఒకదాన్ని విస్మరించారు. మన పరిచర్య లేదా కార్యం తప్పనిసరిగా దేవునిపై ఆధారపడాలి తప్ప డబ్బుమీద కాదని యేసు మనకు చెప్పారు. మనం దేవునికి లేదా డబ్బుకి సేవ చేయవచ్చు, కాని రెండిటికీ కాదు. ప్రతి ఒక్కటీ దేవునిపైనా ఆధారపడివుంటుంది తప్ప డబ్బుమీద కాదని మనం తెలుసుకోవాలి."*

- ఈ క్రింది స్కిట్ ని ప్రదర్శించడంద్వారా ఈ సూత్రాన్ని బోధించండి.

### ☙ డబ్బు తేనె లాంటిదా? ☙

*"మనం ఒకవేళ ఈ విధంగా వారి గ్రామానికి వచ్చినట్టు భావించినట్టయితే, ఒక గ్రామంలోని ప్రజలు ఏం ఆలోచిస్తారని మీరు అనుకుంటున్నారు...?"*

- ఒక సంచిని మీతో తీసుకొని, ఒక గ్రామంలో మీరు ప్రవేశించినట్టు నటించండి. నాయకుల్లో ఒకరిని సమీపించి, "మనం గ్రామంలో ఒక కొత్త చర్చిని ప్రారంభిద్దాం. మన దగ్గర టన్నులకొద్దీ డబ్బుంది. రండి, నేను మీకేం చేయగలలనో చూడండి!" అని అనండి. బృందంలోని అనేకమంది నాయకులతో ఇదే ప్రసంగం తిరిగి చేయండి.

*"డబ్బులో విశ్వాసం వుంచవద్దని యేసు చెప్పినప్పుడు ఆయన తెలివైనవారు. పరిచర్యలో, యేసు దేవుని కుమారుడు, ప్రపంచానికి రక్షకుడు కనుక ప్రజలు ఆయన వద్దకు వస్తారు, హామీలవల్లో, డబ్బువల్లో, సాయంవల్లో కాదు. డబ్బు తేనె లాంటిది, దేవునిమీద కాకుండా, దానిమీద మనం ఆధారపడినట్టయితే అది మనకు ఇబ్బందులు కలిగిస్తుంది."*

> దేవునిమీద ఆధారపడండి, డబ్బుమీద కాదు
> మీ చొక్కా జేబులోంచి డబ్బు తీస్తున్నట్టు నటించండి, తలను "వద్దు" అన్నట్టు ఆడించండి, తర్వాత చేతులను స్వర్గంవైపు చూపి, మీ తలను "అవును" అన్నట్టు ఊపండి.

*"మీ కొత్త పరిచర్య లేదా కార్యానికి వెచ్చించేందుకు మొదటి సంవత్సరంలో ఎంత ఖర్చవుతుందనుకుంటున్నారో "నా యేసు వ్యూహం" మొదటి వరుసలో రాయండి."*

## ఆయన పిలిచే చోటికి నేరుగా వెళ్ళండి (4)

*"రోడ్డుపక్కన ఎవరినీ పలకరించవద్దని నాలుగో వాక్యంలో యేసు మనను ఆదేశించారు. మొండిగా వుండవద్దని ఆయన మనను ఆదేశించలేదు, కాని ఆయన మనకు ఇచ్చిన కార్యంపై దృష్టిపెట్టమన్నారు. మంచి పనులు చేసేటప్పుడు, ఉత్తమమైన చర్యలు చేయడానికి బదులుగా, మనలో చాలామంది సులువుగా పక్కదారులు పడతాం."*

- ఈ క్రింది స్కిట్ ని ప్రదర్శించడంద్వారా ఈ సూత్రాన్ని బోధించండి.

## ☙ మంచి కలవరపాటు? ☙

*“నేను ఒకవేళ ఈ విధంగా వారి గ్రామానికి వచ్చినట్టయితే గ్రామంలోని ప్రజలు ఏమనుకుంటారని మీరు భావిస్తున్నారు...?”*

- *ఈ సూత్రాన్ని శిక్షణార్థి ప్రదర్శించబోతున్నారని ప్రతి ఒక్కరికీ చెప్పండి. గదికి అవతలిచివర్న వున్న ఒక బందాన్ని చూపించి చెప్పండి.*

*“వచ్చి వారికి సాయపడాల్సిందిగా నా స్నేహితుడిని ఒక వ్యక్తుల బృందం కోరింది. ఏం జరిగిందో చూడండి.”*

- తాను అది చేసేటప్పుడు ఏం చేశాడనేది నాయకులకు శిక్షణార్థి వివరించాలి. సాయం కావాల్సిన వ్యక్తుల బృందంపైపు శిక్షణార్థి వెళ్ళాలి, కాని తన స్నేహితులకు వీడ్కోలు చెప్పాలని అతను గుర్తుంచుకోవాలి. తన స్నేహితులతో అతను కూర్చొని, వారితో కొద్దిసేపు మాట్లాడాలి. కొన్ని నిమిషాల తర్వాత, అతను తాను ఒక కార్యంపై వెళ్ళాలని “గుర్తుచేసుకోవాలి.” అతను తిరిగి మొదలు పెట్టడానికి లేవాలి, కాని తన చెల్లెలికి కొంత డబ్బు ఇవ్వాలని అతను గుర్తుచేసుకోవాలి, కాబట్టి అతను ఆమె ఇంటికి వెళ్ళాలి. అతనికి ఆమె భోజనం పెట్టి, రాత్రి అక్కడ ఉండాలని కోరుతుంది. మూడోసారి అతను ప్రారంభించాక, సాంస్కృతికంగా సరిపడే మరో సాకు తయారు చేసుకుంటాడు. చివరిగా, అతను పరిచర్య ప్రాంతానికి వెళ్లాక, అతను చెప్పేది వినాలని ఇప్పుడు గ్రామంలో ఎవరూ అనుకోరు.

*“పరిచర్య చేయాల్సిందిగా తాను పిలిచిన చోటికి నేరుగా వెళ్ళాలని యేసు మనకు చెప్పడంద్వారా ఆయన తెలివైనవారు. ప్రపంచంలోని సంరక్షణలు మనను సులువుగా దారి*

*మళ్ళిస్తాయి, ఒక పరిచర్య ప్రదేశంలో దేవుడు ఏం చేస్తాడో దాన్ని మనం కోల్పోయేందుకు కారణమవుతాయి."*

> ✋ రెండు చేతుల అరచేతులను, వేళ్ళను కలిపి, "తిన్నని" మార్గంలో కదిలించండి.

*"మీ నోట్స్ లో మీరు ఎదుర్కొనే అవకాశం వున్న కలవరాలను ఒక జాబితాగా "నా యేసు వ్యూహం" మొదటి వరుసలో రాయండి."*

## జ్ఞాపక వాక్యం

> —లూకా 10:2—
> "పంటబాగా పండింది. కాని పనివాళ్ళు తక్కువగా ఉన్నారు. అందువల్ల పంటనిచ్చిన ఆ ప్రభువును పని వాళ్ళను తన పొలాలకు పంపమని ప్రార్థించండి.

- ప్రతిఒక్కరూ నిలబడి, ఈ జ్ఞాపక వాక్యాన్ని పదిసార్లు కలిసి చెప్పాలి. మొదటి ఆరుసార్లు, నేర్చుకునేవారు తమ పరిశుద్ధ గ్రంథాన్ని లేదా విద్యార్థి నోట్సును ఉపయోగించవచ్చు. చివరి నాలుగుసార్లు, వారు తమ జ్ఞాపకంనుంచి వాక్యం చెప్పాలి. ప్రతిఒక్కరూ వాక్యాన్ని చెప్పే ప్రతిసారీ దానికి సంబంధించిన రిఫరెన్స్ చెప్పాలి. నాయకులు పూర్తిచేశాక వారిని కూర్చోమని చెప్పాలి.
- ఈ క్రమాన్ని అనుసరించడం "సాధన" తరగతిలో ఏ జట్టు పాఠాన్ని పూర్తి చేసిందో శిక్షకులు తెలుసుకునేందుకు దోహదపడుతుంది.

# సాధన

- నాయకులను నాలుగు బృందాలుగా విభజించండి.ఈ నాయకత్వపు పాఠంలోని శిక్షణ ప్రక్రియను ఉపయోగించి, ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలివ్వమనండి.

- శిక్షణ ప్రక్రియలో అంచెలంచెలుగా నాయకులు నడవాలి, తరగతుల్లో ప్రతిదాని తర్వాత చర్చించేందుకు వారికి 7-8 నిమిషాలు ఇవ్వాలి.

## పురోగతి

*“ఈ మెట్టులో ఏ భాగం మీ బృందంలో పాటించేందుకు అత్యంత సులువుగా వుంటుంది?”*

## సమస్యలు

*“ఈ మెట్టులో ఏ భాగం మీ బృందంలో పాటించేందుకు అతి కష్టంగా వుంటుంది?”*

## ప్రణాళికలు

*“యేసు వ్యూహంలో ఈ మెట్టును పాటించడానికి రానున్న 30 రోజుల్లో మీ బృందంలో మీరు చేయడం ప్రారంభించే ఒక చర్య ఏమిటి?”*

- ప్రతిఒక్కరూ మిగిలినవారు సాధన చేసే అంశాన్ని నమోదు చేయాలి, దీనివల్ల వారికోసం తర్వాత ప్రార్థన చేయవచ్చు.

## సాధన

*“యేసు వ్యూహంలో ఈ మెట్టును పాటించడానికి రాబోయే 30 రోజుల్లో మీ బృందంలో మీరు మెరుగుపరచుకునే ఒక చర్య ఏమిటి?”*

- ప్రతిఒక్కరూ తమ భాగస్వామి సాధన చేసే అంశాన్ని నమోదు చేయాలి, దీనివల్ల వారికోసం తర్వాత ప్రార్థన చేయవచ్చు.
- తాము సాధనచేసే నైపుణ్యాన్ని ప్రతి వ్యక్తి పంచుకున్నాక, నాయకులు లేచి నిలబడి, జ్ఞాపక వాక్యాన్ని పదిసార్లు కలిసి చెప్పాలి.

## ప్రార్థన

- ప్రతిఒక్కరి వ్యూహాలకోసం ప్రార్థనకు సమయం కేటాయించాలి.


# ముగింపు

## నా యేసు వ్యూహం

- తమ పాల్గొనేవారి గైడ్ లో "యేసు వ్యూహం" పేజీని తిప్పాల్సిందిగా నాయకులను కోరండి.

*"ఈ పాఠంలోని మీ నోట్స్ ని ఉపయోగించి, మీ పనిని మీరు ఎలా చేస్తారు- అనే దానిపై మీ యేసు వ్యూహంలోని మొదటి వరుసను నింపండి. లూకా 10లో పరిచర్యకోసం యేసు సూత్రాలను మీరెలా అనుసరిస్తారనే దానిపై స్పష్టమైన వివరాలు రాయండి."*

# My Jesus Plan



# 8

# బృందాలు ప్రారంభించండి

యేసు వ్యూహంలో మెట్టు 1ని తమ హృదయాల్లో నాయకులు సంసిద్ధులవాలి. మెట్లు 2, 3, 4లను «బృందాలను ప్రారంభించండి» పాఠం చెబుతుంది. లూకా 10లోని యేసు వ్యూహం సూత్రాలను అనుసరించడంద్వారా పరిచర్యలోను, కార్యంలోను అనేక పొరపాటాలను మనం సులువుగా నివారించవచ్చు. వారు తమ వ్యక్తిగత «యేసు వ్యూహం»లో నింపిన విధంగా, తరగతి చివర్లో ఈ సూత్రాలను నాయకులు వర్తింపజేయాలి.

మెట్టు 2 సంబంధాలను వృద్ధి చేసుకోవడానికి సంబంధించినది. దేవుడిని ఆయన పనిచేసేచోట మనం కలుసుకొని, సందేశానికి స్పందించిన ప్రభావవంతమైన వ్యక్తులను గుర్తించాలి. వారు మనకు ఇచ్చినది తిని, తాగి వారికి మన ఆమోదాన్ని చూపాలి. మనం బోధించే సందేశపు సమన్వయానికిది అపకీర్తి తెస్తుంది. కనుక ఒక స్నేహంనుంచి మరొకదానికి మనం మళ్ళిపోకూడదు.

మెట్టు 3లో మనం సువార్తను పంచుకుంటాం. యేసు ఒక గొర్రెలకాపరి, ప్రజలను రక్షించాలని, అందించాలని కోరుకుంటారు. ఈ మెట్టులో, తమ పరిచర్యద్వారా స్వస్థతను తీసుకువచ్చే మార్గాలను

వెతికేందుకు నాయకులను శిక్షణ పొందేవారు ప్రోత్సహిస్తారు. మీరు శ్రద్ధ వహిస్తున్నారని వారికి తెలిసేంత వరకూ మీకు తెలిసినదేమిటనేది ప్రజలు పట్టించుకోరు. రోగులకు స్వస్థత చేకూర్చడం సువార్తను పంచుకునేందుకు ద్వారాలు తెరుస్తుంది.

మెట్టు 4లో మనం ఫలితాలను విశ్లేషించి, సర్దుబాటు చేసుకోవాలి. ప్రజలకు గ్రహించే శక్తి ఎంత వుంది? అక్కడ ఆధ్యాత్మిక అంశాలమీద నిజమైన ఆసక్తి వుందా లేక వారి ఆసక్తిని డబ్బు నడిపించడంలాంటి మరో కారణం వుందా? ప్రజలు స్పందిస్తే, మనం వుండి, కార్యాన్ని కొనసాగించాలి. ప్రజలు స్పందించనట్టయితే, విడిచిపెట్టి, వేరొకచోట ప్రారంభించాలని యేసు మనను ఆదేశించారు.

# స్తోత్రం

- రెండు ఆరాధనా గీతాలను కలిసి పాడాలి. ఈ తరగతికోసం ప్రార్థించాలని ఒక నాయకుడిని కోరాలి.

# పురోగతి

- అతని లేదా ఆమె బృందాన్ని దేవుడు ఎలా ఆశీర్వదించాడో ఒక క్లుప్తమైన సాక్ష్యాన్ని (3నిమిషాలు) పంచుకోవాల్సిందిగా శిక్షణలోవున్న మరో నాయకుడిని అడగాలి. నాయకుడు సాక్ష్యాన్ని పంచుకున్నాక, అతని లేదా ఆమెకోసం ప్రార్థించాల్సిందిగా బృందాన్ని కోరాలి.
- ప్రత్యామ్నాయంగా, “పురోగతి, సమస్యలు, వ్యూహం, సాధన, ప్రార్థన” నాయకత్వ శిక్షణ ప్రక్రియను ఉపయోగించి ఒక నాయకునితో ఒక శిక్షణ సమయాన్ని నమూనాగా చేయవచ్చు.

# సమస్య

*“చాలాసార్లు విశ్వాసులకు మంచి హృదయం వుంటుంది, తమ వర్గాన్ని చేరడం గురించి ఉద్రేకంతో వుంటారు. అయితే తమ*

*లక్ష్యాలకోసం అనుసరించేందుకు సరిపడే ఒక సరళమైన వ్యూహం వారికి వుండదు. ప్రయత్నం-పొరపాటు ద్వారా చాలామంది బృందాలను ప్రారంభిస్తారు, కాని ఈ పద్ధతివల్ల డబ్బు, శక్తి వృధా అవుతుంది. బృందాలను ఎలా ప్రారంభించాలనేదానిపై శిష్యులకు స్పష్టమైన ఆదేశాలను యేసు ఇచ్చారు. మనం ఆయన వ్యూహాన్ని అనుసరించినప్పుడు, ఆయన పనిచేసి, అనవసరమైన పొరపాట్లను నివారిస్తారు.”*

# ప్రణాళిక

*“యేసు ఆదేశాలను అనుసరించి ఒక శిష్యుల బృందాన్ని మీరు ప్రారంభించేందుకు మంచి మార్గాన్ని మీకు చూపించడం ఈ పాఠం లక్ష్యం. శాంతిలోవున్న ఒక వ్యక్తిని మనం గుర్తించి, వారి భౌతిక, ఆధ్యాత్మిక అవసరాలను తీర్చడంద్వారా మనం ప్రారంభించాలి. తన వ్యూహం చివర్లో మన పనిని మనం విశ్లేషించుకోవాలని కూడా యేసు మనను ఆదేశించారు.”*

## సమీక్ష

**స్వాగతం**

చర్చిని ఎవరు నిర్మించారు?
ఇది ఎందుకు ప్రధానమైనది?
తన చర్చిని యేసు ఎలా నిర్మించారు?

- దేవునియందు బలంగా వర్ధిల్లండి
- సువార్తని పంచుకోండి
- శిష్యులని తయారు చేయండి
- బృందాల్ని, చర్చిలను ప్రారంభించండి
- నాయకుల్ని అభివృద్ధి చేయండి

*—1 కొరంథీయులు 11:1—నేను క్రీస్తును అనుసరించిన విధంగా, మీరు నన్ను అనుసరించండి. (NAS)*

**యేసులా శిక్షణనివ్వండి**

నాయకులకు యేసు ఎలా శిక్షణనిచ్చారు?

పురోగతి

సమస్యలు

ప్రణాళికలు

సాధన

ప్రార్థన

*—లూకా 6:40—శిష్యుడు తన బోధకునికంటె అధికుడు కాడు; సిద్ధుడైన ప్రతివాడును తన బోధకునివలె ఉండును. (HCSB)*

**యేసులా నాయకత్వం వహించండి**

ఎవరిని యేసు గొప్ప నాయకుడని చెప్పెను?

గొప్ప నాయకునికి వుండాల్సిన ఏడు లక్షణాలు ఏవి?

1. గొప్ప నాయకులు ప్రజల్ని ప్రేమిస్తారు
2. గొప్ప నాయకులకు వారి లక్ష్యం తెలుస్తుంది
3. గొప్ప నాయకులు తమ అనుయాయులకి సేవచేస్తారు
4. గొప్ప నాయకులు దయతో సరిదిద్దుతారు
5. గొప్ప నాయకులకు బృందంలో సమస్యలు తెలుస్తాయి
6. గొప్ప నాయకులు గొప్ప ఉదారహణగా నిలుస్తారు
7. గొప్ప నాయకులకు తమకు అనుగ్రహం వుందని తెలుసు

*—యోహాను 13:14-15—కాబట్టి ప్రభువును బోధకుడనైన నేను మీ పాదములు కడిగిన యెడల మీరు ను ఒకరి పాదములను ఒకరు కడుగవలసినదే. నేను మీకు చేసిన ప్రకారము మీరు ను చేయవలెనని మీకు మాదిరిగా ఈలాగు చేసితిని.*

**బలంగా ఎదగండి**

మీకు దేమడు ఏ వ్యక్తిత్వాన్ని ఇచ్చాడు?

సైనికుడు
అన్వేషకుడు
గొర్రెల కాపరి
విత్తులు నాటేవాడు
కుమారుడు/కుమార్తె
పరిశుద్ధుడు
సేవకుడు
కార్యదక్షుడు

ఏరకమైన వ్యక్తిత్వాన్ని దేవుడు అత్యంత ఇష్టపడతాడు?

ఏరకమైన వ్యక్తిత్వం ఉత్తమ నాయకుల్ని తయారు చేస్తుంది?

*–రోమీయులకు 12:4-5–దేహానికి ఎన్నో అవయవాలుంటాయి. ఈ అవయవాలన్నిటికీ ఒకే పని ఉండదు. అదే విధంగా అధిక సంఖ్యలో ఉన్న మనమంతా క్రీస్తులో ఒకే దేహంగా రూపొందింపబడ్డాము. ప్రతి సభ్యునికి మిగతా సభ్యులతో సంబంధం ఉంది.*

**కలిసి బలంగా వుండండి**

ప్రపంచంలో ఎనిమిదిరకాల వ్యక్తులు ఎందుకున్నారు?

యేసు దేన్ని ఇష్టపడతారు?

సైనికుడు
అన్వేషకుడు
గొర్రెల కాపరి
విత్తులు నాటేవాడు
కుమారుడు/కుమార్తె
పరిశుద్ధుడు
సేవకుడు
కార్యదక్షుడు

ఘర్షణ తలెత్తినప్పుడు మనకుగల మూడు ఎంపికలేవి?
- పారిపోవడం?
- పరస్పరం పోరాడడం?
- కలిసి పనిచేసేందుకు దేవుని ఆత్మద్వారా మార్గం కనుగొనడం?

*—గాలతీయులు 2:20—నేను క్రీస్తుతోకూడ సిలువ వేయబడియున్నాను; ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు; (NAS)*

**సువార్తను పంచుకోండి**

నేను సరళమైన సువార్తను ఎలా పంచుకోగలను?
- బంగారం రంగు పూస
- నీలం పూస
- ఆకుపచ్చపూస
- నల్లపూస
- తెల్ల పూస
- ఎర్ర పూస

మనకు యేసు సాయం ఎందుకు కావాలి?
- దేవుని యొద్దకు చేరేందుకు ఎవరూ తగినంత తెలివైనవారుకాదు
- దేవుని చేరుకోడానికి ఎవరూ తగినంత ఇవ్వడం లేదు
- దేవునికి ప్రతిఫలం ఇచ్చేందుకు ఎవరూ శక్తివంతులు కారు
- ఎవరూ దేవునికి ప్రతిఫలం ఇచ్చేటంత మంచివారు కారు.

*—యోహాను 14:6—యేసు యేసు, "మార్గము, సత్యము, జీవము, నేనే! నా ద్వారా తప్ప తండ్రి దగ్గరకు ఎవ్వరూ రాలేరు."*

**శిష్యులను తయారుచేయడం**

యేసు వ్యూహంలో మొదటి మెట్టు ఏమిటి?

మీ హృదయాలను సిద్ధపరచుకోండి?

జోడీలుగా వెళ్ళండి

యేసు పనిచేసే చోటికి వెళ్ళండి

ఫలసాయంనుంచి నాయకులకోసం ప్రార్థించండి

విధేయంగా వెళ్ళండి

దేవునిపై ఆధారపడండి, డబ్బుమీద కాదు

ఆయన పిలిచే చోటికి నేరుగా వెళ్ళండి

*—లూకా 10:2—4—“పంటబాగా పండింది. కాని పనివాళ్ళు తక్కువగా ఉన్నారు. అందువల్ల పంటనిచ్చిన ఆ ప్రభువును పని వాళ్ళను తన పొలాలకు పంపమని ప్రార్థించండి.*

# యేసు వ్యూహంలో రెండో మెట్టు ఏది?

—లూకా 10:5-8—

5ఒకరి యింట్లోకి వెళ్ళేముందు, మొదట సమాధానం కలుగుగాక అని చెప్పండి.

6ఆ యింటిలో శాంతి పొందనర్హుడైన వ్యక్తి ఉంటే మీ ఆశీస్సు అతనికి తోడౌతుంది. లేని పక్షంలో మీ ఆశీస్సు మీకు తిరిగివస్తుంది.

7ఉన్న యింట్లోనే ఉండండి. ఇచ్చిన దాన్ని భుజించండి. పని చేసినవానికి కూలి దొరకాలి కదా! ఇల్లిల్లు తిరగకండి.

8“ఒక గ్రామంలోకి వెళ్ళినప్పుడు ఆ గ్రామస్థులు స్వాగతమిచ్చి ఏది మీ ముందు పెడితే అది భుజించండి.

# 2. స్నేహాలను పెంచుకోండి (5-8)

## ప్రశాంతంగా వున్న వ్యక్తిని గుర్తించండి (5, 6)

*"అయిదు, ఆరు వాక్యాల్లో శాంతిగల వ్యక్తులను గుర్తించమని యేసు మనను ఆదేశించారు. మీరు వెళ్ళేచోట దేవుడికోసం అన్వేషించే వారే శాంతిగల వ్యక్తి. వారితో ఆధ్యాత్మిక విషయాలను మీరు మాట్లాడేటప్పుడు, వారు ఆసక్తి చూపుతారు, మరింత నేర్చుకోవాలనుకుంటారు. దేవుడు అప్పటికే పనిచేసి, ఈ వ్యక్తిని తనవైపు ఆకర్షించాడు. శాంతిగల వ్యక్తిని కనుకొనేందుకు మన సాక్ష్యాన్ని పంచుకోవడం తరచూ మంచి మార్గం.»*

- మీరు లక్ష్యంగా చేసుకున్న ప్రాంతంలో మీకు తెలిసిన 'శాంతిగల వ్యక్తులు' గురించి మీ యేసు వ్యూహంలోని రెండో వరుసలో రాయండి.

  ✋ శాంతిగల వ్యక్తి
  స్నేహితులు కరచాలనం చేసుకుంటున్నట్టుగా చేతులు కలిపి చప్పట్లు కొట్టండి.

## వారు మీకిచ్చేదానిని తినండి, తాగండి (7, 8)

*"వాక్యం ఏడులో, 'వారు మీకు ఏది ఇచ్చినా తినండి, తాగండి' అని యేసు ఎందుకు చెప్పారని మీరు అనుకుంటున్నారు? మనం స్నేహాలు వృద్ధిచేసుకుంటున్నప్పుడు మనం సాంస్కృతికంగా సున్నితంగా వుండాలని ఆయన కోరుకున్నారు. ఇది చేసేందుకు, స్నేహంలో మీకు విందుచేసేవారు మీకు ఏది ఇచ్చారో దాన్ని తినడం, తాగడం ఉత్తమ మార్గం.*

*కొన్నిసార్లు, కొన్ని అసాధారణమైన ఆహారాలు మీ పొట్టలోకి వెళ్ళినప్పుడు దేవుని దయను మీరు కోరవచ్చు! లేకుంటే,*

*మీరు స్వీకరిస్తారని, మీరు అడగవచ్చు. గుర్తుంచుకోండి, వారు ఏది తింటారో అది మీరు తిన్నప్పుడు, వారు ఏది తాగుతారో అది మీరు తాగినప్పుడు ప్రజలు ప్రేమించి, ఆమోదిస్తారు."*

- మీకు లక్ష్యమైన బృందంలో ఏవైనా సంప్రదాయాలు లేదా ఆహారపు ప్రాధాన్యతల విషయంలో మీరు సున్నితంగా వుండాల్సిన అవసరం వుందా అనేది మీ యేసు వ్యూహంలోని రెండో వరుసలో రాయండి.

 తినండి, తాగండి
 తింటున్నట్టు, తాగుతున్నట్టు నటించండి. తర్వాత, ఆహారం బాగున్నట్టుగా పొట్టపై రాసుకోండి.

## ఇంటింటికీ తిరగొద్దు (7)

*"గ్రామంలో మనం సంధానమైన వ్యక్తి ఇంట్లోనే వుండాలని ఏడో వాక్యంలో యేసు చెప్పారు. స్నేహాలు వృద్ధిచెందడానికి సమయం పడుతుంది, ప్రతి సంబంధం ఎప్పటికప్పుడు ఘర్షణను, ఇబ్బందిని ఎదుర్కొంటాయి. ఇబ్బందికి మొదటి చిహ్నంలోనే మనం వెళ్ళిపోతే, మనం బోధించే సందేశపు సమన్వయానికిది అపకీర్తి తెస్తుంది."*

 ఇంటింటికీ తిరగొద్దు
 రెండు చేతులతో ఒక ఇంటి ఆకారాన్ని తయారుచేయండి. ఇంటిని అనేక చోట్లకు తిప్పండి, తలను "వద్దు" అన్నట్టు ఆడించండి.

- ఈ క్రింది స్కిట్ ను ప్రదర్శించడంద్వారా యేసు వ్యూహంలోని రెండో మెట్టులోగల సూత్రాలను బోధించండి.

## ఒక గ్రామానికి కోపం తెప్పించడం ఎలా

*“నేను ఒకవేళ ఈ విధంగా వారి గ్రామానికి వచ్చినట్టు భావించినట్టయితే, ఒక గ్రామంలోని ప్రజలు ఏం ఆలోచిస్తారని మీరు అనుకుంటున్నారు?”*

- యేసు వ్యూహాన్ని మీరు, మీ భాగస్వామి అనుసరించాలని ప్రతి ఒక్కరికీ చెప్పండి. మీరు జోడీలుగా ఒక పరిచర్య ప్రాంతానికి వెళ్తారు. మీరు ప్రార్థిస్తారు, మీరు విధేయంగా వెళ్తారు, మీరు డబ్బుమీద ఆధారపడరు. ఆ గ్రామంలో దేవుడు పనిచేస్తున్నారు, మీరు ఆ గ్రామానికి నేరుగా వెళ్తారు. ఇప్పుడు ఏం జరుగుతుందో, గ్రామస్తులు ఎలా స్పందిస్తారో గమనించాల్సిందిగా వారికి చెప్పండి.

- ఒకగ్రామంలో బృందానికి శిక్షణనివ్వడాన్ని ఊహించుకోవాలని నాయకులను కోరండి. వ్యక్తుల సమూహాలు గ్రామంలోని ఇళ్ళు.
- మొదటి ఇంటికి వెళ్లండి, దీవెన ఇవ్వండి, వారితో కూర్చోండి, వారితో సమయం గడపండి. మీకు చాలా ఆకలిగా వున్నందున, మీకు తినడానికి ఏదైనా వుంటుందా అని వారిని అడగండి. మీ అతిథులు మీకు ఆహారాన్ని తెచ్చాక, సోర్ ఫేస్ పెట్టండి. తర్వాత, ఆ ఆహారం చెత్తగా వుందని, మీరు మరణిస్తారని మీరు భావిస్తున్నారని, కనుక ఎక్కడ మీరు ఇంకెంతమాత్రం వుండలేరని మీ భాగస్వామికి చెప్పండి. మీకు కడుపునొప్పి వున్నట్టుగా పొట్టను రాసుకుంటూ వీడ్కోలు చెప్పండి.
- రెండో ఇంటికి వెళ్లండి, దీవెన ఇవ్వండి, వారితో కూర్చోండి, మళ్ళీ ఆ రాత్రి గడిపేందుకు అంగీకరించండి. నిద్రపోతున్నట్ట “నటించండి.” కొద్దిసేపటి తర్వాత, ఆ ఇంట్లోని ఒక వ్యక్తి బిగ్గరగా గురక పెడుతున్నాడు కాబట్టి తాను అక్కడ ఇంకెంతమాత్రం వుండలేనని మీ భాగస్వామి మీకు చెబుతాడు. మీ భాగస్వామికి రాత్రంతా ఎలాంటి నిద్రా వుండదు. మీ కళ్ళు నులుముకుంటూ వీడ్కోలు చెప్పండి.

- మూడో ఇంటికి వెళ్లండి, దీవెన ఇవ్వండి, వారితో కూర్చోండి, కొద్దిసేపు వుండండి. తదుపరిరోజున, వృధామాటలు మీ చెవిని ఎంతగానో బాధిస్తున్నాయి కాబట్టి, మీరు అక్కడ ఇంకెంతమాత్రం వుండలేరని మీ భాగస్వామికి చెప్పండి. వీడ్కోలు చెప్పి, చెవులు నులుముకుంటూ వెళ్ళండి.
- చివరి ఇంటికి వెళ్ళండి, దీవెన ఇవ్వండి, వారితో కూర్చోండి, కొద్దిసేపు వుండండి. ఆ ఇంట్లో అందమైన కుమార్తెలున్నారని వినే ప్రతి ఒక్కరికీ మీరు చెప్పండి. మీ స్నేహితునికి భార్యను వెతికేందుకు సాయపడాలని మీరు ప్రయత్నిస్తున్నారు. మీ భాగస్వామికిగల అద్భుతమైన అన్ని లక్షణాల గురించి సభ్యులకు చెప్పండి. వారి అందమైన కుమార్తెలలో ఒకరిని మీ భాగస్వామి పెళ్ళాడాలని దేవుడు కోరుకుంటున్నట్టు మీరు ఖచ్చితంగా చెప్పగలరని వివరించండి.

*"ఆ గ్రామంలో మీరు సువార్తను పంచాలని ప్రయత్నిస్తే, గ్రామస్తులు ఏమనుకుంటారు? మనకు గౌరవం లేదని వారు భావిస్తారు. వారు మనకు ఏమివ్వగలరనే దాని గురించి మాత్రమే మనం పట్టించుకోవాలి. యేసు వ్యూహాన్ని అనుసరించడం ఇలాంటి అనేక పొరపాట్లను నివారించేందుకు మనకు సాయపడుతుంది."*

- మీరు నివశిస్తున్న ఇంటి ఆదాయానికి మీరు ఏరకంగా సాయపడగలరో మీ యేసు వ్యూహం రెండో కాలమ్ లో వ్రాయండి. వారికి మీరు దోహదపడే కొన్ని ప్రత్యేకత మార్గాలు ఏవి?

## యేసు వ్యూహంలో మూడో మెట్టు ఏది?

—లూకా 10:9—
గ్రామంలో ఉన్న రోగులకు నయం చెయ్యండి. వాళ్ళతో, 'దేవుని రాజ్యం మీ దగ్గరకు వస్తోంది' అని చెప్పండి.

# 3. మంచి వార్తని పంచుకోండి

## రోగులకు స్వస్థత చేకూర్చడం (9)

*"భౌతిక, ఆధ్యాత్మిక అవసరాల పరిచర్యతో కూడుకొని యేసు పరిచర్య వుంటుంది. సామాజికాభివృద్ధి జరపడం, నీటి సరఫరా మెరుగుపరచడం, వైద్య లేదా దంత సహాయాన్ని అందించడం, రోగులకోసం ప్రార్థించడం, సలహాలు అందజేయడంతోసహా ఒక గ్రామానికి లేదా వ్యక్తుల బృందానికి మనం అనేక మార్గాల్లో స్వస్థత చేకూర్చవచ్చు."*

- మీ పరిచర్య లేదా కార్యంద్వారా ఒక సమాజంలోని భౌతికమైన అవసరాలను తీర్చేందుకు ఒక ఆచరణీయమైన మార్గంలో మీ యేసు వ్యూహాన్ని రెండవ వరుసలో రాయండి.

  ☝ రోగులకు స్వస్థత చేకూర్చడం
  అనారోగ్యంతో వుండి స్వస్థత కావలసిన ఒక వ్యక్తిమీద మీరు చేతులు వుంచినట్టు చేతులను చాపండి.

## సువార్తను పంచుకోవడం (9)

*"మంచి సమాచారాన్ని పంచుకోవడంలో రెండో భాగం సువార్తన పంచుకోవడం."*

- సువార్త కంకణాన్ని ఉపయోగించి సువార్తను సమీక్షించండి.

*"తమ అన్వయంలో ప్రజలు అర్థం చేసుకోగలిగినప్పుడు మాత్రమే సువార్త అనేది మంచి సమాచారం అవుతుంది. ఎవరైతే వింటారో వారికి సువార్త అర్థమైందని ప్రకటించుకోవడంలో ఇది ముఖ్యమైన అంశం."*

✋ సువార్తను పంచుకోండి
మీరు ఒక మెగా-ఫోన్ ని పట్టుకున్నట్టుగా నోటి చుట్టూ చేతులను మూయండి.

- ఈ క్రింది స్కిట్ ను ప్రదర్శించడంద్వారా యేసు వ్యూహంలోని మూడో మెట్టులోగల సూత్రాలను బోధించండి.

## రెండు రెక్కల పక్షి

*"రోగులకు స్వస్థత చేకూర్చాలని, సువార్త బోధించాలని యేసు చెప్పారు. ఇది ఒక పక్షికిగల రెండు రెక్కల లాంటిది. ఎగరడానికి మీకు రెండూ అవసరం!"*

- ఒక వాలంటీర్ ని అడగండి. అతను ప్రత్యేకతగల సువార్తబోధకుడని, రోగులను మెరుగ్గా స్వస్థత చేకూర్చగలడని ఆ వాలంటీర్ కి చెప్పండి.
- అతనికి రెక్కలు వున్నట్టుగా రెండు చేతులనూ చాచాల్సిందిగా ఆ వాలంటీర్ ని కోరండి. అతని కుడిచెయ్యి సువార్త బోధనలో పటిష్టంగా వుంది, కాని అతని ఎడమచెయ్యి బలహీనంగా వుంది (అతని కుడిచెయ్యికన్నా ఎడమ చెయ్యి చిన్నదిగా వుంచాలని అతన్ని కోరండి).
- మీకు రెక్కలు వున్నట్టుగా మీ రెండు చేతులు పైకెత్తండి. రోగులకు స్వస్థత చేకూర్చడంలో మీ ఎడమచేయి పటిష్టమైనదని వివరించండి, కాని మీ కుడిచెయ్యి బలహీనంగా వుంది. మీరు సువార్తను పంచడంలో బలహీనంగా వున్నారు. తన బలమైన, బలహీనమైన రెక్కలతో ఎగరాలని వాలంటీర్ ని కోరండి. మీరు కూడా అదే చేయండి. (మీరిద్దరూ కలిసి వలయాలుగా, గిరగిరా తిరగండి).

*"మీరిద్దరూ కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నట్టయితే, ఫలితాలు భిన్నంగా ఎలా వుంటాయి?"*

- మీ “బలహీనమైన” చేతిని (సువార్త ప్రబోధం) వాలంటీర్ “బలహీనమైన” చేతితో (రోగులకు స్వస్థత చేకూర్చడం) కలపండి.

*“మన బలాలను మనం దగ్గరకు కలిపినప్పుడు, పక్కపక్కన పనిచేసినప్పుడు, మనం ఎగరగలం.”*

- మీ “బలమైన చేతులను” మీరు, వాలంటీర్ దగ్గరకు కలిపి, గది చుట్టూ “ఎగరండి”.

## యేసు వ్యూహంలో నాలుగో మెట్టు ఏది?

–లూకా 10:10-11–
“మీరొక గ్రామానికి వెళ్ళినప్పుడు ఆ గ్రామస్థులు స్వాగత మివ్వకుంటే వీధిలోకి వెళ్ళి మీరు చేస్తున్నది తప్పని సూచించటానికి, ‘మా కాలికంటిన మీ ఊరి ధూళి కూడా దులిపి వేస్తున్నాము. కాని యిది మాత్రం నిజం. దేవుని రాజ్యం సమీపంలోనే ఉంది. తెలిసికోండి’ అని అనండి.

# 4. ఫలితాలను విశ్లేషించి, సర్దుబాటుచేయండి

## వారు ఎలా స్పందించారనేది విశ్లేషించండి (10, 11)

*“విశ్లేషించే సామర్థ్యమనేది ఏ కార్యంలోనైనా దీర్ఘకాలిక విజయం సాధించేందుకు కీలకం. ఈ మెట్టులో, ప్రజలు స్పందించిన తీరును విశ్లేషించి, మన వ్యూహాల్లో దిద్దుబాట్లు చేసుకోవాలని యేసు మనకు చెప్పారు.*

*కొన్ని సందర్భాల్లో మన సందేశాన్ని అర్థం చేసుకోలేకపోవడంవల్ల ప్రజలు స్పందించరు, మనం దాన్ని స్పష్టంగా చెప్పాల్సిన అవసరం వుంది. ఇతర సమయాల్లో వారి జీవితాల్లో వారు పాపాలను కలిగి వుంటారు కనుక వ్యక్తులు స్పందించరు, కాబట్టి దేవుని క్షమాపణ*

*ను వారితో మనం పంచుకోవాలి. ఇంకా ఇతరులు తమ గతంలోని ప్రతికూల అనుభవాలవల్ల స్పందించరు, మనం ప్రేమతో వారిని దేవుని కుటుంబంలోకి తిరిగి తేవాలి. ఏదేమైనా, మనం ప్రజల బహిరంగతను మనం తప్పనిసరిగా విశ్లేషించినప్పుడు మనం వారితో పనిచేసి, దానికి అనుగుణంగా మన వ్యూహాన్ని సర్దుబాటు చేసుకునే సమయం వస్తుంది.*

*మనం ప్రారంభించకముందే ఫలితాలను ఎలా విశ్లేషించుకోవాలనేది నిర్ణయించుకోవడం యేసు వ్యూహంలో ఒక కీలకమైన మెట్టు."*

- ఈ కార్యం లేదా పరిచర్యలో ఏ "విజయం" కనిపిస్తుందనేది మీ యేసు వ్యూహంలోని రెండో వరుసలో రాయండి. ఈ స్పందనను మీరు ఎలా విశ్లేషిస్తారు?

    ఫలితాలను విశ్లేషించండి
    త్రాసులను తూకంవేస్తున్నట్టు మీ అరచేతులను బయటికి పెట్టండి. మీ ముఖంలో ఒక ప్రశ్న కనిపించేటట్టుగా త్రాసులను పైకి, కిందికి కదపండి.

## వారు స్పందించకపోతే విడిచిపెట్టండి (11)

*"యేసు వ్యూహంలోని చివరి సూత్రం చాలామందికి కష్టమైనది. వారు స్పందించనట్టయితే, మనం పరిచర్య చేస్తున్న ప్రదేశాన్ని మనం విడిచిపెట్టాలి. చాలాసార్లు, ఏదో మారుతుందన్న విశ్వాసంతో మనం కొనసాగిస్తాం. అది వెళ్ళాల్సిన సమయం అయినప్పుడు మనం నమ్మకాన్ని కొనసాగించాలి."*

*"అది వెళ్ళాల్సిన సమయం అని అప్పుడు మనం నిశ్చయించుకుంటామనేది కార్యంలో పనిచేయడంలో ఒక వ్యూహాత్మకమైన భాగం. కొంతమంది చాలా వేగంగా విడిచి వెళ్ళాలనుకుంటారు, మరికొందరు చాలా నెమ్మదిగా వెళ్తారు. స్నేహాలను విడిచిపెట్టడం ఎన్నడూ సులువుకాదు, కాని ప్రజలు స్పందించనట్టయితే మనం వెళ్ళిపోవాలని యేసు మనను ఆదేశించారు.*

*వారు స్పందించడంలేదని మీరు నిర్ణయించుకోవడానికి ముందు మీరు ఎంత కాలాన్ని ప్రజలమీద ఖర్చుచేయాలి: ఒక రోజా, ఒక నెలా లేదా ఒక సంవత్సరమా? ప్రతి పరిచర్య అమరికా భిన్నంగా వుంటుంది. వాస్తవమేమిటంటే చాలామంది వ్యక్తులు ఎంతో ఎక్కువ కాలం వుంటారు, వేరేప్రదేశంలో దేవుని దీవెనన వారు కోల్పోతారు, ఎందుకంటే యేసు ప్రణాళికలోని సూత్రాలను వారు పాటించలేదు."*

- మీకు దేవుడు ఇచ్చిన కార్యాన్ని కొనసాగించేందుకు ఎన్నాళ్ళు వుండడం మీకు అవసరమని మీరు ఆలోచిస్తున్నారనేది మీ యేసు వ్యూహం రెండో వరుసలో రాయండి. సువార్తకు ఈ బృందంలోని వ్యక్తులు స్పందించనట్టయితే, తర్వాత మీరు ఎక్కడ ప్రారంభిస్తారు?

  ✋ ఫలితాలు లేకుంటే విడిచివెళ్ళండి
  వీడ్కోలుగా చేతులు ఊపండి.

## జ్ఞాపక వాక్యం

—లూకా 10:9—
గ్రామంలో ఉన్న రోగులకు నయం చెయ్యండి. వాళ్ళతో, 'దేవుని రాజ్యం మీ దగ్గరకు వస్తోంది' అని చెప్పండి.

- ప్రతిఒక్కరూ నిలబడి, ఈ జ్ఞాపక వాక్యాన్ని పదిసార్లు కలిసి చెప్పాలి. మొదటి ఆరుసార్లు, నేర్చుకునేవారు తమ పరిశుద్ధ గ్రంథాన్ని లేదా విద్యార్థి నోట్సును ఉపయోగించవచ్చు. చివరి నాలుగుసార్లు, వారు తమ జ్ఞాపకంనుంచి వాక్యం చెప్పాలి. ప్రతిఒక్కరూ వాక్యాన్ని చెప్పే ప్రతిసారీ దానికి సంబంధించిన రిఫరెన్స్ చెప్పాలి. నాయకులు పూర్తిచేశాక వారిని కూర్చోమని చెప్పాలి.
- ఈ క్రమాన్ని అనుసరించడం "సాధన" తరగతిలో ఏ జట్టు పాఠాన్ని పూర్తి చేసిందో శిక్షకులు తెలుసుకునేందుకు దోహదపడుతుంది.

# సాధన

- నాయకులను నాలుగు బృందాలుగా విభజించండి.ఈ నాయకత్వపు పాఠంలోని శిక్షణ ప్రక్రియను ఉపయోగించమనండి.
- శిక్షణ ప్రక్రియలో అంచెలంచెలుగా నాయకులు నడవాలి, తరగతుల్లో ప్రతిదాని తర్వాత చర్చించేందుకు వారికి 7-8 నిమిషాలు ఇవ్వాలి.

## పురోగతి

*"ఈ మెట్టులో ఏ భాగం మీ బృందంలో పాటించేందుకు అత్యంత సులువుగా వుంటుంది?"*

## సమస్యలు

*"ఈ మెట్టులో ఏ భాగం మీ బృందంలో పాటించేందుకు అతి కష్టంగా వుంటుంది?"*

## ప్రణాళికలు

*"యేసు వ్యూహంలో ఈ మెట్లను పాటించడానికి రానున్న 30 రోజుల్లో మీ బృందంలో మీరు చేయడం ప్రారంభించే ఒక చర్య ఏమిటి?"*

- మిగిలినవారి ప్రణాళికలను నాయకులు నమోదు చేయాలి, దీనివల్ల వారికోసం తర్వాత ప్రార్థన చేయవచ్చు.

### సాధన

*"యేసు వ్యూహంలో ఈ మెట్టును పాటించడానికి రాబోయే 30 రోజుల్లో మీ బృందంలో మీరు మెరుగుపరచుకునే ఒక చర్య ఏమిటి?"*

- ప్రతిఒక్కరూ తమ భాగస్వామి సాధన చేసే అంశాన్ని నమోదు చేయాలి, దీనివల్ల వారికోసం తర్వాత ప్రార్థన చేయవచ్చు.
- తాము సాధనచేసే నైపుణ్యాన్ని ప్రతి వ్యక్తి పంచుకున్నాక, నాయకులు లేచి నిలబడి, జ్ఞాపక వాక్యాన్ని పదిసార్లు కలిసి చెప్పాలి.

### ప్రార్థన

- ప్రతిఒక్కరి వ్యూహాలకోసం ప్రార్థనకు సమయం కేటాయించాలి. పురోగతికోసం, తమ బలహీనమైన అంశాల్లో బలం చేకూర్చేందుకు సాయం అందించడాన్ని కొనసాగించాలని దేవుడిని ప్రార్థించాలి.

# ముగింపు

### నా యేసు వ్యూహం

- తమ పాల్గొనేవారి గైడ్ లో «యేసు వ్యూహం» పేజీని తిప్పాల్సిందిగా నాయకులను కోరండి.

*"ఈ తరగతిలోని మీ నోట్స్ ని ఉపయోగించి, మీ పనిని మీరు ఎలా చేస్తారు- అనే దానిపై మీ యేసు వ్యూహంలోని రెండు, మూడు వరుసలను నింపండి. లూకా 10లో పరిచర్యకోసం యేసు సూత్రాలను మీరెలా అనుసరిస్తారనే దానిపై స్పష్టమైన వివరాలు రాయండి."*

# 9

# బృందాలు బహుళం చేయడం

ఆరోగ్యకరంగా చర్చిల పునరుత్పత్తి అనేది దేవునిలో బలంగా ఎదగడం, సువార్తను పంచుకోవడం, శిష్యులను తయారుచేయడం, బృందాలను ప్రారంభించడం, నాయకులకు శిక్షణనివ్వడంవల్లవచ్చే ఫలితం. చాలామంది నాయకులు ఎన్నడూ ఒక చర్చిని ప్రారంభించరు, ఎందుకంటే, ఎలా ప్రారంభించాలో తెలియదు. చర్చిలకి నాయకత్వం వహించే బృందాలను మనం ఎప్పుడు ప్రారంభించాలనేదానిపై మనం దృష్టిని కేంద్రీకరించాల్సిన ప్రదేశాలను "బృందాలను హెచ్చవేయడం" పరిచయం చేస్తుంది. కార్యములు పుస్తకంలో, నాలుగు భిన్నమైన ప్రదేశాల్లో బృందాలను ప్రారంభించాలని యేసు మనకు ఆదేశించారు. మనం నివసించే నగరంలోను, ప్రాంతంలోను బృందాలను ప్రారంభించాలని ఆయన చెప్పారు. ఆ తర్వాత, మనం నివసించే ప్రాంతంనుంచి సమీపంలోగల ఒక ప్రదేశంలోను, భిన్నమైన సంస్కృతులుగల బృందంలోను కొత్త సహవాసాలు మొదలుపెట్టాలని తెలిపారు. చివరిగా, దూరప్రాంతాలకు వెళ్ళి, ప్రపంచంలోని ప్రతి సంస్కృతి బృందాన్ని చేరుకోవాల్సిందిగా యేసు మనకు ఆజ్ఞ ఇచ్చారు. యేసు హృదయాన్ని అందరు ప్రజలకోసం అవలంబించేందుకు, జెరూసలేం, జుడియా, సమరియాలకు, ప్రపంచం

చివరికి చేరుకునేందుకు నాయకులను శిక్షకులు ప్రోత్సహించాలి. ఈ నిబద్ధతలను తమ “యేసు వ్యూహం”లో నాయకులు చేర్చుకోవాలి.

నాలుగు రకాలైన బృందాల ప్రారంభకుల గురించికూడా కార్యములు పుస్తకం వివరించింది. కార్నిలియస్ ఇంట్లో ఒక బృందాన్ని ప్రారంభించేందుకు ఒక మత బోధకుడైన పేతురు సాయపడ్డాడు. లౌకికుడైన పౌలు రోమన్ సామ్రాజ్యమంతటా ప్రయాణించి బృందాలను ప్రారంభించాడు. స్వయంఉపాధి వ్యాపార యజమాను లైన ప్రిస్సిల్లా & ఆక్విలా వ్యాపారంకోసం వెళ్ళిన చోటల్లా బృందాలను ఏర్పరచారు. కార్యములు 8లోని “హింసకు గురైనవారు” చెదిరిపోయి, తాము వెళ్ళినచోటల్లా బృందాలు ఏర్పరచారు. తాము ప్రభావింతంచేసే క్రమంలో బృందాలను ప్రారంభించ గలిగేందుకు అవకాశంకలవారిని నాయకులు గుర్తించి, తమ “యేసు వ్యూహంలో వారిని చేర్చుకోవడం గురించి ఈ పాఠం చెబుతుంది. కొత్త చర్చిలను ప్రారంభించ డానికి బ్యాంకులో పెద్ద ఖాతా అవసరమనే కాల్పనిక భావనను ఎదుర్కోవడం ద్వారా ఈ తరగది ముగుస్తుంది. ఒక బైబిల్ కన్నా మరికాస్త ఎక్కువ ఖర్చుతో ఇళ్ళలోనే చాలా చర్చిలు ప్రారంభమయ్యాయి.

# స్తోత్రం

- రెండు ఆరాధనా గీతాలను కలిసి పాడాలి. ఈ తరగతికోసం ప్రార్థించాలని ఒక నాయకుడిని కోరాలి.

# పురోగతి

- అతని లేదా ఆమె బృందాన్ని దేవుడు ఎలా ఆశీర్వదించాడో ఒక క్లుప్తమైన సాక్ష్యాన్ని (మూడు నిమిషాలు) పంచుకోవాల్సిందిగా శిక్షణలోవున్న మరో నాయకుడిని అడగాలి. ఆ నాయకుడు సాక్ష్యాన్ని పంచుకున్నాక, అతని లేదా ఆమెకోసం ప్రార్థించాల్సిందిగా బృందాన్ని కోరాలి.
- -ప్రత్యామ్నాయంగా, “పురోగతి, సమస్యలు, వ్యూహం, సాధన, ప్రార్థన” నాయకత్వ శిక్షణ ప్రక్రియను ఉపయోగించి ఒక నాయకుని తో ఒక శిక్షణ సమయాన్ని నమూనాగా చేయవచ్చు.

# సమస్య

*"ఉనికిలోవున్న ఒక బృందానికి లేదా చర్చికి నాయకత్వం వహించడం సులభం కాదు. కొత్త బృందాన్ని లేదా చర్చిని ప్రారంభించాలనే ఆలోచన అసాధ్యంగా కనిపిస్తుంది. పరిమితమైన ధనాన్ని, సమయాన్ని లేదాప్రజలనుఎలాఉపయోగించుకోవాలనే విషయంలో చర్చలు సతమతమవుతూంటాయి. మన కార్యదక్షతకు అవసరాలేమిటనేది యేసుకు తెలుసు, అయితే, ఇప్పటికీ కొత్త చర్చిలను ప్రారంభించాలని మనను ఆజ్ఞాపిస్తున్నారు.*

*బృందాలను లేదా చర్చిలను ప్రారంభించేటప్పుడు మనం ఎదుర్కొనే మరో సమస్యేమిటంటే, వాస్తవానికి చాలామంది విశ్వాసులు ఎన్నడూ ఒక బృందాన్ని లేదా చర్చిని ప్రారంభించరు. ఒక "నిజమైన" చర్చిగా వుండేందుకు ఏం కావాలనేదానిపై స్పష్టమైన చిత్రం మతబోధకులు, నాయకులు, వ్యాపారస్తులు, చర్చి సభ్యుల మనసుల్లో వుంటుంది. కొత్త చర్చిలను ప్రారంభించేటప్పుడు ఇది అతి తరచుగా మాతృ చర్చి మాదిరిగానే ఖచ్చితంగా కనిపించేలా రూపాంతరం చెందుతుంది, కాని దీనివల్ల ఈ కొత్త చర్చి విఫలమవుతుందనేది కూడా దాదాపు ఖాయమవుతుంది."*

# ప్రణాళిక

*"మనం 5,000మందినుంచి 40,00మంది విశ్వాసుల వద్దకు ఎలా వెళ్ళాలనే విషయం గురించి మనం ఎప్పుడు మాట్లాడుకున్నదీ మీకు గుర్తుందా? ప్రతి విశ్వాసి ఒక కొత్త బృందాన్ని ఏర్పాటు చేయడం ఈ వృద్ధికి కీలకం. ఈ పాఠంలో, మనం బృందాలను ప్రారంభించదగిన నాలుగు ప్రదేశాల గురించి మనం నేర్చుకుంటాం. ఆ తర్వాత, కార్యములు పుస్తకంలో బృందాలను ప్రారంభించిన నాలుగు రకాల వ్యక్తులను మనం గుర్తిస్తాం."*

# సమీక్ష

**స్వాగతం**

చర్చిని ఎవరు నిర్మిస్తారు?
అది ఎందుకు ముఖ్యమైనది?
యేసు తన చర్చిని ఏ విదంగా నిర్మించుకుంటాడు?
దేవుని బలంగా విశ్వసించండి
సువార్తని పంచుకోండి
శిష్యుల్ని తయారు చేయండి
బృందాలని, చర్చిలను ప్రారంభించండి
నాయకులని అభివృద్ధి చేయండి

*—1 కొరంథీయులు 11:1—నేను క్రీస్తును అనుసరించిన విధంగా, మీరు నన్ను అనుసరించండి. (NAS)*

**యేసు వలె శిక్షణ ఇవ్వడం**

యేసు నాయకులకి ఎలా శిక్షణ ఇచ్చారు?
పురోగతి
సమస్యలు
ప్రణాళికలు
సాధన
ప్రార్ధన

*—లూకా 6:40—శిష్యుడు తన గురువుకన్నా గొప్ప కాదు. కాని శిక్ష సంపూర్ణంగా పొందిన తర్వాత అతని గురువుతో సమానమౌతాడు. (HCSB)*

**యేసులా సారథ్యం వహించండి**

ఎవరు గొప్ప నాయకుడని యేసు చెప్పెను?
గొప్ప నాయకుడికి వుండే ఏడు లక్షణాలు ఏమిటి?

1. గొప్ప నాయకులు ప్రజలని ప్రేమిస్తారు
2. గొప్ప నాయకులకి వారి లక్ష్యం తెలిసి వుంటుంది
3. గొప్ప నాయకులు వారి అనుయాయులకి సేవచేస్తారు

4. గొప్ప నాయకులు దయతో సరిదిద్దుతారు
5. గొప్ప నాయకులకి జట్టులో సమస్యలు తెలుస్తాయి
6. గొప్ప నాయకులు మంచి నమూనాగా నిలుస్తారు.
7. గొప్ప నాయకులకి తమకి దైవానుగ్రహముందని తెలుస్తుంది

> *—యోహాను 13:14-15—కాబట్టి ప్రభువును బోధకుడనైన నేను మీ పాదములు కడిగిన యెడల మీరు ను ఒకరి పాదములను ఒకరు కడుగవలసినదే. నేను మీకు చేసిన ప్రకారము మీరు ను చేయవలెనని మీకు మాదిరిగా ఈలాగు చేసితిని.*

**బలంగా ఎదగండి**

దేవుడు మీకు ఏ వ్యక్తిత్వాన్ని ఇచ్చాడు?

- సైనికుడు
- అన్వేషకుడు
- గొర్రెల కాపరి
- విత్తులు నాటేవాడు
- కుమారుడు/కుమార్తె
- పరిశుద్ధుడు
- సేవకుడు
- కార్యదక్షుడు

దేవునికి ఏ రకమైన వ్యక్తిత్వం చాలా ఇష్టమవుతుంది?
ఏరకమైన వ్యక్తిత్వం ఉత్తమ నాయకుల్ని ఇస్తుంది?

> *—రోమీయులకు 12:4-5—దేహానికి ఎన్నో అవయవాలుంటాయి. ఈ అవయవాలన్నిటికీ ఒకే పని ఉండదు. అదే విధంగా అధిక సంఖ్యలో ఉన్న మనమంతా క్రీస్తులో ఒకే దేహంగా రూపొందింప బడ్డాము. ప్రతి సభ్యునికి మిగతా సభ్యులతో సంబంధం ఉంది.*

**కలిసి బలపడండి**

ప్రపంచంలో ఎందుకు ఎనిమిదిరకాల ప్రజలు వున్నారు?

యేసు ఎలా వుంటారు?

- సైనికుడు
- అన్వేషకుడు
- గొర్రెల కాపరి
- విత్తులు నాటేవాడు
- కుమారుడు/కుమార్తె
- పరిశుద్ధుడు
- సేవకుడు
- కార్యదక్షుడు

ఘర్షణ తలెత్తినప్పుడు మనకున్న మూడు ఐచ్ఛికాలు ఏమిటి?

- పారిపోవడం
- ఒకరితోఒకరు కొట్లాట
- కలిసి పనిచేసేందుకు దేవుని ఆత్మతోమార్గం వెతుక్కోవడం

*—గలతీయులకు 2:20- నేను క్రీస్తుతో సహా సిలువ వేయబడ్డాను. కాబట్టి నేను జీవించటం లేదు. క్రీస్తు నాలో జీవిస్తున్నాడు. ఈ దేహంలో నన్ను ప్రేమించి నా కోసం మరణించిన దేవుని కుమారుని పట్ల నాకున్న విశ్వాసంవల్ల నేను జీవిస్తున్నాను. (NAS)*

**సువార్తని పంచండి**

ఒక సాధారణ సువార్తని నేను ఏవిధంగా పంచుకోగలను?

- బంగారం రంగు పూస
- నీలం పూస
- ఆకుపచ్చపూస
- నల్లపూస
- తెల్ల పూస
- ఎర్ర పూస

మనకు యేసు సాయం ఎందుకు కావాలి?

దేవుని యొద్దకు చేరేందుకు ఎవరూ తగినంత తెలివైనవారుకాదు

దేవుని చేరుకోడానికి ఎవరూ తగినంత ఇవ్వడం లేదు

దేవునికి ప్రతిఫలం ఇచ్చేందుకు ఏ ఒక్కరూ శక్తివంతులు కారు

ఎవరూ దేవునికి ప్రతిఫలం ఇచ్చేటంత మంచివారు కారు.

*—యోహాను 14:6—యేసు యేసు, "మార్గము, సత్యము, జీవము, నేనే! నా ద్వారా తప్ప తండ్రి దగ్గరకు ఎవ్వరూ రాలేరు."*

**శిష్యులని తయారు చేయడం**

యేసు వ్యూహంలో తొలి మెట్టు ఏది?

మీ హృదయాల్ని సిద్ధం చేసుకోండి

జోడీగా వెళ్ళండి

యేసు పనిచేస్తున్న చోటికి చేరండి

ఫలసాయం నుంచి నాయకులకి చెల్లించండి

విధేయంగా వెళ్ళండి

దేవునిపై ఆధారపడండి, డబ్బు పై కాదు

నేరుగా ఆయన పిలుస్తున్న చోటికి వెళ్ళండి

*—లూకా 10:2-4—"పంటబాగా పండింది. కాని పనివాళ్ళు తక్కువగా ఉన్నారు. అందువల్ల పంటనిచ్చిన ఆ ప్రభువును పని వాళ్ళను తన పొలాలకు పంపమని ప్రార్థించండి.*

**బృందాలు ప్రాంభించండి**

యేసు వ్యూహంలో రెండో మెట్టు ఏంటి?

స్నేహాలని అభివృద్ధి చేసుకోండి

ప్రశాంతమైన వ్యక్తిని కనుగొనండి

వారు మీకు ఇచ్చేదాన్ని తినండి, తాగండి

ఇంటి నుంచి ఇంకో ఇంటికి తరగొద్దు

యేసు వ్యూహంలో మూడో మెట్టు ఏమిటి?
మంచి వార్తని పంచుకోండి
రోగులకు స్వస్థల చేకూర్చండి
సువార్తని ప్రకటించండి
యేసు వ్యూహంలో నాలుగో మెట్టు ఏమిటి?
ఫలితాలని అంచనా వేసి సర్దుకోండి
వాళ్ళ ప్రతిస్పందనని మదింపు చేయండి
వారు స్పందించకపోతే వదిలేయండి

*—లూకా 10:9—గ్రామంలో ఉన్న రోగులకు నయం చెయ్యండి. వాళ్ళతో, 'దేవుని రాజ్యం మీ దగ్గరకు వస్తోంది' అని చెప్పండి.*

## విశ్వాసులు బృందాలు ప్రారంభించాలని యేసు చెప్పిన నాలుగుగ ప్రాంతాలు ఏవి?

—అపో. కార్యములు 1:8—
అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును

1. **జేరూసలేం**

*"యేసు తన శిష్యులకు వారు నివశిస్తున్న నగరంలోనే, వారి జాతీయుల మధ్యే బృందాలు ప్రారంభించమని చెప్పేడు. మనం ఆయన ఉదాహరణని అనుసరించినప్పుడు, మనం నివశిస్తున్న నగరాల్లోనే, మనం చర్చిలు, బృందాలు ప్రారంభించుకుంటా."*

- మీరు నివసించే నగరంలో కొత్త బృందం లేదా చర్చి అవసరంగల ఒక ప్రదేశం పేరును, మీ యేసు వ్యూహంలోని మూడో వరుసలో రాయండి. ఇది ఎలా జరుగుతుందేదానిపై ఒక చిన్న వివరణ రాయండి.

2. **జూడియా**

*"రెండోది, యేసు తన శిష్యులకు వారు వున్న ప్రాంతంలోనే కొత్త బృందాలని ప్రారంభించాల్సిందిగా చెప్పేడు. జెరూసెలేం అనేది ఇస్రాయిల్ లోని పట్టణ వాతావరణం వున్న ప్రాంతం, కాగా, జుడియా అన్నది గ్రామీణ ప్రాంతం. జుడియాలో వుంటున్న ప్రజలు శిష్యులకు చెందిన సాంస్కృతిక బృందానికి చెందినవారే. యేసు ఆదేశాన్ని అనుసరించి, మనం మనం నివశించే గ్రామీణ ప్రాంతాల్లోనే కొత్త బృందాలు, చర్చిలు ప్రారంభిద్దాం."*

- మీరు నివసించే ప్రాంతంలోని కొత్త బృందం లేదా చర్చి అవసరంగల ఒక ప్రదేశం పేరును, మీ యేసు వ్యూహంలోని మూడో వరుసలో రాయండి. ఇది ఎలా జరుగుతుందేదానిపై ఒక చిన్న వివరణ రాయండి.

3. **సమారియా**

*"మూడవదిగా, ఒక భిన్నమైన నగరంలో, ఒక భిన్నమైన సంస్కృతిగల బృందంతో కొత్త బృందాలను ప్రారంభించాల్సిందిగా శిష్యులను యేసు ఆజ్ఞాపించారు. సమాజారియాలో నివసించే ప్రజలను యూదులు నిర్లక్ష్యం చేశారు. వారి పక్షపాతాలను అతీతంగా, సమారియన్లలో సువార్తను పంచాలని, కొత్త బృందాలను చర్చిలను ప్రారంభించాలని శిష్యులకు యేసు పిలుపునిచ్చారు. మనకు దగ్గరగా వున్న నగరాల్లో ఒక భిన్నమైన సంస్కృతిగల బృందం మధ్య కొత్త బృందాలను లేదా చర్చిలను ప్రారంభించేటప్పుడు యేసు ఆదేశాన్ని మనం అనుసరించాలి."*

- మీరు నివసించే నగరానికి భిన్నమైన నగరంలో ఒక భిన్నమైన సంస్కృతిగల బృందంతో కొత్త బృందం లేదా చర్చి అవసరంగల ఒక ప్రదేశం పేరును, మీ యేసు వ్యూహంలోని మూడో వరుసలో రాయండి. ఇది ఎలా జరుగుతుందేదానిపై ఒక చిన్న వివరణ రాయండి.

4. **అత్యంత దూరప్రాంతం**

*"చివరకు యేసు తన శిష్యులని ప్రపంచవ్యాప్తంగా వున్న భిన్నమైన సాంస్కృతి స్థలాల్లో బందాలు ప్రారంభించమని ఆదేశించాడు. ఈ ఆదేశాన్ని తుచు తప్పకుండా పాటించేందుకు కొత్త భాష, కొత్త సంస్కృతులను నేర్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది. మా చర్చి నుంచి విదేశాల్లో మతప్రచారానికి పంపేటప్పుడు మేం ఈ ఆదేశాలని పాటిస్తాము"*

- మీరు ఒక భిన్నమైన ప్రాంతంలో ఒక భిన్నమైన సంస్కృతిగల బృందంలో కొత్త బృందం లేదా చర్చి అవసరంగల ఒక ప్రదేశం పేరును, మీ యేసు వ్యూహంలోని మూడో వరుసలో రాయండి. ఇది ఎలా జరుగుతుందేదానిపై ఒక చిన్న వివరణ రాయండి.

## బృందాన్ని లేదా చర్చిని ప్రారంభించడానికి నాలుగు మార్గాలేవి?

1. **పేతూరు**

—కార్యములు 10:9—
మరునాడు వారు ప్రయాణమైపోయి పట్టణమునకు సమీపించినప్పుడు పగలు ఇంచుమించు పండ్రెండు గంటలకు పేతురు ప్రార్థనచేయుటకు మిద్దెమీది కెక్కెను, (NLT)

*"జెరూసలేంలో పేతూరు చర్చలను పాస్టర్ చేశారు. యేసు క్రీస్తు గురించిన సువార్తను పంచుకోడానికి అతన్ని జొప్పాకు రావల్సిందిగా కోర్నిలియ్ ఆహ్వానించాడు. పేతూరు కోర్నిలియస్ ఇంట్లో వున్న కాలంలో ప్రతి ఒక్కరికీ అది దక్కింది, అందరూ దేవుని కుటుంబానికి చేరుకున్నారు, ఒక కొత్త బృందం ప్రారంభమయింది.*

*ప్రస్తుతం వున్న చర్చి తాలూకు పాస్టర్ కొత్త బృందాలు, చర్చిలను ప్రారంభించేందుకుగాను కొద్ది వ్యవధి ప్రయాణాలు చేయడం ఒక మార్గం. ఈ రకమైన చర్చిల ప్రారంభ కార్యక్రమానికి కనీసం ఒకటి నుంచి మీదు వారాల కాల అవసరమవుతుంది."*

- ఒక కొత్త బృందం లేదా చర్చిని ప్రారంభించేందుకు సాయపడగలరని మీకు తెలిసిన ఒక మత బోధకుడి పేరును, మీ యేసు వ్యూహంలోని నాలుగో వరుసలో రాయండి. ఇది ఎలా జరుగుతుందేదానిపై ఒక చిన్న వివరణ రాయండి.

2. **పౌల్**

> —అపొస్తలుల కార్యములు 13:2—
> వీళ్ళు ఉపవాసాలు చేసి ప్రభువును ప్రార్థిస్తుండగా పరిశుద్ధాత్మ, "బర్నబాను, సౌలును నా కోసం వేరుచేయండి. వాళ్ళను ఒక ప్రత్యేకమైన పని కోసం పిలిచాను"అని అన్నాడు. (NAS)

*"పౌల్, బార్న బస్ లు ఆంటియోచ్ వద్ద వున్న చర్చిలో నాయకులు. పూజాసమయంలో దేవుడు వారితో మాట్లాడెను, ఇప్పటివరకూ చేరుకోని ప్రాంతాలకు వెళ్ళి సువార్తను పంచుకోవాల్సిందిగా వారికి ఆదేశించెను. ఆ ఆదేశాన్ని స్వీకరించి, అందుకు బద్ధులై వారు రోమన్ సామ్రాజ్యము అంతటా బృందాలు, చర్చిలు ప్రారంభించేరు.*

*బృందాలు, చర్చిలు ప్రారంభించేందుకు ఇక రెండో మార్గం ఏంటంటే, సువార్తని పంచుకోడానికి నాయకులని వారి ప్రాంతాలు, పట్టణాల నుంచి ఇతర ప్రాంతాలకి పంపడం. ఈ మత ప్రచారకులు కొత్త విశ్వాసులని చేరదీసి కొత్త బృందాలు లేదా చర్చిలను ప్రారంభించగలరు. ఈ మతప్రచార కార్యక్రమానికి కచ్చితంగా ఒకటి నుంచి మూడు నెలల సమయం పడుతుంది."*

- మీ యేసు వ్యూహం నాలుగో వరుసలో, కొత్త బృందం లేదా చర్చి ప్రారంభించేందుకు దోహదపడగలరని మీరు భావించే చర్చి నాయకుల పేర్లను వ్రాయండి. అది ఎలా సాధ్యపడబోతోందో ఒక చిన్న వివరణ కూడా వ్రాసుకోండి.

3. **ప్రిస్సిల్లా & ఆక్విలా**

    —1 కొరింథీయులకు 16:19—
    ఆసియ ప్రాంతంలోని సంఘాలు మీకు శుభాకాంక్షలు తెలుపుతున్నాయి. అకుల, ప్రిస్కిల్ల మరియు వాళ్ళింట్లో సమావేశమయ్యే సంఘము మీకు ప్రభువు పేరిట తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

*"అకుల, ప్రిస్కిల్లలు చర్చిలోవున్న వ్యాపారస్తులు. వారు ఎక్కడ పనిచేసినా, నివసించినా అక్కడ ఒక బృందం లేదా చర్చి ప్రారంభించేశారు, అది బాగా పనిచేసింది. వారి వ్యాపారం కొత్త ప్రదేశానికి మారిపోతే అక్కడకూడా వారు ఒక కొత్త చర్చి లేదా బృందం ప్రారంభించేవారు.*

*కొత్త బృందాలు లేదా చర్చిలు ప్రారంభించేందుకు మూడవ మార్గం ఏంటంటే, క్రిస్టియన్ వ్యాపారస్తులు వారి ఖాతాదారులతో కొత్త బృందాలు, చర్చిలు ప్రారంభించడం. చర్చిలు లేని ప్రాంతానికి ఒక క్రిస్టియన్ వ్యాపారస్తుడు వెళ్ళినట్టయితే, అక్కడ వారు బృందాన్ని ప్రారంభించాలి. ఈ మత ప్రచార కార్యక్రమానికి ప్రత్యేకంగా ఒకటి నుంచి మూడు సంవత్సరాలు పడుతుంది."*

- ఒక కొత్త బృందం లేదా చర్చిని ప్రారంభించేందుకు సాయపడగలరని మీకు తెలిసిన వ్యాపారుల పేర్లను, మీ యేసు వ్యూహంలోని నాలుగో వరుసలో రాయండి. ఇది ఎలా జరుగుతుందేదానిపై ఒక చిన్న వివరణ రాయండి.

4. **హింసకు గురైనవారు**

—అపొస్తలుల కార్యములు 8:1—
సౌలు అక్కడ వున్న సాక్షుల్లో ఒకరు, స్టీఫెన్ ను చంపడానికి అతను సంపూర్ణంగా అంగీకరించి యున్నాడు. ఆ రోజు గొప్ప హింస రగులుకుంది, జెరూసలేం చర్చిలన్నింపైనా దాడులు కొనసాగేయి. అపోస్తులులు తప్ప మిగతా విశ్వాసులు అందరూ జెరూసలేం, సమరియా ప్రాంతాలకు చెల్లాచెదురైపోయారు. (NLT)

*"అపోస్తలుల కార్యములపుస్తకంలో బృందాలు, చర్చిలు ప్రారంభించిన చిట్టచివరి వ్యక్తుల బృందం వారు బాధింపబడిన విశ్వాసులు. చర్చిల పట్ల సౌల్ చాలా క్రూరంగా ప్రవర్తించడం ప్రారంభించాక చాలా మంది విశ్వాసులు జెరూసెలేంకు పారిపోయారు. జుడాయియా, సమరియా ప్రాంతాల్లో వారు విస్తృతంగా చర్చిలు, బృందాలు ప్రారంభించారు. ఇది నిజమని మనకి తెలుసు, ఎందుకంటే, అపొస్తలులు తరవాత కాలంలో ఈ ప్రాంతాల్లో అప్పటికే ఏర్పాటయివున్న చర్చిలను సందర్శించేరు.*

*కొత్తబృందాలు, చర్చిలు ప్రారంభించేందుకు చివరి మార్గం, హింసకు గురవుతున్న విశ్వాసులు కొత్త ప్రదేశాలకి, కొత్త పట్టణాలకి తప్పనిసరిగా వెళ్ళాల్సి రావడంతో ప్రారంభమవుతుంది. ఒకవేళ కొత్త బృందం లేదా చర్చి అక్కడ లేకపోతే, కొత్తగా వచ్చిన విశ్వాసులు ఒకదాన్ని ప్రారంభించాలి. ఒక బృందం లేదా చర్చి ప్రారంభించేందుకు పూజాదికాల్లో పట్టా వుండనక్కర్లేదు, కేవలం యేసుపై ప్రేమ వుంటే చాలు. అతని ఆదేశాలని శిరసావహించే మనసు వుంటేచాలి."*

- ఒక కొత్త బృందం లేదా చర్చిని ప్రారంభించేందుకు సాయపడగలరని మీకు తెలిసిన నిర్వాసితుల పేర్లను, మీ యేసు వ్యూహంలోని నాలుగో వరుసలో రాయండి. ఇది ఎలా జరుగుతుందేదానిపై ఒక చిన్న వివరణ రాయండి.

## జ్ఞాపక వాక్యం

—కార్యములు 1:8—
అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంత ముల వరకును"

- ప్రతిఒక్కరూ నిలబడి, ఈ జ్ఞాపక వాక్యాన్ని పదిసార్లు కలిసి చెప్పాలి. మొదటి ఆరుసార్లు, నేర్చుకునేవారు తమ పరిశుద్ధ గ్రంథాన్ని లేదా విద్యార్థి నోట్సును ఉపయోగించవచ్చు. చివరి నాలుగుసార్లు, వారు తమ జ్ఞాపకంనుంచి వాక్యం చెప్పాలి. ప్రతిఒక్కరూ వాక్యాన్ని చెప్పే ప్రతిసారీ దానికి సంబంధించిన రిఫరెన్స్ చెప్పాలి. నాయకులు పూర్తిచేశాక వారిని కూర్చోమని చెప్పాలి.
- ఈ క్రమాన్ని అనుసరించడం "సాధన" తరగతిలో ఏ జట్టు పాఠాన్ని పూర్తి చేసిందో శిక్షకులు తెలుసుకునేందుకు దోహదపడుతుంది.

# సాధన

- నాయకులను నాలుగు బృందాలుగా విభజించండి.ఈ నాయకత్వపు పాఠంలోని శిక్షణ ప్రక్రియను ఉపయోగించమనండి.
- శిక్షణ ప్రక్రియలో అంచెలంచెలుగా నాయకులు నడవాలి, తరగతుల్లో ప్రతిదాని తర్వాత చర్చించేందుకు వారికి 7-8 నిమిషాలు ఇవ్వాలి.

## పురోగతి

*"నాలుగు రకాల బృంద ప్రారంభకులతో నాలుగు భిన్నమైన ప్రదేశాల్లో బృందాలను లేదా చర్చిలను ప్రారంభించడంలో మీరు సాధించిన పురోగతిని పంచుకోండి."*

## సమస్యలు

*నాలుగు రకాల బృంద ప్రారంభకులతో నాలుగు భిన్నమైన ప్రదేశాల్లో బృందాలను లేదా చర్చిలను ప్రారంభించడంలో మీరు ఎదుర్కొన్న సమస్యలను పంచుకోండి."*

## ప్రణాళికలు

*"రానున్న 30 రోజుల్లో ఒక కొత్త బృందాన్ని లేదా చర్చిని ప్రారంభించ డానికి సాయపడేందుకు మీ బృందానికి మీరు నాయకత్వం వహించే రెండు చర్యలను పంచుకోండి."*

- మిగిలినవారి వ్యూహాలను ప్రతిఒక్కరూ నమోదు చేయాలి, దీనివల్ల తర్వాత తమ భాగస్వాములకోసం వారు ప్రార్థన చేయవచ్చు.

## సాధన

*"ఈ అంశంలో ఒక నాయకునిగా రాబోయే 30 రోజుల్లో మీరు మెరుగుపరచుకునేందుకు సాయపడే ఒక చర్యను పంచుకోండి."*

- ప్రతిఒక్కరూ తమ భాగస్వామి సాధన చేసే అంశాన్ని నమోదు చేయాలి, దీనివల్ల వారికోసం తర్వాత ప్రార్థన చేయవచ్చు.
- తాము సాధనచేసే నైపుణ్యాన్ని ప్రతి వ్యక్తి పంచుకున్నాక, నాయకులు లేచి నిలబడి, జ్ఞాపక వాక్యాన్ని పదిసార్లు కలిసి చెప్పాలి.

## ప్రార్థన

- ప్రతిఒక్కరి వ్యూహాలకోసం, ఒక నాయకునిగా వచ్చే 30 రోజుల్లో మెరుగయ్యేందుకు మీరు సాధనచేసే నైపుణ్యంకోసం ప్రార్థించేందుకు సమయం కేటాయించాలి.

# ముగింపు

## కొత్త చర్చి ప్రారంభించేందుకు ఎంత ఖర్చవుతుంది?

*"ఒక కొత్త చర్చిని ప్రారంభించేందుకు మీకు కావలసినవేమిటి? ఒక జాబితా తయారుచేయండి."*

- ఈ ప్రశ్నకు విద్యార్థుల జవాబులను తెల్లబోర్డుపై జాబితాగా రాయండి. చర్చకు, వాదోపవాదాలకు అనుమతించండి. ఉదాహరణకు, ఒకరు "ఒక భవనం" అని చెప్పినట్టయితే, ఒక చర్చిని ప్రారంభించేందుకు భవనం అవసరమా అని మిగిలిన విద్యార్థులను అడగండి.

*"ఒక చర్చిని ప్రారంభించేందుకు మీకు అవసరమైన వస్తువుల జాబితా ఇప్పుడు మనదగ్గర వుంది, ప్రతి వస్తువుకు ఒక ధరను రాసుకుందాం."*

- జాబితాను పరిశీలించి, ప్రతి వస్తువుకు అయ్యే ఖర్చు అంచనా వేయాలని విద్యార్థులను అడగండి. చర్చించి, ప్రతి వరుసలో ఒక ధరమీద అంగీకారానికి వచ్చేలా అభ్యాసకులను ప్రోత్సహించండి. ప్రత్యేకించి, ఒక కొత్త చర్చిని ప్రారంభించేందుకు ఏమీ ఖర్చుకాదని, లేదా ఎక్కువలో ఎక్కువగా, ఒక బైబిల్ ని కొనేందుకు తగినంత డబ్బు చాలని బృందం నిర్ణయిస్తుంది.

*"కొత్త చర్చిలను ప్రారంభించడంలో వ్యక్తులు చేసే ఒక సాధారణమైన పొరపాటును పరిష్కరించడం ఈ అభ్యాసం ఉద్దేశం. ఒక చర్చిని ప్రారంభించేందుకు ఎంతో డబ్బు కావాలని వారు ఊహిస్తారు. ఏదేమైనా, చాలా చర్చిలు ఇళ్ళలో ప్రారంభమవుతాయి, ఎక్కువ డబ్బు ఖర్చుకాదు. ఈరోజునవున్న అతి పెద్ద భారీ చర్చిలు కూడా ప్రత్యేకించి ఒక ఇంట్లోనే మొదలయ్యాయి. ఒక చర్చిని ప్రారంభించేందుకు విశ్వాసం, నమ్మకం, ప్రేమ మాత్రమే అవసరాలు తప్ప, ఒక పెద్ద బ్యాంకు ఖాతా కాదు."*

## నా యేసు వ్యూహం

- పాల్గొనేవారి గైడ్ లో తమ “యేసు వ్యూహం” పేజీని తిప్పాల్సిందిగా నాయకులను కోరండి.

*“వచ్చే తరగతిలో మన యేసు వ్యూహాల్లోని వేరొకదాన్ని మనం తెలియజేస్తున్నాం. మీ యేసు వ్యూహాన్ని పూర్తి చేసేందుకు కొన్ని నిమిషాలు తీసుకోండి, దాన్ని బృందానికి ఎలా తెలియజేస్తారనే దానిపై ఆలోచించండి. మీరు పూర్తి చేసిన తర్వాత, తర్వాతి తరగతి పై దేవుని ఆశీస్సులు కోరేందుకు ప్రార్థనకోసం కొంత సమయం కేటాయించండి.”*

# మరో సాధారణమైన ప్రశ్న

## శిక్షణ తరగతుల్లో నిరక్షరాస్యులైన వ్యక్తులతో మీరెలా పనిచేస్తారు?

తాము ఏం నేర్చుకున్నామో గుర్తుంచుకునేందుకు అక్షరాస్యులకు, నిరక్షరాస్యులకు తోడ్పడే అనేక బోధనా సామగ్రిని అనుసరించే యేసు శిక్షణ ఉపయోగిస్తుంది. మా అనుభవం మేరకు, ఇరు బృందాలు శిక్షణను ఒకే విధంగా ఆనందించి, ప్రయోజనం పొందాయి. నిరక్షరాస్య వ్యక్తులకు శిక్షణనిచ్చేటప్పుడు చేతి కదలికలను ఎక్కువగా మేము నొక్కి చెబుతాం. కొన్ని ఆసియా సంస్కృతులలో, మూడో-శ్రేణికన్నా తర్వాతి విద్యను మహిళలు పొందడంలేదు. అలాంటి ఒక మహిళా బృందానికి శిక్షణనిచ్చిన తర్వాత, తమ కళ్ళలో నీళ్ళతో వారు మమ్మల్ని సమీపించారు. “కృతజ్ఞతలు” అంటూ “ఎందుకంటే చేతి కదలికలు నేర్చుకోవడంలో మాకు సాయపడ్డాయి, మేము ఇప్పుడు యేసును అనుసరించగలం” అని వారు చెప్పారు.

చివరికి ఒక నిరక్షరాస్య బృందంలో సైతం, సాధారణంగా ఆ బృందంలో ఒక వ్యక్తి చదవగలడు. ప్రత్యేకంగా, ఆ వ్యక్తిని మొత్తం బృందంకోసం గ్రంథాలను బిగ్గరగా చదవమని మేము అడుగుతాం. బృందం అర్థం చేసుకునేట్టు చేసేందుకు గ్రంథాలను 2 లేదా 3 సార్లు చదవాలని కొన్నిసార్లు

ఆ చదివే వ్యక్తిని మేము కోరుతాం. ప్రధానంగా నిరక్షరాస్యులుగల బృందంతో సమయం వెచ్చిస్తున్నట్టు మాకు తెలిసినప్పుడు, ప్రతి తరగతిలోను ఒక వీడియో లేదా ఆడియో రికార్డింగ్ ని ప్రదర్శించేందుకు మేము ఏర్పాట్లు చేస్తాం.

దూరానగల గ్రామాల్లో సైతం, నిరక్షరాస్య ప్రజలను టెలివిజన్, రేడియో భారీగా ప్రభావితం చేస్తాయి. నిరక్షరాస్య అభ్యాసకులకు ఒక పాఠాన్ని మీరు పదేపదే బోధిస్తున్నారని ఆలోచించే పొరపాటును మీరు చేయవద్దు. మొదటిసారి పాఠాన్ని అభ్యాసకులు అర్థం చేసుకోలేనట్టయితే, అదనపు సమయం వారికి శిక్షణనివ్వండి, తర్వాత మీరు అక్కడ లేనప్పుడు సమీక్షించుకునేందుకు వారికి ఒక రికార్డింగ్ లేదా వీడియో వదిలివెళ్ళండి. చాలా ప్రదేశాల్లో కనీసం ఒక బహిరంగ డివిడి లేదా విసిడి ప్లేయర్ అందుబాటులో వుంటాయి. ఎంపి3 ప్లేయర్లు అందుబాటుకు సిద్ధంగా వుంటాయి, అవి బేటరీలపై పనిచేస్తాయి.

మీరు వీడియో, ఆడియో రికార్డింగుల ద్వారా విడిచిపెట్టిన తర్వాత చాలామంది అభ్యాసకులను దీవెనలను దేవుడు కొనసాగిస్తాడు. మీరు ఒక వీడియో లేదా ఆడియో రికార్డింగ్ ని రూపొందించినట్టయితే, దయచేసి ఒక ప్రతిని lanfam@FollowJesusTraining.com కి పంపండి.

# 10

# యేసును అనుసరించండి

ఎవరు చర్చిని ఏర్పాటు చేస్తారో, అది ఎందుకు ముఖ్యమైనదో అభ్యుదయ నాయకుల శిక్షణలో నాయకులు నేర్చుకున్నారు. ప్రపంచాన్ని చేరేందుకు, వేరొకరికి శిక్షణనివ్వడాన్ని సాధన చేసేందుకు యేసు వ్యూహంలోని అయిదు భాగాల్లో వారు నిష్ణాతులయ్యారు. ఒక గొప్ప నాయకునికిగల ఏడు లక్షణాలను అర్థం చేసుకున్నారు, భవిష్యత్తుకోసం "శిక్షణా వృక్షం" అభివృద్ధి చేయగలిగారు, భిన్నమైన వ్యక్తిత్వాలతో ఎలా పనిచేయాలో తెలుసుకున్నారు. లూకా 10లో యేసు వ్యూహం ఆధారంగా ప్రతి నాయకునికి ఒక వ్యూహం వుంది. నాయకత్వంలో మిగిలిన ఒక భాగాన్ని "యేసును అనుసరించండి" తెలియజేస్తుంది: ప్రేరణ.

రెండువేల సంవత్సరాల క్రితం, వివిధ కారణాలవల్ల ప్రజలు యేసును అనుసరించారు. యేసును అనుసరించడం తమకు ప్రఖ్యాతిని తీసుకువస్తుందని యాకోబు, యోహాను లాంటి కొందరు విశ్వసించారు. విమర్శించేందుకు, తమ ఆధిక్యతను ప్రదర్శించేందుకు ఫారీసీల్లాంటి ఇతరులు ఆయనను అనుసరించారు. ఇంకా, యూదాలాంటి ఇతరులు

డబ్బుకోసం యేసును అనుసరించారు. తమకు అవసరమైన ఆహారాన్ని ఆయన సమకూరుస్తారు కనుక అయిదు వేల మంది బృందం యేసును అనుసరించాలని కోరుకున్నారు. తమకు స్వస్థత కావాలి కాబట్టి మరో బృందం యేసును అనుసరించింది, కేవలం ఒక వ్యక్తి మాత్రమే తిరిగి కృతజ్ఞతలు చెప్పారు. విషాదమేమిటంటే, ఆయన తమకు ఏది ఇస్తారనే దనికోసం చాలామంది వ్యక్తులు స్వార్థంతో యేసును అనుకరించారు. ఈ రోజు కూడా మార్పు లేదు. నాయకులుగా, మనం మనను పరీక్షించుకోవాలి, “నేను యేసును ఎందుకు అనుసరిస్తున్నాను?” అని ప్రశ్నించుకోవాలి.

తనను ప్రేమపూరితమైన హృదయంతో అనుసరించే ప్రజలను యేసు ప్రశంసించారు. వ్యక్తులు సువార్తను ఎప్పుడు బోధించినా, అపరిమితమైన సువాసనగల ఒక బహుమతిని జ్ఞాపకానికి ప్రమాణంగా ఒక నిరాకరణకు గురైన మహిళ తీసుకువచ్చేది. పూర్తిగా బంగారంతో చేసిన ఒక ఆలయంకన్నా ఒక వితంతువుకు చెందిన పురుగు యేసు హృదయాన్ని ఎక్కువగా తాకింది. ప్రమాణం చేసిన ఒక యువకుడు తన పూర్తి హృదయంతో దేవుడిని ప్రేమించడానికి నిరాకరించి, దానికి బదులుగా తన సంపదను ఎంచుకోవడంతో యేసు నిరాశ చెందారు. అలాగే, ద్రోహంనుంచి పేతురును పునరుద్ధరించిన తర్వాత అతన్ని కేవలం ఒకే ఒక ప్రశ్న అడిగారు, “సిమోన, నువ్వు నన్ను ప్రేమిస్తున్నావా?”. ఆధ్యాత్మిక నాయకులు ప్రజలను ప్రేమిస్తారు, దేవుడిని ప్రేమిస్తారు.

నాయకులు ప్రతిఒక్కరూ తమ “యేసు వ్యూహాన్ని” పంచుకోవడంతో ఈ తరగతి పూర్తవుతుంది. నాయకులు ఒకరికోసం ఒకరు ప్రార్థించాలి, కలిసి పనిచేసేందుకు నిబద్ధులు కావాలి, దేవుని ప్రేమ, కీర్తికోసం కొత్త నాయకులకు శిక్షణనివ్వాలి.

# స్తోత్రం

- రెండు ఆరాధనా గీతాలను కలిసి పాడాలి. ఈ తరగతికోసం ప్రార్థించాలని ఒక నాయకుడిని కోరాలి.

# పురోగతి

**స్వాగతం**

చర్చిని ఎవరు నిర్మిస్తారు?
అది ఎందుకు ముఖ్యమైనది?
యేసు తన చర్చిని ఏ విధంగా నిర్మించుకుంటాడు?
దేవుని బలంగా విశ్వసించండి
సువార్తని పంచుకోండి
శిష్యుల్ని తయారు చేయండి
బృందాలని, చర్చిలను ప్రారంభించండి
నాయకులని అభివృద్ధి చేయండి

*—1 కొరంథీయులు 11:1—నేను క్రీస్తును అనుసరించిన విధంగా, మీరు నన్ను అనుసరించండి. (NAS)*

**యేసు వలె శిక్షణ ఇవ్వడం**

యేసు నాయకులకి శిక్షణ ఇచ్చారు?
పురోగతి
సమస్యలు
ప్రణాళికలు
సాధన
ప్రార్థన

*—లూకా 6:40—శిష్యుడు తన గురువుకన్నా గొప్ప కాదు. కాని శిక్ష సంపూర్ణంగా పొందిన తర్వాత అతని గురువుతో సమానమౌతాడు. (HCSB)*

**యేసులా సారథ్యం వహించండి**

ఎవరు గొప్ప నాయకుడని యేసు చెప్పెను?
గొప్ప నాయకుడికి వుండే ఏడు లక్షణాలు ఏమిటి?
1. గొప్ప నాయకులు ప్రజలని ప్రేమిస్తారు
2. గొప్ప నాయకులకి వారి లక్ష్యం తెలిసి వుంటుంది

3. గొప్ప నాయకులు వారి అనుయాయులకి సేవచేస్తారు
4. గొప్ప నాయకులు దయతో సరిదిద్దుతారు
5. గొప్ప నాయకులకి జట్టులో సమస్యలు తెలుస్తాయి
6. గొప్ప నాయకులు మంచి నమూనాగా నిలుస్తారు.
7. గొప్ప నాయకులకి తమకి దైవానుగ్రహముందని తెలుస్తుంది

> *—యోహాను 13:14-15—కాబట్టి ప్రభువును బోధకుడనైన నేను మీ పాదములు కడిగిన యెడల మీరు ను ఒకరి పాదములను ఒకరు కడుగవలసినదే. నేను మీకు చేసిన ప్రకారము మీరు ను చేయవలెనని మీకు మాదిరిగా ఈలాగు చేసితిని.*

**బలంగా ఎదగండి**

దేవుడు మీకు ఏ వ్యక్తిత్వాన్ని ఇచ్చాడు?

- సైనికుడు
- అన్వేషకుడు
- గొర్రెల కాపరి
- విత్తులు నాటేవాడు
- కుమారుడు/కుమార్తె
- పరిశుద్ధుడు
- సేవకుడు
- కార్యదక్షుడు

దేవునికి ఏరకమైన వ్యక్తిత్వం బాగా ఇష్టమవుతుంది?

ఏరకమైన వ్యక్తిత్వం గొప్ప నాయకులని ఇస్తుంది?

> *—రోమీయులకు 12:4-5—దేహానికి ఎన్నో అవయవాలుంటాయి. ఈ అవయవాలన్నిటికీ ఒకే పని ఉండదు. అదే విధంగా అధిక సంఖ్యలో ఉన్న మనమంతా క్రీస్తులో ఒకే దేహంగా రూపొందింపబడ్డాము. ప్రతి సభ్యునికి మిగతా సభ్యులతో సంబంధం ఉంది.*

**కలిసి బలపడండి**

ప్రపంచంలో ఎందుకు ఎనిమిది రకాల ప్రజలు వున్నారు?

యేసు ఎలా వుంటారు?

సైనికుడు

అన్వేషకుడు

గొర్రెల కాపరి

విత్తులు నాటేవాడు

కుమారుడు/కుమార్తె

పరిశుద్ధుడు

సేవకుడు

కార్యదక్షుడు

ఘర్షణ తలెత్తినప్పుడు మనకున్న మూడు ఐచ్ఛికాలు ఏమిటి?

పారిపోవడం

ఒకరితోఒకరు కొట్లాట

కలిసి పనిచేసేందుకు దేవుని ఆత్మతోమార్గం వెతుక్కోవడం

*—గలతీయులకు 2:20—నేను క్రీస్తుతో సహా సిలువ వేయబడ్డాను. కాబట్టి నేను జీవించటం లేదు. క్రీస్తు నాలో జీవిస్తున్నాడు. ఈ దేహంలో నన్ను ప్రేమించి నా కోసం మరణించిన దేవుని కుమారుని పట్ల నాకున్న విశ్వాసంవల్ల నేను జీవిస్తున్నాను. (NAS)*

**సువార్తను పంచుకోండి**

నేను సరళమైన సువార్తను ఎలా పంచుకోగలను?

బంగారం రంగు పూస

నీలం పూస

ఆకుపచ్చపూస

నల్లపూసతెల్ల పూస

ఎర్ర పూస

మనకు యేసు సాయం ఎందుకు కావాలి?
దేవుని యొద్దకు చేరేందుకు ఎవరూ తగినంత తెలివైనవారుకాదు
దేవుని చేరుకోడానికి ఎవరూ తగినంత ఇవ్వడం లేదు
దేవునికి ప్రతిఫలం ఇచ్చేందుకు ఏ ఒక్కరూ శక్తివంతులు కారు
ఎవరూ దేవునికి ప్రతిఫలం ఇచ్చేటంత మంచివారు కారు.

*—యోహాను 14:6—యేసు, "మార్గము, సత్యము, జీవము, నేనే! నా ద్వారా తప్ప తండ్రి దగ్గరకు ఎవ్వరూ రాలేరు."*

**శిష్యులని తయారు చేయం**

యేసు వ్యూహంలో తొలి మెట్టు ఏది?
హృదయాలను సిద్ధం చేసుకోండి
జోడీలుగా వెళ్ళండి
యేసు ఎక్కడ పనిచేస్తున్నారో అక్కడికి వెళ్ళండి
ఫలసాయం నుంచి నాయకులకు ప్రార్థించండి.
విధేయంగా వెళ్ళండి
దేవునిపై ఆధారపడండి, డబ్బుపై కాదు
నేరుగా ఆయన పిలుస్తున్న చోటికి వెళ్ళండి

*—లూకా 10:2-4—"పంటబాగా పండింది. కాని పనివాళ్ళు తక్కువగా ఉన్నారు. అందువల్ల పంటనిచ్చిన ఆ ప్రభువును పని వాళ్ళను తన పొలాలకు పంపమని ప్రార్థించండి.*

**బృందాలు ప్రారంభించండి**

యేసు వ్యూహంలో రెండో మెట్టు ఏమిటి?
స్నేహాలని అభివృద్ధి చేసుకోండి
ప్రశాంతమైన వ్యక్తిని కనుగొనండి
వారు మీకు ఇచ్చేదాన్ని తినండి, తాగండి
ఇంటి నుంచి ఇంకో ఇంటికి తరగొద్దు

యేసు వ్యూహంలో మూడో మెట్టు ఏమిటి?
మంచి వార్తని పంచుకోండి
రోగులకు స్వస్థత చేకూర్చండి
సువార్తని ప్రకటించండి
యేసు వ్యూహంలో నాలుగో మెట్టు ఏమిటి?
ఫలితాలని అంచనా వేసి సర్దుకోండి
వాళ్ళ ప్రతిస్పందనని మదింపు చేయండి
వారు స్పందించకపోతే వదిలేయండి

*—లూకా 10:9—గ్రామంలో ఉన్న రోగులకు నయం చెయ్యండి. వాళ్ళతో, 'దేవుని రాజ్యం మీ దగ్గరకు వస్తోంది' అని చెప్పండి.*

**చర్చిలు ప్రారంభించండి**

చర్చిలు ప్రారంభించమని యేసు తన విశ్వాసులకు
ఆదేశించిన ఆ నాలుగు ప్రాంతాలు ఏవి?
జెరూసలెం
జుడియా
సమరియా
సుదూరతీరం
చర్చిప్రారంభించేందుకు వున్న నాలుగు మార్గాలేవి?
పేతూరు
పాల్
ప్రిసిల్లా & అక్విలా
గాయపడినవారు
ఒక కొత్త చర్చి ప్రారంభించేందుకు ఎంత ఖర్చవుతుంది?

*—కార్యములు 1:8—"అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంత ముల వరకును"*

# ప్రణాళిక

## మనం యేసుని ఎందుకు అనుసరిస్తాం?

*“రెండు వేల సంవత్సరాల క్రితం యేసు ఈ భూమిపై నడిచినప్పుడు, రకరకాల కారణాల వల్ల ప్రజలు ఆయన్ని అనుసరించారు.*

*యేసును అనుసరిస్తే వారికి ప్రసిద్ధి, కీర్తిదక్కుతాయనే ఆశతో జేమ్స్, యొహాను వంటి వారు అప్పట్లే ఆయనని ఉసరించేరు.”*

—మార్కు 10:35-37—
జెబెదయి కుమారులు యాకోబు మరియు యోహానులు ఆయన దగ్గరకు వచ్చారు. వాళ్ళు, “బోధకుడా! మేము అడిగింది చెయ్యమని కోరుతున్నాము” అని అన్నారు. “ఏమి చెయ్యమంటారు?” అని యేసు అడిగాడు. వాళ్ళు, “మీరు మహిమను పొందినప్పుడు మాలో ఒకరిని మీ కుడిచేతి వైపు, మరొకరిని మీ ఎడమచేతివైపు కూర్చోనివ్వండి” అని అడిగారు. (NAS)

*“ఫెరిసీస్ వంటి వ్యక్తులు తామెంత తెలివైనవారో తెలియ జెప్పేందుకు యేసును అనుసరించారు.”*

—లూకా 11:53-54—
యేసు అక్కడినుండి వెళ్ళిన తర్వాత పరిసయ్యులును, శాస్త్రులును ఆయనను ఇంకా ఎక్కువగా వ్యతిరేకించారు. ప్రశ్నలతో ఆయన్ని వేధించారు. ఆయనను మాటలలో చిక్కించాలని ప్రయత్నించారు. (NLT)

*“జుదాస్ వంటి ప్రజలు డబ్బుకోసం యేసుని అనుసరించారు”*

—యోహాను 12:4-6—
యూదా ఇస్కరియోతు యేసు శిష్యుల్లో ఒక్కడు. యేసుకు ద్రోహం చెయ్యబోయేవాడు వీడే. యూదా, “ఈ అత్తరు

అమ్మి, ఆ డబ్బు పేద వాళ్ళ కెందుకివ్వలేదు. ఆ అత్తరు వెల మూడువందల దేనారా లన్నా ఉంటుంది కదా!" అని అన్నాడు. యూదాకు పేద వాళ్ళపై కనికరం ఉండుటవలన యిలా అనలేదు. వీడు దొంగ. డబ్బు సంచి తన దగ్గర ఉండటంవల్ల దానిలోవున్న డబ్బు దొంగలించే వాడు.

*"దాదాపు ఐదు వేలమంది ప్రజలు మందగా ఆహారం కోసం యేసుని అనుసరించారు"*

—యోహాను 6:—
యేసు ఆ రొట్టెల్ని తీసుకొని, దేవునికి కృతజ్ఞత చెప్పి, అక్కడ కూర్చున్నవాళ్ళకు పంచిపెట్టాడు. అదే విధంగా చేపల్ని కూడా పంచి పెట్టాడు. అందరూ కావలసినంత తిన్నారు. వాళ్ళు తృప్తిగాతిన్నాక, తన శిష్యులతో, "ఏదీ వృధా కాకుండా వాళ్ళు తినగా మిగిలిన ముక్కల్ని ఎత్తి పెట్టండి!" అని అన్నాడు. ఐదు బార్లీ రొట్టెల్ని పంచగా మిగిలిన ముక్కల్ని శిష్యులు పండ్రెండు గంపలనిండా నింపారు. ప్రజలు యేసు చేసిన ఆ మహాకార్యాన్ని చూసి, "లోకానికి రానున్న ప్రవక్త ఈయనే!" అని అనటం మొదలు పెట్టారు. యేసు వాళ్ళు తనను బలవంతంగా రాజును చెయ్యాలనుకుంటున్నారని గ్రహించాడు. కనుక ఆయన ఏకాంతంగా కొండకు వెళ్ళిపోయ్యాడు.

*"స్వస్తతకోసం ప్రజలు పదులు సంఖ్యలో కుష్టురోగులు యేసుని అనుసరించారు."*

—లూకా 17:12-14—
ఒక గ్రామంలోకి వెళ్తూండగా పదిమంది కుష్టురోగులు ఆయన దగ్గరకు వచ్చారు. వాళ్ళు ఆయనకు కొద్ది దూరంలో నిలుచొని, "యేసు ప్రభూ! మాపై దయచూపు" అని బిగ్గరగా అన్నారు. ఆయన వాళ్ళను చూసి, "వెళ్ళి యాజకులకు చూపండి" అని అన్నాడు. వాళ్ళు వెళ్తూంటే వాళ్ళకు నయమైపోయింది. (CEV)

*"మీరు చూస్తున్నట్టే, చాలా మంది ప్రజలు యేసుని స్వార్థపూరిత హృదయంతో అనుసరించారు. వారు యేసు గురించి పట్టించుకోలేదు, ఆయన ఇవ్వగలిగినదాని గురించే ఆలోచించారు. ఈరోజు అంతకన్నా భిన్నమైనదేమీకాదు.*

*నాయకులుగా, మనల్ని మనమే పరీక్షించుకుని 'నేను యేసుని ఎందుకు అనుసరిస్తున్నాను?' అని ప్రశ్నించుకోవాలి*

*మీరు ప్రసిద్ధి పొందడం కోసమే యేసుని అనుసరిస్తున్నారా?"*

*"మీరు ఎంత తెలివిగలవారో ప్రజలకు చూపించేందుకుగానూ మీరు యేసుని అనుసరిస్తున్నారా?*

*మీరు యేసుని డబ్బుకోసం అనుసరిస్తున్నారా?*

*మీ కుటుంబానికి తిండి ఏర్పాటు చేయడం కోసమే మీరు ఆయన్ని అనుసరిస్తున్నారా?*

*మీకు స్వస్థత చేకూరుస్తాడనే ఆశతో మీరు యేసుని అనుసరిస్తున్నారా?*

*ప్రజలు పలు కారణాలరీత్యా యేసుని అనుసరిస్తారు. దేవుడు కేవలం ఒక స్ఫూర్తిని మాత్రమే ఆశీర్వదిస్తాడు. అయితే, హృదయపూర్వక ప్రేమకోసం ప్రజలు తనవెంటరావాలని యేసు కోరుకున్నారు.*

*యేసుపై అతి ఖరీదైన అత్తరును ఒంపిన పాపాత్మురాలైన మహిళ గతి ఏమయిందో మీకు జ్ఞాపకం వుందా?"*

> —మత్తయి 26:13—
> "ఇది సత్యం – ఈ సువార్తను ప్రపంచంలో ఏ చోట ప్రకటించినా ఆమె జ్ఞాపకార్థం ఆమె చేసింది కూడా చెప్పబడుతుంది" అని అన్నాడు." (NAS)

*"ఆ పేద విధరాలు మీకు జ్ఞాపకం వుందా? దేవాలయాల్లో ధనరాశులకన్నా ఆమె ఇచ్చినదే యేసు మనసుని అన్నింటికన్నా ఎక్కువగా ఆకట్టుకుంది."*

—లూకా 21:3—
"ఆయన, "నేను చెప్పేదేమిటంటే ఈ బీదవితంతువు అందరికన్నా ఎక్కువ ఆ హుండిలో వేసింది." (NLT)

*"తన నమ్మకాన్ని వమ్ముచేసిన తరవాత యేసు పేతూరుని అడిగిన ఒక ప్రశ్న మీకు జ్ఞాపకం వుందా?"*

—యోహాను 21:17—
మూడవసారి అతనితో, "యోహాను కుమారుడవైన సీమోనూ! నన్ను ప్రేమిస్తున్నావా?" అని అన్నాడు. మూడవసారి, "నన్ను ప్రేమిస్తున్నావా" అని అడిగినందుకు పేతురు మనస్సు చివుక్కుమన్నది. అతడు, "ప్రభూ! మీకన్నీ తెలుసు. నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నానని కూడా తెలుసు" అని అన్నాడు. యేసు, "నా గొర్రెల్ని మేపు!

*"పేతూరు హృదయంలో వున్న ప్రేమ గురించి యేసు ప్రశ్నించాడు. ఎందుకంటే అది యేసుకి చాలా కీలక విషయం. మనం ఆయన్ని ప్రేమిస్తాం కాబట్టి ఆయన్ని అనుసరిస్తున్నామా?*

*మనం యేసుని మన హృదయపూర్వక ప్రేమేతో అనుసరిస్తున్నాం, ఎందుకంటే మొదట యేసు మనల్ని ప్రేమించెను. మనం దేవుని యందు బలంగా వర్ధిల్లుతాం, ఎందుకంటే మనం యేసుని ప్రేమిస్తాం. మనం యేసుని ప్రేమిస్తున్నందువల్లే సువార్తని పంచుకుంటాం. యేసుని మనం ప్రేమిస్తున్నందువల్లే మనం శిష్యులని తయారుచేస్తున్నాం. మనం యేసుని ప్రేమిస్తున్నందు వల్ల మనం బృందాల్ని ప్రారంభిస్తాం, అవి అనంతరం చర్చిలుగా రూపాంతరం చెందుతాయి. యేసుని ప్రేమిస్తున్నందువల్లే మనం ఆధ్యాత్మిక నాయకులకు శిక్షణ నిస్తున్నాం. భూమి ఏమైనాకూడా కేవలం, విశ్వాసం, నమ్మకం, ప్రేమలు మాత్రమే నిలుస్తాయి. వీటన్నింటిలోనూ అతిగొప్ప విషయం ప్రేమే"*

# యేసు వ్యూహం ప్రదర్శన

- ప్రతిదానిలో ఎనిమిదిమంది చొప్పున బృందాలుగా అభ్యాసకులను విభజించండి. ఈ క్రింది ప్రదర్శన కార్యక్రమాన్ని నాయకులకు వివరించండి.
- నాయకులు ఒక బృందంగా ఏర్పడి, తమ బృందంలో "యేసు వ్యూహాన్ని" వంతులవారీగా ప్రదర్శించాలి. ప్రదర్శన పూర్తయ్యాక, మిగిలిన నాయకులు "యేసు వ్యూహం"పై చేతులు వుంచి, శక్తికోసం, దీవెనకోసం దేవుడిని ప్రార్థించాలి. తమ వ్యూహాన్ని నాయకుడు ప్రదర్శిస్తున్న సమయంలో నాయకులు బిగ్గరగా ప్రార్థించాలి.
- ఆత్మ దారిచూపుతున్నట్టుగా నాయకుల్లో ఒకరు ప్రార్థన సమయాన్ని ముగించాలి. ఈ సమయంలో తమ "యేసు వ్యూహాన్ని" ప్రదర్శిస్తున్న వ్యక్తి దాన్ని తమ హృదయంపై వుంచుకోవాలి, "మీ శిలువను తీసుకొని, యేసును అనుసరించండి" అని బృందం చెప్పాలి.
- ప్రతి నాయకుడు తమ "యేసు వ్యూహాన్ని" ప్రదర్శించేంతవరకూ పైన చెప్పిన మెట్లను తిరిగి చేయాలి.
- ప్రతిఒక్కరూ తమ వ్యూహాన్ని ప్రదర్శించిన తర్వాత, పూర్తిచేయని ఏ బృందంలోనైనా నాయకులు చేరాలి. చివరిగా, ఒకే ఒక పెద్ద బృందంగా ఏర్పాటయేదాకా ప్రతి బృందం వేరొకదానితో చేరాలి.
- బృందంలోని అభ్యాసకులకు అర్థవంతంగా వుండేలా ఒక అంకిత ఆరాధనా గీతాన్ని శిక్షణ సమయం చివర్లో పాడాలి.

# విభాగం 3

# వనరులు

# మరింత అధ్యయనం

అభ్యుదయ నాయకుల శిక్షణలో ఎంతగానో ఉపయోగపడినవారిగా ఈ క్రింది రచయితలను మేము పరిగణిస్తున్నాం. ఈ కార్యపు పనిలో అనువదించిన మొదటి పుస్తకం బైబిల్. ఆ తర్వాత సమర్థవంతమైన నాయకత్వాన్ని అభివృద్ధి చేసేందుకు, గట్టి పునాదికోసం ఈ ఏడు పుస్తకాలను అనువదించాలని మేము సిఫార్సు చేస్తున్నాం


*బ్లాన్చర్డ్, కెన్ అండ్ హాడ్జెస్, ఫిల్. లీడ్ లైక్ జీసెస్: లెసన్స్ ఫ్రం ది గ్రేటెస్ట్ రోల్ మోడల్ ఆఫ్ ఆలై టైమ్, థైమస్ నెల్సన్, 2006.*

*క్లింటన్, జె. రాబర్ట్, ది మేకింగ్ ఆఫ్ ఎ లీడర్, నావ్ ప్రెస్ పబ్లిషిగ్ గ్రూప్ 1988.*

*కోల్మన్, రాబర్ట్ ఇ. ది మాస్టర్ప్లాన్ ఆఫ్ ఎవాంజిలిజమ్, ఫ్లెమింగ్ హెచ్. రెవ్లెల్, 1970.*

*హెట్టింగా, జాన్ డి. ఫాలో మీ: ఎక్స్పీరియన్సింగ్ ది లవింగ్ లీడర్షిప్ ఆప్ జీసస్. నావ్ ప్రెస్ 1996*

*మాక్సువెల్, జాన్, సి. డెవెలపింగ్ ది లీడర్ విథిన్ యు. థామస్ నెల్సన్ పబ్లిషర్స్, 1993*

*ఒగెనె, స్టీవెన్, ఎల్. అండ్ నెబెల్ థామస్ పి. ఎంపవరింగ్ లీడర్స్ త్రూ కోచింగ్. చర్చ్ స్మార్ట్ రిసోర్సెస్, 1995*

*శాండర్స్, జె. ఓస్వాల్డ్. స్పిరిట్యువల్ లీడర్షిప్: ప్రిన్సిపల్స్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఫర్ ఎవ్విర్ బిలీవర్. మూడీ పబ్లిషర్స్ 2007.*

# అనుబంధం ఎ

## తరచు అడిగే ప్రశ్నలు

### నేను ఒక గంటన్నరలో పాఠాన్ని పూర్తి చేయలేనట్టయితే నేనేం చేయాలి?

ప్రక్రియ, సారాంశం సమానమైన ప్రాధాన్యతకలవనేది గుర్తుంచుకోండి. ప్రక్రియను అనుసరించడం ఆత్మవిశ్వాసాన్ని ఏర్పరుస్తుంది. నాణ్యతగల సారాంశం విద్యను ఇస్తుంది. ప్రక్రియ, సారాంశం రెండూ పరివర్తనను కలిగిస్తాయి. ఇతరులకు శిక్షణనివ్వడంలో మేము గుర్తించిన సాధారణమైన పొరపాటేమిటంటే అతి ఎక్కువ సారాంశాన్ని ఇచ్చి అభ్యాసానికి తగినంత సమయం ఇవ్వకపోవడం.

యేసును అనుసరించే శిక్షణ పాఠాలు పాఠం మధ్యలో సహజమైన విరామం కలిగి వుంటాయి. పాఠాన్ని పూర్తిచేసేందుకు మీకు తగినంత సమయం లేదని మీరు గుర్తించినట్టయితే, మొత్తం ప్రక్రియను అనుసరించి పాఠంలోని మొదటి సగాన్ని బోధించండి, మిగిలిన పాఠాన్ని వచ్చేసారి మీరు కలుసుకున్నప్పుడు చెప్పండి. మీ శిక్షణలోగల వ్యక్తుల విద్యా స్థాయిపై ఆధారపడి, మొత్త సమయంలో ఈ షెడ్యూల్ ని అనుసరించడంపై మీరు నిర్ణయం తీసుకోవచ్చు.

తమ జీవితాల్లోని ప్రతి భాగంలోకి యేసు నాయకత్వ శైలిని అల్లుకునేలా వయోజనులైన అభ్యాసకులకు సాయపడడం మన లక్ష్యం. దీనికి సమయం, సహనం కావాలి, కాని ఇది మంచి విలువైన పెట్టుబడి.

## ఒక నాయకత్వ ఉద్యమం ఎలా కనిపిస్తుంది?

దేశాల పొడవునా విశేషమైన మార్గాల్లో దేవుడు పయనిస్తాడు. ప్రస్తుతానికి, 80 ప్రజా ఉద్యమాల్ని పరిశోధకులు నమోదుచేశారు." సువార్తను పంచుకోవడమనేది ఈ ఉద్యమాల్లోని "యంత్రాన్ని నడిపించేదైతే, నాయకత్వ అభివృద్ధి అనేది "చక్రాలు" అవుతాయి. వాస్తవానికి, ఇవి నాయకత్వం, శిష్యరికం లేదా చర్చిల ఏర్పాటు ఉద్యమాల్లో ఏదనేది చెప్పడం తరచూ కష్టం. పేరు ఏదైనప్పటికీ, వారంతా ఒక లక్షణాన్ని పంచుకుంటున్నారు: సర్వకాలాలకు అత్యంత గొప్ప నాయకుడైన యేసులా వుండేందుకు తమతమ ప్రభావానికి పురుషులు, మహిళలు, యువత, పిల్లలు లోబడుతున్నారు.

నాయకత్వ బృందాలు ఒక నాయకత్వ ఉద్యమానికి చిహ్నాలుగా వుంటాయి. పురుషులు లేదా మహిళల చిన్న బృందాలు జవాబుదారీకోసం, శిక్షణకోసం, నేర్చుకోవడంకోసం కలుస్తాయి. 2 తిమోతి 2:2లో ఈ రకాలను గురించి పౌలు మాట్లాడారు. ఒక బృందంనుంచి శిక్షణను స్వీకరించిన ఒక నాయకుడు వేరే బృందానికి శిక్షణనిస్తాడు. పూర్తిగా అభివృద్ధి చెందిన ఉద్యమాల్లో నాయకత్వ బృందాలు ఆరు లేదా ఏడు తరాలకు నిరంతరాయంగా విస్తరిస్తాయి. ఏ సంస్థ, పరిచర్య లేదా వ్యక్తుల బృందమైనా తమ నాయకులు తమను నడిపిస్తున్నంత వరకే కొనసాగుతాయి. కాబట్టి, నాయకత్వం ఉద్దేశపూర్వకంగా అభివృద్ధి చెందాలి ఎందుకంటే నాయకులు పుట్టరు. ఎలా నడిపించాలనేది నాయకులు నేర్చుకోవడం అవసరం.

ఒక నాయకత్వ ఉద్యమంలో, నాయకత్వ సాధనాల గురించి యువజనులు నేర్చుకుంటారు: దృక్పథం, ప్రయోజనం, కార్యం, లక్ష్యాలు. తమ ఇరవైల వయసు లో పురుషులు, మహిళలు తమతమ వ్యాపారాల్లో, వ్యక్తిగత జవితాల్లో ఈ సాధనాలను వర్తింపజేసుకోవడం ప్రారంభిస్తారు. ముప్పయ్యేళ్ళవారు నిర్దిష్టమైన పరిచర్యలు లేదా వ్యాపారాలపై ఈ సాధనాలను కేంద్రీకరిస్తారు. ఎవరైనా తమ నలభయ్యోపడిలో వున్నప్పుడు, పరిరక్షణతో ఈ నాయకత్వ సాధనాలను వర్తింపజేయడంనుంచి ఫలాలను చూడడం అతను లేదా ఆమె ప్రారంభిస్తారు. దీర్ఘకాలంగా యేసు నాయకత్వ శైలిని అనుసరిస్తున్న, యాభయ్యవ పడిలోవున్న వ్యక్తులు యువతరాలకు ఆదర్శప్రాయులుగా సేవచేస్తారు. సాధారణంగా, తమ అరవయ్యోపడిలో వున్నవారు చాలామంది యువకులకు, యువతులకు శిక్షణ నివ్వగలరు. తమ

డెబ్భయ్యవపడిలో వుండే పరిశుద్ధులు, తమ వృద్ధాప్యంలో సైతం ఒక విశ్వాసం, సాఫల్యతల పరంపరను వదిలివెళ్తారు.

## కాలానుగుణమైన మార్పులకు ఒక విదేశీ మత ప్రచారకుడు పాత్రవహించే మార్గాలేమిటి?

ప్రతి కార్యానికి ప్రయత్నం నాలుగు దశల్లో వుంటుంది: కనుగొనడం, అభివృద్ధి, విస్తరించడం, ప్రాతినిధ్యం. ప్రతి దశకు ప్రత్యేకమైన లక్ష్యాలు, సవాళ్ళు వున్నాయి. అలాగే ప్రతి దశకూ మత బోధకులనుంచి ఒక భిన్నమైన నైపుణ్యాల సముదాయం అవసరం.

అన్వేషణ దశలో చేరలేని ప్రజలను గుర్తించడం, మార్గదర్శులైన మత బోధకులను పంపడం, ఒక చేరలేని ప్రదేశంలో ఉనికిని సంపాదించుకోవడం కలిసి వుంటాయి. అన్వేషించడం, మతబోధన చేయడం, ఆసక్తిగల జాతీయులతో సంబంధాలు నెరపడం మతబోధకుని పాత్ర. కొన్ని చర్చిలు ఈ దశకు సంబంధించిన ఫలాలు. అయితే, స్వీకరించే దేశం, సంస్కృతి కన్నా బృందాల దేశంలో చర్చిలు పాతవాటిని పోలివుండే చర్చిలను తరచూ ఏర్పాటు చేస్తూంటాయి. అన్వేషణ దశలో మతబోధకులు ఎనభైశాతం పనిచేస్తే జాతీయులు ఇరవైశాతం సాయపడతారు.

అన్వేషణ దశలో ప్రారంభమైన కొన్ని చర్చిలు వృద్ధిని కొనసాగించి, ఇతర చర్చిలను ప్రారంభిస్తాయి. అనుబంధ చర్చిలను వృద్ధి దశలో నడిపిస్తాయి. చర్చిల నెట్ వర్క్ కలిసి వుండేలా ఈ దశలో మతబోధకులు సాయపడతారు. ఆతిథేయ దేశంలో చిన్న క్రైస్తవ సంస్కృతి వేళ్ళూనుకోవడం మొదలుపెడుతుంది. అభివృద్ధి దశలో, మతబోధకులు అరవైశాతం పనిచేయగా, జాతీయులు నలభైశాతం సాయపడతారు.

అనేక చర్చిల సంఘాలు ఒక కూటమిగా లేదా నెట్ వర్క్ గా ఏర్పాటైనప్పుడు ఆ కార్యం విస్తరించే స్థాయికి వెళ్తుంది. ఒక వంద బృందాలు లేదా చర్చిలతో విశిష్టంగా ప్రారంభమై, వేగాన్ని అందుకోవడాన్ని కొనసాగిస్తుంది. నాయకత్వ అభివృద్ధి కొనసాగేలా చూడడం, సమస్యాత్మక ప్రాంతాల్లో వాటిని పరిష్కరించు కోవడానికి జాతీయులకు సాయపడడం, మొత్తం వ్యక్తుల బృందానికి వారు చేరే వ్యూహాన్ని అమలు చేస్తున్నప్పుడు జాతీయులకు సహకరించడం మతబోధకుల పాత్ర. ఈ విస్తరణ దశలో, జాతీయులు అరవైశాతం పనిచేస్తే, మతబోధకులు నలభైశాతం సాయం చేస్తారు.

ప్రతి కార్యంలో నాలుగోదశ ప్రాతినిధ్యం. ఈ దశలో, జాతీయ విశ్వాసులకు పనులను మతబోధకులు అప్పగిస్తారు. శిక్షణకు, వేడుకకు, సహాయానికి సమయం కేటాయించే పనిలోకి మతబోధకులు తిరిగి వెళ్తారు. ప్రాతినిధ్య దశలో, జాతీయులు తొంభైశాతం పనిచేస్తే, మతబోధకులు పదిశాతం సాయపడతారు. అన్వేషణ దశ తిరిగి మొదలవుతుంది. అయితే ఈసారి జాతీయ విశ్వాసుల జీవితాల్లో, పనిలో ఇది సాగుతుంది.

తాము ప్రపంచంలోని చాలా భాగాల్లో ప్రస్తుతం ప్రాతినిధ్య దశలో వున్నామని విదేశీ మతబోధకులు గుర్తించాలి. పరిచర్యలో ఈరోజు వారి ప్రధాన పాత్ర శిక్షణ, నేర్పడం, దేవుడు వారికి అప్పగించిన కార్యాన్ని కొనసాగించేలా జాతీయ సోదర, సోదరీమణులకు సాయపడడం. ప్రాతినిధ్య దశకోసం సరళమైన, పునరుత్పా దకమైన సాధనాలను మతబోధకులకు అందించడం యేసును అనుసరించే శిక్షణ లక్ష్యాల్లో ఒకటి.

## ‘నియమం 5’ ఏమిటి?

సులభంగా, తమంతట తాము ఒక నైపుణ్యాన్ని ప్రదర్శించగలమనే ఆత్మ విశ్వాసాన్ని పొందేముందు ఒక నైపుణ్యాన్ని ఒక వ్యక్తి అయిదుసార్లు తప్పని సరిగా సాధన చేయడం. గత తొమ్మిది సంవత్సరాల్లో వ్యక్తిగతంగా 5,000 మంది వ్యక్తులకు శిక్షణనిచ్చిన తర్వాత, ఈ సూత్రం పదేపదే రుజువవడం మేము గమనించాం.

శిక్షణ తరగతులు పూర్తిగా తెలిపైన, సమర్థులైన పెద్దలతో కూడి వుంటాయి. కాని శిక్షణ పూర్తయ్యాక వారి జీవితంలో చిన్న మార్పు రావడం చాలా తరచుగా జరుగుతూంటుంది. ఈ సమస్యకు చిహ్నమైన స్పందన ఏమిటంటే, సారాంశాన్ని మరింత ఆసక్తికరంగా, మరింత గుర్తుండే విధంగా లేదా (ఖాళీని మీరు పూరించవచ్చు) చేయడం. సాధారణంగా, సారాంశమనేది సమస్యకాదు, కాని దాన్ని తమ జీవితంలో ఒక భాగంగా చేసుకునేటంతగా వ్యక్తులు దాన్ని అభ్యాసం చేయరనేది వాస్తవం.

## మనం అనేక చేతి కదలికలను ఎందుకు ఉపయోగించాలి?

తాము చూసేదాన్ని, వినేదాన్ని, తాము చేసేదాన్ని వ్యక్తులు నేర్చుకుంటారు. పాశ్చాత్య విద్యా పద్ధతులు మొదటి, రెండు

రకాలను (ప్రత్యేకంగా ఉపన్యాస నమూనాలో) నొక్కి చెబుతున్నాయి. చిన్నవారైన అభ్యాసకులు కేవలం మాట్లాడడం, వినడానికే ఎలా పరిమితమైపోతున్నారనేది చాలా అధ్యనాలు నమోదు చేశాయి. ఇతరులకు శిక్షణనిచ్చేటప్పుడు మూడో అభ్యాస శైలి- గతిశీలత- అత్యంత నిర్లక్ష్యానికి గురవుతూనేవుంది. పెద్ద పరిమాణంలో సమాచారాన్ని గుర్తుంచుకునేలా ఒక బృందానికి నేర్పించడానికి సులువైన మార్గంగా చేతి కదలికలను మేము గుర్తించాం. చర్యలతో లేదా చేతి కదలికలతో కలిసినప్పుడు అక్షరాస్యులు, నిరక్షరాస్యులు కథనాలను ఒకే రకంగా తిరిగి చెప్పారు.

యేసును అనుసరించే శిక్షణను మనం ప్రారంభించినప్పుడు మనం చేతికదలికలను ఉపయోగించరాదని మీరు తెలుసుకోవాలి. కాగా, శిక్షణ లక్ష్యాల్లో ఒకదాన్ని మనం సరిదిద్దినప్పుడు మనం మన వైఖరిని మార్చుకోవాలి; చివరికి వచ్చేసరికి మొత్తం తరగతిని అభ్యాసకులు మనకు తిరిగి చెప్పేలా వుండాలని మనం కోరుకుంటాం. ఆసియాలో నేర్చుకునే చాలా అమరికల్లో జ్ఞాపకశక్తి అనేది కీలకమైన దినుసు. ఇప్పుడు, చివరి తరగతిలో మొత్తం తరగతిని ప్రజలు తిరిగి చెప్పగలుగుతారు. ఎందుకంటే వారు చేతి కదలికలను ఉపయోగిస్తున్నారు. మనం వాటి వాడకం మొదలుపెట్టకముందు వారు అలా చేయలేరు. కొన్ని చిన్న పాఠాలతర్వాత, చర్యలద్వారా నేర్చుకోవడాన్ని అభ్యాసకులు ఆనందించి, చివరికల్లా మొత్తం తరగతిని తాము గుర్తుపెట్టుకోగలుగుతున్నామని ఆశ్చర్యపడతారు.

చేతి కదలికలను ఉపయోగించడం ప్రారంభించాక, శిక్షణనిచ్చే నాయకుల్లో నాయకుల సంఖ్య పెరగడాన్ని మనం గుర్తిస్తాం. ఆధ్యాత్మిక శిక్షణ కేవలం మెదడుతో మాత్రమేకాక అంతకన్నా ఎక్కువ అంశాలతో ప్రమేయంగలది. హృదయంలో మార్పు రానట్టయితే, పరివర్తన జరగదు. మనం నేర్చుకున్నది హృదయానికి వెళ్ళేందుకు చేతి కదలికలను వాడడం సాయపడుతుంది. అందుకే జీవితానికి సంబంధించిన ముఖ్యమైన సత్యాలను గుర్తుంచుకోవడానికి సాయపడేందుకు పిల్లలకు చేతి కదలికలను మనం బోధిస్తాం. చేతి కదలికలను ఉపయోగించినప్పుడు పెద్దలు, యువత, పిల్లలు ఒక బహుళతరాల అమరికలో నేర్చుకోగలుగుతారు. వ్యక్తిగతంగా, నా ప్రార్థన సమయాల్లో జరిపే ప్రార్థనలో నేను - శ్లోకం, పశ్చాత్తాపం, వేడుకోవడం లేదా సమ్మతించడం-లలో దృష్టి కేంద్రీకరించే భాగంపై నిరంతరం చేతి కదలికలను ఉపయోగిస్తాను.

## ఈ పాఠాలు ఎందుకు సరళమైనవి?

ఈ పాఠాలు సరళంగా వుండడానికి ప్రధాన కారణం బోధనలో యేసు ఉదాహరణ ను ఒక సరళమైన మార్గంలో మనం అనుసరించడం. ఆయన క్లిష్టమైన వాటిని సరళం చేశారు. మనం సరళమైన వాటిని క్లిష్టం చేస్తున్నాం. యేసు విచారం జీవితంలో మార్పు గురించి తప్ప «అతి కొత్తదైన సత్యం»లో ప్రావీణ్యత కాదు. మనం ఒక సరళమైన మార్గంలో బోధించినప్పుడు, పిల్లలు, యువత, పెద్దలు పాఠాలను సామాజికవర్గంలో నేర్చుకోగలుగుతారు. «ఉత్తరం» ఎక్కడ వుందనేది వేలాది డాలర్ల ట్రాకింగ్ యంత్రంలోని మొత్తం గంటలతో, ఈలలతో మీకు చెప్పనక్కర్లేదు. ఒక ఖర్చులేని దిక్సూచి ఆ పని చేయగలదు.

అన్నిటికన్నా పైన జ్ఞానాన్ని చూడాలని సామెతల పుస్తకం చెబుతుంది. విజ్ఞానాన్ని నైపుణ్యంతో, న్యాయబద్ధంగా జీవితానికి అన్వయించుకునే సామర్థ్యమే జ్ఞానం. చాలా క్లిష్టమైన ఒక ప్రణాళిక, చాలామట్టుకు విఫలమవగలదనేది మనం గమనిస్తాం. అభివద్ధి కావడానికి వారాలు లేదా నెలలు తీసుకునే వ్యూహాత్మక కార్యాల ప్రణాళికలు ప్రపంచవ్యాప్తంగా మతబోధకులు, మత ప్రచారకులవద్ద వుంటాయి. ఈ ప్రణాళికల్లో చాలాభాగం ఎక్కడో అరల్లో కూర్చుని వుంటాయి. సరళంగా వుండడాన్ని నివారించాలని సామెతల పుస్తకం చెబుతోందని కొందరు వ్యక్తులు వాదిస్తారు. అయితే, “అవివేకి”గా వుండడాన్ని నివారించాలని సామెతలు చెబుతాయి. ఒక తెలివైన వ్యక్తి ఇతరులు తనను అనుకరించే మార్గంలో ఒక పని చేస్తాడు; అవివేకి వేరే రకంగా చేస్తాడు.

యేసును అనుసరించడం అనేది ఒక వ్యక్తి తెలివితేటలు, ప్రతిభ, చదువు, సాధించిన విషయాలు లేదా వ్యక్తిత్వంపై ఆధారపడదన్నది శుభవార్త. యేసు ఆజ్ఞలను తక్షణం, ఎల్లప్పుడూ, ప్రేమపూర్వకమైన హృదయంనుంచి పాటించాలనే ఒక వ్యక్తి సంసిద్ధతపై యేసును అనుసరించడం ఆధారపడివుంటుంది. క్లిష్టమైన బోధన తమ రోజువారీ జీవితాల్లో పాఠాన్ని అన్వయించుకోలేని అభ్యాసకులను ప్రత్యేకించి సృష్టిస్తుంది. శిష్యులను తయారు చేయాలని, తన ఆజ్ఞలన్నిటికీ విధేయంగా వుండడాన్ని వారికి బోధించాలని విశ్వాసులను యేసు ఆదేశించారు. అభ్యాసకుడు మరో వ్యక్తికి బోధించలేనంత క్లిష్టమైన పాఠాలను బోధిస్తున్నప్పుడు, వ్యక్తుల విధేయతకు అధ్యాపకులు ఆటంకం కలిగిస్తారని మనం విశ్వసిస్తాం.

## ఇతరులకి శిక్షణనిచ్చేటప్పుడు వ్యక్తులు చేసే కొన్ని సాధారణమైన పొరపాట్లు ఏవి?

మూడు అంశాల్లో శిక్షణ పొరపాట్లను శిక్షకులు చేస్తారు: వ్యక్తులు, ప్రక్రియ, సారాంశం. శిక్షణ పొందినప్పుడు, చాలామంది వ్యక్తులకు శిక్షణనిచ్చినప్పుడు, మీ నైపుణ్యాలను పటిష్టపరచుకునేందుకు కింది పరిశీలనలను మీకు అందిస్తున్నాం.

ప్రతి అభ్యాసకుడు ఒక శిక్షణ తరగతికి గత అనుభవాలతో, విజ్ఞానంతో, నైపుణ్యంతో వస్తాడు. తరగతి ప్రారంభంలో దీన్ని పరిగణనలోకి తీసుకోని శిక్షకులు అప్పటికే తమకు తెలిసినదాన్ని శిక్షణలోని అభ్యాసకులు చేసే ప్రమాదానికి కారణమవుతారు. "మీకు ఈ పాఠ్యాంశంపై ఇప్పటికే తెలిసినదేమిటి?" అనే సాధారణమైన ప్రశ్న ఏ స్థాయిలో శిక్షణనివ్వాలో శిక్షకులు తెలుసుకునేందుకు తోడ్పడుతుంది. అభ్యాసకులకు తెలిసినదానికన్నా తమకు ఎక్కువ తెలుసని ఊహించుకునే శిక్షకులను మనం చూస్తున్నాం. పరీక్షించని ఊహాగానాలు ఎల్లప్పుడూ వెనక్కి వచ్చి మిమ్మల్నే కరుస్తాయి. ఈ సమస్యను సంభాషణ పరిష్కరిస్తుంది. వ్యక్తులకు భిన్నమైన అభ్యాసక శైలులుంటాయి. మీ శిక్షణ కేవలం ఒకటి లేదా రెండు శైలులపై ఆధారపడడం పొరపాటు. అలా చేసినట్టయితే వారికి మెరుగైన పాఠ్య ప్రణాళిక లేనందున కొందరు అభ్యాసకులు ప్రయోజనం పొందలేరు. తమ వ్యక్తిత్వాల మేరకు భిన్నమైన అవసరాలు కూడా వుంటాయి. ఒక పద్ధతిలో శిక్షణనివ్వడం బహిర్ముఖులనుంచి అంతర్ముఖులను వేరు చేస్తుంది. "ఆలోచించడం"పై దృష్టి పెట్టే వ్యక్తులపై శ్రద్ధ చూపడం ప్రభావవంతంగా వుండదు, ఎందుకంటే పాఠాలు "అనుభూతి"ని కూడా పట్టించుకోవాలి.

అధ్యాపకులు పొరపాట్లు చేసే మరో అంశం శిక్షణ ప్రక్రియ. చర్చకు అవకాశం ఇవ్వకుండా, కేవలం మాట్లాడడంపైనే ఆధారపడే శిక్షణ ప్రదర్శన తప్ప శిక్షణ కాదు. శిక్షణ అనేది మొత్తం వ్యక్తి ఒక నైపుణ్యంలో, వ్యక్తిత్వ నాణ్యతలో లేదా విజ్ఞానంలో ప్రావీణ్యత సాధించే ఒక ప్రయాణంతో కలిసి వుంటుంది. శిక్షకులు సారాంశంపై చాలా ఎక్కువగా దృష్టి పెడతారని, తాము ఏం నేర్చుకున్నామనే దానిపై మాట్లాడే అవకాశాన్ని అభ్యాసకులకు ఇవ్వరని మేము గమనించాం. వారు పాఠంపై చర్చించి, దాన్ని తమ జీవితానికి అన్వయించుకున్నప్పుడు అవి పెద్దలకు సంపన్నవంతమైన అభ్యసన సమయాలవుతాయి. మొత్తం శిక్షణ సమయమంతా అవే అభ్యసన మెళకువలను ఉపయోగించడం మరో సాధారణమైన పొరపాటు. తరచూ ఉపయోగించినట్టయితే ఏ శిక్షణ

నైపుణ్యమైనా తన ప్రభావశీలతను కోల్పోతుంది. సుదీర్ఘమైన శిక్షణ తరగతులు చివరి పొరపాటు. నియమం మేరకు, మనం పాఠాన్ని మూడులో ఒక వంతు సమయంలో బోధించేందుకు ప్రయత్నించాలి. తర్వాత, మూడులో ఒకవంతు సమయంలో ఆ పాఠాన్ని సాధన చేయాలని అభ్యాసకులను కోరాలి. చివరిగా, ఆఖరి మూడులో ఒకటో వంతు సమయంలో దాన్ని వర్తింపజేసుకోవడం గురించి ఒక చర్చను మనం నడిపించాలి. ఒక తొంభై నిమిషాల తరగతిలో, సాధారణంగా మనం చెప్పేది అభ్యాసకులు వినే సమయం ఇరవై నిమిషాలుండాలి.

దీనికి చిహ్నంగా, తరగతులు మరీ సుదీర్ఘంగా వుండడానికి కారణం శిక్షకులు అతి ఎక్కువ సారాంశాన్ని పంచుకోవడం- శిక్షకులు పొరపాట్లు చేసే చివరి అంశం. మంచి శిక్షణ సారాంశమనేది విజ్ఞానం, వ్యక్తిత్వం, నైపుణ్యం, ప్రేరణలను ఉద్దేశిస్తుంది. శిక్షకుడు ఒక పాశ్చాత్య నేపథ్యంనుంచి వచ్చినట్టయితే, వారు సాధారణంగా విజ్ఞానం భాగంపై దృష్టి పెడతారు. “తెలుసుకోవడం” మిగిలినదాన్ని పెంచుతుందని భావిస్తారు. వారు వ్యక్తిత్వం గురించి, ప్రేరణ గురించి మాట్లాడవచ్చు, కాని నైపుణ్యాల సాధనను అరుదుగా చేపడతారు. చాలా తరచుగా, ఇతరులకు శిక్షణనిచ్చే శిక్షకులు వారిని తీర్చిదిద్దేందుకు ఇదే పద్ధతి ఉపయోగిస్తారు. అవసరమైతే గతాన్ని విడిచిపెట్టినట్టయితే, అభ్యాసకుల జీవితాల్లో నిజమైన మార్పు వస్తుంది. అద్భుతమైన శిక్షణ కేవలం సమాచారాన్ని ప్రదర్శించేందుకు ప్రయత్నించదు. పరివర్తనే లక్ష్యం. ఒక కొత్త అమరికలో లేదా సంస్కృతిని తమ సామగ్రికి వర్తింపజేయని శిక్షకులను మేము గుర్తించాం; పట్టణప్రాంత యువ నిపుణుల మాదిరిగా సారాంశాన్ని గ్రామీణ వరి రైతులు నిర్వహించాలని వారు భావిస్తారు. ప్రార్థన లేకపోవడం ఈ పొరపాటుకు అత్యంత సాధారణమైన కారణం.

అభ్యాసకులు నేర్చుకున్నదాన్ని వారు సాధన చేసేందుకు సమయం ఇవ్వకపోవడమనేది, మా అనుభవంలో, శిక్షకులు చేసే అతి పెద్ద పొరపాటు. శిక్షణను ఒకసారి జరిగే కార్యక్రమంగా తప్ప, నిరంతర ప్రయాణంలా చూడని ప్రలోభాన్ని శిక్షకులు ఎదుర్కొంటారు. “కార్యక్రమ దృక్పథానికి” ఒక ఖచ్చితమైన చిహ్నమేమిటంటే, “ఇక్కడ వారు మన దగ్గరున్నారు, వారిలో మనం వీలైనంత ఎక్కువ అభ్యాసాన్ని కుమ్మరించేద్దాం” అనేది. అభ్యాసకులకు బైబిల్ సంబంధమైన ప్రక్రియని ఇవ్వడానికి బదులుగా ఒక రూపావళి సంబంధమైన మార్పు తీసుకోవడంద్వారా ఇతరులకు శిక్షణనివ్వడంపై దృష్టి పెట్టాలి.కేవలం అభ్యాసకుడి పైనే కాకుండా, అభ్యాసకుడు శిక్షణనిచ్చే మరో వ్యక్తి గురించి శిక్షకులు మరింత ఆలోచించాలి. మీవద్ద ఎక్కువ సారాశం వుండి,

సాధనకు సమయం లేదని మీరు గుర్తిస్తే, వారు సహేతుకంగా ఆమోదించే లేదా ఇతరులతో పంచుకునేదాన్ని కన్నా ఎక్కువగా మీరు వ్యక్తులకు ఇచ్చామనే అపరాధభావానికి గురికావచ్చు. వారిని విజయంకన్నా పరాజయంకోసం మీరు తయారు చేస్తున్నారు.

## శిక్షణనిచ్చేందుకు నాయకులు లేకపోతే మీరు ఏం సూచిస్తారు?

ఎదిగే నాయకులను ఎదిగే నాయకులు ఆకర్షిస్తారు. యేసును, ఆయన నాయకత్వ శైలిని అనుసరించేందుకు మీరు సంసిద్ధులైనప్పుడు, దేవుడు ఆశీర్వదించి, ఇతరులను మీతో నడిచేందుకు పంపుతాడు. ఏదేమైనా, మనం విశ్వాసంలో మొదటి మెట్టును తప్పనిసరిగా ఎక్కాలి. ప్రతి విశ్వాసిలోనూ యేసు జీవిస్తారు, తన సామ్రాజ్యంలోకి రావాలని కోరుకుంటారు, అది ఆయన చేస్తారు. దైవత్వం, నాయకత్వం కలిసి పనిచేస్తాయి. గుర్తుంచుకోండి, మనం అడుగుతున్నాం కనుక మనం పొందలేం. దేవుడు అభివృద్ధిచేసే నాయకులను చూసేందుకు నేత్రాలకోసం ప్రార్థించండి. ఆమోదించే, ప్రోత్సహించే ఒక హృదయంకోసం ప్రార్థించండి. నాయకత్వంపై యేసు దృక్పథంకోసం ప్రార్థించండి. మంచి ఆపోస్తలులను మత్స్యకారులు తయారుచేశారు.

దేవుడు ఇప్పటికే మీకు ఇచ్చిన వ్యక్తులపై దృష్టి కేంద్రీకరించండి, మీవద్ద లేని వ్యక్తులపైన కాదు. మిమ్మల్ని అనుసరించేవారిని బలమైన నాయకులుగా అభివృద్ధి చేయడం ప్రారంభించండి. ప్రతి వ్యక్తీ వేరొకరికి నాయకత్వం వహిస్తాడు. తండ్రులు తమ కుటుంబాలకు నాయకత్వం వహిస్తారు. తల్లులు తమ పిల్లలకు నాయకత్వం వహిస్తారు. అధ్యాపకులు తమ విద్యార్థులకు నాయకత్వం వహిస్తారు. వ్యాపారులు తమ సామాజిక వర్గాలకు నాయకత్వం వహిస్తారు. ఈ అమరికల్లో దేనికైనా యేసును అనుసరించే శిక్షణ బోధించే నాయకత్వ సూత్రాలు వర్తిస్తాయి. మన అంచనాలను అందుకునేందుకు వ్యక్తులు ఎదుగుతారు. ఒక వ్యక్తి అప్పటికే నాయకుడైనట్టు, ప్రతి వ్యక్తికీ శిక్షణనివ్వండి. అతని లేదా ఆమె జీవితంలో దేవుడు ఏం చేశాడనేది చూడండి.

ఒక నాయకత్వ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించండి. అప్పటికే ఉనికిలోగల నాయకత్వ బృందాలైన- లయన్స్ క్లబ్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, గ్రామ మండలి లేదా నివాస సముదాయాల డైరెక్టర్ ద్వారా సమావేశంపై ప్రచారం చేయండి. సర్వకాలాలకు అత్యంత గొప్ప నాయకుడినుంచి

పొందిన నాయకత్వ సూత్రాలతో వ్యాపార నాయకులను సన్నద్ధం చేసేందుకు ఈ శిక్షణ సామగ్రి ఉపయోగించండి. ఒక కార్యక్రమాన్ని నిర్వహించడమనేది మీకు కేవలం సామాజికవర్గంలో విశ్వసనీయతను ఇవ్వడమేకాదు, మిమ్మల్ని ఒక నాయకునిగా కూడా అభివృద్ధి చేస్తుంది. మీ బృందంలోని వ్యక్తులు యేసును అనుసరించేవారు కాకపోతే, ఒక "బంధు" జనుల బృందానికి శిక్షణనివ్వండి, చేరనివారిని చేరేందుకు ఒక దృక్పథం కలిగి వుండండి.

## కొత్త నాయకులకు శిక్షణ ప్రారంభించడంలో నాయకులకు మొదటి మెట్లేమిటి?

నాయకులను ఎంపిక చేయడానికి ముందు సాయంత్రం మొత్తం యేసు ప్రార్థన చేసేవారు, కాబట్టి ప్రారంభించేందుకు ప్రార్థన ఉత్తమమైన ప్రదేశం. ఫలసాయంనుంచి ఎదిగి, ఫలసాయానికి నాయకత్వం వహించే నాయకులకోసం ప్రార్థించండి. మీరు ప్రార్థించేటప్పుడు, దేవుడు హృదయంలోకి చూస్తాడని, మనిషి బయటి ఆకారాన్ని చూస్తాడని గుర్తుంచుకోండి. (సమర్థులైననాయకులలో విశ్వసనీయత, వ్యక్తిత్వంకోసం చూడండి. తరచుగా మనం ప్రతిభపైన, మొదటి అభిప్రాయాలపైన దృష్టి పెడతాం. ఉద్రేకంగల, ఆధ్యాత్మిక నాయకుల ఎదుగుదల కోసం దేవుడిని అడిగేందుకు ప్రార్థనకి సమయం కేటాయించండి.

మీరు ప్రార్థించిన తర్వాత, ఒక నాయకునిగా యేసును ఉదాహరణ తీసుకొని ఒక దృక్పథాన్ని నిరంతరం పంచుకోవడాన్ని ప్రారంభించండి. కుటుంబంతో, స్నేహితులతో ప్రార్థించండి, ఉత్తమ నాయకులయ్యేవారిని దగ్గరకి చేర్చేందుకు మీకు సాయపడాలని దేవుడిని అడగండి. బలమైన నాయకులుగా ఎలా అవాసేది వారు నేర్చుకోవాలంటే దేవుడు మీ బాటలోకి తీసుకువస్తాడని ప్రజలకు చెప్పండి. అత్యంత ఫలవంతమైన రీతిలో నాయకులు పరస్పరం అభివృద్ధి అయ్యేందుకు సాయపడే స్నేహితుల దృక్పథాన్ని నిరంతరం మదింపు చేయండి. నాయకుల అభివృద్ధికోసం దృక్పథాన్ని మీరు మదింపు చేసినప్పుడు, ఏ వ్యక్తులు ఆసక్తిగా వున్నారో, మీరు చెప్పేదానివల్ల శక్తివంతమయ్యారో గుర్తించండి.

దేవుడు పైకి ఎదిగేలా చేసే నాయకులను మీకు చూపించాల్సిందిగా ఆయనను మీరు అడగడం తరువాతి మెట్టు. వారిని మీ అంతట మీరుగా ఏరుకునేందుకు ప్రయత్నించవద్దు. నాయకులకు అవసరమైన పనులు చేసేందుకు «స్వీయ ఎంపిక»ను వారినే చేసుకోనివ్వండి. మనం

నాయకులను «నియమించం», కాని తమంతట తాముగా విశ్వాసాన్ని అప్పటికే చూపిన నాయకులకు «పట్టం» కడతాం. చాలా తరచుగా, ఎక్కువమంది వ్యక్తులను మన సమర్థులైన నాయకుల జాబితాలో «చివరినుంచి» ఎంచుకుంటే, దేవుడు «మొదటినుంచి» ఎంచుకుంటారు. యథాతథ స్థితివల్ల అసంతృప్తికి గురైన వ్యక్తులకోసం చూడండి. నేర్చుకోవడానికి, అనుసరించడానికి ఇష్టపడే వ్యక్తులపై దృష్టి పెట్టండి. ఒక సంస్థ పై అంచెలో వున్న నాయకత్వం తక్కువ ఆసక్తి చూపినా ఆశాభంగం చెందవద్దు.

చివరిగా మీ సొంత యేసు వ్యూహాన్ని నెరవేర్చడానికి చర్యలు తీసుకోవడం ప్రారంభించండి. చర్య మాదిరిగా ప్రస్తుత, సమర్థులైన నాయకులను ఆకర్షించేదేదీ లేదు. గెలిచే జట్టులో భాగంగా వుండాలని వ్యక్తులు కోరుకుంటారు. మీ యేసు వ్యూహాన్ని దేవుడు దీవించినందున, మీకు సాయపడేందుకు వ్యక్తులను కూడా ఆయన పంపుతాడూ. తరచుగా కుటుంబ సభ్యులను, స్నేహితులను, విజయవంతమైన వ్యాపారవేత్తలను దేవుడు పంపుతాడు. నాయకులకు అనుసరించేవారుంటారు. మీరు యేసును అనుసరించినట్టయితే, ఇతరులకు వారుకూడా అనుసరించదగిన ఒక స్పష్టమైన మార్గదర్శకత్వాన్ని ఇది ఇస్తుంది. మీ వ్యక్తుల బృందంలో ఎవరైనా ప్రయాణం ప్రారంభించవచ్చు. అది మీరే అవండి!

## అభ్యుదయ నాయకుల శిక్షణలో నాయకులు ఉపయోగించే భిన్నమైన అమరికలేవి?

మీకు కేవలం ఒక్కరోజు మాత్రమే వున్నట్టయితే «నాయకులకు యేసు ఎలా శిక్షణనిచ్చారు», "గొప్ప నాయకుడి ఏడు లక్షణాలు», "యేసు ఎనిమిది పాత్రలు» అనే పాఠాలను బోధించాల్సిందిగా సిఫార్సు చేస్తున్నాం. ఇది నాయకులకు నైపుణ్యాలను, వ్యక్తిత్వాన్ని, ఇతర నాయకులకు శిక్షణనివ్వాలనే ఆసక్తిని అందిస్తుంది. వారు తిరిగివ్వాలని మిమ్మల్ని అడిగినప్పుడు, వారి నాయకత్వ విజ్ఞానంలో, అర్హతలో నింపేందుకు మిగిలిన పాఠాలు బోధించండి, అనుసరించేందుకు ఒక వ్యూహాత్మకమైన ప్రణాళిక వారికి ఇవ్వండి. వ్యక్తులు బిజీగా, శిక్షణ తరగతులకు హాజరయ్యేందుకు తక్కువ సమయం కలిగివున్న అమరికల్లో ఈ దృక్పథం ఉత్తమంగా పనిచేస్తుంది.

మీరు కేవలం వారానికో లేదా ప్రతి రెండు వారాలకో మాత్రమే సమావేశమయ్యేట్ట యితే, తరగతిలో పాఠంతర్వాతపాఠం నేర్పాలని మేము సిఫార్సు చేస్తున్నాం. 10 లేదా 20 వారాలు ముగిసేసరికల్లా ప్రతి ఒక్కరిలో, నాయకుల్లో నైపుణ్యాలు ఏర్పడి ఒక గట్టి పునాదిని సంపాదించుకుంటాయి. మీరు వారికి ఇచ్చిన పాఠాలతో సమావేశాల మధ్యలో కొత్త నాయకులకు శిక్షణనిచ్చేలా నాయకులను ప్రోత్సహించండి. వ్యక్తులు తీరికలేకుండా వున్నప్పటికీ, ప్రతి వారం అధ్యయనం కోసం నిర్దిష్టమైన సమయం కేటాయించగలిగి వున్నప్పుడు ఈ దృక్పథం మెరుగ్గా పనిచేస్తుంది. అనారోగ్యంవల్లనో, ముందుగా ఊహించని పరిస్థితుల్లోనో ఏ పాఠాన్నైనా వినలేకపోయిన ఇతరులకు తరగతి బయట తిరిగి బోధించాల్సిందిగా నాయకులను కోరండి.

మీకు మూడు రోజులున్నట్టయితే, ఈ బోధన సామగ్రిలోని క్రమాన్ని అనుసరించాల్సిందిగా మేము సిఫార్సు చేస్తున్నాం. ఎక్కువ చర్చకు, ఒక్కరొక్కరుగా జరిపే సమావేశాలకోసం విరామ సమయాల్ని వినియోగించేందుకు అనుమతించండి. ప్రతి తరగతి చివరిలో, ఈ క్రింది ప్రశ్నపై స్పందించాలని నాయకులను కోరండి: «ఈ పాఠం గురించి దేవుడు మీకు ఏం చెప్పాడు?". తమ సమాధానాలను క్రమబద్ధం చేసుకునేందుకు వారిని అనుమతించండి. అంశాలపై కలిసి చర్చించి, కుస్తీ పట్టినప్పుడు పెద్దలు మెరుగ్గా నేర్చుకుంటారు. బృందం అవసరాల గురించి మీరు కూడా లోచూపు పొందగలరు. బడి లేదా బైబిల్ పాఠశాల అమరికల్లో, పూర్తికాలపు మతాచార్యులతో, వ్యవసాయ కాలాలను అనుసరించి ప్రజలు పనిచేసే గ్రామీణ లేదా పల్లె అమరికల్లో ఈ దృక్పథం ఉత్తమంగా పనిచేస్తుంది.

# అనుబంధం బి

## చెక్లిస్ట్ లు

### శిక్షణకు ఒక నెల ముందు

- ఒక ప్రార్థనా బృందాన్ని నమోదు చేయండి – శిక్షణ జరిగే వారంపాటు అక్కడే వుండి అవసరమైతే జోక్యం చేసుకోడానికివీలుగా 12 మంది సభ్యుల ప్రార్థనా జట్టును సిద్ధం చేసుకోండి. ఇది చాలా ముఖ్యం.
- అప్రెంటీస్ ను నమోదు చేయండి – ఇంతకు ముందు ఆధునిక నాయకుల శిక్షణ కార్యక్రమానికి హాజరైన వారిని టీమ్-టీచ్ కార్యక్రమానికి అప్రెంటీస్ గా నమోదు చేసుకోవచ్చు.
- పాల్గొంటున్న వారికి ఆహ్వానం – పాల్గొనేవారికి సాంస్కృతికంగా సరితూగగలిగే పద్ధతిలో ఆహ్వానం పంపండి. లేఖలు, ఆహ్వానాలు లేదా టెలిఫోన్ కాల్సు ద్వారా ఆహ్వానాలు పంపవచ్చు. ఆధునిక నాయకుల శిక్షణా కార్యక్రమం సదస్సుకు 16-24 మంది నాయకులు వుండడం మంచిది. పలువురు అప్రెంటీస్ ల సహాయంతో మీరు దాదాపు 50 మంది నాయకులకి శిక్షణ ఇవ్వవొచ్చు. ఆధునిక నాయకుల శిక్షణ తరగతులని ముగ్గురు లేదా అంతకన్నా ఎక్కువమంది నాయకులకు మరింత సమర్థంగా వారపు తరగతులుగా కూడా నిర్వహించుకోవచ్చు.
- ఏర్పాట్లు ధ్రువీకరించుకోండి – నాయకులకు అవసరమైతే నివాసం, భోజనం, రవాణా వంటి విషయాలు ఏర్పాటు చేయాల్సి వుంటుంది.

- ఒక సమావేశస్థలాన్ని స్థిరపరుచుకోండి- సరఫరా చేయాల్సినవాటికోసం వెనుకవైపున రెండు బల్లలువున్న ఒక సమావేశం గదిని ఏర్పాటు చేయాలి, అభ్యాసకులకోసం కుర్చీలను వృత్తాకారంలో అమర్చాలి, శిక్షణ సమయంలో అభ్యసన చర్యలకోసం గదిలో ఎక్కువభాగం కేటాయించాలి. వీలైతే, కుర్చీలకు బదులు నేలపై ఓ చాపని ఏర్పాటు చేసినా మంచిదే. ప్రతిరోజు కాఫీ, టీ, స్నాక్స్ తో రెండు విరామాలు ఏర్పాటు చేయండి.
- శిక్షణ సామగ్రి సేకరణ - బైబిళ్లను, తెల్లబల్ల లేదా పెద్ద తెల్లకాయితాలు, విద్యార్థుల నోట్సు, నాయకుల నోట్సు, కలర్ మార్కర్లు లేదా క్రయాన్లు, నోట్ పుస్తకాలు (బడిలో విద్యార్థులు ఉపయోగించేవి), పెన్నులు, పెన్సిళ్ళు, చిన్లోన్ బంతి, బహుమతులు
- ఆరాధనా సమయాల ఏర్పాటు- పాల్గొనే ప్రతివారికోసం పాటల కాగితాలు లేదా బృందగానపు పుస్తకాలు ఉపయోగించాలి. గిటార్ వాయించే వ్యక్తి ఎవరైనా బృందంలో వున్నారేమో గుర్తించి, ఆరాధనా సమయాల్లో మీకు సాయపడాల్సిందిగా అతన్ని/ ఆమెను అడగండి.

## శిక్షణ తరవాత

- *శిక్షణలో ప్రతి భాగాన్ని మీ అప్రెంటీస్ తో మదింపు చేయండి*– శిక్షణా కాలాన్ని మీ అప్రెంటీస్ తో కూర్చుని మదింపు చేయడానికి, సమీక్షించడానికి కాస్త సమయం కేటాయించండి. ఇంకోసారి మీరు బోధించేప్పుడు శిక్షణని మరింత మెరుగుపరిచేందుకు ప్రణాళికలు వేసుకోండి.
- *భవిష్యత్తులో శిక్షణా కార్యక్రమాల్లో మీకు సహాయపడగలిగే అవకాశం వున్న అప్రెంటీస్ లతో సంబంధాలు పెట్టుకోండి* – శిక్షణా సమయంలో నాయకత్వ లక్షణాలు ప్రదర్శించిన ఇద్దరు లేదా ముగ్గురు నాయకులతో సంబంధం కొనసాగించండి, వారు మీ భవిష్యత్ *ఆధునిక నాయకుల శిక్షణ* కార్యక్రమంలో మీకు చేదోడుగా వుండగలరు.

- *శిక్షణలో పాల్గొంటున్న వారిని మరుసటిసారి వచ్చినప్పుడు ఒక స్నేహితుని వారితో తీసుకొచ్చేలా ప్రోత్సహించండి* – మరోసారి వారు వచ్చినప్పుడు మతప్రచార భాగస్వాములతో వచ్చేలా శిక్షణ పొందుతున్న వారిని ప్రోత్సహించండి. ఇలా చేయడం వల్ల ఇతర నాయకులకి శిక్షణ ఇచ్చే నాయకుల సంఖ్య బహుళమవుతుంది.

# అనుబంధం సి

## అనువాదకులకు గమనిక

దేవుని మార్గదర్శకంలో ఈ శిక్షణా సామగ్రిని ఇతర భాషల్లోకి అనువదించేందుకు రచయిత అనుమతి మంజూరు చేస్తున్నారు. యేసుని అనుసరించు శిక్షణా సామగ్రిని (FJT)ని అనుమతించేందుకు దయచేసి ఈ క్రింది మర్గదర్శకాలని పాటించండి:

- అనువాద పని ప్రారంభించడానికి ముందు పలుసార్లు ఇతరులకి ఎఫ్.జె.టి (FJT)తో శిక్షణ ఇవ్వాల్సిందిగా మేం సూచిస్తున్నాం. అనువాదం మూలం తాలూకు అసలు అర్థాన్ని అందించేదిగా వుండాలేకాని మక్కీకిమక్కీగా లేదా పదానికి పదంగా అనువదించకూడదు. ఉదాహరణకు, ఒకవేళ “Walk by the Spirit”ని మీ బైబిల్ లో “ఆత్మతో జీవించండి”అని అనువాదమై వుంటే అప్పుడు మీరు “ఆత్మతో జీవించండి”అనే వాడాల్సి వుంటుంది. చేతుల కదలికలు భంగిమలని అవసరమమైనట్టూ మార్చుకోవచ్చు.
- వీలైనంతవరకూ, ఈ అనువాదం మీ ప్రజలు ఉపయోగించే సాధారణంగా ఉపయోగించే భాషలోనే వుండాలితప్ప, “మతపరమైన భాష”లోకాదు.
- మీ బృందంలో చాలా మంది అర్థంచేసుకోగలిగే బైబిల్ అనువాదాన్నే మీరూ ఉపయోగించండి. ఒకవేళ, ఒక్క అనువాదమే వుండి, అది అర్థం చేసుకోడానికి చాలా కష్టంగా వుంటే, పవిత్ర గ్రంథంలో పదాలని మరింత స్పష్టంగా అర్థమయ్యేలా చేయడం కోసం వాటిని అప్డేట్ చేయండి.

- యేసు తాలూకు ఎనిమిది చిత్రాల్లో ప్రతిదానికీ కూడా అనుకూల అర్థం వచ్చే పదాన్నే ఉపయోగించండి. వాటికి సరైన పదం దొరికి, దాన్ని ఖరారు చేయడానికి ముందు శిక్షణ ఇస్తున్న బృందం పలుమార్లు "సరైన పదాన్ని" పదేపదే ఉపయోగించి చూడాలి.
- "Saint"అనే పదాన్ని, మీ భాషలో ఆరాధన నిర్వహించే, ప్రార్థించే, అత్యున్నత నైతిక జీవనం గడిపే, పవిత్ర వ్యక్తి అనే అర్థంలో అనువదించండి. ఒకవేళ, మీ భాషలో యేసు పవిత్రతని తెలియజెప్పేందుకు అదే పదం ఉపయోగిస్తే, ఇక తిరిగి "Holy One" అని వాడాల్సిన అవసరం లేదు. మేం "Holy One"అని ఇక్కడ ఎందుకు వాడామంటే "Saint"అనే పదం యేసుని సరిగా అభివర్ణించడానికి సరిపోయేదికాదు.
- "Servant" అనేది అనుకూల అర్థంలో అనువదించడానికి కష్టతరమైనదే, అయినప్పటికీ మీరు అలా చేయడం చాలా ముఖ్యం. మీరు ఇందుకు ఉపయోగించే పెద్దమనసు, ఇతరులకు సహాయం చేయడంలో ఆనందంపొందేవాడు, శ్రమపడి పనిచేసేవాడిని అభివర్ణించి, సూచించే పదాన్ని ఉపయోగించేలా మీరు జాగ్రత్త తీసుకోండి. చాలా సంస్కృతుల్లో "servant's heart" అనేది పరిచయం అయిన భావనే.
- మేం ఈ లెర్నింగ్ స్కిట్లలో చాలావాటిని ఆగ్నేయ ఆసియాలోనే జార్జి పేటర్సన్ వారి "Train and Multiply" సదస్సు నుంచి స్వీకరించి రూపొందించాం, మీ సంస్కృతులకి తగిన విధంగా వాటిని మార్చుకునేందుకు ప్రయత్నించండి, మీ ప్రజలకు బాగా పరిచయం అయిన అంశాలు, భావనల్ని అందులో ఉపయోగించే ప్రయత్నం చేయండి.
- ఈ పుస్తకం గురించి మీ అభిప్రాయం తెలుసుకోడానికి, ఏవిధంగానైనా మీకు సాయపడ్డానికి మేం సిద్ధంగా వున్నాం.
- translations@FollowJesusTraining.com ని సంప్రదించండి, ఫలితంగా మరింత మంది యేసుని అనుసరించేలా మనం చేతులు కలపవచ్చు!

# అనుబంధం డి

## మరిన్ని వనరులు

మీరు ఆన్ లైన్ లో పలు వనరులని చూడొచ్చు, ఇతరులు *www.FollowJesusTraining.com* వద్ద యేసుని అనురించేలా చేసేందుకు ఉపయోగంగా వుంటాయి.

వనరుల్లో ఇవికూడా వున్నాయి:

1. *ఈ రచయిత శిక్షణపై వ్యాసాలు, అభిప్రాయాలు.*
2. *ఆధునిక నాయకుల శిక్షణలో ఉపయోగించిన చేతి భంగిమల వీడియోలు.*
3. *ఆధునిక నాయకుల శిక్షణ తాలూకు అనువాదాలు. ఈ అనువాదాలు నాణ్యతలో కాస్త భిన్నంగా వుండొచ్చు. అంచేత, వాటిని జాతీయ, స్థానిక విశ్వాసులు వాటిని ఉపయోగించే ముందు కాస్త సరిచూసుకోవాల్సి వుంటుంది.*

మరింత సమాచారం, ప్రస్తుత ప్రాజెక్టులు, శిక్షణా కార్యక్రమాల సమాచారం కోసం మమ్మల్ని *lanfam@FollowJesusTraining.com* ద్వారా సంప్రదించవచ్చు.